17-12Pg1exHMNWJQE.qxd:17-12Pg1exHMNWJQE.qxd 1/1/02 7:15 AM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

17-12-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 319 పేజీలు: 16 వెల: 6.50


**శ్రీలంక, భారత్ మధ్య 3 కీలక ఒప్పందాలు**

**వచ్చే యేడాది బంగ్లా సార్వత్రిక ఎన్నికలు**

5లో

# రెండేళ్లలో పోలవరం పూర్తి

## 2026 అక్టోబరు లక్ష్యంగా సాగుతున్నాం

### నిర్మాణంలో జాప్యం లేకుండా తగిన చర్యలు

### వచ్చే ఏప్రిల్‌నాటికి 16,400 ఎకరాల భూసేకరణ

### జనవరి 2 నుంచి కొత్తడయాఫ్రంవాల్ పనులు

### ప్రాజెక్టును పరిశీలించిన అనంతరం సిఎం చంద్రబాబు



సోమవారం పోలవరం పనులను పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్ట్‌ను ఎట్టిపరిస్థితులలోనూ 2026, అక్టోబర్ నాటికి పూర్తి చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు వెళుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పారు. సోమవారం పోలవరం ప్రాజెక్ట్ పనులపై అధికారులతో సమీక్షించిన అనంతరం పాత్రికేయుల సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లా డారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల జీవనాడి అన్నారు. ఈ ప్రాజెక్ట్ ను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేసేందుకు అంతర్జాతీయ నిపుణుల కమిటీ, కేంద్ర జలసంఘం, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీతో చర్చించామని, ప్రాజెక్ట్ నిర్మాణ పనులకు దశల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని 2026, అక్టోబర్ నాటికి పూర్తి చేస్తామన్నారు. డయాఫ్రమ్ వాల్, ఈ సి ఆర్ ఎఫ్ నిర్మాణ పనులను సమాంతరంగా చేపట్టవచ్చని నిపుణులు సూచించారన్నారు. దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్ పనులు స్థానంలో కొత్త డయాఫ్రమ్ వాల్ పనులను జనవరి 2వ తేదీన చేపట్టనున్నామని, అందుకు అవసరమైన యంత్ర సామాగ్రిని ఇంజనీరింగ్ అధికారులు సిద్ధం చేస్తున్నారన్నారు. డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు 2026, మార్చి నెల నాటికి పూర్తిచేస్తామని ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారని, కానీ 2025, డిసెంబర్ నాటికి పూర్తి చేయవలసిందిగా కోరుతూ లక్ష్యాన్ని నిర్దేశించామన్నారు. ఈసిఆర్ఎఫ్ గ్యాప్ 1 పనులు ఫిబ్రవరి, 2026నాటికి, గ్యాప్ 2 పనులు 2027 డిసెంబర్‌లోగా పూర్తిచేస్తామన్నారు గాని, ముందుగానే పూర్తి చేయవలసిందిగాఇంజనీరింగ్ అధికారులను కోరుతూ లక్ష్యాలను నిర్దేశించామన్నారు. ప్రాజెక్ట్ సివిల్‌పనులను 2026 మే, , జూన్‌నాటికి పూర్తి చేస్తే ఒక సీజన్‌ను కోల్పోకుం డా ఉంటామని, 2026 నుండి ప్రాజెక్ట్ లో నీటి నిల్వ ఉండేలా చూడాలని ఇంజనీరింగ్ అధికారుల ను కోరామన్నారు. ప్రాజెక్ట్ కుడికాల్వ, ఎడమ కాల్వ కనెక్టివిటీ పనులు 2026, జూన్ లోగా పూర్తి చేయాలనీ, స్పిల్ ఛానల్ పనులు 2026, జూన్ నాటికి పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనులను అవసరమైన అనుమతులను త్వరితగతిన తీసుకువచ్చేలా ఇంజనీరింగ్ అధికారులు కృషి చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. 2014నుండి 2019 తమ ప్రభుత్వ కాలంలో 72 శాతం పనులు పూర్తి చేశామని, గత ప్రభుత్వం కేవలం 3. 84 శాతం మాత్రమే పనులు పూర్తి చేసిందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగా ప్రాజెక్ట్ నిర్మాణ ఖర్చులో 2400కోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యాయన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి >>2



## నేడు రాష్ట్రపతి మంగళగిరి రాక

### ఎయిమ్స్ స్నాతకోత్సవానికి హాజరు

**విజయవాడ.డిసెంబరు 16,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఏపీలో పర్యటించనున్నారు. ఉదయం రాష్ట్రానికి రానున్న రాష్ట్రపతి అదే రోజు సాయంత్రం హైదరాబాద్‌కు బయలుదేరతారు. పర్యటన షెడ్యూల్‌ప్రకారం, ఉదయం 8.35 గంటలకు రాష్ట్రపతి ముర్ము ఢిల్లీ నుంచి విజయవాడకు బయలుదేరతారు. ఉదయం 11.30 గంటలకు విజయవాడ విమానాశ్రయానికి చేరుకుంటారు. అనంతరం 12.05 గంటలకు మంగళగిరి ఎయిమ్స్‌లో స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరువుతారు. ఇందులో భాగంగా 49 మంది ఎంబీ బీఎస్ విద్యార్థులకు పట్టాలు, నలుగురు విద్యార్థులకు బంగారు పతకాలు >>2



## నేడు లోక్‌సభకు 'జమిలి' బిల్లు

### తర్వాత జెపిసికి నివేదన

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** లోక్‌సభ, అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు నిర్దేశించిన వన్‌నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును 17వ తేదీ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టేందుకు కేంద్రం కసరత్తులు చేస్తోంది. ఆ తర్వాత రెండుసభల్లోని జాయింట్ పార్లమెంటరీ కమిటీలకు నివేదిస్తారు. రాజ్యాంగంలోని 129వ సవరణ బిల్లు అంటే వన్‌నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ లోక్‌సభలో మంగళవారం ప్రవేశపెడతారని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు. బిల్లును ప్రవేశపెట్టిన తర్వాత మేఘ్‌వాల్ ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి నివేదించాలని తద్వారా సమగ్ర చర్చలు జరిపేందుకు వీలవుతుందని లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాను కోరతారు. జాయింట్ ప్యానెల్‌ను ప్రోరేటా పద్దతిలో నియమిస్తారు. వివిధ పార్టీలకు సభలో ఉన్న బలాబలాల ఆధారంగా ఈ కమిటీ ఏర్పాటవుతుంది. బిజెపికి ఛైర్మన్‌గిరీ రావచ్చు. దీనితోపాటే ఎక్కువ మంది సభ్యులు కూడా ఉంటారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఇప్పటికే రామ్‌నాథ్‌కోవింద్ కమిటీలో సభ్యుడుగా ఉన్నారు. దిగువ సభలో ఈ బిల్లుప్రవేశపెట్టే సమయంలో ఆయన కూడా ఉంటారని ప్రభుత్వ ప్రతినిధులు తెలిపారు. గతవారంలోనే కేంద్రకేబినెట్ ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు నిర్దేశించిన బిల్లును ఆమో >>2

# మూడేళ్లలో 'అమరావతి'

**43వ సిఆర్‌డిఎ సమావేశంలో రూ.24,276 కోట్లకు ఆమోదం**

**రాజధానికి మొత్తం రూ.45,249 కోట్ల వ్యయం**

**అసెంబ్లీ 103 ఎకరాలలో నిర్మాణం**

**హైకోర్టు, ఐకానిక్ టవర్ల పనులకు ఆమోదం**

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో 24,276.83 కోట్ల రూపాయల పనులకు కేటాయించాలని సీఆర్డీఏ 43వ అథారిటీ సమావేశంలో ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు అసెంబ్లీ, హైకోర్టు, ఐకానిక్ టవర్ల పనులకు ఆమోదముద్ర వేసినట్లు వెల్లడించారు. అమరావతి సచివాలయంలో సోమవారం సాయంత్రం తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అధికారులు అందించిన నివేదికలు, తన పరిశీలనాంశాలు పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ సీఎం చంద్రబాబుకు వివరించారు. ఇంతవరకు 3 సమావేశాల ద్వారా 45 వేల 249 కోట్ల పనులకు అథారిటీ అనుమతులిచ్చిందని చెప్పారు. అసెంబ్లీ భవనానికి 765 కోట్లు, హైకోర్టు భవనానికి 1048 కోట్లు, 5 ఐకానిక్ టవర్లకు 4665 కోట్లు ఖర్చు కానుందని వివరించారు. ఆ దిశలో క్రియాత్మకంగా అడుగులు ముందుకు పడాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు. 4 జోన్లలో రహదారుల టెండర్లకు 9 వేల 699 కోట్లు ఖర్చు కానుందని, ట్రంకు రోడ్లకు 7 వేల 794 కోట్లకు అనుమతులిచ్చామని అధికారులు సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ ప్రతిపాదనలు, సూచనలు బాగున్నాయని వచ్చే మంత్రివర్గంలో వీటికి ఆమోదం తెలుపుతామని సీఎం చంద్రబాబు అన్నారు. సోమవారం నుంచి పనులకు సంబంధించిన టెండర్లు పిలువనున్నట్లు చెప్పారు. వైఎస్సార్సీపీ చేసిన విధ్వంసం నుంచి కోలుకుని మళ్లీ పనులకు టెండర్లు పిలిచే స్థాయికి వచ్చామని తెలిపారు. వైఎస్సార్సీపీ రాజధాని అమరావతి నిర్మాణం ఆపేయటం వల్లే దాదాపు 40 శాతం రేట్లు పెరిగాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బురద జల్లటం తప్ప క్షేత్రస్థాయి పరిస్థితులు వైఎస్సార్సీపీకి ఏమైనా తెలుసా అని ప్రశ్నించారు.

**రాజధాని మొత్తం చూడొచ్చు:** అదే విధంగా అసెంబ్లీ భవనాన్ని 103 ఎకరాల్లో నిర్మిస్తున్నామని తెలిపారు. అసెంబ్లీ జరిగేది ఏడాదికి 40, 50 రోజులే అని, మిగతా రోజుల్లో ప్రజలు అసెంబ్లీ భవనం టవర్‌పైకి వెళ్లి సిటీ మొత్తం చూడవచ్చని అన్నారు. మూడ్రోజుల్లో టెండర్లు ప్రారంభం అవుతాయని, ఎలాంటి సమస్యలు ఎదురుకాకుండా చూస్తున్నామన్నారు. సీడ్ యాక్సిస్ రోడ్డు పనులు కూడా చేస్తామని వెల్లడించారు. రాజధానికి సంబంధించిన రూ.15 వేల కోట్ల రుణాన్ని ఆసియా అభివృద్ధి బ్యాంకు తమ బోర్డు మీటింగ్‌లో క్లియర్ చేసిందని తెలిపారు. డిసెంబరు 19వ తేదీన ప్రపంచ బ్యాంకు బోర్డు కూడా అమరావతి రుణంపై నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. జనవరి నాటికి రూ.31 వేల కోట్ల రుణం అమరావతి నిర్మాణానికి అందుబాటులోకి వస్తుందని సీఆర్డీఏ కమిషనర్ కాటంనేని భాస్కర్ తెలిపారు.

జూన్‌లో సీఎం చంద్రబాబు పర్యటన తర్వాత రాజధాని నిర్మాణంపై రోడ్‌మ్యాప్ ఇచ్చారని సమావేశంలో సీఆర్డీఏ కమిషనర్ తెలిపారు. గడచిన 3 నెలల్లో ధ్వంసమైన పరిస్థితుల్ని గాడిన పెట్టగలిగామని వివరించారు. గడచిన ఐదేళ్లలో పనులు ఆగిపోయాయని, చాలా మెటీరియల్ దొంగిలించారని వెల్లడించారు. రహదారులను కూడా తవ్వేశారని, యంత్రాలు కూడా పాడైపోయాయని అన్నారు. మొత్తంగా అంతా ధ్వంసమైన పరిస్థితి నుంచి మొదలు పెట్టి పునర్ని >>2



సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో చర్చిస్తున్న శ్రీలంక అధ్యక్షుడు దిస్సనాయకే

# భారత్‌కు ముప్పుతెచ్చే శక్తులను అనుమతించం

### ప్రధాని మోడీ సమక్షంలో శ్రీలంక అధ్యక్షుడు దిస్సనాయకే స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** భారత రక్షణ, భద్రతకు ఆటంకం కలుగుతున్నదంటే ఎట్టిపరిస్థితుల్లోను సింహాళ దేశ జలాల్లోకి ఇతరులెవ్వరిని ప్రవేశించనీయబోమని శ్రీలంక అధ్యక్షుడు అనురకుమారదిస్సనాయకే ప్రకటించారు. హంబన్‌తొట్టె ఓడరేవును 99 సంవత్సరాలకు లీజుకు తీసుకుని ఆధునీకరణ నెపంతో నిఘా నౌకను అక్కడ మోహరింపచేసిన చైనా, ఆతర్వాత భారత్ ఆందోళన వ్యక్తంచేసిన దరిమిలా కొత్త దేశాధ్యక్షుడు తనభారత దేశ పర్యటనలో శ్రీలంకజలాల్లో పొరుగుదేశంభద్రతకు సందిగ్ధత కలిగించే ఎలాంటి చర్యలను కూడా అనుమతించబోమని స్పష్టంచేయడం భారత్‌కు ఊపిరినిచ్చినట్లయింది. శ్రీలంకలోని హంబన్‌తొట్టె ఓడరేవును లీజుకు తీసుకున్న చైనా తన 25 వేల టన్నుల బరువున్న శాటిలైట్ నిఘా నౌకను అక్కడ తిష్టవేయించిన సంగతి తెలిసిందే. దీనిపై అప్పట్లో >>2



## మోహన్‌బాబు గన్ పోలీసులకు సరెండర్

**చంద్రగిరి, డిసెంబరు 16 ప్రభాతవార్త:** పోలీసు అధికారుల నోటీసుల మేరకు మోహన్ బాబు యూనివర్సిటీ (ఎంబియు) అధినేత మంచు మోహన్‌బాబు తన లైసెన్స్‌డ్ డబుల్ బ్యారల్ గన్‌ను తమ సిబ్బంది ద్వారా చంద్రగిరి సిఐ సుబ్బరామిరెడ్డికి అందజేశారు. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ అంశంపై సిఐ వెల్లడించిన వివరాలిలా వున్నాయి. హైదరాబాద్‌లో గత కొద్ది రోజులుగా మోహన్‌బాబు కుటుంబంలో ఏర్పడిన వివాదాల నేపథ్యంలో రాచకొండ కమిషనర్ ఈ మేరకు రెండు గన్స్‌ను సరెండర్ చేయాలని నోటీసులు ఇచ్చారు. అయితే రాచకొండ కమిషనరేట్ పరిధిలో మోహన్ బాబుకు ఎటువంటి లైసెన్స్ జారీ చేసినట్లు లేకపోవడంతో తమ వద్ద గల రెండు గన్‌లను ఏ పోలీస్ స్టేషన్‌లోనైనా సరెండర్ చేసుకునే వెసులుబాటు కల్పించారు. దీంతో స్పందించిన మోహన్‌బాబు చంద్రగిరి మండలం, ఏ.రంగంపేట సమీపంలో గల శ్రీవిద్యానికేతన్‌లోని నివాసంలో వున్న తన లైసెన్స్‌డ్ డబుల్ బ్యారెల్ గన్‌ను శుక్రవారం రోజు చంద్రగిరి సిఐకి చేర్చమని తమ సిబ్బంది ద్వారా పంపించారు. ఆ >>2



సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయిన డి.సిఎం పవన్

# సిఎంతో పవన్ భేటీ

### నాగబాబుకు మంత్రిపదవిపై చర్చించినట్లు సమాచారం

### ఆయన ఎమ్మెల్సీ పోటీపై కూడా ఉభయుల తర్జనభర్జన

**విజయవాడ,డిసెంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మధ్య సోమవారం సాయంత్రం ఆసక్తికర భేటీ జరిగింది. ఏపీ సచివాలయంలో సీఎం, డిప్యూటీ సీఎం దాదాపు అరగంటపాటు సమావేశం అయ్యారు. ఇద్దరూ కలిసి ఏపీ తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. జనసేన నేత కొణిదెల నాగబాబును ఏపీ కేబినెట్ లోకి తీసుకోవడంపై ప్రధానంగా ఈ చర్చజరిగినట్లు తెలుస్తోంది. మంత్రిగా నాగబాబు ప్రమాణ స్వీకారం ముహూర్తంపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. ఇప్పటికే పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబుకు సీఎం చంద్రబాబు ఏపీ క్యాబినెట్‌లో అవకాశం కల్పిస్తామని స్పష్టం చేసారు. మంత్రివర్గంలోకి ఎప్పుడుతీసుకోవాలనే అంశంపై తాజాగా ఇద్దరూ చర్చించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ గా ఎన్నిక అయ్యాక మంత్రివర్గంలోకి తీసుకుంటారా లేక మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత >>2

# విజన్-2047 పేరిట చంద్రబాబు పబ్లిసిటీ స్టంట్

### మాజీ సిఎం జగన్

**విజయవాడ డిసెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** విజన్-2047 పేరిట చంద్రబాబు మరో మారు పబ్లిసిటీ స్టంట్‌కు దిగారని వైకాంగ్రెస్ నేత అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్రంగా విమర్శించారు. ప్రజలను మభ్యపెట్టడానికి మాయచేయడానికి ఇదొక ఎత్తుగడ మాత్రమే నన్నారు. చంద్రబాబు పత్రంలో రాష్ట్రం అవసరాలకు, ప్రజల అవసరాలకు చోటేలేదు, వాస్తవిక దృక్పథం అంతకన్నా లేదన్నారు. ఆయన పాలన ఎప్పుడూ ప్రజలు తనకిచ్చిన ఇదేళ్ల కాలంలో తన మేనిఫెస్టోలో చెప్పినవాటి అమలు మీద ఎప్పుడూ ఉండదన్నారు. ఎప్పుడు ప్రజలను మోసం చేయడంమీదనే, ప్రజలను మాయ చేయడం మీదనే తన ధ్యాసంతా ఉంటుందంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. 1998 లో కూడా చంద్రబాబు విజన్-2020 పేరిట డాక్యుమెంట్ విడుదల చేశారన్నారు వైఎస్ జగన్. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో అదొక చీకటి అధ్యాయమన్నారు. రైతుల ఆత్మహత్యలు, పనులకోసం వలసలు, ఉపాధిలేక, ఉద్యోగాల్లేక అష్టకష్టాలు వీటన్నింటీని దాచేసి చంద్రబాబు తన విజన్ చుట్టూ నడిపించిన ప్రచారం అంతా ఇంతా కదన్నారు. ప్రైవటీకరణ పేరుతో ప్రభుత్వ విలువైన ఆస్తులను పప్పుబెల్లాల మాదిరిగా తన మనుషులకు కట్టబెట్టి అవినీతికి పాల్పడ్డారన్నారు ఆ రోజుల్లో స్విట్జర్లాండ్‌కు చెందిన అప్పటి ఆర్థిక మంత్రి పాస్కల్ హైదరాబాద్ వచ్చిన సందర్భంలో విజన్ డాక్యుమెంట్లు పేరిట ఇలా అబద్దాలు చెప్పేవారిని మా దేశంలో అయితే జైలుకో లేకపోతే ఆస్పత్రికో పంపిస్తామని కామెంట్ చేశారన్నారు. చివరకు ప్రజలకు కూడా విజన్-2020 కాదు, 420 అంటూ చంద్రబాబును దుయ్యబట్టారన్నారు. 2014 లో కూడా చంద్రబాబుగారు విజన్-2029 డాక్యుమెంట్ ప్రచార ఆర్భాటంగానే మిగిలిపోయిందని విమర్శలు గుప్పించారు. తన పరిపాలనలో మొత్తం 3 విజన్లు ప్రకటించిన చంద్రబాబు చిరస్థాయిగా నిలిచిపోయే పని ఒక్కటైనా చేశాడా? ప్రభుత్వానికి మేలు జరిగే విధంగా ఒక్క ప్రాజెక్టు అయినా కట్టాడా? ఒక్క పోర్టుకాని పిషింగ్ హార్బర్లు కట్టాడా? ప్రభుత్వ రంగంలో ఒక్క మెడికల్ కాలేజీ అయినా కట్టాడా? స్కూళ్లు బాగుచేశాడా? ఆసుపత్రులు బాగుచేశాడా? వ్యవసాయరంగాన్ని బాగు చేశాడా? చెప్పుకోదగ్గ ఉద్యోగాలు ఇచ్చాడా? మానవవనరుల అభివృద్ధి మీద, వారి భవిష్యత్తు మీద ఒక్కపైసా అయినా ఖర్చుచేశాడా? ఒక్కటంటే ఒక్కటి కూడా చేయలేదు. ఎన్నికల్లో తానిచ్చిన మేనిఫెస్టోలో సూపర్‌సిక్స్ సహా ఇతర హామీలకు తూట్లు పొడుస్తూ మోసాలు, అబద్దాలతో ప్రజలకు నమ్మక ద్రోహం చేస్తున్న చంద్రబాబు ఇప్పుడు మళ్లీ విజన్-2047 పేరిట డాక్యుమెంట్ విడుదల చేయడం మరో డ్రామా , స్టంట్ కాదా? ప్రజలకు తాను చేసిన వాగ్దానాలను గంగలో కలిపిన పాలకుడ్ని చీటర్ అంటారు కాని, విజనరీ అంటారా? అంటూ వైఎస్ జగన్ తీవ్రంగా విమర్శించారు. చంద్రబాబు పాలనలో ఆయన గత14 ఏళ్లకాలంలో కూడా ఎప్పుడు రెవెన్యూ లోటే కనిపిస్తుందన్నమాట వాస్తవం కాదాఅంటూ ప్రశ్నించారు. మరి ఇంకెక్కడి సంపద సృష్టి అంటూ జగన్ ఎద్దేవా చేశారు. ఆయన పాలించిన సంపద సృష్టించే శక్తిలేదు , సమగ్రమైన ఆర్థిక నియంత్రణ కూడా లేదన్నారు. ఇప్పుడు విజన్-2047 ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2.4 ట్రిలియన్ డాలర్లు చేస్తానంటూ చంద్రబాబు చెప్పడం కూడా కట్టుకథ కాదా అంటూ జగన్ వ్యాఖ్యానించారు. సహజంగా ఏ రాష్ట్రంలోనైనా కాలం గడుస్తున్న కొద్ది ఆర్థిక వ్యవస్థ పెరుగుతూ వస్తుంది. ఇప్పటినుంచి వచ్చే 10 ఏళ్ల >>2



## చెవిరెడ్డికి హైకోర్టులో చుక్కెదురు

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాత వార్తప్రతినిధి:** చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే, వైకాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిపై పోక్సో కేసు నమోదైంది. పోక్సో చట్టం కింద తనపై పోలీసులు నమోదు చేసిన కేసు కొట్టివేయాలని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వేసిన పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. కౌం >>2

# సజ్జల భార్గవపై తొందరపాటు చర్యలొద్దు

### హైకోర్టు ఆదేశం



**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** సోషల్ మీడియాలో పోస్టుల వ్యవహారంలో వైకాంగ్రెస్ పార్టీ సామాజిక మాధ్యం ఇన్‌చార్జీ సజ్జల భార్గవ రెడ్డి పిటిషన్‌పై హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. >>2



సోమవారం రాజ్యసభ సభ్యులుగా ప్రమాణం చేసిన ఆర్.కృష్ణయ్య, బీద మస్తాన్‌రావు, సానా సతీష్

# ముగ్గురు ఎంపీల ప్రమాణం

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన ముగ్గురు సభ్యులు ప్రమాణ స్వీకారంచేశారు. ఏపీ నుంచి ఈ నెల 13న ముగ్గురు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజ్యసభ సభ్యుడిగా సానా సతీశ్, బీదమస్తాన్‌రావు, ఆర్. కృష్ణయ్య ప్రమాణంచేశారు. సానా సతీశ్‌తోపాటు ఆర్.కృష్ణయ్య తెలుగులో ప్రమాణ స్వీకారం చేయగా, బీద మస్తాన్‌రావు ఆంగ్లంలో ప్రమాణం చేశారు. అనంతరం బాధ్యతలు స్వీకరించారు. కృష్ణయ్య బీజేపీనుంచి ఎన్నిక కాగా, బీద మస్తాన్‌రావు, సానా సతీశ్ టిడిపి నుంచిఎన్నికయ్యారు. వీరితో రాజ్యసభఛైర్మన్, ఉపరాష్ట్రపతి ప్రమాణ స్వీకారం చేయించారు.



పోలవరం పనుల వివరాలను సీఎం చంద్రబాబుకు వివరిస్తున్న అధికారులు

# రెండేళ్లలో పోలవరం పూర్తి

>> పోలవరం ప్రాజెక్ట్ ప్రాముఖ్యతని కేంద్ర ఆర్థికశాఖ మంత్రికి తెలియజేసి, మొదటి దశలో 41.15 లెవెల్ నిర్మాణానికి మొదటి దశలో 12 వేల 157 కోట్ల రూపాయలు సాధించామన్నారు. వాటిలో 2345 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం చేసిందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వలన 7 లక్షల ఇరవై ఏడు వేల ఎకరాలు కొత్త ఆయకట్టు తో పాటు, మరో 23 లక్షల ఎకరాలకు స్థిరీకరణ జరుగుతుందన్నారు. 28 లక్షల మందికి తాగునీరు, 960 మెగా వాట్ల విద్యుత్ తో పాటు, విశాఖపట్నం పారిశ్రామిక అవసరాలకు, ప్రజలకు తాగునీటికి 23 టీఎంసి ల నీరు అందుబాటులోకి వస్తుందన్నారు. నదుల అనుసంధానంలో భాగంగా ఇప్పటికే కృష్ణా డెల్టాకు పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని అందించామన్నారు. అదేవిధంగా కృష్ణానది నుంచి నాగార్జునసాగర్ కుడి మెయిన్ కెనాలు, గొల్లపల్లి రిజర్వాయర్ వల్ల బనకచర్ల కు నీటిని అందించే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఉత్తరాంధ్ర సంబంధించి వంశధార ప్రాజెక్టుకు అవసరమైన అన్ని కార్యాచరణ ప్రతిపాదన సిద్ధం చేస్తున్నామన్నారు. పోలవరం.. వంశధార ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్రంలోని అన్ని జిల్లాలు కరువు రహిత జిల్లాలుగా రూపొందుతాయన్నారు. 2014 19 ప్రాజెక్టు అభివృద్ధి కొరకు పగలు, రాత్రి తేడా లేకుండా పనిచేసాను, ప్రాజెక్ట్ ను క్షేత్రస్థాయిలో 28 సార్లు పరిశీలించి, 82 సార్లు వర్చువల్ గా సమీక్షించాను. అప్పర్, లోయర్ డాం గ్యాప్ 1, గ్యాప్ 2, లోకి గోదావరి వరద నీరు పెద్ద ఎత్తున వచ్చి 200 మీటర్లు దెబ్బతిన్నదన్నారు. దీనివల్ల 2400 కోట్లు అదనంగా ఖర్చు అవుతుందన్నారు. అప్పట్లో రూ.440 కోట్లతో పూర్తిచేస్తే , ప్రస్తుతం 990 కోట్లు ఖర్చుగా పరిస్థితికి చేరుతుందన్నారు. సాండ్ ఫిల్లింగ్‌కి రు.350 కోట్లు అవుతుందన్నారు. దీనివలన 2400 కోట్లు అదనంగా అవుతుందన్నారు. గతంలో రు.8242 కోట్ల నిధులపస్తే.. రు.2342 కోట్ల రూపాయల నిధులను మళ్లించారన్నారు. ఇప్పటి వరకు ప్రాజెక్టు నిర్మాణ పనులు 76.79శాతం పూర్తయ్యాయన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణం పై నిపుణులతో 2 రోజులు వర్క్‌షాప్ నిర్వహించడం జరిగిందన్నారు. డయాఫ్రమ్‌వాల్ నిర్మాణం కొద్దిగా పూర్తి కావలసి ఉండగా, తరవాత వచ్చిన ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రాజెక్ట్ కాంట్రాక్టర్‌ను మార్పిచేయడంతో సకాలంలో పనులు పూర్తి కాక పోవడంతో, 2020లో వచ్చిన అతి పెద్ద వరదల కారణంగా డయాఫ్రమ్ వాల్ పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. ఇది గత ప్రభుత్వం చేసిన పెద్ద తప్పిదమన్నారు. మంత్రులు నిమ్మల రామానాయుడు, కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, శాసనసభ్యులు చిర్రి బాలరాజు, డాక్టర్ కామినేని శ్రీనివాస్, మద్దిపాటి వెంకటరాజు, కొలికపూడి శ్రీనివాసరావు, పితాని సత్యనారాయణ, బడేటి రాధాకృష్ణయ్య (చంటి), బత్తుల బలరామకృష్ణ, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, జలవనరుల శాఖ సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు, ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులు ప్రభృతులు పాల్గొన్నారు. అంతకు ముందు పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతంలోని సమావేశ మందిరంలో మంత్రులు, రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, ఐఆర్ఎస్ , మైల్, బావర్ కంపెనీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, దిశా నిర్దేశం చెయ్యడం జరిగింది. భూసేకరణ కి సంబంధించిన మానవ వనరులు మంజూరు చెయ్యడం జరుగుతుందని , పర్యవేక్షణ చెయ్యడంకోసం నిబద్ధత కలిగిన అధికారిని నియమిస్తామని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. 26జూన్ నాటికి భూసేకరణ సంబంధించి అన్నిపనులు పూర్తి చెయ్యాలని స్పష్టం చేశారు.పనుల విషయంలో, పునరావాస తదితర అంశాలను సుప్రీంకోర్టు ఆదేశాల మేరకే జరగాల్సిన అవసరం ఉందన్నారు.

# మూడేళ్లలో 'అమరావతి'

>> నిర్మాణం దిశగా అడుగులేస్తున్నామని భాస్కర్ తెలిపారు. రాజధాని పునర్నిర్మాణంపై ఇంజినీర్లు, ఐఐటీ చెన్నై, హైదరాబాద్ నిపుణులతో అధ్యయనం చేయించి ఓ రోడ్ మ్యాప్ ను సిద్ధం చేశామని సీఆర్డీఏ కమిషనర్ తెలిపారు. తాజాగా కొత్త పనులు చేపట్టేందుకు వీలుగా కార్యాచరణ సిద్ధం చేయగలిగామని వివరించారు. రూ.20,500 కోట్ల పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నుంచి పాలనా అనుమతులు కూడా తీసుకున్నామని తెలిపారు. హడ్కో కూడా మరో రూ.11 వేల కోట్లు కూడా రుణం ఇచ్చేందుకు ఆమోదం తెలిపిందని వెల్లడించారు. మొత్తంగా 31 వేల కోట్ల రూపాయల మేర రుణం రాజధాని నిర్మాణాలకు అందుబాటులోకి వస్తుందన్నారు.

**నిధులు ఇచ్చేందుకు ప్రపంచబ్యాంకు సిద్ధం:** కీలకమైన నిర్మాణాలతో పాటు రైతులకు ఇచ్చే ఎల్పీఎస్ లే అవుట్‌లో చేపట్టాల్సిన మౌలిక సదుపాయాలు కూడా ఈ నిధులతోనే పూర్తి చేస్తామని భాస్కర్ అన్నారు. రాజధాని పనుల్లో మానవ వనరులకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు కూడా ప్రపంచబ్యాంకు నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని వెల్లడించారు. ఆర్ 5 జోన్ కారణంగా మాస్టర్ ప్లాన్ లో ఇబ్బందులు వచ్చాయని తెలిపారు. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలోని లబ్ధిదారులకు ఆయా జిల్లాల్లోనే ఇళ్ల స్థలాలు ఇచ్చేలా ప్రణాళిక చేశామని అన్నారు. ఆయా లబ్ధిదారులకు స్థలాలు ఇచ్చేందుకు ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల కలెక్టర్లు ముందుకు రావాలని కోరారు. డీపీఆర్‌లు సిద్ధం చేస్తే అందుకు అనుగుణంగా నిధులు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామని కాటంనేని భాస్కర్ వెల్లడించారు.

# చెవిరెడ్డికి హైకోర్టులో చుక్కెదురు

>>టర్ దాఖలు చేయాలని పోలీసులకు హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ ఈ నెల 24వ తేదీకి వాయిదా వేసింది. పిటిషనర్‌కు అరెస్టు నుంచి రక్షణ కల్పిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. క్వాష్ పిటిషన్‌లో అరెస్టు నుంచి రక్షణ కల్పిస్తూ ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిపై పోక్సో కేసుతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదైంది. మైనర్ బాలికపై అత్యాచారం జరిగిందంటూ అవాస్తవ ఆరోపణలతో ఆయన దుష్ప్రచారం చేశారని బాధితురాలి తండ్రి ఫిర్యాదు చేశారు. దీనిపై చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని ఎర్రావారిపాలెం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. వాస్తవానికి బాధితురాలి తండ్రి ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసినా పోలీసులు వివరాలు బహిర్గతం చేయలేదు. వివరాల్లోకి వెళ్తే.. పదో తరగతి చదువుతున్న దళిత మైనర్ బాలిక స్కూలు నుంచి ఇంటికి వచ్చే దారిలో గాయాలతో పడి ఉండటం సంచలనంగా మారింది.

# సజ్జల భార్గవపై తొందరపాటు చర్యలొద్దు

>> తనపై నమోదైన తొమ్మిది కేసులు కొట్టివేయాలని భార్గవ్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులకు న్యాయస్థానం ఆదేశించింది. అలాగే సజ్జల భార్గవకు రెండు వారాల పాటు అరెస్ట్ నుంచి రక్షణ కల్పిస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సజ్జల భార్గవ రెడ్డి వైకాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాకు సంబంధించి కంటెంట్ తయారు చేసి ఇవ్వడమే కాకుండా, రాష్ట్రంలో ఉన్న ఆ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలు అందరికీ కూడా కంటెంట్‌ను పంపుతున్నారని అనేది ఆరోపణ. వారు వాటిని సోషల్ మీడియాలో పెట్టి ప్రతిపక్ష నేతలను కించపరిచే విధం గా వ్యవహరిస్తున్నారని రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఆయనపై కేసులు నమోదు అయ్యాయి. దీంతో పాటు పులివెందులలో పోలీసులు అరెస్ట్ చేసిన వర్రా రవీందర్ రెడ్డి కూడా తనకు ఈ కంటెంట్ అంతా కూడా తాడేపల్లి నుంచి వస్తుందని సజ్జల భార్గవ రెడ్డి వైకాంగ్రెస్ సోషల్ మీడియాఇన్‌చార్జ్‌గా ఉన్నారని పోలీసుల విచారణలో వర్రా తెలిపారు. ఈ నేపథ్యంలో వర్రా ఇచ్చిన స్టేట్‌మెంట్‌తో పాటు రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో కూడా సోషల్ మీడియా కంటెంట్‌ను సజ్జల ఇవ్వడం వల్లే తమపై అసభ్యకరమైన పోస్టులు పెట్టారని పలువురు ఫిర్యాదు చేశారు. దీంతో సజ్జలపై రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 9 కేసులు నమోదు అయ్యాయి.

దీంతో ఈ కేసులన్నింటినీ కొట్టివేయాలని సజ్జల భార్గవ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అయితే సజ్జల భార్గవ రెడ్డి వైకాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా వ్యవహరించారు. అధికారం కోల్పోయే వరకు కూడా ఆ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా సజ్జల భార్గవ రెడ్డి వ్యవహరించారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది కేసులు నమోదు అయ్యాయి.. మరికొన్ని కేసులను కూడా సజ్జలపై నమోదు చేసే అవకాశం ఉంది. దీంతో ఈ కేసులను కొట్టివేయాలని సజ్జల హైకోర్టును ఆశ్రయించగా.. కేసు విచారణను రెండు వారాలకు ధర్మాసనం వాయిదా వేసింది. ఈ రెండు వారాల్లోపు పోలీసులు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. అప్పటి వరకు భార్గవపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.



సోమవారం చెన్నైలో సింగపూర్ నుంచి వచ్చిన చెస్ ఛాంపియన్ గుకేష్‌తో అతడి తల్లిదండ్రులు

# సిఎంతో పవన్ భేటీ

>> ఎమ్మెల్సీ పదవి ఇస్తారా అనే అంశంపై ప్రధానంగా చర్చ సాగినట్లు తెలుస్తోంది. అంతే కాకుండా మంత్రివర్గంలో మార్పులు,చేర్పులు చేసే ఎలా ఉంటుందనే అంశంపై ఇరువురి మధ్య చర్చలో ప్రస్తావనకు వచ్చిందంటున్నారు. కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు నిక్కచిగా అధికారులకు ఆదేశాల్చిన అంశంపైన, విజన్-2047పైన ఆయన ఆలోచనలను బేటీలో పవన్ సమర్థిస్తూ మాట్లాడినట్లు చెబుతున్నారు.ఇక వంగవీటి రాధాను ఎలా ప్రభుత్వ పరంగా ఉపయోగించుకోవాలనే అంశం వారి మధ్య ప్రస్తావన వచ్చిందంటున్నారు.ఇటీవల జరిగిన నీటి సంఘాల ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించడంపై చంద్రబాబు, పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. సహకార సంఘాల ఎన్నికల్లో ఇదే విధంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు సమాచారం. మరోవైపు నామినేటెడ్ పదవులపైనా చర్చించినట్లు సమాచారం. నామినేటెడ్ పోస్టులకు సంబంధించి జనసేన తరపున మూడో జాబితాను చంద్రబాబుకు డిప్యూటీ సీఎం అందించినట్లు తెలుస్తోంది. పలు పథకాల అమలు, ఇతరంశాలపైన వీరి మధ్య చర్చ జరిగిందంటున్నారు.ఇద్దరూ అర్ధగంటపాటు కీలక అంశాలపై చర్చించిన అనంతరం సచివాలయం నుంచి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెళ్లిపోయారు. ఈ భేటీ అనంతరం సీఎం చంద్రబాబు నేతృత్వంలో 43వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం ప్రారంభమైంది. సమావేశానికి మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# నేడు లోక్‌సభకు 'జమిలి' బిల్లు

>> దించింది. మేఘ్‌వాల్ బిల్లు ప్రవేశపెట్టే సమయంలో మాట్లాడుతూ మరింతసమగ్ర చర్చలకోసం ఈ బిల్లును జాయింట్‌కమిటీకి నివేదించాలని స్పీకర్‌ను కోరతారు. ఇందుకు సంబంధించిన జెపిసి సభ్యుల పేర్లను ఇవ్వాలని కూడా స్పీకర్ కోరతారని పార్టీనేతలు చెపుతున్నారు. రాజకీయ పార్టీలు తమ సభ్యుల వివరాలు ఇవ్వనిపక్షంలో నిబంధనల మేరకు వారు సభ్యత్వం కూడా కోల్పోతారు. బిల్లుప్రవేశపెట్టిన రోజు ముగిసేలోపు స్పీకర్ కమిటీని ప్రకటిస్తారు. ప్రాథమికంగా జెపిసి కాలపరిమితి 90 చరోజులు ఉంటుంది. అవసరమైతే మరింతపొడిగించే అవకాశం కూడా లేకపోలేదు. కేంద్రకేబినెట్ అయితే గతవారంలో రెండు బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదించింది. వన్‌నేషన్ వన్ ఎలక్షన్ క్రమంలో 32 పార్టీలు మద్దతిస్తే 15 పార్టీలు మాత్రం తిరస్కరించాయి. 1951 నుంచి 1967 మధ్యకాలంలో ఈ ఏకకాలంలో ఎన్నికలు నిర్వహణ కూడా జరిగిందని లోక్‌సభ పెద్దలు చెపుతున్నారు. 1983నుంచి ఒకదేశం ఒకే ఎన్నిక వ్యవస్థపై చర్చలు జరుగుతూనే ఉన్నాయి. కాగా ప్రస్తుత శీతాకాల సమావేశాలు ఈనెల 20వ తేదీతో ముగుస్తున్నాయి. ఈలోపే లోక్‌సభలోప్రవేశపెట్టాలన్న లక్ష్యంతో అధికార ఎన్డీయే ప్రభుత్వం ఉంది. ఆ తర్వాతనే జెపిసికి వెళితే లోక్‌సభలో ప్రవేశపెట్టినట్లవుతుందని బిజెపి ప్రధాన లక్ష్యంగా పావులు కదుపుతోంది.

# నేడు రాష్ట్రపతి మంగళగిరి రాక

>> బహూకరిస్తారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతితోపాటు రాష్ట్ర గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా పాల్గొంటారు. కార్యక్రమం అనంతరం రాష్ట్రపతి విజయవాడ విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి హైదరాబాద్‌కు ప్రయాణమవుతారు. ఈ నేపథ్యంలో పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎయిమ్స్ మంగళగిరి పరిసరాల చుట్టూ పోలీసు పహారా ఏర్పాటు చేశారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 16/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 636457
2nd Prize Rs.7000/- 41645
3rd Prize Rs.3500/-
20761 27853 31646 39520 49125
67230 69107 70093 71360 97173
4th Prize Rs.200/-
1184 1283 1867 2755 3508
4060 4559 6571 7351 7742
5th Prize Rs.100/-
0845 1006 3835 5694 5853
6696 6835 7510 8953 9349
6th Prize Rs.50/-
0054 1999 3509 4939 6751 8687
0111 2150 3526 5174 6816 8799
0267 2234 3626 5201 7059 8854
0342 2417 3661 5216 7203 9038
0584 2617 3706 5241 7284 9130
0603 2671 3717 5290 7357 9193
0644 3002 3749 5356 7397 9514
0729 3067 4055 5378 7426 9543
0806 3121 4082 5968 7471 9634
0889 3123 4208 5969 7897 9757
1096 3185 4213 6001 7907 9765
1106 3226 4218 6288 7986 9810
1134 3303 4239 6331 8138 9893
1175 3318 4304 6402 8323 9910
1197 3357 4425 6498 8470 9941
1441 3394 4633 6716 8501
1611 3494 4890 6743 8649

SINGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 828101
2nd Prize Rs.7000/- 75433
3rd Prize Rs.3500/-
00892 06848 19697 51751 66900
79310 81800 85109 89058 94092
4th Prize Rs.200/-
1205 2132 2267 4110 4457
6881 7516 7875 8567 8875
5th Prize Rs.100/-
0553 2036 4150 5592 5651
6079 6729 7051 9422 9971
6th Prize Rs.50/-
0066 2133 4462 5481 7168 8837
0195 2205 4569 5504 7217 8853
0382 2437 4581 5542 7223 8892
0810 2666 4645 5561 7232 8905
0967 2687 4775 5765 7461 9157
0987 3134 4793 5767 7466 9406
1094 3213 4829 6040 7504 9552
1188 3222 4959 6201 7515 9553
1193 3435 5021 6380 7540 9675
1369 3852 5047 6467 7828 9760
1545 3879 5064 6483 7908 9774
1564 3922 5242 6591 8089 9858
1577 4193 5264 6602 8174 9880
1744 4204 5274 6706 8323 9889
1982 4205 5388 6764 8502 9890
2077 4206 5399 6895 8548
2110 4226 5478 6997 8763

THE GOVERNMENT OF BODOLAND
Results of 16/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 982548
2nd Prize Rs.7000/- 61400
3rd Prize Rs.3500/-
02789 23425 32021 46707 67832
73438 87852 88617 89316 95869
4th Prize Rs.200/-
0213 0692 1113 3042 5322
5563 5753 6874 7168 8420
5th Prize Rs.100/-
1224 1504 1736 2807 3707
3916 5066 6412 8013 8880
6th Prize Rs.50/-
0156 2406 4380 5249 7006 8628
0172 2817 4418 5293 7075 8640
0174 2855 4432 5338 7318 8761
0187 3046 4438 5440 7498 9333
0358 3093 4707 5518 7539 9427
0538 3106 4736 5742 7554 9440
0698 3178 4765 6118 7603 9488
1014 3352 4851 6150 7610 9503
1016 3375 4862 6269 7634 9552
1173 3490 4863 6281 7709 9622
1385 3840 4985 6282 8045 9644
1756 3900 5027 6320 8221 9664
1810 3932 5049 6434 8344 9693
1966 4067 5144 6479 8377 9784
2181 4241 5153 6687 8434 9800
2195 4281 5205 6767 8440
2216 4306 5243 6860 8456

NALLANERAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 335969
2nd Prize Rs.7000/- 86844
3rd Prize Rs.3500/-
00978 06078 13550 37191 45558
46773 54033 59198 87963 97468
4th Prize Rs.200/-
0170 4461 5014 5336 6320
6487 6500 7506 8021 8335
5th Prize Rs.100/-
0747 1249 4725 6683 7433
8526 8723 9071 9226 9357
6th Prize Rs.50/-
0022 1873 3524 5389 6918 8648
0143 1905 3621 5497 6966 8702
0330 2027 3708 5529 7025 8730
0556 2100 3814 5569 7159 8764
0567 2154 3939 5704 7175 8901
0568 2237 4118 5868 7679 9002
0610 2244 4234 5944 7685 9118
0631 2268 4275 6031 7854 9119
0736 2364 4547 6166 7897 9125
1053 2626 4634 6175 7924 9192
1132 2703 4683 6183 8005 9316
1229 2716 4760 6224 8080 9323
1248 3173 5034 6226 8089 9480
1368 3193 5187 6417 8112 9772
1432 3245 5259 6449 8452 9935
1548 3336 5265 6660 8588
1818 3497 5378 6905 8603

KUIL SERIES Dr No:25
1st Prize Rs.100000/- 196826
2nd Prize Rs.7000/- 47191
3rd Prize Rs.3500/-
12092 15383 33996 39330 53328
58951 60956 77153 83729 99883
4th Prize Rs.200/-
0108 0215 3797 3866 6456
7004 7693 7877 8416 8855
5th Prize Rs.100/-
0318 0804 0865 1046 1245
2133 3633 5175 7311 8864
6th Prize Rs.50/-
0091 1917 3987 5720 7187 9118
0101 1918 4240 5891 7259 9125
0273 2062 4437 5899 7704 9150
0295 2087 4514 5977 7721 9161
0401 2120 4815 6236 7847 9184
0520 2477 4873 6363 8199 9428
0540 2672 5139 6411 8300 9449
0661 2852 5145 6467 8549 9549
0706 2862 5150 6726 8625 9774
1030 3077 5167 6822 8685 9818
1298 3218 5332 6830 8910 9839
1337 3242 5438 6863 8916 9852
1423 3432 5479 6906 8979 9902
1458 3666 5574 7116 8990 9927
1595 3692 5595 7130 9015 9972
1646 3768 5598 7138 9101
1810 3800 5698 7149 9114

ROSA SERIES Dr No:25
1st Prize Rs.100000/- 252890
2nd Prize Rs.7000/- 89503
3rd Prize Rs.3500/-
08094 35482 52458 52946 61697
71282 89680 90354 94558 95043
4th Prize Rs.200/-
0503 1331 1963 3669 3767
3809 7429 7577 7643 9496
5th Prize Rs.100/-
1234 1281 2315 2647 2923
5174 5897 6602 7353 8275
6th Prize Rs.50/-
0469 2243 3997 5554 7015 8648
0514 2313 4090 5615 7170 8719
0563 2464 4153 5621 7402 9075
0716 2468 4310 5642 7562 9111
0764 2479 4477 5665 7654 9184
0773 2506 4498 5831 7767 9189
0922 2548 4523 6079 7779 9252
1005 2561 4542 6125 7851 9407
1020 2862 4702 6367 7868 9591
1052 2908 4968 6385 7873 9603
1477 2910 4976 6395 7986 9658
1704 3009 4996 6433 8035 9841
1810 3115 5005 6438 8183 9844
1829 3174 5278 6462 8277 9896
1830 3461 5305 6583 8360 9960
2098 3560 5415 6868 8397
2150 3904 5484 6920 8581

KUMARAN SERIES Dr No:25
1st Prize Rs.100000/- 743746
2nd Prize Rs.7000/- 32423
3rd Prize Rs.3500/-
04896 15652 16284 34207 37591
41111 64645 80116 91718 92759
4th Prize Rs.200/-
1220 1949 2755 4830 5653
6354 7509 8259 8404 9200
5th Prize Rs.100/-
0226 4160 4395 4799 4891
6407 7114 8185 8521 9404
6th Prize Rs.50/-
0089 2046 3413 5129 6638 8489
0145 2082 3449 5195 6675 8530
0641 2097 3531 5279 6790 8660
0657 2233 3717 5449 7083 8764
0661 2239 3752 5680 7122 8897
0670 2319 3767 5718 7173 9098
0818 2330 3885 5719 7310 9204
0837 2344 3966 5749 7514 9245
0894 2381 4063 5843 7566 9369
1092 2452 4366 5956 7752 9402
1174 2483 4659 6062 7782 9593
1584 2704 4670 6066 7812 9641
1631 2936 4750 6084 7931 9739
1739 2978 4769 6230 7962 9794
1913 3240 4854 6388 8019 9949
2005 3305 4971 6486 8158
2018 3365 5126 6566 8320

VISHNU SERIES Dr No:25
1st Prize Rs.100000/- 136615
2nd Prize Rs.7000/- 46639
3rd Prize Rs.3500/-
06507 10892 21484 30895 32808
42217 45538 65323 67770 69587
4th Prize Rs.200/-
1468 1597 3370 4178 5041
5923 8436 8729 9201 9439
5th Prize Rs.100/-
2975 3426 4642 4788 5086
6270 7680 8876 9204 9301
6th Prize Rs.50/-
0160 2324 3984 5646 7319 8530
0234 2383 4092 5722 7345 8703
0362 2396 4131 5752 7353 8747
0535 2406 4221 5879 7372 8784
0650 2513 4261 5937 7440 8900
0850 2594 4554 6075 7457 9168
1205 2623 4621 6099 7533 9312
1365 2839 4740 6108 7589 9366
1400 2901 4775 6111 7620 9454
1401 2949 4871 6152 7781 9501
1442 3086 4982 6251 7861 9509
1451 3187 4990 6307 7913 9626
1668 3292 5091 6436 8010 9731
1821 3440 5118 6465 8225 9748
2018 3604 5154 6730 8233 9756
2123 3667 5423 7161 8290
2200 3860 5522 7240 8382

DEAR SERIES Dr No:25
1st Prize Rs.100000/- 516899
2nd Prize Rs.7000/- 76358
3rd Prize Rs.3500/-
02597 10247 16664 54393 60653
61860 64300 82085 96281 97383
4th Prize Rs.200/-
1237 2767 3010 3693 4085
4389 7549 8136 9545 9988
5th Prize Rs.100/-
0168 1107 2274 3964 4237
5919 6467 6613 7023 7619
6th Prize Rs.50/-
0259 2092 4079 5680 7546 9059
0280 2270 4104 5685 7737 9097
0424 2437 4240 5891 7826 9190
0506 2535 4252 6055 7843 9212
0538 2571 4312 6157 8069 9246
0540 2603 4383 6186 8272 9255
0550 2839 4519 6320 8413 9269
0654 2942 4790 6393 8656 9289
0979 2988 4835 6445 8677 9378
1016 3086 4866 6571 8698 9405
1088 3250 4898 6654 8762 9430
1145 3441 4965 6716 8763 9763
1399 3542 5046 6767 8807 9770
1437 3555 5247 6781 8835 9901
1452 3749 5362 6883 8873 9997
1470 3778 5438 7032 9005
1846 3845 5604 7325 9048

THANGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 492720
2nd Prize Rs.7000/- 68919
3rd Prize Rs.3500/-
03244 03607 48060 65381 69541
86215 87459 91989 93925 97521
4th Prize Rs.200/-
1087 1171 1254 1829 3716
5254 6391 7804 8996 9024
5th Prize Rs.100/-
0787 0862 1264 2016 2701
3480 6060 6457 7896 9650
6th Prize Rs.50/-
0034 1549 3392 4976 6754 8753
0078 2121 3522 4977 6796 8847
0194 2126 3532 5019 6942 9195
0239 2140 3618 5157 6966 9238
0293 2238 3722 5290 7074 9324
0329 2291 3786 5469 7149 9355
0517 2427 3803 5759 7544 9506
0574 2523 3812 5906 7549 9509
0656 2655 3864 6027 7733 9529
0881 2660 3876 6045 7882 9545
0960 2789 3947 6118 8209 9582
0973 2825 4103 6146 8306 9609
1190 2955 4116 6252 8322 9654
1206 3016 4410 6396 8537 9684
1298 3085 4579 6405 8642 9931
1450 3274 4660 6431 8647
1476 3323 4707 6666 8747

SWARNALAXMI SERIES Dr No:25
1st Prize Rs.100000/- 173102
2nd Prize Rs.7000/- 95236
3rd Prize Rs.3500/-
16202 27672 38897 49352 51120
51954 62405 73607 84186 84392
4th Prize Rs.200/-
0102 0348 0469 1271 2513
2689 3620 6331 7642 8987
5th Prize Rs.100/-
0908 1222 1723 2104 5782
5986 6774 7882 8522 9723
6th Prize Rs.50/-
0250 1797 3739 5315 6430 8615
0301 1863 3880 5406 6561 8721
0319 1881 4182 5426 7052 8743
0457 2249 4294 5434 7084 8771
0479 2282 4371 5446 7277 8899
0513 2518 4522 5623 7430 8944
0561 2550 4559 5689 7455 8975
0624 2839 4662 5803 7534 9161
0638 3159 4744 5830 7552 9197
1051 3237 4840 5846 7862 9199
1125 3427 4969 5877 8077 9404
1403 3442 5081 5889 8153 9455
1429 3452 5175 6037 8322 9550
1697 3506 5188 6039 8369 9657
1718 3714 5193 6106 8370 9871
1727 3733 5276 6320 8491
1792 3734 5295 6367 8584

LION SERIES Dr No:25
1st Prize Rs.100000/- 859114
2nd Prize Rs.7000/- 61973
3rd Prize Rs.3500/-
15930 26423 37459 48785 59500
59838 61482 72694 83252 83875
4th Prize Rs.200/-
0225 1919 2057 2802 3317
4959 5632 7108 8698 9693
5th Prize Rs.100/-
0132 2038 3485 5723 5847
6044 6840 8328 9243 9412
6th Prize Rs.50/-
0103 2093 4576 5512 6872 8568
0120 2189 4623 5640 6947 8612
0372 2347 4723 5687 7364 8634
0505 2357 4823 5694 7472 8713
1107 2374 4824 5828 7483 8748
1132 2647 4876 5873 7643 8878
1210 2994 4877 5996 7672 8934
1249 3011 4880 6091 7823 9234
1263 3474 4924 6123 7869 9238
1273 3477 5136 6234 7911 9283
1294 3557 5222 6236 8312 9413
1322 4075 5234 6237 8458 9473
1435 4123 5296 6273 8471 9593
1601 4198 5432 6487 8472 9812
1774 4289 5440 6503 8476 9850
1781 4373 5453 6629 8496
1978 4448 5495 6726 8510


# మోహన్‌బాబు గన్ పోలీసులకు సరెండర్

>> మేరకు సిఐ గన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కాగా సోమవారం మోహన్‌బాబు హైదరాబాద్ నుండి శ్రీవిద్యానికేతన్‌లోని తమ నివాసానికి చేరుకున్నారు.

**మీడియా ప్రతినిధులపై దాడి కేసులో ఆరుగురు గుర్తింపు:** చంద్రగిరి మండల పరిధిలోని ఏ.రంగంపేట వద్ద గల శ్రీవిద్యానికేతన్ విద్యా సంస్థల వద్ద ఈ నెల 9న మీడియా ప్రతినిధులపై మోహన్‌బాబుకు చెందిన బౌన్సర్లు దాడికి పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో బాధిత రిపోర్టర్ ఉమాశంకర్ బౌన్సర్లపై చర్యలు తీసుకోతతవాలని కోరుతూ చంద్రగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో దర్యాప్తు ప్రారంభించిన సిఐ సుబ్బరామిరెడ్డి దాడికి పాల్పడిన వారిలో 6 మందిని గుర్తించినట్లు తెలిసింది. అయితే ఇప్పటి వరకూ ఎవరికీ ఎటువంటి నోటీసులు ఇవ్వలేదని సిఐ తెలిపారు.

# చంద్రబాబు పబ్లిసిటీ స్టంట్

>> తీసుకున్నా లేక గతంలో 10 ఏళ్ల లెక్కలు తీసుకున్నా ఏ రాష్ట్రమైనా ఏ దేశమైనా ద్రవ్యోల్బణం వల్ల సహజంగావచ్చే పెరుగుదల వల్ల వృద్ధిచెందుతూ ఉంటుంది. కానీ సంపద సృష్టి ఎప్పుడూ చేయని బాబు, ఎప్పుడూ ప్రభుత్వ ఆస్తులను అమ్మేసి సంపద ఆవిరిచేసి ఈ బాబు. ఆ పెరుగుదల తన వల్లే అని చెప్పుకుంటూ ఉంటారు.అందుకే ఈ మోసగాడిని మాత్రమే 420అని అంటారని జగన్ అన్నారు.

# భారత్‌కు ముప్పుతెచ్చే శక్తులను అనుమతించం

>> భారత్‌కూడా ఆందోళన వ్యక్తంచేసింది. తమ ప్రాదేశిక ప్రాంతాన్ని భారత రక్షణకు ప్రశ్నార్థకంగా మారనీయబోమని శ్రీలంక అధ్యక్షుడు స్పష్టంచేసారు. చైనా హిందూమహాసముద్రంలో తన కార్యకలాపాలను ముమ్మరంచేస్తున్నవేళ శ్రీలంక అధినేత చేసిన ప్రకటన రెండుదేశాలమధ్య దౌత్యబంధం మరింత పటిష్టంచేసినట్లయింది. చైనా తన 100 కోట్ల డాలర్లరుణాన్ని దశలవారీగా తీర్చుకునేందుకువీలుగా హంబన్‌తొట్టయి ఓడరేవును 99 ఏళ్లకు లీజుకు తీసుకున్న సంగతి తెలతిసిందే. తదనంతరం వెనువెంటనే డ్రాగన్ తన కార్యకలాపాలుప్రారంభించింది. అనేక సందర్భాల్లో తమ శాటిలైట్, బాలిస్టిక్ క్షిపణి ట్రాకింగ్ నౌక యువాన్‌వాంగ్5ను హంబన్‌తొట్టె రేవులో మొహరించింది. ఈ ప్రాంతం భారత్‌కుఅత్యంత సమీపంలో ఉండటంతోపాటు భారతరక్షణ వ్యవస్థను మొత్తం ఈ నిఘా నౌక పసిగట్టే ప్రమాదం ఏర్పడింది. ఎక్కడెక్కడ స్థావరాలున్నాయో కూడా ఈ నౌకలోని శాటిలైట్‌సమాచారం సేకరిస్తుందని తెలియడంతో భారత్ వెంటనే తనఅభ్యంతరాలను లేవదీసింది. మొదట భారత్ వ్యతిరేకించడంతో నిలిపివేసిన శ్రీలంక తర్వాత కొంత మెత్తబడటంతో అప్పటినుంచి ,చైనా నిఘానౌకలు శ్రీలంక జలాల్లో తరచూ తిరుగాడుతూ కనిపించాయి. విదేశీ శాటిలైట్లు, వైమానిక ఆస్తులు, క్షిపణి వ్యవస్థలను మొత్తం ఈనౌకలోని శాటిలైట్‌వ్యవస్థ పసిగడుతుంది.సాలీనా పదికోట్ల డాలర్లుచెల్లించేవిధంగా చైనాకు శ్రీలంక 1.7 బిలియన్ డాలర్ల రుణాన్ని చెల్లించాల్సి ఉంది. అందుకుప్రతిగా ఓడరేవును అభివృద్ధిచేస్తామన్న సాకుతో హంబన్‌తొట్టెను 99 ఏళ్లకు లీజుతీసుకుంది. ఈ విషమై తరచూ భారత్ తన అభ్యంతరాలు వ్యక్తం చేస్తూనే ఉంది. ఇపుడు న్యూఢిల్లీకి వచ్చిన అనురకుమార దిస్సనాయకే శ్రీలంక వైఖరిని తేటతెల్లంచేయడంతో భారత్ శ్రీలంకలమధ్య మరింత సన్నిహిత సంబంధాలకు తెరతీసింది. అంతేకాకుండా భారత ప్రధాని నరేంద్రమోడీ సమక్షంలోనే శ్రీలంక అధ్యక్షుడు దిస్సనాయకే ఈ ప్రకటన చేయడం రెండుదేశాలమధ్య ఉన్న లోతైన సంబంధాలకు నిదర్శనంగా ఉంటాయని చెప్పుకోవచ్చు.

# భూమికి అతి సమీపం నుంచి రెండు గ్రహశకలాల పయనం

**న్యూయార్క్, డిసెంబరు 16:** భారీగ్రహశకలాలు రెండు భూమికి అతి సమీపంనుంచి ప్రయాణి స్తున్నట్లు అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా ప్రకటించింది. ఈరెండుకూడా సోమవారం భూమివైపునుంచి అత్యంత సమీపంలో దూసుకువెళ్లాయని వెల్లడించింది. అయితే భూమికి ఎలాంటి ముప్పులేదని శాస్త్రవేత్తలు తెలిపారు. గ్రహశకలాల ట్రాకింగ్, అప్రమత్తత విషయంలో అవగాహన పొందవచ్చని వివరించారు.



భూమికి సమీపంగా వచ్చే రెండు గ్రహశకలాల్లో ఒకటి 2024 ఎక్స్‌వై5 పరిమాణం 71 అడుగులవెడల్పు ఉన్నట్లు తెలిపింది. గంటకు 10,805 మైళ్ల వేగంతో వెళ్లే ఈగ్రహశకలం భూమికి దాదాపు 21,80,000 మైళ్ల దూరంనుంచి ప్రయాణిస్తుందని కూడా తెలిపింది. చంద్రుడి దూరంకంటే 16 రెట్లు ఎక్కువ దూరంనుంచే ఈ గ్రహశకలం వెళ్లినట్లు చెపుతున్నారు. ఇక 2024 ఎక్స్‌వై కంటే 2024 ఎక్స్‌బీ6 గ్రహశకం కొంత చిన్నదని, దీని వ్యాసం 56 అడుగులుగా ఉందని తెలిపింది. గంటకు 14,780 మైళ వేగంతో భూమికి సుమారు 41,50,000 మైళ్ల దూరంనుంచి వెళుతోందని వివరించింది. ఇలాంటి గ్రహశకలాలు సౌర వనయవస్థ ఆరంభానికి సంబం దించినవని సుమారు 4.6 బిలియన్ సంవత్సరాలక్రితమే ఏర్పడినట్లు నాసా వివరించింది. ఇలాంటి వాటిని అధ్యయనంచేయడంవల్ల భూమి మూలాలు, విశ్వం, చరిత్రకు సంబం దించిన వివరాలు తెలుస్తాయని నాసా శాస్త్రవేత్తలు ధీమా వ్యక్తంచేసారు. కాగా భూమికి సమీపంలో ఉన్న వస్తువులను పరనయవేక్షించేందుకు అధునాతన వ్యవస్థలను నాసా వినియోగించుకుంటున్నది.

## వారం - వర్జ్యం

తేది : 17-12-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
విదియ ఉ.10.57
పునర్వసు రా.12.43
వర్జ్యం : మ.12.58-2.32
దు.ఉ.8.51-9.35, 2) రా.10.10-10.54
శుభసమయం : ఉ.7.00-7.30,
సా.4.39-6.15
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** స్పెక్యులేషన్ జోలికి పోకుండా ఉండటం అన్ని విధాలా మంచిది. పనులు నిదానంగా పూర్తవుతాయి.

**వృషభం :** వృత్తి ఉద్యోగాలలో, వ్యాపారంలో మీకు సమానస్థాయి పోటీగా కొన్ని సంఘటనలు ఎదురుకావచ్చు.

**మిథునం:** అన్ని విషయాలను బాగా ఆలోచించి మొదలుపెట్టడం నిర్ణ ర్ధించడం మంచిది.

**కర్కాటకం :** డబ్బు లేదా విలువైన వస్తువుల రవాణాలో మెళకువతో సంచరించండి. వాహనయోగం.

**సింహం:** మాతృ సంబంధీయ వర్గీయుల నుండి సహాయ సహకారాలు లభిస్తాయి. ప్రయాణాలు.

**కన్య :** పైరవీలు చేసే వారికి దూరంగా ఉండండి. కృషిలోపం లేకుండా జాగ్రత్తలు వహించండి.

**తుల :** ఎన్నాళ్ళుగానో ముడిపడిని స్థిరాస్తి వ్యవహారంలో మీకనుకూలంగా నిర్ణయం తీసుకోబడుతుంది.

**వృశ్చికం:** వివాహాది శుభకార్యాలకు చేసే ప్రయత్నాలు ఆశాజనకంగా వుంటాయి. సోదరుల కలయిక.


**ధనుస్సు:** మీరు కేంద్రీకరించి తలపెట్టిన ప్రతి పని కార్యరూపం దాలుస్తుంది. మీ ఆలోచనలు ఫలిస్తాయన్నమాట.

**మకరం:** స్వయం వృత్తిలో ఉన్నవారికి ఉన్న ఫకంగా పెనుమార్పులు జరగకపోయినా అభివృద్ధి క్రమంగా వృద్ధి వుంటుంది.

**కుంభం:** నివసించే గృహము లేదా వ్యాపార స్థలము మొదలైన వాటికి తలపెట్టిన మార్పులకు అనుకూలం.

**మీనం :** కుటుంబంలో తలపెట్టిన శుభకార్య ప్రయత్నాలు సానుకూలపడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## పిఠాపురం ఆసుపత్రిలో ఇక 100పడకలు

### డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధిం** పిఠాపురం నియోజకవర్గ ప్రజల కల నెరవేరిందరి . ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. సోమవారం ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో తన నియోజకవర్గంలో ఈ ఆస్పత్రి చేసేందుకు సహకరించిన సీఎం చంద్రబాబుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. వాగ్దానాలను ఇవ్వడమే కాకుండా అమలు చేయడం ఎన్డీఏ కూటమి ప్రభుత్వ కీలక ఉద్దేశమన్నారు. ఇక పిఠాపురం ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల సామర్థ్యం కలిగిన ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తున్నారు. దీనికోసం ప్రభుత్వం సోమవారం జీవో ఎంఎస్ 156 నంబరుతో ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పిఠాపురం ఆస్పత్రి సామర్థ్యం పెరగడంతో పాటు ప్రత్యేక సౌకర్యాలు, అదనపు సిబ్బంది రానున్నారు.

ఆసుపత్రిలో సౌకర్యాల కల్పన, వసతుల పెంపు కోసం రూ.38.32 కోట్లను ప్రభుత్వం విడుదల చేస్తుంది. పెంచిన పడకలకు అవసరమైన ప్రత్యేక భవనాలు, ఆపరేషన్ థియేటర్లు, వార్డులు, కావలసిన ప్రత్యేకమైన సౌకర్యాల కల్పనకు ఈ నిధులను వెచ్చిస్తారు.

# వైకుంఠ ఏకాదశి సందర్భంగా పదిరోజులు సిఫార్సులు చెల్లవు!

## - రాజ్యాంగపరిధిలోని విఐపిలు స్వయంగా వస్తేనే బ్రేక్ దర్శనాలు

## - జనవరి 10వతేదీ నుండి 19వరకు వైకుంఠద్వార దర్శనం

**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసం పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న జనవరిలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తోంది. వైష్ణవాలయాలలో ధనుర్మాసంలో ఏకాదశిఘడియలు వైకుంఠ ఏకాదశిగా అత్యంత పవిత్రంగా భావిస్తారు. జనవరి 10వతేదీ శుక్రవారం నుండి 11న శనివారం వైకుంఠ ద్వాదశి ఘడియలతో బాటు 19వతేదీ ఆదివారం వరకు పవిత్రమైన మోక్షమార్గం "వైకుంఠద్వారం"తెరచి భక్తులకు దర్శనం కల్పించనున్నారు. ఇందుకు జనవరి 10వతేదీ శుక్రవారం తెల్లవారుజామున శ్రీవారిఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వారాలను ఆగమోక్తంగా ఆలయ అర్చకులు తెరిచి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రాజ్యాంగపరిధిలోని ప్రముఖులను, విఐపిలను అనుమతినిస్తారు. ఉదయం 4.30గంటల నుండి సామాన్యభక్తులకు మోక్షమార్గంలో మూలవిరాట్టుతో బాటు వైకుంఠద్వారం దర్శనం చేయించేలా టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి కార్యాచరణ రూపొందించారు. ఇప్పటికే తిరుమల ఆలయం పరిసరాల్లో శుభ్రం చేసి కొండ ముస్తాబు చేస్తున్నారు. వైకుంఠద్వార దర్శనాలను రానున్న ఏడాదిలో కూడా ప్రముఖులకు హారతి లేని లఘు దర్శనం అమలుచేసి తదనంతరం భక్తులకు మహాలఘు దర్శనం చేయించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఆన్‌లైన్‌లో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు, శ్రీవాణి విఐపి బ్రేక్ దర్శనాలటిక్కెట్లు విడుదల చేయనున్నారు. సామాన్యభక్తులకు వైకుంఠద్వారదర్శనం కల్పించేందుకు వీలుగా తిరుపతి,తిరుమలలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనం టోకెన్లు దాదాపు 4.50లక్షల వరకు జారీచేయడానికి కార్యాచరణ రూపొందించారు.

**-జనవరి 10న స్వర్ణరథం, 11న చక్రస్నానం:** పవిత్రమైన దనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన తిరుమలలో జనవరి 10న ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు స్వర్ణరథం ఊరేగుతుంది. శ్రీదేవిభూదేవిసమేతంగా మలయప్పస్వామివారు విశేష అలంకరణలో స్వర్ణరథాన్ని అధిరోహించి ఆలయ మాఢవీదుల్లో ఊరేగనున్నారు. కాగా 11వతేదీ శనివారం ద్వాదశిరోజు పవిత్ర పుష్కరిణిలో స్వామివారి చక్రత్తాళ్వార్‌కు చక్రస్నాన మహోత్సవం జరిపిస్తారు.

**-ఆ పదిరోజులు సిఫార్సులకు చెక్:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన మోక్షమార్గం వైకుంఠద్వారం తెరచి ఉంచే పదిరోజులు పాటు సిఫార్సు లేఖలు స్వీకరించడం లేదని టిటిడి ఇప్పటికే ప్రకటించింది. తదనుగుణంగా సామాన్యభక్తులకు టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేస్తారు. అంతేగాక టిక్కెట్,టోకెన్లు లేని భక్తులను ఆలయంలోపలకు అనుమతించరు. వైకుంఠ ఏకాదశి(జనవరి 10)రోజు మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ టిటిడి ఛైర్మన్లు, మాజీ బ్యూరోక్రాట్లుకు దర్శనాలు ఉండవని టిటిడి సంచలన ప్రకటన చేసింది. అయితే వైకుంఠ ద్వాదశి జనవరి 11వతేదీ నుండి తొమ్మిదిరోజులు(జనవరి 19వరకు)వీరికి వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తామని తెలిపింది.

# తిరుమల సమాచారం

## నేటి నుండి గోదా తిరుప్పావై ప్రవచనాలు - సుప్రభాతసేవ రద్దు



**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతిరోజూ తెల్లవారుజామున వైఖానస ఆగమోక్తంగా నిర్వహించే సుప్రభాతసేవ స్థానంలో ధనుర్మాసంలో గోదా తిరుప్పావై ప్రవచనాలు పారాయణం ఆరంభమయ్యాయి. దీంతో నెలరోజులు పాటు సుప్రభాతసేవ రద్దయ్యింది. సుప్రభాతం స్థానంలో పవిత్రమైన గోదాదేవి తిరుప్పావై పాశురాల్ల ప్రవచనంతో ఆలయ అర్చకులు, జీయంగార్లు దేవదేవుడ్ని మేల్కొలుపుతారు. ఆలయంలో సోమవారం వేకువజామున సుప్రభాతసేవ నిర్వహించారు. 17వతేదీ (నేటినుండి) ధనుర్మాసం ఆరంభం కానుండటంతో తిరుప్పావై ప్రవచనాలు చేస్తారు. నెలరోజులపాటు రోజుకో తిరుప్పావై ఏకాంతంగా ప్రవచనంతో స్వామివారిని మేల్కొలపనున్నారు. తిరుమలలోనే పెద్దజీయంగారి మఠంలో ఉదయం 6గంటల నుండి 8గంటల వరకు తిరుప్పావై పాశురాలను పారాయణం చేస్తారు. 2025 జనవరి 14వరకు తిరుమలేశుని ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలు పారాయణం చేస్తారు.

## 30నుండి అధ్యయనోత్సవాలు

**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11రోజుల ముందు దివ్యప్రబంధ అధ్యయనంగా పిలిచే అధ్యయనోత్సవాలు ఈనెల 30వతేదీ సోమవారం నుండి మొదలవుతున్నాయి. రానున్నజనవరి 23వ తేదీ వరకు అధ్యయనోత్సవాలు వైభవంగా జరిపిస్తారు. స్వామివారి ప్రాశస్త్యంపై 12మంది ఆళ్వార్లు రచించిన దివ్యప్రబంధ పాశురాలను శ్రీవైష్ణవ జీయంగార్లు గోష్టిగానం చేస్తారు. ఆళ్వార్ దివ్యప్రబంధంలోని 4వేల పాశురాలను 25రోజుల పాటు తిరుమలేశుని ఆలయంలోపల రంగనాయకుల మండపంలో వైష్ణవులు పారాయణం చేస్తారు. తొలి 11రోజులు పగల్‌పత్తుఅని, మిగిలిన 10రోజులు రాపత్తుఅని వ్యవహరిస్తారు. 22వరోజున కణ్ణినున్ శిరుత్తాంబు, 23వరోజు రామానుజ నూట్రందాది. 24వరోజులు స్వామివారి శాత్తుమొర, 25వరోజు అధ్యయనోత్సవాలు పూర్తవుతాయి.

## సేవలు బావున్నాయి - ఛైర్మన్ నాయుడుతో శ్రీవాణి ట్రస్ట్ భక్తులు



**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి పలు రకాలుగా విమానాల్లో తిరుపతికి చేరుకుంటున్న భక్తులకు విమానాశ్రయంలో శ్రీవాణిట్రస్ట్ బ్రేక్ దర్శనాల టిక్కెట్లు జారీ సేవలు బావున్నాయని పలువురు సంతృప్తి వ్యక్తం చేశారు. ఎలాంటి సిఫార్సుతో పనిలేకుండా నేరుగా తిరుపతికి వచ్చే దాతలు, భక్తులకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉందని ప్రయాణీకులు టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుతో అభిప్రాయం పంచుకున్నారు. సోమవారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయంలోని శ్రీవాణి బ్రేక్ దర్శనాల కౌంటర్‌ను టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు తనిఖీ చేశారు. ఇక్కడ సిబ్బంది ప్రయాణీకులకు టిక్కెట్లు జారీచేసే విధానం, వారిపట్ల మెలిగే తీరును గమనించారు. భక్తులకు అందిస్తున్న సౌకర్యాలు, సదుపాయాలను స్వయంగా ఛైర్మన్ అడిగి తెలుసుకున్నారు. భక్తులు కూడా సేవలపట్ల సంతోషం చెందారు. రోజువారీగా ఆఫ్‌లైన్‌లో 200 టిక్కెట్లు శ్రీవాణిట్రస్ట్ బ్రేక్ దర్శనాలు జారీచేస్తున్న విషయం తెలిసిందే. ఈ టిక్కెట్లు ఎన్ని అందుకుంటున్నారు, ఎన్ని మిగులుతున్నాయనే వివరాలు రాబట్టారు. సిబ్బంది సేవలపట్ల ఛైర్మన్ నాయుడు అభినందనలు తెలిపారు.

## గౌరమ్మ గ్రామోత్సవం - ధనుర్మాసం ప్రారంభం



ధనుర్మాసం సందర్భంగా పట్టణంలో అమ్మవారి ఊరేగింపు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 16 ప్రభాతవార్త** దక్షి కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో నెల నెలా ఓ ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో ధనుర్మాసం నెల రోజుల పాటు గౌరమ్మను గ్రామోత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ ఏడాది ధనుర్మాసం ప్రారంభం సోమవారం రావటంతో ఎంతో ప్రత్యేకత చోటు చేసుకుంది. అమ్మవారికి ప్రత్యేక ఆలంకారం జరిపారు. బంగారు చీర వజ్రాల కిరీటం అలంకారం జరిపారు. ధనుర్మాసం సందర్బంగా అమ్మవారు గొబ్బెమ్మగా అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. అలంకార మండపంలో దేవేరిని కన్నుల పండువగా అలంకరించి బోయిలు మోసుకుంటూ శివయ్య మండపం నుంచి రాజగోపురం గుండా వాహనాల మండపం వద్దకు చేర్చారు. అక్కడ నుంచి వాహనంపై అమ్మవారిని గ్రామోత్సవం నిర్వహించారు. రెండేళ్ల తరువాత గొబ్బెమ్మ పట్టణంలో గ్రామోత్సవం రావటంతో ఇంటింటా నాలుగుమాడావీధుల్లో అమ్మవారికి హారతులందించి మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవంతోపాటు ఆలయానికి చెందిన ఇన్స్పెక్టర్లు హాజరయ్యారు . శ్రీకాళహస్తీశ్వ రాలయంలో ధనుర్మాసం సందర్బంగా దర్శన వేళలు మార్పు చేసినట్లు ఇఓ వికె సాగర్‌బాబు ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం నుంచి వచ్చే నెల 15 వరకు దర్శన వేళలను ఉత్సవాల వివరాల్ని ఇఓ టి.బాపిరెడ్డి వివరించారు. నెల రోజుల పాటు దర్శన వేళలకు సంబంధించి వివరిస్తూ వేకువ జాము 3గంటలకు పురవీదుల్లో జేగంట పంపుట. 4గంటలకు మంగళవాయిద్యాలు,, 4.15 గంటలకు తిరుమంజనం 4.30గంటలకు గోపూజ, పళ్ళియార, తేవారం ఉంది. 5గంటలకు ప్రధమ కాలభికేం,(సేవలుండవు) 6గంటలకు ద్వితీయకాలాభికేం,(సేవల్లేదు), 7గంటలకు పరివార దేవతలకు నైవేద్యం, 7.30గంటలకు గొబ్బి ఉత్సవం, 10.30గంటలకు ఉచ్చికాల అభికేం, సాయంత్రం 5గంటలకు ప్రదో కాలాభికేం,రాత్రి మంగళవారం, బుధవారం, గురువారం రాత్రి 8.30గంటలకు పళ్ళియార, శుక్ర,శని,ఆది,సోమవారం రాత్రి 9గంటలకు పళ్ళియార కార్యక్రమాలు ఉంటాయని వివరించారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో టిక్కెట్ల కోసం భక్తుల తోపులాట

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 16 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో పూజలు అభిషేకాలకు సంబంధించి ప్రత్యేక విధానాలున్నాయి. సాధారణంగా ఆలయంలో ఉదయం మూడు కాలాల్లో సాయంత్రం ఒక కాలంలో అభిషేకాలకు భక్తులకు అనుమతిస్తారు. అయితే ధనుర్మాసం అమ్మవారు గొబ్బెమ్మగా గ్రామోత్సవానికి ఉత్సవ విగ్రహం తరలించటంతో మొదటి రెండు కాలాల్లో భక్తులకు అనుమతించకుండా దేవస్థానమే అభిషేకాలు నిర్వహిస్తారు. సోమవారం ధనుర్మాసం ప్రారంభం అయ్యింది. అయితే అభిషేకాలకు సంబంధించి దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అవగాహన లేదు. ఆదివారం రాత్రే భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. సోమవారం వేకువ జాము నుంచి అభిషేకాలకు భక్తులు క్యూలైన్లలో నిలబడ్డారు. అయితే మొదటి కాలం 5 గంటలకు రెండవ కాలం 6 గంటలకు దేవస్థానం నిర్వహించి అమ్మవారిని గొబ్బెమ్మగా గ్రామోత్సవానికి తరలించి మూడవ కాలం 10గంటలకు భక్తులకు అనుమతిస్తారు. సోమవారం ఒకే కాలానికి 202 మందిని అనుమతించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం స్వామి అమ్మవార్లకు అభిషేకిస్తే మంచిదని భక్తులు భావిస్తారు. ఈ నేపథ్యంలో తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా పొరుగున ఉన్న తమిళనాడు,కర్నాటకల నుంచి భక్తులు విశేష సంఖ్యలో హాజరౌతారు. అదే ఆదివారం రాత్రి



పొరుగు రాష్ట్రాల నుంచి అభిషేకాలకు తరలి వచ్చారు. అయితే టిక్కెట్లు కౌంటర్ వద్ద పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. గంటల కొద్ది క్యూలైన్లలో నిలబడ్డ జనం సహనం ఒక్కసారిగా నశించింది. టిక్కెట్ల కోసం క్యూలైన్లలో తోసులాడుకున్నారు. తొక్కిసలాట చోటు చేసుకుంది. భక్తుల్లో సహనం లేక పోవటం కౌంటర్ సిబ్బంది వత్తిడి తట్టుకోలేక పోయారు. మళ్ళీ అభిషేకం టిక్కెట్లు దొరుకుతాయో లేదో అనే తొందరపాటు క్యూలైన్లో అడ్డంగా ఎదురుగా దూరటంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. స్వామి వారి అభిషేకం టిక్కెట్లు అవకాశం వస్తుందో లేదో అని భక్తులు సంయమనం కొల్పోయారు.

అయితే వచ్చిన ప్రతి ఒక్కరికి అభిషేకం భాగ్యం కల్పించుటకు 202 టిక్కెట్లు జారి చేసారు. అయితే అభిషేకాన్ని రన్నింగ్ క్యూ ద్వారా దర్శించుకునే కల్పించారు.

## హైందవ శంఖారావం సభకు మంత్రి కొల్లు రవీంద్రను ఆహ్వానించిన నిర్వాహకులు

**విజయవాడ డిసెంబర్ 16 ప్రభాతవార్త ప్రతినిధి:** దేవాలయాలు, దేవాదాయ శాఖలో హైందవులను మాత్రమే నియమించాలంటూ చేపట్టిన హైందవ శంఖారావం సభకు రావాల్సిందిగా మంత్రి కొల్లు రవీంద్రను నిర్వాహకులు ఆహ్వానించారు. జనవరి 5వ తేదీన విజయవాడలో నిర్వ హించనున్నట్లు తెలిపారు. హైందవ సంప్రదాయాలను, సంస్కృతిని గౌరవించి సమస్యలను పరిష్కరిం చాలనే లక్ష్యంతో కార్యక్రమం తలపెట్టినట్లు వివరించారు. ఈ సదస్సు హాజర య్యేందుకు మంత్రి కొల్లు రవీంద్ర సానుకూలత వ్యక్తం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అన్ని వర్గాలకు చెందిన వారిని హైందవ శంఖారావం సభకు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.



హైందవ శంఖారావం సభకు మంత్రి కొల్లు రవీంద్రను ఆహ్వానిస్తున్న నిర్వాహకులు



## మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి జయసుధ ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ 19కి వాయిదా

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి జయసుధ ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ ఈనెల 19కి వాయిదా పడింది. 185 టన్నుల రేషన్ బియ్యాన్ని మాయం చేశారనే అభియోగాలపై పేర్ని నాని సతీమణి జయసుధపై మచిలీపట్నం (బందరు) తాలుకా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఈ కేసులో పోలీసులు అరెస్టు చేయకుండా తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ ఆమె గత శుక్రవారం జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ పిటిషన్‌ను తొమ్మిదవ అదనపు జిల్లా కోర్టుకు జిల్లా జడ్జి బదిలీ చేశారు. కాగా, నేడు విచారణ చేపట్టిన న్యాయస్థానం పోలీసుల నుంచి సీడీ ఫైల్ రాకపోవటంతో విచారణను ఈనె 19కి వాయిదా వేసింది. అయితే గత వారం రోజులుగా పేర్ని నాని కుటుంబం అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది. ఆయన కుటుంబ సభ్యుల కోసం బందరు పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. నాని సన్నిహితుల కాల్ డేటాను సైతం పోలీసులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

## శ్రీవారి కౌంటర్‌ని సందర్శించిన టిటిడి ఛైర్మన్

**రేణిగుంట, డిసెంబరు 16 ప్రభాతవార్త:** రేణిగుంట(తిరుపతి) అంతర్జాతీయ విమానాశ్రయంలో శ్రీవారి దర్శనం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాటు చేసిన శ్రీవాణి టికెట్ కౌంటర్‌ని సోమవారం తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బి.ఆర్.నాయుడు సందర్శించారు. కౌంటర్‌లో టికెట్లు ఇస్తున్న పరిస్థితులను అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పైరవీలకు ఆస్కారం లేకుండా భక్తులకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. క్యూలైన్‌లో టికెట్ల కోసం నిలబడి ఉన్న భక్తులతో కొద్దిసేపు చర్చించారు. అనంతరం ఆయన రోడ్డు మార్గంలో తిరుమల బయలుదేరి వెళ్లారు.

## రాష్ట్ర వ్యాప్తంగా విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా పటిష్ట చర్యలు : మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆయా జిల్లాల్లో పండే పంటల అనుగుణంగా అవసరమైన విత్తనాలు, ఎరువులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. సచివాలయంలో సోమవారం ఉదయం ఏపి సీడ్స్, మార్క్ఫెడ్, ఏపి వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఉన్నతాధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏపి సీడ్స్ ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు రాయితీపై అందించే అవకాశాలు మరింత మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో మెగా సీడ్ పార్క్ ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా 16 ప్రదేశాల్లో 750 ఎకరాల్లో అందుబాటులో ఉన్నవిత్తన ఉత్పత్తి క్షేత్రాలను నూరు శాతం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిరుధాన్యాలు, తృణధాన్యాలు సాగు, వినియోగం పెంచే విధంగా విత్తన దశ నుంచే రాయితీ అందించేందుకు, సాగు ప్రోత్సహించేందుకు కృషి చేయాలని సూచనలు చేశారు. రైతులకు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు 35 రాయితీపై గోదాములు అద్దెకు ఇచ్చి గిట్టుబాటు ధర వచ్చిన తర్వాత విక్రయించే వెసులుబాటు కల్పించాలని, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న గోదాములు నూరు శాతం ఉపయోగించే విధంగా చర్యలు తీసుకోవాలని, గోదాముల మరమ్మతులు, అవసరమైన సిబ్బంది నియామకానికి తక్షణ చర్యలు చేపట్టి కార్పొరేషన్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. రాయితీపై రైతులకు పచ్చి రొట్ట ఎరువుల విత్తనాలు అందించి, భూసారం పెంపు, నాణ్యమైన దిగుబడి వృద్ధికి కృషి చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా పొలం పిలుస్తోంది కార్యక్రమాల్లో రైతులకు ప్రభుత్వం ఇచ్చే రాయితీలను అవగాహన కల్పించి నూరు శాతం సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎరువులు అవసరం మేరకు సరఫరా చేసి రైతులకు ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని మార్క్ఫెడ్ అధికారులను మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. ఎరువులు నల్లబజారులో అధిక ధరలకు విక్రయించే పరిస్థితి ఉండకూడదని, సహకార సంఘాల్లో ఎరువులు అవసరం మేరకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. సమావేశంలో వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్, వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావు, మార్క్ఫెడ్ ఎండీ మంజీర్ జిలానీ సమూన్, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ సురేష్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సిడాప్ సిఇఒగా పాలడుగు నారాయణ స్వామి

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉపాధి కల్పన, వ్యాపార అభివృద్ధి సంస్థ (సొసైటీ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ఇన్ ఎపి సీడాప్) ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా పాలడుగు నారాయణ స్వామి బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ ప్రాంగణంలోని నందమూరి తారక రామారావు పరిపాలనాభవనంలోని సిడాప్ కార్యాలయంలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. 2022 నవంబరు నుండి రాజ్ భవన్ లో గవర్నర్ ఉప కార్యదర్శిగా నారాయణ స్వామి వ్యవహరిస్తున్నారు. మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని నైపుణ్యాభివృద్ధి, శిక్షణా విభాగంలో అంతర్భాగంగా ఉన్న సిడాప్, గ్రామీణ యువతకు అవసరమైన ఉద్యోగ శిక్షణను అందించి వారి ఉపాధికి మార్గం చూపుతోంది. ఈ సందర్భంగా నారాయణ స్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను నిర్వర్తించి గణనీయంగా యువత ఉపాధిని పొందగలిగేలా ప్రయత్నిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి నైపుణ్యాభివృద్ధికి గణనీయంగా నిధులు తీసుకువచ్చే క్రమంలో తనవంతు ప్రయత్నం చేస్తానన్నారు. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ పూర్తి చేసి, 2012 బ్యాచ్ గ్రూప్ 1 అధికారిగా దశాబ్దానికి పైగా అంకితభావంతో నారాయణ స్వామి సేవలు అందిస్తుండగా, అసిస్టెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా తన వృత్తిని ప్రారంభించారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అనంతపురం డివిజన్‌లో 2020 మే నుండి 2021 జూన్ వరకు, మైలవరం, విజయవాడ డివిజన్లలో 2021 జూలై నుండి 2022 నవంబర్ వరకు పనిచేసారు. అనంతపురం నంద్యాల, చిత్తూరు యూనిట్‌లలో ప్రొహిబిషన్ , ఎక్సైజ్ సూపరింటెండెంట్, కడపలో అసిస్టెంట్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్, డిస్టిలరీ అధికారిగా పనిచేసారు. నారాయణ స్వామి అందించిన అసాధారణ సేవలకు గాను అనేక అవార్డులను



అందిపుచ్చుకున్నారు. 2016లో చిత్తూరు జిల్లా కలెక్టర్ నుండి కమెండేషన్ సర్టిఫికేట్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కమిషనర్ నుండి 2021, 2022లలో మెరిటోరియస్ సర్టిఫికేట్ పొందారు. విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగును నియంత్రించేందుకు ఇతోధికంగా సేవలు అందించిన పాలడుగు నారాయణ స్వామి ప్రభుత్వం నుండి ప్రశంసలు అందుకున్నారు.

## డిసెంబర్ 2026 నాటికి రాష్ట్రంలో రైల్వే, జాతీయ రహదారుల ప్రాజెక్టులు

### రోడ్డు రవాణా శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి

**విజయవాడ, డిసెంబరు 16,ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలోని జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో, పెండింగ్ సమస్యలను పరిష్కరించుకుని, ఆయా ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. సచివాలయంలోని ఆర్అండ్ బీ శాఖ కార్యాలయంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ రహదారులు, రైల్వే, అటవీ, రెవెన్యూ, గనుల శాఖ ఉన్నతాధికారులతో నేడు టాస్క్ ఫోర్స్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారుఈ సమీక్షా సమావేశంలో ఆర్ బీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా,గనుల శాఖ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, వి. రామచంద్ర, శేషు కుమార్, దివి మాధవి సుకన్య దిని , రాకేష్ కుమార్ పార్వతీశం దీప, అటవీ శాఖ కన్సర్వేటివ్ ఆఫీసర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్టంలో జాతీయ రహదారుల ప్రాజెక్టులు (నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా కేంద్ర రోడ్లు, రవాణా, హైవే మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో), రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి పనులు వేగవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో టాస్క్ ఫోర్స్ కమిటీ చర్చించడం జరిగింది.



టాస్క్ ఫోర్స్ కమిటీ సమీక్షా సమావేశంలో మంత్రి బిసి జనార్ధనరెడ్డి

**బహిరంగ ప్రకటన**

విశాఖపట్నం పోర్టు అథారిటీ వారి ప్రస్తుతమున్న బెర్తు WQ-7 మరియు 8 లను రూ.288.47 కోట్ల ప్రాజెక్టు వ్యయంతో ప్రతిపాదించిన ఆధునీకరణ కొరకు ఆర్డరు ఫైల్ నెం.11-93/2012.IA.III తేది.11.12.2024 ననుసరించి MoEF&CC, న్యూడిల్లీ EC/CRZ క్లియరెన్స్ ఇవ్వటమైనది. EC/CRZ క్లియరెన్స్ ఆర్డరు కాపీ https://parivesh.nic.in న్యూడిల్లీ, భారత ప్రభుత్వం అధికారిక వెబ్‌సైట్ నందు లభిస్తుంది.

సం/- చీఫ్ ఇంజనీర్
విశాఖపట్నం పోర్ట్ అథారిటీ

File No.16-08/2014-DRC/CCPD(Pt.Vol.II)

భారత ప్రభుత్వం

**సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ**
**వైకల్య బాధిత వ్యక్తుల సాధికారతా విభాగం**
**5వ అంతస్తు, పండిత దీన్‌దయాళ్ అంత్యోదయ భవన్, CGO కాంప్లెక్స్, లోధి రోడ్, న్యూఢిల్లీ-03**

భారత ప్రభుత్వ సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ, వైకల్య బాధిత వ్యక్తుల సాధికారతా విభాగం (DEPwD) వైకల్య బాధిత వ్యక్తుల కొరకు చీఫ్ కమిషనర్ (CCPD), ఈ విభాగం అధీనంలోని CCPD కార్యాలయం యొక్క ఉద్యోగ నియామకం కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతోంది. 7వ సెంట్రల్ పే కమిషన్ ప్రకారం నెలకు (స్థిరమైన) రూ.2,25,000/- అనగా భారత ప్రభుత్వ సెక్రటరీకి అంగీకరించబడే విధంగా పే మరియు అలవెన్స్‌లు ఈ ఉద్యోగానికి ఉంటాయి.

2. డిపార్ట్‌మెంట్ యొక్క వెబ్‌సైట్- https://depwd.gov.inను సవివర ప్రకటన కొరకు దయచేసి వీక్షించండి. దరఖాస్తులు "ఎంప్లాయిమెంట్ న్యూస్"లో ఈ ప్రకటన ప్రచురణ యొక్క 45 రోజులు లోపుగా దాఖలు చేయవలెను.

(దేబల భట్టాచార్జీ)
CBC 38117/11/0035/2425 అండర్ సెక్రటరీ టు ది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా

17-12Pg6exHMNWJQE.qxd:17-12Pg6exHMNWJQE.qxd 1/1/02 7:01 AM Page 1



# జాతీయ స్థాయి చేతిరాత పోటీల విజేతలకు అభినందనలు తెలిపిన కృష్ణా కలెక్టర్ డికె బాలాజీ



జాతీయ స్థాయి చేతిరాత పోటీల విజేతలతో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**విజయవాడ, డిసెంబర్ 16,ప్రభాతవార్తప్రతినిధి:** మంచి చేతిరాత మనస్సుకు అద్దం పడుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. పాఠ్యపుస్తకాలు చదివితే మంచి విషయ పరిజ్ఞానం పొందగలుగుతారన్నారు .పాఠ్యపుస్తకాలు చదవటం అలవాటు చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. అఖిల భారత చేతి రాత గ్రాఫాలజీ అసోసియేషన్ న్యూఢిల్లీ ఆధ్వర్యంలో 2024 జులై 14న దేశవ్యాప్తంగా నిర్వహించిన జాతీయస్థాయి చేతిరాత పోటీలలో ఉమ్మడి కృష్ణాజిల్లాలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ సోమవారం కలెక్టరేట్లో సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేతి వ్రాత చూస్తే క్యారెక్టర్ తెలుస్తుందనే నానుడి ఉందన్నారు. రైటింగ్ ప్రాక్టీస్ రాను రాను తగ్గుతున్న పరిస్థితులలో హ్యాండ్ రైటింగ్ పోటీలు విద్యార్థుల్లో విద్యపట్ల ఆసక్తిని, స్ఫూర్తిని కలిగిస్తామన్నారు. ఐఏఎస్ పరీక్షలు రాసేటప్పుడు హ్యాండ్ రైటింగ్ క్లాసులకు తాను వెళ్లిన విషయం కలెక్టర్ గుర్తు చేసుకున్నారు. మంచి చేతి వ్రాత తో పాటు వేగంగా రాయడం తోనే విజయం సాధిస్తారని, ఐఏఎస్ వంటి పరీక్షల్లో ఐదు నిమిషాల్లో ఒకటిన్నర పేజీలు రాయాల్సి ఉంటుందని అన్నారు. బాల్యంలోనే చేతివ్రాత పట్ల ఆసక్తి కలిగి నేర్చుకోవడం చాలా సంతోషంగా ఉందని, మీ చేతి వ్రాత లాగానే మీ భవిష్యత్తు కూడా బాగుండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. విజేతలలో పదవ తరగతి పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు స్ఫూర్తినిస్తూ మార్కులే జీవితం కారాదని, విషయ జ్ఞానం అవగాహన ముఖ్యమన్నారు. ఫలితంగా సొంతంగా రాయడం అలవాటు అవుతుందన్నారు. అఖిలభారత చేతి వ్రాత అండ్ గ్రాఫాలజీ అసోసియేషన్ కార్యదర్శి పి భువనచంద్ర మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఈ పోటీలలో 3 లక్షల మంది పాల్గొన్నారని, జాతీయస్థాయిలో జిల్లాకు చెందిన 5 మంది విద్యార్థులు గెలుపొందగా, వీరితోపాటు రాష్ట్ర, జిల్లా స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు మెడల్స్ అందజేసినట్లు తెలిపారు. ఆయా పాఠశాలల విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ప్రజావేదిక షెడ్యూల్ విడుదల

**విజయవాడ డిసెంబర్ 16 ప్రభాతవార్త ప్రతినిధి:** సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు మంగళగిరిలోని తెదేపా కేంద్రకార్యాలయంలో జరుగుతున్న ప్రజావేదికలో ఈ రోజు ం నుంచి ఈ నెల 28 వరకు పాల్గొనే మంత్రులు, నేతల వివరాల్ని పార్టీ ఆదివారం ప్రకటించింది. 16న మాజీ మంత్రులు కేఎస్ జవహర్, దేవినేని ఉమామహేశ్వరరావు, ఏపీ లిడ్‌క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు 17న ప్రభుత్వ సలహాదారు ఎండీ షరీఫ్, వర్ల రామయ్య, దీపక్‌రెడ్డి 18న రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు మల్ల సురేంద్ర 19న మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, గండి బాబ్జి 20న మంత్రి సవిత, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, గొట్టిముక్కల రఘురామరాజు, 21న గృహనిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి పల్లా శ్రీనివాసరావు, ఆనం వెంకటరమణారెడ్డి 23న ఎమ్మెల్సీ దువార్వరపు రామారావు, శాప్ ఛైర్మన్ రవినాయుడు, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, 24 న మంత్రి గుమ్మడి సంధ్యారాణి మంతెన రామరాజు, దేవదత్ 26న మంత్రిబీసీ జనార్దన్‌రెడ్డి రెడ్డి సుబ్రహ్మణ్యం, పీలా గోవింద సత్యనారాయణ 27 న పురపాలకశాఖ మంత్రి నారాయణ, పల్లా శ్రీనివాసరావు, బొద్దు వెంకటరణచౌదరి 28న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పల్లా శ్రీనివాసరావు బి.శ్రీనివాసులు పాల్గొననున్నారు.

# దక్షిణ మధ్య రైల్వేలో ఆరుగురికి అవార్డులు

### - 21న 69వ వారోత్సవాలు

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 16,ప్రభాతవార్త** భారతీయ రైల్వే 69వ వారోత్సవాలను పురస్కరించుకుని దేశస్థాయిలో అత్యుత్తమ ప్రతిభా సామర్థ్యాలను 101మంది సిబ్బందికి రైల్వే బోర్డు అతి విశిష్ట రైల్ సేవ పురస్కారంతో సత్కరించనున్నట్లు రైల్వే బోర్డు సంయుక్త కార్యదర్శి ప్రకటించారు. ఇప్పటికే రైల్వే శాఖలో 2023-24ఆర్థిక సంవత్సరంలో,జాతీయ స్థాయిలో విశిష్ట ప్రతిభా సామర్థ్యాలను కనబరిచిన రైల్వే జోన్‌లను,విభాగాలను గుర్తించి ఎంపిక చేసిన రైల్వే బోర్డు తాజాగా సోమవారం రైల్వే సిబ్బందికి రైల్వే బోర్డు వ్యక్తిగత అవార్డులను ప్రకటించింది. న్యూఢిల్లీలోని ప్రగతి మైదానం,భారత్ మండపంలో ఈ నెల 21న శనివారం జరిగే 69వ రైల్వే వారోత్సవ వేడుకలలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ విజేతలకు ప్రతిభా పురస్కారాలను ప్రధానం చేస్తారన్నారు. తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే నుంచి రైల్వే బోర్డు అవార్డుకు ఎంపికైన వారు సికింద్రాబాద్‌లోని పిసిసిఎం కార్యాలయంలో సిసిఐ/సిసిఎస్‌గా పనిచేస్తున్న గుంతకల్లు వాసి ఆంథోనీ దొరైరాజ్,సీనియర్ డిఇఎన్‌కో-ఆర్డినేషన్‌గా పనిచేస్తున్న జె వెంకట అనూష,సీనియర్ డిసిఎంగా పనిచేస్తున్న వావిల్లపల్లి రాంబాబు,సుహీత్ శర్మ,ఎస్ఎస్ఇలుగా పనిచేస్తున్న ఆదినారాయణ,వినోద్‌లు ఎంపికయ్యారు. ఇదిలా ఉండగా ఆయా రైల్వే జోన్‌ల వారిగా రైల్వే బోర్డు అవార్డులకు ఎంపికైన వారి వివరాలు ఇలా వున్నాయి. సెంట్రల్ రైల్వే-07,ఈస్ట్ కోస్ట్ రైల్వే-03,ఈస్ట్ సెంట్రల్ రైల్వే-05,ఈస్టర్న్ రైల్వే-08,నార్త్ సెంట్రల్ రైల్వే-05,నార్త్ ఈస్టర్న్ రైల్వే-06,నార్త్ ఫ్రంటైర్ రైల్వే-02,నార్దర్న్ రైల్వే-12,నార్త్ వెస్టర్న్ రైల్వే-04,సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే-02,సౌత్ ఈస్టర్న్ రైల్వే-07,సదరన్

రైల్వేవ-08,నైరుతి రైల్వే-04,వెస్ట్ సెంట్రల్ రైల్వే-02,పశ్చిమ రైల్వే-08,సిఎల్‌డబ్ల్యు-01, డిఎండబ్ల్యు- 01,ఐసిఎఫ్- 01,ఎన్ఎఫ్ ఆర్‌సి-01,ఆర్‌సిఎఫ్-01,ఆర్‌డిఎస్ఓ పరిశోధన సంస్థకు-01,రైల్వే బోర్డుకు-06చొప్పున మొత్తం 101అతి విశిష్ట రైల్ సేవ పురస్కారాలతో రైల్వే బోర్డు సత్కరించ నున్నట్లు ఆయన వివరించారు.

# క్షయపై వందరోజుల అవగాహనా శిబిరాలు

**విజయవాడ,డిసెంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:**క్షయ ం లేని భారదేశం కోసం కేంద్రప్రభుత్వం తలంపెట్టిన వందరోజుల అవగాహనా శిభిరాలకు అనుగుణంగా యన్.టి.ఆర్ జిల్లా క్షయ నియంత్రణా విభాగం, వాసవ్య మహిళా మండలి సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఆటోనగర్‌లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఐలా ఛైర్మెన్ సుంకర దుర్గాప్రసాద్ ఐ.ఈ.సి స్టాల్ ను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవ్య మహిళా మండలి అపోలో టైర్స్ సంయుక్త ఆద్వర్యంలో ఆటోనగర్ కార్మికులకు చేస్తున్న సేవలకు గాను సంస్థకు అభినందనలు తెలియజేసారు. ఆటోనగర్ లోని కార్మికులు ఎల్లప్పుడు ఆరోగ్యంగా ఉండాలని, ఏదైనా అనారోగ్య సమస్యలు ఏర్పడితే అశ్రద్ధ చేయకుండా డాక్టరు ను సంప్రదించి చికిత్సను తీసుకోవాలని ఆయన హితవు పలికారు. అనంతరం జిల్లా క్షయ నియంత్రణ సమన్వయకర్త సి.హెచ్. దినేష్ మాట్లాడుతూ క్షయ వ్యాధిలక్షణాలైన 15 రోజుల నుండి దగ్గు. కళ్ళె పడటం, సాయంత్రం వేళలో జ్వరం, ఆకలి లేకపోవడం, బరువు కోల్పోవడం, చిరు చమటతో పాటు గుండెలో నొప్పి ఇలా ఏలక్షణాలున్నా దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ఆయన అన్నారు. ఒక వేల క్షయగా నిర్ధారణ అయితే ఆరు నెలలు మందులతో పాటు పౌష్టికాహారం కొరకు ప్రతినెల వెయ్యి రూపాయలను ప్రభుత్వం ఇస్తుందని కావున క్షయ ను పూర్తిగా నివారించవచ్చని దీనిపై అపోహాలు మాని ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉంటే దీనిని 2030 లోపు దేశం నుండి పరదోలవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తపరచారు. ఈ అవగాహనా శిభిరాలు ఆటోనగర్ తో పాటు విజయవాడ పరిసర ప్రాంతాలలైన కామినేని నగర్, రామలింగేశ్వర్ నగర్, యనమలకుదురు కట్ట, సనత్ నగర్, రాణిగారితోట, క్రిష్ణలంక, రాజీవ్ నగర్, కండ్రిక తదితర ప్రాంతాలలో కూడా ఏర్పాటు చేస్తారని ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐలా పాలకవర్గ సభ్యులు, యెస్.టి.యస్ కె.ఉమా మహేశ్వర రావు, వాసవ్య మహిళా మండలి సిబ్బంది డాక్టర్ ఆర్. స్వర్ణలత, కె.శ్రీనివాసరావు,

వి. రాజామోహన్ రావు, ఎ.సత్యప్రసాద్, డి.వీరాంజనేయులు, యస్.కె.ఫిరోజ్ బాషా. కృష్ణారెడ్డి, రమాదేవి, సాయి దుర్గారావు, కృష్ణా జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ సిబ్బంది వై.రాయప్ప, అంకారావు, కె. శిషుకుమార్, ఎ.ప్రసాద్, యం.గణేష్ మరియు పీర్ ఎడ్యుకేటర్లు బలరాము. గిరిబాబు. కె.వి కృష్ణారావు, వి.తాతారావు పాల్గొన్నారు.

# భవానీ దీక్షల ఏర్పాట్లు పరిశీలించిన ఇఒ

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 16, ప్రభాత'వార్త' :** ఈనెల 21 నుండి ప్రారంభమయ్యే భవానీ దీక్షల విరమణల ఏర్పాట్లను ఇఒ కెఎస్ రామారావు సోమవారం నాడు దుర్గమ్మ ఆలయంలో చేసిన ఏర్పాట్లను నగర పోలీస్ కమీషనర్ రాజశేఖర్‌బాబు, ఇతర పోలీస్, ఆలయ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు అధికారులకు పలు సూచనలు చేశారు.

- ధ్యానయజ్ఞంతో మానసిక స్థిరత్వం: దుర్గమ్మ వారి ఆలయంలో సోమవారం ధ్యానయజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ శారీరక పటుత్వంతో పాటు మానసిక స్థిరత్వం ధ్యానయజ్ఞంతో సాధ్యపడుతుందన్నారు. ప్రతిరోజూ యోగా, ధ్యానం చేస్తే ఉల్లాసంగా వుంటామన్నారు.

-దుర్గమ్మసేవలో విఐపిలు: దుర్గమ్మవారిని సోమవారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రఘునందన్‌రావు సతీసమేతంగా దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలందించారు.

- మనోహరంగా నృత్యనీరాజనం : దుర్గమ్మ ఆలయంలో సోమవారం కైకలూరుకు చెందిన శ్యామల నాట్య అకాడమి కి నేషనల్ అవార్డు గ్రహీత కె లక్ష్మి జ్యోతి నేతృత్వంలో శుక్లాంబరధరం, అష్టలక్ష్మి స్తోత్రం, బృందా వనం, బావములోన, దశావతారములు, జనుక శబ్దం, శివుడు పరవశం, గోవింద గోవింద, జయ జనార్ధన, మహాప్రాణ దీపం లకు అనుగుణంగా నృత్యనీరాజనాలర్పించి భక్తులను ఆకట్టుకున్నారు. కె లక్ష్మిజ్యోతి, మహతిశ్రీ, అలేఖ్య, శ్రీవల్లి, జాను, జాహ్నవి, విపాశ, మోక్తిక, హాసిని, భార్గవి, రష్మిక, దియశ్రీ



నృత్య రీతులతో అలరిస్తున్న కళాకారులు

తదితర 13 మంది కళాకారులు నృత్యనీరాజనా లరి ్పంచారు. వారికి ఇఒ కెఎస్ రామారావు, డిప్యూటి ఇఒ ఎం రత్నరాజులు దుర్గమ్మ జ్ఞాపకలు, ప్రసాదాలు అందించారు.

# సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన కేసులో బిగ్ ట్విస్ట్

**ప్రీమియర్ షోకు అల్లు అర్జున్, రష్మిక రావద్దని రాతపూర్వకంగా థియేటర్‌కు సమాచారం ఇచ్చిన పోలీసులు!**

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త :** పుష్ప-2 ప్రీమియర్ రోజు జరిగిన సంఘటనలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేయడం, అదే సమయంలో తెలంగాణ హైకోర్టు అల్లు అర్జున్ కు బెయిల్ ఇవ్వడం జరిగిపోయాయి. అయితే తాజాగా ఈ కేసులో మరో బిగ్ ట్విస్ట్ నెలకొంది.'పుష్ప 2' ప్రీమియర్ షోకు హీరో అల్లు అర్జున్, హీరోయిన్ రష్మికతోపాటు చిత్ర యూనిట్ వస్తున్నట్లు పోలీసుల అనుమతి కోరారు సంధ్య థియేటర్ యాజమాన్యం. ఇంత వరకు బాగానే ఉంది. అయితే అల్లు అర్జున్, రష్మిక ప్రీమియర్ షోకు రావడం వలన ఫ్యాన్స్‌తోపాటు క్రౌడ్ విపరీ తంగా వస్తారని, పుష్ప 2 యూని ట్‌ను రావొద్దని సూచించండని థియేటర్ యాజ మాన్యానికి రాత పూర్వకంగా సమాచారం ఇచ్చా రట చిక్కడపల్లి పోలీసులు. అందుకు సంబం ధించిన లెటర్‌ను తాజాగా నెట్టింట వైరల్ అవుతోంది. కానీ పోలీసుల మాటలను బేఖాతరు చేస్తూ సంధ్య థియేటర్‌కు వచ్చి, అను మతి లేకుండా హీరో అల్లు అర్జున్ భారీర్యాలీ చేపట్టాడు. దీంతో అభిమా నులు బన్నీని చూసేందుకు ఒక్కసారిగా ఎగబడ్డారు. ఈ క్రమంలో జరిగిన తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందింది. ప్రీమియర్ షో నుండి వెళ్తూ కూడా అల్లు అర్జున్ కారుఎక్కి ర్యాలీ గా అభిమానులకు అభివాదం చేస్తూ వెళ్లాడని రిమాండ్ వాదనల సమ యంలో అన్నారు.



**పోలవరం (విజయవాడ),డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ఐకానిక్ ప్రాజెక్ట్, యుద్ధ ప్రాతిపదికన నిర్మాణం పూర్తి చేస్తామని ఏపీ సీఎం చంద్రబాబు చంద్రబాబు స్పష్టం చేసారు.సోమవారం సీఎం చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. ముందుగా హెలికాప్టర్ ద్వారా గగన తలం నుంచి సీఎం ప్రాజెక్టును పర్యవేక్షించారు. తర్వాత హిల్ వ్యూ పాయింట్ నుంచి ప్రాజెక్టుని పరిశీలించారు. పోలవరం గ్యాప్ 1, గ్యాప్ 2, దయాఫ్రం వాల్ నిర్మాణ పనులను పరిశీలించి ఛాయాచిత్ర ప్రదర్శనను ఆయన తిలకించారు. ప్రాజెక్టు రోడ్డు మార్గం ద్వారా నిర్మాణ ప్రాంతానికి వెళ్లి అక్కడి పనులను సీఎం పరిశీలించారు. దయాఫ్రం వాల్ నిర్మాణ పనులను సందర్శించారు. పనుల పురోగతిపై అధికారులు, ప్రాజెక్టు ఇంజినీర్లతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టు భవిష్యత్తు నిర్మాణాల షెడ్యూల్ ను విడుదల చేశారు. ప్రాజెక్టుని పరిశీలించిన అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. పోలవరం, అమరావతి రాష్ట్రానికి రెండు కళ్లు అని సీఎం అన్నారు. పోలవరం రాష్ట్రానికి జీవనాడి తెలిపారు. పోలవరం వల్ల 7 లక్షల 20 వేల ఎకరాల కొత్త ఆయకట్టు అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. 28 లక్షల మందికి తాగునీరు, 960 మెగావాట్ల విద్యుదుత్పత్తి అవుతుందని వెల్లడించారు. విశాఖ పారిశ్రామిక అవసరాలు, తాగునీటికి 23 టీఎంసీలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. పోలవరం పూర్తిచేసి నదుల అనుసంధానం చేస్తే రాష్ట్రానికి గేమ్ ఛేంజర్‌గా తయారవుతుందని స్పష్టం చేశారు. పట్టిసీమ ద్వారా కృష్ణా నదికి అనుసంధానం చేశామన్న సీఎం, గొల్లాపల్లి రిజర్వాయర్ వస్తే చాలావరకు ఇబ్బంది ఉండదని వెల్లడించారు. వెలిగొండ ఇరిగేషన్‌కు కూడా నీళ్లు ఇచ్చే పరిస్థితి వస్తుందని, అక్కణ్నుంచి బనకచర్లకు తీసుకెళ్లొచ్చని అన్నారు. నేరుగా విశాఖకు తరలిస్తూ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, వంశధారకు వెళ్తుందని, ఇవి పూర్తిచేయగలిగితే రాష్ట్రంలో అన్ని జిల్లాలకు ఉపయోగకరమని పేర్కొన్నారు. 2019 వరకు రేయింబవళ్లు పనిచేశాం: శ్రీకాకుళం నుంచి కర్నూలు, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి వరకు నీటి సమస్య ఉండదని, ప్రాజెక్టు ప్రాముఖ్యత చూస్తే 50 లక్షల క్యూసెక్కులు డిశ్చార్జ్ చేసే సామర్థం ఉంటుందన్నారు. 93 మీటర్ల దయా ఫ్రం వాల్, అత్యంత ఎత్తైన స్పిల్ వే గేట్లు, బహుళ ప్రయోజనాల కోసం వినియోగించే ప్రాజెక్టు పోలవరం అని తెలిపారు. 2014 నుంచి 2019 వరకు రేయింబవళ్లు పనిచేశామని,

# రాష్ట్రానికి పోలవరం, అమరావతి రెండు కళ్లు

**- 2019తరువాత కూడా టిడిపి అధికారంలో ఉంటే 2021నాటికి ప్రాజెక్టు పూర్తయ్యేది**

**- రూ.12,150 కోట్లను మొదటిదశ గా కేంద్రం మంజూరు చేసిందని.. రూ.2150 కోట్లు నిధులను విడుదల చేశారు**

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

ముందుజాగ్రత్త చర్యతో 2014లో సీఎం కాగానే ఏడు ముంపు మండలాలు ఇవ్వకపోతే ప్రమాణం చేయనని చెప్పానని గుర్తు చేశారు. 28 సార్లు క్షేత్రస్థాయి పరిశీలన చేశా: మొదటి కేబినెట్ పెట్టుకుని 7 మండలాలు ఇచ్చిన తర్వాతే పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేశారని, ఒక్క రోజులో స్పిల్ ఛానల్‌లో 32 వేల 215 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ వేసి గిన్నిస్ రికార్డు కూడా బ్రేక్ చేశామని తెలిపారు. ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్ రెండూ పూర్తిచేశామని, దయాఫ్రం వాల్‌ను 414 రోజుల్లో పూర్తిచేసినట్లు వెల్లడించారు. 2 కిలో మీటర్ల పొడవుతో దాదాపు 100 మీటర్లు దయాఫ్రం వాల్‌కు కూడా శ్రీకారం చుట్టామన్నారు. స్పిల్‌వే గేట్లన్నీ డిజైన్ చేసి గేట్లన్నీ అమర్చామని, ప్రతి పనిని పీపీఏ, సెంట్రల్ వాటర్ కమిషన్ అనుమతిస్తూ వచ్చారన్నారు. 72 శాతం పనులు పూర్తిచేశామని, 28 సార్లు క్షేత్రస్థాయి పరిశీలన చేశానని గుర్తు చేశారు. రెండో వారంలో పోలవరానికి సీఎం చంద్రబాబు పనుల షెడ్యూల్ ప్రకటన రివర్స్ టెండరింగ్ పేరుతో సర్వనాశనం చేశారు: 82 సార్లు వర్చువల్‌గా సమీక్షలు చేశానన్న సీఎం, సోమవారాన్ని పోలవరంగా చేసుకుని సమీక్షలు చేశామని వెల్లడించారు. గత ప్రభుత్వం 2019లో అధికారంలోకి రాగానే పోలవరం కాంట్రాక్టర్‌ను మారుస్తామని చెప్పారని, బలవంతంగా 2019 జులైలో నోటీసులిచ్చి సైట్ నుంచి వెళ్లిపోవాలని ఆదేశాలిచ్చారని పేర్కొన్నారు. 15 నెలలపాటు ఎలాంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదని, రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజెక్టును సర్వనాశనం చేశారని మండిపడ్డారు. 50 లక్షల క్యూసెక్కుల నీళ్ల డిశ్చార్జ్‌కు మనం నిర్మాణాలు చేశామన్న సీఎం, ఆగస్టు, అక్టోబర్‌లో వరదలకు దయాఫ్రం వాల్ పూర్తిగా దెబ్బతిందని తెలిపారు. దాని తర్వాత పోలవరం ప్రాజెక్టును నిర్వీర్యం చేశారని, పట్టించుకోలేదని దుయ్యబట్టారు. అసమర్థత, అవగాహనరాహిత్యం, అవినీతి, కుట్ర అన్నీ కలిపి పోలవరాన్ని నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2020లో రెండూ కాఫర్ డ్యామ్‌ల వద్ద నీరు చేరి దెబ్బతినే పరిస్థితి వచ్చిందని, రూ.2400 కోట్లు అదనంగా అయిందని అన్నారు. న్యూ దయాఫ్రం వాల్ రూ.990 కోట్లు అవుతుందని, అప్పట్లో ఇది రూ.440 కోట్లతో పూర్తి చేశామని పేర్కొన్నారు. శాండ్ ఫిల్లింగ్‌కు రూ.360 కోట్లు ఖర్చయ్యిందని, మొత్తం కలిసి రూ.2,400 కోట్లు అదనంగా ఖర్చయ్యిందని వెల్లడించారు. కేంద్రం ఇచ్చిన నిధులను కూడా పక్కదారి పట్టించారని గత ప్రభుత్వంపై మండిపడ్డారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి. సాయి ప్రసాద్ పోలవరం ప్రాజెక్ట్ ప్రాంతానికి చెందిన పనులు, పనుల పురోగతి సంబంధించిన వివరాలు పిపిటి ద్వారా ముఖ్యమంత్రి కి వివరించారు. సాంకేతిక పరమైన అంశాలతో కూడిన నివేదికను సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రికి స్టేజ్ వారీగా వివరించడం జరిగింది. రాష్ట్ర జల వనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. మనోహర్ , ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ , ఎమ్మెల్యే లు చిర్రి బాలరాజు, మిరియాల శిరీష దేవి, మద్దిపాటి వెంకట రాజు, బత్తుల బలరామ కృష్ణ, పితాని సత్యనారాయణ, చింతమనేని ప్రభాకర్ , కామినేని శ్రీనివాస్, కొలికపూడి శ్రీనివాస రావు , పలువురు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి సాయి ప్రసాద్, సలహాదారు ఇరిగేషన్ ఇంజనీర్ ఇన్ చీఫ్ ఎమ్. వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్లు వేట్రిసెల్వి , పి ప్రశాంతి, ఏ ఎస్ దినేష్ కుమార్, ఆర్ అండ్ ఆర్ కమిషనర్ ఎస్. రామ సుందర్ రెడ్డి, పి ఐ పి చీఫ్ ఇంజనీర్ కె. నరసింహా రెడ్డి, కేడిఎస్ సి ఈ బి. రాంబాబు , స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎనర్జీ కే. విజయనంద్, పీపీఏ మెంబర్ సెక్రటరీ ఎమ్. రఘురాం, మెగా డైరెక్టర్ సి హెచ్ పి సుబ్బయ్య, మెయిల్ సిఓఓ ఏ. సతీష్ బాబూ, మెసర్స్ బేయర్ మ్యాక్స్, జెసి పి. ధాత్రి రెడ్డి, అభిషేక్ గౌడ , పి వో ఐటిడిఏ పీవో అపూర్వ భరత్, సబ్ కలెక్టర్ కే. కల్పశ్రీ, తదితరులు పాల్గొన్నారు. పోలవరంలో పర్యటన ముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు తిరిగి అమరావతి సెక్రటేరియట్‌కు బయలుదేరి వెళ్లారు.

# రైల్వే పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి అవిశ్రాంత కృషి

## డిఆర్ఎం విజయకుమార్




**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 16,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో పనిచేసి ఉద్యోగ విరమణ గావించిన పెన్షనర్ల సమస్యలను పరిష్కరించేందుకు తమ యంత్రాంగం అవిశ్రాంతంగా కృషి చేస్తుందని డిఆర్ఎం ఎం విజయకుమార్ అన్నారు. స్థానిక రైల్వే ఇన్స్‌టిట్యూట్‌లో సోమవారం రైల్వే సిబ్బంది విభాగం పెన్షన్ అదాలత్‌ను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అదనపు డిఆర్ఎం సుధాకర్,సీనియర్ డిపిఓ క్యాథ్రియల్ అరోరా,సీనియర్ డిఎఫ్ఎం పగడాల వి రామిరెడ్డిలు మాట్లాడుతూ రైల్వే అభివృద్ధికి రేయింబవళ్లు అవిశ్రాంతంగా కృషి చేసిన తమ సీనియర్‌లను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుత పెన్షన్ అదాలత్‌కు 179దరఖాస్తులు వచ్చాయని వాటిలో 139కిపైగా దరఖాస్తులను పరిష్కరించగా మిగిలిన వాటిని,పెన్షన్ అదాలత్‌లో తాజాగా మరో 31కేసులను నమోదు చేయడం జరిగిందని వీటిని కూడా సాధ్యమైనంత మేరకు సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. సమావేశంలో ఎనభైయేళ్ల వయసు దాటిన బ్రేక్‌డౌన్ ఇస్మాయిల్, చెల్లయ్య,రాముడులను డిఆర్ఎం విజయకుమార్ సత్కరించారు. రైల్వే పెన్షనర్ సంఘాల నాయకులు సుంకప్ప, కళాధర్,రంగస్వామి తదితరులు పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమావేశంలో డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పెన్షనర్లు,రైల్వే వెటరన్ కార్మిక నాయకులు, కార్మికులు,అధిక సంఖ్యలో పెన్షనర్ల కుటుంబ సభ్యులు,రైల్వే ఇన్స్‌టిట్యూట్ కార్యదర్శి మల్లికార్జున,రైల్వే పర్సనల్,అకౌంట్స్ విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




## అమరావతి రాజధాని నిర్మాణానికి 92 యేళ్ల వృద్ధురాలు భారీవిరాళం

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధాని నిర్మాణానికి 92 ఏళ్ల వృద్ధురాలు రాష్ట్ర ప్రభుత్వానికి విరాళం అందించారు. తుళ్లూరు మండలం, అనంతవరం గ్రామానికి చెందిన బండ్ల వెంకటరత్నం అనే వృద్ధురాలు సచివాలయంలో సోమవారం సీఎం చంద్రబాబును కలిసి రూ.1 లక్ష చెక్కును అందించారు. రాజధాని నిర్మాణం కోసం ముఖ్యమంత్రి పడుతున్న శ్రమకు తోడ్పాటునందించాలని తాను భావించి ఈ విరాళాన్ని అందించినట్లు వెంకటరత్నం తెలిపారు. రాజధాని కోసం చొరవ చూపి చురుకుగా ముందుకొచ్చినందుకు ఆమెను సీఎం చంద్రబాబు అభినందించారు. ఇది ఎంతో స్ఫూర్తిదాయక విషయం అన్నారు. అమరావతి ఉద్యమంలో వయస్సుతో నిమిత్తం లేకుండా మహిళలు ఉద్యమించారన్నారు. వారి స్ఫూర్తితోనే తాను అప్పటి రాక్షస పాలనపై పోరాటం చేసానన్నారు. ఇప్పుడు అమరావతి నిర్మాణానికి మహిళలే భూరిగా విరాళాలు ఇస్తున్నారన్నారు.

## తెలంగాణ అసెంబ్లీలో ఆంక్షలుమాజీలకు ఇన్నర్‌లాబీలోకి నో ఎంట్రీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 16:** తెలంగాణ అసెంబ్లీలో పలు ఆంక్షలు విధించారు. ఈ క్రమంలో అసెంబ్లీ ఇన్నర్ లాబీలోకి మాజీ ప్రజాప్రతినిధులకు అనుమతిని నిరాకరించారు. మాజీ ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్సీ లు,మాజీ ఎంపీలకు ఇన్నర్ లాబీలోకి అనుమతి లేదంటూ సోమవారంనాడు నో ఎంట్రీ బోర్డులు ఏర్పాటు చేశారు. అలాగే మీడియాపై కూడా పలు అంక్షలు విధించారు. అసెంబ్లీ ప్రాంగణంలో ఫోటోలు, వీడియోలు తీయొద్దు అని ఆదేశాలు.

# ఎస్ఎల్ఎన్‌కే చిట్‌ఫండ్స్ ఘరానా మోసం



డిఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న బాధితులు

**రూ. రెండు కోట్ల వరకు బాధితులకు కుచ్చుటోపీ**

**యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పరిగి డిఎస్పీకి బాధితుల ఫిర్యాదు**

**పరిగి, డిసెంబరు 16, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని ఎస్ఎల్ఎన్‌కే చిట్ఫండ్ సంస్థ బాధితులకు రెండు కోట్ల వరకు టోపీ వేసి బోర్డు తిప్పేశారు.. సంస్థ ను నమ్మి చిట్టీలు వేసి జమ చేసుకున్న నగదును సంస్థ ఇవ్వకుండా బోర్డు తిప్పేసారని బాధితులు సోమవారం డిఎస్పీ శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేశారు.

పట్టణ కేంద్రంలో ఎస్ ఎల్ ఎన్ కే చిట్ ఫండ్ లక్షల రూపాయలు కట్టిం చుకొని, చిట్టి డబ్బులు, చిట్టిని పొందిన కస్టమర్ డబ్బులు మళ్లీ ఇవ్వకుండా చేతులు ఎత్తేసి, పక్కా పథకం ప్రకారం మోసం చేశారని బాధితులు వాపోయారు. సుమారు 2 కోట్ల రూపాయలు డబ్బులు సంస్థ యాజమాన్యం స్కాం చేసి, బాధితులుకు సరైన సమాధానం చెప్పకుండా పరారవు తున్నారని, కిరాయికి ఉంటున్న ఆఫీస్ బిల్డింగ్ యజమానితో చిట్టి వేయించి, జమ డబ్బులను, అద్దె కూడా ఇవ్వట్లేదని, అడిగితే బెదరిస్తున్నారని బిల్డింగ్ యజమాని ఆవేదన వ్యక్తం చేశారు. జమ కట్టిన వ్యక్తుల ఆధార్ సపోర్ట్ తీసుకుని, కస్టమర్కు తెలియకుండా, రెవెన్యూ లో బ్లాక్‌లో పెట్టించి డబ్బులు వసూలు చేయించిన వైనం, పక్కా పథకంతో బ్లాక్‌మెయిల్‌కు తెగపడిన యాజమాన్యం, బాధితులకు ఇచ్చిన చెక్కులు కూడా బౌన్స్ అవ్వడంతో బాధితులు చేసేదేమీ లేక చిట్‌ఫండ్ యజమాని కౌకుంట్ల అంతారం దేవేందర్‌గౌడ్‌పై చర్యలు తీసుకోవాలని డిఎస్పి శ్రీనివాస్‌కు బాధితులు ఫిర్యాదు చేశారు.

17-12Pg5.qxd:17-12Pg5.qxd 1/1/02 6:19 AM Page 1



# శ్రీలంక, భారత్ మధ్య 3 కీలక ఒప్పందాలు

## దిస్సనాయకేతో ప్రధాని మోడీ చర్చలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** భారత్ శ్రీలంకలమధ్య రక్షణరంగ సహకార ఒప్పందంతోపాటు ఇంధన ఒప్పందాలు, విద్యుత్‌గ్రిడ్ కనెక్టివిటీ, భిన్న ఉత్పత్తుల పెట్రోలియం పైప్‌లైన్ల ఏర్పాటుకు రెండుదేశాలు ఒక అంగీకారానికి వచ్చాయి. ప్రధాని నరేంద్రమోడీ, శ్రీలంక అధ్యక్షుడు అనురకుమార దిస్సనాయకేలమధ్య జరిగిన చర్చల్లోనే ఈ నిర్ణయాలు జరిగినట్లు విదేశాంగశాఖ వెల్లడించింది. పెట్టుబడులతోకూడిన ఆర్థికవృద్ధి రెండువైపులా కొనసాగాలని ప్రధానిమోడీ ఆకాంక్షించారు. భారత్ శ్రీలంక ఆర్థిక భాగస్వామ్యం నిరంతరం కొనసాగాలని, భౌతికంగాను, డిజిటల్ సేవల్లోను, విద్యుత్ కనెక్టివిటీవంటివి సహకారంలో మూలస్తంభాలుగా నిలిచాయి. విద్యుత్‌గ్రిడ్ కనెక్టివిటీ, భిన్న పెట్రోలు ఉత్పత్తుల పైపులైన్ల ఏర్పాటుకు పనులు ప్రారంభం అవుతాయని మోడీ పేర్కొన్నారు. భారత్ శ్రీలంకకు ద్రవరూప సహజవాయువును కూడా సరఫరాచేస్తుందని ఈ గ్యాస్ విద్యుత్‌ఉత్పత్తి ప్లాంట్లకు వినియోగిస్తారన్నారు. రామయేశ్వరంనుంచి తలైమనార్‌కు రేవు సేవలు కూడా ప్రారంభిస్తామని దీనివల్ల రెండుదేశాలమధ్య కనెక్టివిటీ మరింతపెరుగుతుందన్నారు. మా రక్షణ,భద్రత అవసరాలు అంతర్‌మిళితం అయి ఉన్నాయని, అందువల్లనే రక్షణ రంగంలోకూడా ఒక ఒప్పందానికి రానున్నట్లు మోడీ చర్చల్లో వివరించారు. హైడ్రోగ్రఫీపై ఎలాంటి ఒప్పందం ఇప్పటివరకూ చర్చకురాలేదని, మత్స్యకారుల అరెస్టుల అంశాలు కూడా చర్చల్లో ప్రస్తావనకు వచ్చినట్లు మోడీ వీటినే ప్రధానంగా ప్రస్తావించారని విదేశాంగశాఖ ప్రకటించింది. ఇక మత్స్యకారులపరంగా మానవతా ధృక్పథంతో ముందుకువెళ్లాలని ఇరుదేశాలు నిర్ణయించాయి. ఇక తమిళ సమస్యకు సంబంధించి మోడీ చర్చల్లో ప్రస్తావించారు. శ్రీలంక ప్రభుత్వం తమిళ జనాభా ఆకాంక్షలను నెరవేర్చగలదనే విశ్వసిస్తున్నామని దిస్సనాయకేకు స్పష్టంచేసారు. శ్రీలంకకు ఆపత్సమయంలో భారత్ లైన్స్ ఆఫ్‌క్రెడిట్; గ్రాంట్ మంజూరు కింద సుమారు ఐదు వందలకోట్ల డాలర్లవరకూ సాయం చేసినట్లు గుర్తుచేసారు. శ్రీలంకలోని అన్ని 25 జిల్లాల్లోను మా సహకారం ఉంటుందని, భాగస్వామ్య దేశాల ప్రాధాన్యతలను అనుసరించి మా ప్రాజెక్టులు ఉంటాయని ప్రధాని అన్నారు.

# మహా కేబినెట్‌పై షిండేసేనలో మొదలైన అలకలు

## పార్టీ పదవులకు రాజీనామా చేసిన ఎమ్మెల్యే భోండేకర్

**ముంబయి, డిసెంబరు 16:** కేబినెట్‌లో బెర్త్‌లు రాని షిండే శివసేన ఎమ్మెల్యేల్లో అలకలు పెరిగాయి. తొలిసారిగా సేన ఎమ్మెల్యే నరేంద్ర భోండేకర్ తనకు ఉన్న పార్టీలోని అన్ని పదవులకు రాజీనామా చేసారు. మహారాష్ట్ర కేబినెట్‌లో తన పేరు లేకపోవడంపై ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేసారు. భండారాలో మీడియాతో మాట్లాడిన భోండేకర్ తమ పార్టీ అధినేత డిప్యూటి సిఎం ఏక్‌నాథ్‌షిండే తనకు కేబినెట్ బెర్త్ ఇస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేసారు. శివసేన తూర్పు విదర్భ జిల్లాలకు కోఆర్డినేటర్‌గాను పార్టీ డిప్యూటీ నేతగాను ఉన్నారు. భండారా జిల్లా అభివృద్ధికోసం ఆజిల్లాకు ఇన్‌ఛార్జిమంత్రిగా కూడా పనిచేయాలన్న ఆకాంక్ష తనలో అలాగే మిగిలిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. భండారా నియోజకవర్గంలో పోటీచేసిన ఆయన కాంగ్రెస్ అభ్యర్థిపై 38వేల ఓట్ల మెజార్టీతో గెలిచారు. మొత్తం మహాయుతిలోని 39 మంది ఎమ్మెల్యేలు ఆదివారం నాటి తొలి కేబినెట్ విస్తరణలో ప్రమాణం చేసిన సంగతి తెలిసిందే. బిజెపి నుంచి 19 మంది మంత్రులుగా ఉంటే షిండే సేన నుంచి 11 మంది, ఎన్సీపీ అజిత్‌పవార్ వర్గంనుంచి తొమ్మిది మంది మంత్రులుగా ప్రమాణం చేసారు. శివసేనలో తాను కేబినెట్ బెర్త్ ఇస్తామన్న హామీతోనే షిండేవైపునకు వచ్చానని భోండేకర్ చెప్పారు. ఆనాడు సీఎంగా ఉన్న షిండే కూడా హామీ ఇచ్చారని, ఆనాడు తాను స్వతంత్ర ఎమ్మెల్యేగా ఉంటూ ఆయనకు మద్దతిచ్చానన్నారు. గత ప్రభుత్వ విస్తరణలో తన పేరు కూడా కేబినెట్‌కు ప్రస్తావన వచ్చిందని, తాజాగా తాను జాబితాను సమీక్షిస్తే తన పేరును తొలగించినట్లు తేలిందని, అందుకే తాను మొత్తం అన్ని పార్టీ పదవులనుంచి



వైదొలుగుతున్నట్లు చెప్పారు. భండారా జిల్లాకు గార్డియన్ మంత్రిగా ఉంటూ జిల్లాను అభివృద్ధి చేయాలన్నదే తన తపన అని ఇపుడు తాను ఒక సామాన్య పార్టీ కార్యకర్తగా సేవలందిస్తానన్నారు. కొన్నేళ్లుగా భండారా జిల్లాకు బయటి ప్రాంత మంత్రులు గార్డియన్‌లుగా వస్తున్నారని, దీనివల్ల జిల్లా సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. తన రాజీనామాను పార్టీ నాయకులకు పంపించానని, వారి స్పందన కోసం ఎదురు చూస్తున్నట్లు చెప్పారు.

# విశ్వాస పరీక్ష ఎదుర్కొంటున్న జర్మనీ ఛాన్సలర్ షోల్జ్



**బెర్లిన్, డిసెంబరు 16:** జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జర్ జర్మనీ పార్లమెంటు బుందేల్‌స్టాగ్‌లో విశ్వాసపరీక్షను ఎదుర్కొంటున్నారు. యూరోపియన్ యూనియన్‌లోని అత్యంత కీలక సభ్య దేశం అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా ఉన్న జర్మనీ ఇపుడు అంతర్గత సంక్షోభం ఎదుర్కొంటున్నది. షోల్జ్ ప్రభుత్వంలో మూడు పార్టీలు కలయికతో ప్రభుత్వం ఏర్పాటు చేసారు. సంకీర్ణలోని ఒకపార్టీనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆర్థికమంత్రిని తొలగించడంతోనే వివాదం ప్రారంభం అయింది. జర్మనీలో స్తంభించిన ఆర్థికవ్యవస్థను ఎలా గాడిలోపెట్టాలన్న కార్యాచరణలో విపరీత జాప్యంచేయడంపైనే షోల్జ్ ఆతడిని తలొగించారు. దీనితో ఆ మంత్రి బిజినెస్ సానుకూల పార్టీ సంకీర్ణకూటమినుంచి వైదొలగడంతో ఇపుడు షోల్జ్ విశ్వాసపరీక్షను ఎదుర్కొంటున్నారు. దీనితో ఇపుడు ఇద్దరు మధ్యేవాద అతివాద భాగస్వాములు మాత్రమే షోల్జ్‌కు మద్దతిస్తున్నారు. విశ్వాసపరీక్షలో ఓడిపోతే వెంటనే 60రోజుల్లోపు ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుంది. ఫిబ్రవరి 23వ తేదీ నిర్వహించాలి. వాస్తవానికి ఏడునెలల కాలపరిమితి ఉన్నప్పటికీ షోల్జ్ పరిస్థితితో ముందే ఎన్నికలకు వస్తోంది. అధికార సోషల్ డెమొక్రాట్లు పార్లమెంటులో 207 స్థానాల్లో ఉన్నారు. మిగిలిన సంకీర్ణ భాగస్వాములు ఎన్విరాన్‌మెంటలిస్ట్‌నరగీన్స్ 117 మందివరకూ ఉన్నారు. వీరు విశ్వాస పరీక్షకు గైర్హాజరు కావాలనినిర్ణయించుకోవడంతో షోల్జ్‌కు ఓటమి ఖాయం అయిపోయింది. 733 సీట్ల పార్లమెంటులో షోల్జ్ 367 స్థానాల మెజార్టీ సాధించాలి. ఓటమి పాలయితే అధనయక్షుడు ఫ్రాంక్ వాల్టర్ సీన్‌మీయర్ ఎనిననకలను ప్రకటించాలి. జర్మనీకి స్థిరమైన సమర్థవంతమైన ఏకపార్టీ ప్రభుత్వం అవసరమని ఏనిర్ణయం తీసుకోవాలన్నా 21రోజులు తీసుకునే ప్రభుత్వం కాదని అధ్యక్షుడు చెపుతున్నారు. పార్లమెంటు రద్దుచేస్తే ఎన్నికలు 60 రోజుల్లోపు నిర్వహించాలని ఆయన సూచనప్రాయంగా చెప్పారు. ఉపాధికల్పన, పారిశ్రామికరంగం ఆధునీకరణ, పింఛన్ స్థాయిలు స్థిరంగా కొనసాగేటట్లు చూడాల్సిన బాధ్యత కొత్త ప్రభుత్వానిదే. ఉక్రెయిన్‌లో శాంతిని నెలకొల్పడం కూడా ఒక కీలక బాధ్యత అని ప్రచారం ప్రారంభించారు. వాస్తవానికి జర్మనీ ఉక్రెయిన్‌కు అతిపెద్ద మిలిటరీ సరఫరాదేశంగా ఉంది. అయితే సుదూరశ్రేణి తారస్ క్షిపణులను సరఫరాకు మాత్రం జర్మనీ అంగీకరించలేదు. దీనివల్ల రష్యాతో యుద్ధం మరింత భీకరంగా తయారవుతుందని అన్నారు. జర్మనీలో విశ్వాసపరీక్షలు అత్యంత అరుదుగా జరుగుతాయి. 8.3కోట్ల జనాభా ఉన్న ప్రజలు ఎప్పుడూ స్థిరమైన ప్రభుత్వాన్ని కోరుకుంటారు. ప్రపంచ యుద్ధం తర్వాత ఆరోసారి ఛాన్సలర్ విశ్వాస పరీక్షకు వస్తున్నారు. 2005 లో అప్పటి ఛాన్సలర్ గెర్హార్డ్ ష్రోడర్ పార్లమెంటును రద్దుచేసి ముందస్తు ఎన్నికలకు వచ్చారు. అయితే ఆ ఎన్నికల్లో వామపక్ష ముద్ర ఉన్న ఎంజెల్లా మర్కెల్ ఛాన్సలర్‌గా వచ్చారు.

# లక్నోలో కుంగిన రహదారి.. 20 అడుగుల భారీ గొయ్యి

## ట్రాఫిక్‌కు భారీగా అంతరాయం



**లక్నో, డిసెంబరు 16:** రహదారి మధ్యలో కుంగింది. దీంతో 20 అడుగుల లోతైన భారీ గొయ్యి ఏర్పడింది. ఇది చూసి స్థానికులు భయాందోళన చెందారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఆ రోడ్డును మూసివేశారు. దీంతో భారీగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో ఈ సంఘటన జరిగింది. సోమవారం ఉదయం వికాస్‌నగర్ మెయిన్‌రోడ్‌లోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ ముందున్న రోడ్డు కుంగిపోయింది. దీంతో 20 అడుగుల లోతులో పెద్ద గొయ్యి ఏర్పడింది. ఇది చూసి స్థానికులు భయాందోళన చెందారు. అయితే ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరుగలేదు. కాగా, ఈ విషయం తెలుసుకున్న పోలీసులు, మున్సిపల్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రోడ్డు కుంగడంతో ఏర్పడిన పెద్ద గోతిని పరిశీలించారు. ముందుజాగ్రత్త కోసం అక్కడ బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఆ రోడ్డును మూసివేశారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. మరోవైపు ఈ ప్రాంతంలో తరచుగా రోడ్లు కుంగి భారీగా గోతులు ఏర్పడుతున్నాయని స్థానికులు విమర్శించారు. అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డారు.

# విధినిర్వహణలోని పోలీసులు మొబైల్‌ఫోన్ల వాడకం బంద్

## హర్యానా డిజిపి ఉత్తర్వులు జారీ

**చండీఘర్, డిసెంబరు 16:** విధినిర్వహణలో ఉన్న సమయంలోనే మొబైల్ ఫోన్లలో తలమునకలవుతున్నారని హర్యానా ప్రభుత్వం పోలీసులకు కొత్త ఆదేశాలు జారీచేసింది. విధులకు వెళ్లే ముందు హర్యానా పోలీస్ కానిస్టేబుళ్లు మొత్తం తమతమ మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను కార్యాలయంలో అప్పగించాలని ఆదేశాలు జారీచేసింది. అన్ని పోలీస్ స్టేషన్లలోను, అన్ని పోలీస్ పోస్టుల్లోను, పోలీస్ లైన్లలో కూడా ఈ ఆదేశాలు అమలవుతాయని హర్యానా పోలీస్ ఉన్నతాధికారులు ఆదేశాలు వెలువరించారు. వారి ఇన్‌ఛార్జి మొబైల్‌ఫోన్‌తో



మాత్రమే వారు తమ కుటుంబసభ్యులతో మాట్లాడతారని అధికారిక సమాచారం కోసం అయితే పోలీస్ వైర్‌లెస్ వ్యవస్థ ఉండనే ఉందని పోలీస్ శాఖ వెల్లడించింది. హర్యానా డిజిపి శత్రుజీత్ కూర్ ఈనెల 10వ తేదీ అన్ని జిల్లాల ఎస్పీలకు ఈ సర్క్యులర్లు పంపించారు. ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ డ్యూటీలో ఉన్నపుడు ఎలాంటి మొబైల్‌ఫక్షన్ వాడకూడదని, లా అండ్‌ఆర్డర్ డ్యూటీ, విఐపి డ్యూటీ, విఐపి డ్యూటీ, వాహనాల తనిఖీ, పిసిఆర్ లైదా రైడర్ డ్యూటీ, దాడులు, రహస్య సమావేశాలు, శిక్షణా తరగతుల్లోకూడా మొబైల్ ఫోన్లు వాడకూడదని డిజిపి వెల్లడించారు. అలాగేపోలీసు సిబ్బంది వారి విధినిర్వహణ వివరాలు, విధుల్లో ఉన్న ప్రాంతం, ఇతరత్రా రహస్య సమాచారం సోషల్‌మీడియాలో షేర్‌చేయకూడదని తెలిపారు. విధుల్లో ఉన్న సిబ్బంది మొబైల్ ఫోన్లతోనే గడుపుతున్నందున ప్రజాభద్రత కొరవడుతున్నదని, పోలీస్ శాఖప్రతిష్టను కూడా దెబ్బతీస్తున్నట్లు డిజిపి తెలిపారు. టీమ్ ఇన్‌ఛార్జి మినహా మరెవ్వరూ కూడా మొబైల్ లేదా ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరం తీసుకెళ్లకూడదని అన్నారు. ఈ ఆదేశాలు అందరూయూనిట్ ఇన్‌ఛార్జిలు, సూపర్‌వైజరీ అధికారులు విధిగా అమలుచేయాలని తరచూ తనిఖీలుకూడా చేయాలని కోరారు. డ్యూటీలో ఉన్నపుడు మొబైల్‌ఫోన్లతో గడుపుతున్న వారిని ఓ కంట కనిపెట్టాలని, సోషల్ మీడియా వాడేవారిని మరింతగా మందలించాలని కోరారు. దీనివల్ల పనిసామర్థ్యం పెరగడంతోపాటు పోలీసులు కేవలం తమ శాఖ విధులకే పరిమితం అవుతారని డిజిపి పేర్కొన్నారు.

# ఫ్రెంచ్ ద్వీపకల్పం మాయెట్‌లో తుఫాన్ బీభత్సం 1000 మంది మృత్యువాత?



**కేప్‌టౌన్, డిసెంబరు 16:** హిందూ మహాసముద్రంలో ఫ్రెంచ్ ద్వీపకల్పం మాయెట్‌లో భీడో తుపాను బీభత్సం సృష్టించింది. దీని ధాటికి దాదాపు 11 మంది మృతి చెందారు. మరో తొమ్మిది మంది పరిస్థితి విషమంగా ఉందని, 246 మంది తీవ్రంగా గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. ఆగ్నేయ హిందూ మహాసముద్రంలో ఏర్పడిన ఈ తుపాన్ కారణంగా మాయెట్ భారీగా నష్టాన్ని చవిచూసిందని తెలిపారు. పక్కన్ను కొమోరోస్, మడగాస్కర్ ద్వీపాలపైనా భీడో ప్రభావం చూపింది. మృతుల సంఖ్య వెయ్యి వరకు చేరే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. గత 90 యేళ్లలో మాయెట్ ఇలాంటి తుపానును చూడలేదన్నారు.

# వాక్ స్వాతంత్ర్యాన్ని అణచివేసేందుకే రాజ్యాంగంలో సవరణలు చేసిన కాంగ్రెస్

## కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఘాటు విమర్శలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకుని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా రాజ్యసభలో సోమవారం ప్రత్యేక చర్చ జరుగుతోంది. అధికార పక్షం తరపున కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్ చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పై ఘాటు విమర్శలు చేశారు. కుటుంబం కోసం రాజ్యాంగాన్నే మార్చివేశారని దుయ్యబట్టారు. రెండో ప్రపంచయుద్ధం తర్వాత దాదాపు 50 దేశాలకు స్వాతంత్ర్యం లభించింది. అవి రాజ్యాంగాన్ని రచించుకున్నాయి. కాలక్రమంలో పలు దేశాలు తమ రాజ్యాగం అసలు ఉద్దేశాన్ని మార్చివేశాయి. కానీ మన రాజ్యాంగం మాత్రం కాలపరీక్షలను తట్టుకుని నిలబడింది. వాక్‌స్వాతంత్ర్యాన్ని అణచివేసేందుకు కాంగ్రెస్ సవరణలు చేసింది. ఇప్పుడు మాత్రం రాజ్యాంగ పరిరక్షణ గురించి ప్రసంగాలు చేస్తోంది అని సీతారామన్ మండిపడ్డారు. ఇందిర హయాంలో విధించిన ఎమర్జెన్సీ, 42వ రాజ్యాంగ సవరణ గురించి ఆమె ప్రస్తావించారు. కాంగ్రెస్ చేసిన సవరణలు రాజ్యాంగం బలోపేతానికి కాదు. అధికారంలో ఉన్నవారిని రక్షించుకోవడానికి కుటుంబం కోసం ఈ ప్రక్రియను ఉపయోగించారు అని వ్యాఖ్యలు చేశారు. ఇందిర అధికారంలో ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని నిలిపివేయాలని ప్రయత్నించారని





బిజెపి చీఫ్, కేంద్ర మంత్రి జెపి నడ్డా విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నుంచి అభ్యంతరం వ్యక్తమైంది.

### గోబెల్స్‌కన్నా అవాస్తవాలను ప్రచారం చేస్తున్న బిజెపి

#### రాజ్యాంగంపై చర్చ నేపథ్యంలో కాంగ్రెస్ చీఫ్ ఖర్గే వ్యాఖ్యలు

రాజ్యసభలో రాజ్యాంగంపై వాడివేడి చర్చ కొనసాగింది. ఈ నేపథ్యంలో మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై విమర్శలు చేసిన కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్, బిజెపిపై కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జునఖర్గే విరుచుకుపడ్డారు. నిర్మలాసీతారామన్ జెఎన్‌యూ నుంచి పట్టభద్రురాలు, ఆర్థిక నిపుణురాలు కావచ్చు గానీ, ఆమె చర్యలు మాత్రం బాగాలేవంటూ విమర్శించారు. బిజెపి విభజన సూత్రాన్ని నమ్ముతోంది. ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం కావాలి. బిజెపి పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. నెహ్రూ, ఇందిరాగాంధీలను బిజెపి కించపరుస్తోంది. దేశం కోసం బిజెపి ఎప్పుడూ పోరాటం చేయలేదు. అలాంటి వ్యక్తులు నెహ్రూ గురించి మాట్లాడటం విడ్డూరం. రాజ్యాంగానికి బిజెపి అనుకూలమా? వ్యతిరేకమా? ప్రాథమిక సమస్యల పరిష్కారానికి బిజెపికి ఆసక్తి లేదు. జాతీయ జెండా, రాజ్యాంగాన్ని ఎప్పుడూ గౌరవించనివారు రాజ్యాంగంపై మాకు పాఠాలు చెబుతున్నారు. అవాస్తవాలతో దేశాన్ని తప్పుదోవపట్టిస్తున్నారు. గోబెల్స్ కంటే కూడా అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ తెచ్చిన ఆహార భద్రత చట్టం కోవిడ్ సమయంలో పేదలను ఆదుకొంది.

రాజ్యాంగం బలోపేతానికి ప్రధాని ఏం చర్యలు తీసుకున్నారు? ఏం సాధించామో ఎవరికి వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలి అన్నారు. మనుస్మృతి ఆధారంగా లేదని రాజ్యాంగాన్ని ఆరెస్సెస్ వ్యతిరేకించింది. రాజ్యాంగాన్ని, జాతీయ జెండాను వారు అంగీకరించలేదు. 2002 జనవరి 26న తొలిసారి ఆరెస్సెస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఎగుర వేయాల్సిన తప్పనిపరిస్థితి ఎదురైంది. ప్రధాని నరేంద్రమోడీ అవాస్తవాలు చెబుతున్నారు. ప్రజలకు రూ.15 లక్షలు చొప్పున వేస్తానని అవాస్తవాలు చెప్పారు. రాజ్యాంగాన్ని బలోపేతం చేసేందుకు గత 11 ఏళ్లలో ప్రధాని నరేంద్ర మోడీ ఏం చేశారు? 1971లో పాకిస్థాన్‌ను భారత్ ఓడించి తూర్పు పాకిస్తాన్‌కు విముక్తి కల్పించిన రోజును విజయ్‌దివస్‌గా చేసుకొం టున్నాం. బంగ్లాదేశ్‌లో మైనారిటీలను ఆదుకోవ డంలో ఇందిరాగాంధీని బిజెపి నేతలు స్ఫూర్తిగా తీసుకోవాలి అని సూచించారు.

# వచ్చే యేడాది బంగ్లాదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలు

## కీలక ప్రకటన చేసిన ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత మమ్మాద్ యూనస్



**ఢాకా, డిసెంబరు 16:** రాజకీయ అనిశ్చితిలో ఉన్న బంగ్లాదేశ్ ఎన్నికలపై తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ కీలక ప్రకటన చేశారు. వచ్చే ఏడాది చివర్లో కానీ, 2026 ప్రారంభంలో కానీ సార్వత్రిక ఎన్నికలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు స్టేట్ టెలివిజన్‌తో మాట్లాడారు. బంగ్లాలో ఈ యేడాది జనవరిలో ఎన్నికలు జరిగాయి. అప్పుడు మళ్లీ విజయం సాధించిన షేక్ హసీనా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ప్రతిపక్ష పార్టీలు ఆ ఎలక్షన్‌కు దూరంగా ఉండటంతో ఆమె నేతృత్వంలోని అవామీ లీగ్‌కు సునాయాసంగా గెలుపు దక్కింది. ఆ ఎన్నికలు జరిగిన తీరు అంతర్జాతీయ ఆందోళనకు దారి తీసింది. ఇక ఆ తర్వాత రిజర్వేషన్లపై విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. దాంతో హసీనా తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆందోళనలు తీవ్రంగా ఉండటంతో ఆమె దేశం విడిచి, భారత్‌కు వచ్చి ఆశ్రయం పొందుతున్నారు. ఆమె రాజీనామాతో బంగ్లాలో అవామీలీగ్ ప్రభుత్వం పడిపోయింది. ప్రస్తుతం మమ్మద్ యూనస్ సారథ్యంలో తాత్కాలిక ప్రభుత్వం కొనసాగుతోంది. ఎన్నికల సంస్కరణలు, ఓటర్ల జాబితా తయారీల ఆధారంగా తేదీని నిర్ణయిస్తామని తెలిపారు.

# విమానాల్లో రష్యాకు తరలిన సిరియా సంపద



**డమాస్కస్, డిసెంబరు 16:** కొన్నేళ్లుగా అంతర్యుద్ధంలో మునిగిపోయిన సిరియా నుంచి బషర్ అల్‌అసద్ గుట్టుచప్పుడు కాకుండా భారీగా నగదును రష్యాకు తరలించారట. ఈ విషయాన్ని ఆంగ్ల వార్తా పత్రిక ఫైనాన్షియల్ టైమ్స్ కథనంలో పేర్కొంది. 2018-19 మధ్య దాదాపు రెండు టన్నులు తూగే 100 డాలర్ల బిల్లులు, 500 యూరో నోట్లను విమానాల్లో కుక్కి మాస్కోకు తరలించారు. అప్పట్లో సిరియాపై పశ్చిమదేశాల ఆంక్షలు ఉండటంతో.. వాటిని తప్పించుకొనేందుకే ఇలా చేశారు. ఈ మొత్తం దాదాపు 250 మిలియన్ డాలర్లు (రూ.2.1 వేల కోట్లు)గా అనుమానిస్తున్నారు.

**ఒత్తిడి నుంచి బయటపడేందుకు:** సిరియా సెంట్రల్ బ్యాంకుకు చెందిన విమానాలు తరచూ మాస్కోలోని వ్యూంకోవ్ ఎయిర్‌పోర్టుకు చేరుకొనేవి. అక్కడ రష్యా బ్యాంకుల్లో నగదు జమ చేసేవి. మార్చి 2018 నుంచి సెప్టెంబరు 2019 మధ్యలో ఈ బదలాయింపు జరిగింది. 2019 మేలో ఒక విమానంలో దాదాపు 10 మిలియన్ డాలర్ల విలువైన నగదును పంపినట్లు గుర్తించారు. ఆ సమయంలో సిరియా ఆర్థికవ్యవస్థకు రష్యా ఊపిరి అందించినట్టయింది. 2018 నాటికి ఆంక్షల కారణంగా గ్లోబల్ ఫైనాన్షియల్ వ్యవస్థల నుంచి సిరియాను బయటకు నెట్టేశారు. దీంతో విదేశాలతో వ్యాపారం చేయాలంటే నగదు రూపంలో లావాదేవీలు జరపాల్సిన పరిస్థితి తలెత్తింది. అంతర్జాతీయ ఆంక్షలకు బైపాస్ చేయడానికి ఇది బలమైన ఆయుధంగా వాడుకొన్నారు. ఆర్థిక, సైనికపరమైన సాయాలు క్రెమ్లిన్ నుంచి అందేవి. ముఖ్యంగా వాగ్నర్ కిరాయి సైన్యం అసద్ పక్షాన నిలబడటంతో ఆయన సిరియాపై పట్టు కొనసాగించగలిగారు. రష్యా బ్యాంకుల్లో ఒక్కసారిగా భారీ మొత్తాల్లో విదేశీ మారకద్రవ్యం డిపాజిట్లపై అమెరికా మాజీ విదేశాంగ శాఖ సహాయ మంత్రి డేవిడ్ షేంకర్ స్పందించారు. అసద్ తన అక్రమ సంపదను కాపాడుకోవడం సిరియా పరిమిత వనరులపై నియంత్రణ సాధించేందుకు ఇలా చేసినట్లు పేర్కొన్నారు. అసద్ సంపదకు సంబంధించి నిర్వహణకు జెపి మోర్గాన్ సంస్థలో పనిచేసిన ఓ మాజీ ఉద్యోగి సాయం చేసినట్లు ఫైనాన్షియల్ టైమ్స్ పత్రిక పేర్కొంది.

# బంగ్లాదాడులపై భారత్ గళం విప్పాలి

## కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** బంగ్లాదేశ్‌లో మైనారిటీలు, హిందువులపై దాడులు జరుగుతున్న సంగతి తెలిసిందే. దీనిపై లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపి ప్రియాంకగాంధీ మాట్లాడారు. ఆ దాడులపై భారత్ గళం విప్పాలని కోరారు. బంగ్లాదేశ్‌లో మైనారిటీలైన హిందూ, క్రిస్టియన్‌లపై జరుగుతున్న దాడులపై భారత ప్రభుత్వం గళం విప్పాలి. ఆ దేశంతో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దేందుకు అక్కడి ప్రభుత్వాన్ని కోరాలి అని అన్నారు. విజయ్‌దివస్ సందర్భంగా 1971 యుద్ధంలో అమరులైన వారికి లోక్‌సభ వేదికగా సెల్యూట్ చేశారు. ఆనాటి తూర్పు పాకిస్తాన్ పరిస్థితిని ఇందిరాగాంధీ ధైర్యంగా చక్కదిద్దరని కొనియాడారు. ప్రియాంక బ్యాగ్ అందరిదృష్టిని ఆకర్షించింది. దానిపై పాలస్తీనా అని ఇంగ్లీష్‌లో రాసి ఉంది. ఇజ్రాయెల్ దాడులతో దుర్భర పరిస్థితులను అనుభవిస్తోన్న పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా ఆమె దానిని తీసుకువచ్చారు. ఇదిలా ఉంటే బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్‌హసీనా దేశం విడిచివెళ్లిన తర్వాత బంగ్లాలో హిందూ మైనారిటీలపై దాడులు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టుతో పరిస్థితి మరింత దిగజారింది. ఆయనకు న్యాయసాయం అందించడంపై కూడా ఆందోళనలు నెలకొన్నాయి. దీనిపై ఇటీవల విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మాట్లాడుతూ దాడులను నివారించడానికి ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం మైనారిటీలు, హిందువుల భద్రతకు తగిన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. ఈ విషయంపై ఇటీవల భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బంగ్లాదేశ్‌కు వెళ్లి అక్కడి నేతలతో చర్చలు జరిపారన్నారు.

# నెహ్రూ లేఖలను అందచేయాలి

## రాహుల్‌కు ప్రధానుల సంగ్రహాలయ లేఖలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** భారత తొలిప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ రాసిన లేఖలను తిరిగి అప్పగించాలని ప్రధానుల సంగ్రహాలయ కాంగ్రెస్‌ఎంపి రాహుల్‌గాంధీకి లేఖరాసింది. వాటిని 2008లో పార్టీ అగ్రనాయకురాలు సోనియా గాంధీ తీసుకున్నారని తిరిగి అప్పగించే విషయంలో సహకరించాలని కోరింది. చారిత్రక ప్రాధాన్యం కలిగిన నెహ్రూ లేఖలను జవహర్ లాల్ నెహ్రూ స్మారకం 1971లో నెహ్రూ మెమోరియల్ మ్యూజియం లైబ్రరీకి అప్పగించింది. అయితే 2008లో 51 బాక్సుల్లో ప్యాక్‌చేసిన వాటిని సోనియా గాంధీకి పంపించారు. అప్పటినుంచి అవి ఆమెవద్దనే ఉన్నాయి. వాటిని తిరిగి అప్పగించాలని సెప్టెంబరులోనే పిఎంఎంఎల్ కోరింది. మరోసారి రాహుల్‌కు డిసెం బరు 10న అదే తరహా అభ్యర్థన చేసింది. కనీసం ఫోటో కాపీలు లేక డిజిటల్‌కాపీలు అయినా అందించాలని కోరినట్లు తాజాగా సమాచారం వెలుగులోకి వచ్చింది. నెహ్రూ, ఎడ్వినా మౌంట్‌బాటెన్, ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, జయప్రకాశ్‌నారాయణ్, పద్మజా నాయుడు, విజయలక్ష్మీపండిట్, అరుణా అసఫ్ ఆలీ, బాబు జగజ్జీవన్‌రామ్, గోవింద్ వల్లభ్‌పంత్ వంటి ప్రముఖులమధ్య జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలు వాటిలో ఉన్నాయి. జాతినిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ప్రధానుల జ్ఞాపకాలతోప్రధాని సంగ్రహాలయాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది.

# నెలగంట మోగింది !

**ఉపమాక వెంకన్న ఆలయంలో ధనుర్మాసోత్సవాలు ప్రారంభం..**
**నేత్రపర్వంగా తొలిరోజు తిరువీధి సేవ...**

(నక్కపల్లి, ప్రభాతవార్త మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి క్షేత్రంలో సోమవారం ఉదయం 6-57 గంటలకు ధనుర్లగ్నం ఘడియల్లో నెలగంటతో ధనుర్మాసోత్సవాలు ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామున కొండపై ఉన్న చిన్న స్వామివారికి అర్చకులు పంచామృతాభిషేకం చేసి ధూప,దీప నైవేద్య నీరాజనాలు సమర్పించారు. కింద ఆలయంలో నిత్య హెూమాలు చేసి, క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామి, ఉభయదేవేరులతో కూడిన ఉత్సవమూర్తులను పట్టుపీతాంబరాలు, శేషవస్త్రాలతో అలంకరించారు. తదుపరి మహూర్తం ప్రకారం కొండపైన కింద ఆలయంలో ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, అర్చకులు కృష్ణమాచార్యులు, శేషాచార ్యలు, గోపాలాచార్యులు, శ్రీనివాసాచార్యులు ఘంటానాదం చేశారు. ఉదయం ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శ్రీవారి తిరువీధి సేవను నిర్వహించారు. గరుడ వాహనంపై ఉభయదేవేరులతో కూడిన స్వామి వారు. ఆ వెనుక పల్లకీపై గోదాదేవి అమ్మవారు మాఢవీధుల్లో ఊరేగుతూ భక్తులకు తొలి రోజు దర్శనమిచ్చారు. ఊరేగింపు తరువాత గోదాదేవి అమ్మవారి సన్నిధి వద్ద అర్చకులు, వేదపండితులు, ప్రముఖ కవయిత్రి డాక్టర్ గాయత్రీదేవి తిరుప్పావై పాశురవిన్నపం చేశారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు మాట్లాడుతూ దనుర్మాసం సందర్భంగా నెల రోజుల పాటు స్వామివారు. గోదాదేవి అమ్మవారి తిరువీధి సేవలు జరుగుతాయని, భక్తులంతా ఇందు లో భాగస్వాములు కావాలని కోరారు.

# సాగునీటి సంఘాల విజేతలకు ఎమ్మెల్యే అభినందన

విశాఖపట్నం, డిసెంబర్, 16, ప్రభాతవార్త

నియోజకవర్గంలో సాగు నీటి సంఘాల ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కమిటీ ప్రతినిధులను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోమవారం అభినందించి సన్మానించారు. భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల్లో మొత్తం 16 సంఘాలకు శనివారం ఎన్నికలు జరిగిన విషయం విదితమే. చెరువుల అభివృద్ధికి ఆయా నీటి సంఘాల కమిటీలు కృషి చేయాలని గంటా సూచించారు. భీమిలి జెడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, కూటమి నాయకులు కోరాడ రమణ, కె.దామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, సత్యన్నారాయణ, డి.ఎ.ఎన్.రాజు, బి.ఆర్.బి.నాయుడు, తాత్రాజు అప్పారావు, శాఖారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ వేదికగా యథేచ్ఛగా రేషన్ బియ్యం రవాణా

**అక్రమ రవాణాలో అధికార పార్టీ ముఖ్యనేత బంధువు**

**మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆరోపణ**

విశాఖపట్నం, డిసెంబర్, 16, ప్రభాతవార్త

విశాఖ పోర్టు వేదికగా రేషన్ బియ్యం అక్రమ తరలింపులో కూటమి నాయకుల హస్తం ఉందని వైయస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆరోపించారు. విశాఖలో మంత్రి నాదెండ్ల మనోహర్ విశాఖ కంటైనర్ టెర్మినల్ ప్రైవేట్ లిమిటెడ్ (వీసీటీపీఎల్)లో తనిఖీ చేసి పక్కనే ఉన్న రెండు వేర్‌హౌజ్‌లు ఎందుకు వదిలేశారని ఆయన ప్రశ్నించారు. అధికార పార్టీ ముఖ్యనేత బంధువుది కావడం వల్లే వాటిలో తనిఖీలు చేయలేదా అని నిలదీశారు. వెంటనే ఆ వేర్‌హౌజ్‌ల వివరాలు వెల్లడించాలని విశాఖలో మీడియాతో మాట్లాడిన కరణం ధర్మశ్రీ డిమాండ్ చేశారు. విశాఖ పోర్టు నుంచి రేషన్ బియ్యం అక్రమ రవాణా ఆరోపణలు కేవలం వైయస్సార్‌సీపీ మీద బురద చల్లడానికి చేస్తున్న దుష్ప్రచారం అని ఆయన అన్నారు. నిజానికి ఈ విషయంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు యథేచ్ఛగా బియ్యం అక్రమ రవాణా చేస్తుంటే, వారు చెప్పినట్టు ఒక్కరి మీదనైనా ఉక్కుపాదం మోపారా? ధర్మశ్రీ ప్రశ్నించారు.
ఆరోజు కాకినాడ పోర్టుకి తనిఖీకి వెళ్లిన మంత్రి నాదెండ్ల మనోహర్, టీడీపీ మంత్రికి చెందిన షిప్‌ను తనిఖీ చేయకుండా ఎందుకు వదిలేశారు?. బియ్యం అక్రమ రవాణా చేసే వారి తాట తీస్తామన్న ఆయన మాటలన్నీ తాటాకు చప్పుళ్లే. అవన్నీ కాలయాపన కోసం చేస్తున్న డ్రామాలేనని ధర్మశ్రీ ఆరోపించారు. విశాఖ నుంచి అధికార పార్టీ నేతల కనుసన్నల్లోనే రేషన్ బియ్యం అక్రమంగా విదేశాలకు రవాణా చేస్తున్నట్లు నిరూపించడానికి మేము సిద్ధం. బియ్యం అక్రమ రవాణాకు పాల్పడుతున్న టీడీపీకి అనుకూలమైన వ్యక్తుల వివరాలన్నీ తమకు తెలుసని ధర్మశ్రీ చెప్పారు. బియ్యం అక్రమ రవాణాలో మంత్రి సామాజికవర్గానికి చెందిన వ్యక్తి విశాఖలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఆయన ద్వారా రేషన్ బియ్యాన్ని సీఎఫ్‌ఎస్‌కి పంపించి యథేచ్ఛగా కంటైనర్లు దేశం దాటిస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రేషన్ బియ్యం అక్రమ తరలింపును అడ్డుకోవాలని మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కోరారు.

# 'జనవాణి' కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**మంగళగిరి పార్టీ కార్యాలయంలో**

**ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే**

**పలు సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించగా, పలు సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే**

**ప్రజా సమస్యల వేదికగా మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం**

విశాఖపట్నం, డిసెంబర్, 16, ప్రభాతవార్త

గౌరవ ఉప ముఖ్యమంత్రివర్యులు , గౌరవనీయులు శ్రీ పవన్ కళ్యాణ గారి ఆదేశాలు మేరకు మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈరోజు జరిగిన జనవాణి కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు, జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలకు సంబంధించి అర్జీలు స్వీకరించారు . వాటిని సంబంధిత అధికారులతో మాట్లాడి , పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమాలు పలువురు జనసేన పార్టీ ప్రముఖులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ పనిచేయాలి

(మొదటి పేజీ నుంచి)

ప్రణాళికలు చేపట్టాలని, ఖ్యాతిని మరింత ఇనుమడింపజేసేలా కృషి చేయాలని హితవు పలికారు. ఈ నెల 11, 12వ తేదీల్లో విజయవాడలో జరిగిన రెండో విడత కలెక్టర్ల కాన్ఫరెన్స్ విశేషాలను, వివిధ అంశాలను జిల్లా అధికారులకు సోమవారం సాయంత్రం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన సమావేశంలో వివరించారు. రంగాల వారీగా వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటక రంగ అభివృద్ధికి పుష్కలమైన అవకాశాలు ఉన్నాయని, ఆ దిశగా కొత్త ప్రాజెక్టులు చేపట్టాలని, కొత్త హెూటళ్లు, రిసార్టులు ఏర్పాటు చేసేందుకు సహకారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వీఎంఆర్డీఏ, జీవీఎంసీ పరిధిలో చేపట్టే ప్రాజెక్టులను వేగవంతం చేయాలని, అనుమతుల జారీ విషయంలో పారదర్శకత పాటించాలని, వేగం పెంచాలని సూచించారు. 15 శాతం వృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని నిర్దేశించారు. ప్రతి నెలా ఒకటో తేదీన విధిగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ఫింఛన్లు అందజేయాలన్నారు. రేషన్ సరకులను కూడా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి ఇవ్వాలన్నారు. ఉచిత ఇసుక విధానం పారదర్శకంగా అమలు కావాలని, మద్యం పాలసీకి అనుగుణంగా జిల్లాలో చర్యలు చేపట్టాలని, అవకవతకలు జరగకుండా జాగ్రత్త వహించాలని చెప్పారు. విద్యా, వైద్య రంగంలో ప్రమాణాలు మరింత మెరుగపడాలని, ప్రయివేటుకు ధీటుగా సేవలను విస్తృతం చేయాలని సూచించారు. గుంతలు లేకుండా రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని, పరిశుద్ధమైన తాగునీటిని సరఫర చేయాలని, నాణ్యమైన విద్యుత్ సరఫరా ఉండాలని పేర్కొన్నారు. దేవాలయాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వ్యవసాయ రంగంలో నూతన విధానాలను అవలంభిస్తూ ప్రజలకు చేదోడుగా నిలవాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, నగరంలో ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్లో పేర్కొన్న అంశాలకు అనుగుణంగా అన్ని విభాగాల అధికారులు బాధ్యతగా పని చేయాలని, ఉత్తమ ఫలితాలను రాబట్టాలని పేర్కొన్నారు. వివిధ వేదికల ద్వారా ప్రజల నుంచి వచ్చే వినతులకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, ఉద్యోగ, ఉపాధి కల్పనకు ప్రణాళికాయుత చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి మూడో శనివారం ఆయా కార్యాలయాల్లో పరిశుభ్రతా చర్యలు చేపట్టాలని, పచ్చదనం పరిరక్షణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎంఎస్ఎంఈ సర్వే పూర్తి స్థాయిలో చేయాలని, గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. విశాఖ నగరాన్ని, ఇక్కడ ఉన్న గ్రామాలను మోడల్ గా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, సీపీవో శ్రీనివాసరావు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంభీరం రిజర్వాయర్ ప్రాంతంలో జలక్రీడల సముదాయం

1954లోనే రిజర్వాయర్ ను గంభీరం వద్ద నిర్మించారు. గంభీరం రిజర్వాయర్ ప్రాంతం 758 ఎకరాలలో విస్తరించి ఉంది. చుట్టూ ఉండే కొండలపై ఉన్న పచ్చని చెట్లు ప్రత్యేక ఆకర్షణగా ఈ ప్రాంతం నిలుస్తోంది. రిజర్వాయర్ లోతు 126 అడుగులు కావడంతో అక్కడ నీటి నిల్వలు స్థాయి భారీగా ఉంటుంది. దీంతో అక్కడ జల క్రీడలు సముదాయం ఏర్పాటుకు అన్ని రకాలుగా ఎంతో అనువుగా ఉంటుందని భావించారు. జలక్రీడల సముదాయం పూర్తి అయితే నగరానికి తలమానికంగా మారనుంది. ఈ ప్రాంతం లోనే ఎంతో ప్రతిష్టాత్మకమైన ఐఐఎం ఇని స్టిట్యూట్ ఉండడం మరో ప్రత్యేకత. గంభీరం రిజర్వాయర్ తో పాటు దాని ముందు భాగంలో కూడా నీరు ప్రవహించే ఎంతో విశాలమైన ప్రాంతం ఉంది. దీంతో అక్కడ ఎన్నో రకాల జలక్రీడల సముదాయాలను ఏర్పాటు చేయడానికి అనుకూలంగా ఉంది. ఈ ప్రాంతంలో నీటి పై తేలియాడుతూ ఆడే క్రీడలు, నీటి అడుగు భాగంలో ఆడే క్రీడలు ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. స్విమ్మింగ్, డైవింగ్ లతో పాటు వాటర్ పోలో అడుగు భాగాన ఆడే హాకీ, రగ్బీ వంటి ఆటలు, స్నార్కలింగ్, తెడ్లతో నీటిపై పడవపై ప్రయాణించి ఆడే రోయింగ్, నీటిలో దూకి అడుగు భాగాన్ని చేరుకొని కొత్త అంశాలను అన్వేషం చేసే డైవింగ్, వాటర్ స్కీయింగ్, బాడీ సర్ఫింగ్ వంటి జల క్రీడలు ఏర్పాటు చేయడానికి గల సాధ్యా సాద్యాలను పరిశీలిస్తున్నారు. ఈ మేరకు జల క్రీడలు నిర్వహణలో ఉత్తమ సామర్థ్యం గల అంతర్జాతీయ సంస్థలైన ఫినా, ఫీసా, ఐ సి ఎఫ్ వంటి సంస్థల సలహాలను తీసుకోనున్నారు. దీంతో ఆనందపురం పరిసర ప్రాంతాలు పర్యాటకంగా అభి వృద్ధి చెందే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు.

# వీఎంఆర్డీఏ ప్రజాదర్బార్‌కి విశేష ఆదరణ

(మొదటి పేజీ నుంచి)

చైర్మన్ ప్రణవ్ గోపాల్, కమిషనర్ విశ్వనాథన్ మూడో అంతస్తు నుంచి కిందకి వచ్చి స్వయంగా బాధితుల నుంచి అర్జీలు స్వీకరించారు. అర్జీదారుల తో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అలానే రహదారి విస్తరణ కి సంబంధించి బాధితులతో స్వయంగా మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. అనంతరం అధికారులతో వారి సమస్యలను చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో సంతృప్తి చెందిన భాదితులు హర్షం వ్యక్తం చేశారు. భాదితులు ఇచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలని ప్రణవ్ గోపాల్ ఆదేశించారు. ప్రజా దర్బార్ కి వచ్చిన అర్జీల పరిష్కరించటంలో అలసత్వం వహించవద్దని సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కి మొత్తం 15 అర్జీలు రాగా వాటిలో పరిపాలన -6, ప్లానింగ్ - 5, భూ సేకరణ-1,రెవెన్యూ -2 మిగిలినవి ఇతర విభాగాలకు చెందినవి ఉన్నాయి. అలానే రహదారుల విస్తరణ కి సంబందించిన అభ్యంతరాలు సుమారు 200 వరకూ వచ్చాయి.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఒక గోల్డెన్ డే

(మొదటి పేజీ నుంచి)

పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రతిష్టాత్మంగా నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమమును ఒక గోల్డెన్ డే గా పరిగణన లోకి తీసుకోవాలని కలెక్టర్ల సమావేశంలో తెలిపారన్నారు. ఆ దిశగా జివిఎంసి అధికారులు ప్రజా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని తెలిపారు. అలాగే దివ్యాంగులు, వృద్ధుల కోసం జివిఎంసి ప్రధాన కార్యాలయం లో ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మధ్య మధ్యలో దివ్యాంగులు, వృద్ధులు వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని వెనువెంటనే పరిష్కరించే విధంగా చూస్తున్నామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే ప్రజలకు కూర్చునేందుకు కుర్చీలు, తాగునీరు, టీ వంటి సదుపాయాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఇకపై ప్రజా సమస్యల కొరకు వినతులను ప్రతి సోమవారమే కాకుండా ప్రతిరోజు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్ల ద్వారా స్వీకరిస్తామని తెలిపారు. అలాగే ప్రతిరోజు సాయంత్రం 5.00 గంటల నుండి 6 గంటల వరకు కమిషనర్ ప్రజల నుండి వినతులను స్వీకరిస్తారని, కమిషనర్ అందుబాటులో లేని సమయంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ (జనరల్) స్వీకరిస్తారని, ప్రజల నుండి స్వీకరించిన వినతుల వివరాలను ప్రత్యేక కౌంటర్ ద్వారా తెలుసుకోవచ్చునన్నారు. కాబట్టి ప్రజలు ప్రజా సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకోవాలని ప్రజలకు తెలిపారు.

# ఎస్సీ ఎస్టీ న్యాయస్థానం సంచలన తీర్పు

విశాఖపట్నం, డిసెంబర్, 16, ప్రభాతవార్త

ఒక వ్యక్తిని మోసం చేసి కులం పేరుతో దూషించిన ఘటనలో ఎస్సీ ఎస్టీ కోర్టు కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. నిందితుడికి 5 సంవత్సరాల కారాగార శిక్ష , 2,06,000 రూపాయల జరిమానా, అందులో బాధితురాలికి రూ. 2,00,000 పరిహారంగా ఇవ్వాలని తీర్పు వెలువరించింది. 2017వ సంవత్సరములో ఎయిర్ పోర్టు పోలీసు స్టేషన్ పరిధిలో బాధితురాలు నిందితునకు వాయిదా పద్ధతిలో భూమి కొనుగోలుకు లక్షా 10 వేలు ఇవ్వడం జరిగినదని, తరువాత అది సరైన భూమి కాదు అని తెలుసుకొని, ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వమని కోరారు.నిందితుడు ఎయిర్ పోర్టు పోలీసు స్టేషన్ పరిధిలో గల తన ఆఫీసుకు వచ్చి సదురు సొమ్ము తీసుకోమని చెప్పాడు. బాధితురాలు తన భర్త తో కలిసి ఆఫీసుకు వెళ్లగా డబ్బు ఇవ్వకుండా కులం పేరుతో దూషించి, ఆమెపై దౌర్జన్యానికి పాల్పడ్డాడు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. కోర్టులో వాదోపవాదాలు జరిగిన తర్వాత నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి సోమవారం పై సంచలన తీర్పు ఇచ్చారు.

# చలి పులి పంజాకు గజగజ వణుకుతున్న విశాఖ మన్యం

**జి. మాడుగులలో 4.1, అరకు వ్యాలీలో 4.8 అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు.**

చింతపల్లి, డిసెంబర్, 16, ప్రభాతవార్త

విశాఖ మన్యంలో చలి పులి పంజా విసురుతున్నది. ఉత్తరాది నుంచి వేస్తున్న శీతల గాలుల ప్రభావం వల్ల మన్యంలో చలి ప్రజలను వనికిస్తున్నది. శీతల గాలుల ప్రభావం వల్ల గిరిజన ప్రాంతంలో రోజురోజుకీ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. సోమవారం జి.మడుగులలో 4.1, అరకు వ్యాలీలో 4.8 కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే చింతపల్లి 7.0 , జీకే వీధి 7.3, హుకుంపేట 7.8, పెదబయలు 9.0, అంతగిరి 9.4, కొయ్యూరు 11.6 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయినట్లు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఏడిఆర్, వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి తెలిపారు. మంచు ముసుగులు ఉదయం వేళల్లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లైట్లు వేసుకుని వస్తున్నప్పటికీ ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక, నెమ్మదిగా ప్రయాణాన్ని సాగిస్తున్నారు.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా

# వివిధ అధికారులతో సమన్వయ సమావేశం





సింహాచలం, డిసెంబర్, 16, ప్రభాతవార్త.

జనవరి 10వ తేదీన శ్రీ స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం ముక్కోటి ఏకాదశి సందర్భముగా వివిధ విభాగముల అధికారులతో సోమవారం ఉ.. 11.00 లకు కొండ దిగువ విజయరామరాజు కార్యాలయం నందు ఆలయ కార్య నిర్వహణాధికారి వి. త్రినాధరావు అధ్యక్షతన సమన్వయ సమావేశం జరిగింది . .10.01.2025 వ శుక్రవారం తెల్లవారుఝామున గం... 01.00 నుండిగం.. 4.00 వరకు సుప్రభాతం, ఆరాధన ,తెల్లవారుఝామున గం.. 3.30ని..ల నుండి గం.4.15 ని.. ల వరకు అయ్యవారిసేవ, తెల్లవారుఝామున గం 4.15 ని.ల నుండి గం..4.30ని.. ల వరకు కు ప్రధాన దేవాలయము నందు గల ఉత్తరద్వారం నందు అనువంశీక ధర్మకర్త వారి పూజ ఇతర వైదిక పరమైన కార్యక్రమములు. ఉదయం గం.5.00 ల నుండి గం.. 10.30ని.ల వరకు ఉత్తర రాజగోపురం నందు భక్తులకు ఉత్తరద్వార దర్శనములు లభిస్తాయని స్థానాచార్యులు తెలిపారు. అనంతరముముక్కోటి ఏకాదశి సందర్భంగా సుమారు 45 వేలుకు పైగా భక్తులు శ్రీ స్వామివారి దర్శించుకొనుటకు వచ్చే అవకాశం ఉన్నందున పూర్తి బందోబస్తు అందించవలసిందిగాను మరియు ట్రాఫిక్ నియంత్రణ కొరకు అవసరమైన ట్రాఫిక్ పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని అధికారులు సూచించారు.వివిధ శాఖల సమన్వయంతో శ్రీ స్వామివారి ముక్కోటి ఏకాదశి జయప్రదం చేయాలని ఆలయ కార్యనిర్వహణాధికారి వి. త్రినాధరావు కోరారు. ఈ కార్యక్రమంలోఎగ్జిక్యూటివ్ ఇంజిన్ శ్రీనివాసరాజు రాంబాబు ఏ ఈ ఓ రమణమూర్తి ఆనంద్ కుమార్, రాజేంద్ర కుమార్ డిఈ హరి ,మరియు సంబంధిత , డిప్యూటీ సి టి ఓ విశాఖపట్నం సి ఐ గోపాలపట్నం జి అప్పారావు మరియు ఎస్ఐ అప్పలనాయుడు సిహెచ్ రమణ, పాల్గొన్నారు.

# యంగ్ టాలెంట్ షో పోస్టర్ విడుదల చేసిన యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్




జగదాంబ, డిసెంబర్, 16, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర అంటే ఉత్తమోత్తమ కళలకు కాణాచి అని చెప్పారు విశ్వ హిందీ పరిషద్ జాతీయ అధ్యక్షులు ప్రొఫెసర్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్. ఉత్సాహంగా ఉన్న యువత ఎక్కడ ఉంటారో.. ఆ ప్రాంతమే అభివృద్ధి పథంలోకి దూసుకుపోతుందని అన్నారు. 2025 జనవరి 1 వ తేదీన జరగనున్న యంగ్ టాలెంట్ షో ప్రచార చిత్రాన్ని యార్లగడ్డ ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని తన కార్యాలయంలో విడుదల చేశారు. ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరికీ ఆటవిడుపు చాలా అవసరమని గుర్తు చేశారు. మానసిక ఆనందమే వ్యక్తి పురోగతికి, మరీ ముఖ్యంగా నేటి యవతకి అవసరమని చెప్పారు. నేటి యవతలో ఎన్నో కళలు దాగున్నాయని... వాటిని ప్రదర్శించే అవకాశం రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారికి ఈ టాలెంట్ షో చక్కని అవకాశమని తెలిపారు. ధనుంజయ గిఫ్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ మరియు జష్విత క్రియేషన్స్ అండ్ టీం ఆధ్వర్యంలో జనవరి 1, 2025 వ తేదీన కళాభారతి ఆడిటోరియంలో యంగ్ టాలెంట్ షో ని ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. 20 ఏళ్ల లోపు యవతలో ఉండే టాలెంట్ ను ప్రోత్సహించేందుకు ఈ వేదిక బాగా ఉపయోగపడుతుందని వైజాగ్ ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు శ్రీ నరవ ప్రకాశరావు తెలిపారు. జనవరి 1 వ తేదీన డాన్స్ , సింగింగ్ , మ్యూజిక్ , స్టాండప్ కామిడీ , మార్షల్ ఆర్ట్స్ లో టాలెంట్ షో జరగనుంది. 20 ఏళ్ల లోపు ముందుగా రిజిష్టర్ చేయించుకున్న 20 ఏళ్ల లోపు వారంతా వారి ప్రదర్శనను ఇవ్వనున్నారు. కళాభారతి ఆడిటోరియంలో సాయంత్రం 4 గంటల నుంచి ఈ కార్యక్రమం జరగనుంది. ప్రచార చిత్ర విడుదల కార్యక్రమంలో హిందీ డిపార్ట్మెంట్ హెడ్... తో పాటుగా విశ్వవిద్యాలయ పీజీ స్టాడెంట్స్ పాల్గొన్నారు.

# ఆంధ్రా మెడికల్ కాలేజీ విద్యార్థి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య శాస్త్ర విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ జట్టులో ఎంపిక

విశాఖపట్నం, డిసెంబర్, 16, ప్రభాతవార్త



ఆంధ్రా మెడికల్ కాలేజీ 2019 బ్యాచ్ (హౌస్ సర్జన్) విద్యార్థి శ్రీ జె. వి. రామంజనేయులు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య శాస్త్ర విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ జట్టులో ఎంపికయ్యారని మేము ఆనందంతో ఆంధ్రా మెడికల్ కాలేజీ ఫిజికల్ డైరెక్టర్,డాక్టర్ ఎమ్. ఎస్. ఎన్. పట్రుడు తెలిపారు. 2024 డిసెంబర్ 21 నుంచి 28 వరకు కేరళలోని కాళికట్ విశ్వవిద్యాలయంలో జరగనున్న దక్షిణ జోన్ ఇంటర్ యూనివర్శిటీ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొనబోతున్నారు. ఈ సందర్భంగా, ఆంధ్రా మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ జి. బుచ్చిరాజు గారు మరియు ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎమ్. ఎస్. ఎన్. పట్రుడు గారు శ్రీ జె. వి. రామంజనేయులు గారిని వారి ఎంపిక కోసం అభినందించారు. ఈ విజయం మా కాలేజీ మరియు మెడికల్ విద్యార్థులకు ఒక గర్వకారణంగా నిలుస్తోంది. ఈ సందర్భంగా, రాబోయే వైద్య విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ వార్త మరియు ఫోటోను మీ గౌరవనీయమైన ప్రచురణలో ప్రచురించాలని మేము అభ్యర్థిస్తున్నామని చెప్పారు.

# ఇంధన పొదుపు వారోత్సవాలు



మధురవాడ, డిసెంబర్, 16, ప్రభాతవార్త

ఇంధన పోదుపు వారోత్సవములు ఈనెల 14 నుంచి 20వ తారీఖు వరకు మారికవలస ఏపిటిడబ్ల్యుఆర్ స్కూల్ నందు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ సెక్షన్ కొమ్మాది డి నరేష్ అధ్యక్షతన విద్యార్థులచే పెయింటింగ్ పోటీలు విద్యుత్‌ల్కెన విద్యార్థులకు బహుమతులు ప్రశంసాపత్రాలు పోలాకి శ్రీనివాసరావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏపిఈపిడిసిఎల్ జోన్ %×%3 అందజేశారు. ఆయన విద్యుత్ పొదుపు ఆవశ్యకతను పొదుపు చేసే చిట్కాలు విద్యార్థులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో టి కిరణ్‌కుమార్, డిఈఈ, ఎండిడబ్ల్యు, ఎల్ శివప్రసాద్ ప్రిన్సపల్ ఏపిటిడబ్ల్యుఆర్ స్కూల్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# గీతంలో స్మార్ట్ ఇండియా హ్యాకథన్ ముగింపు



విశాఖపట్నం, డిసెంబర్, 16, ప్రభాతవార్త




కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న స్మార్ట్ హ్యాకథాన్ -2024 గీతం డీమ్డ విశ్వ విద్యాలయంలో సోమవారం ముగిసింది. దేశంలోని 14 రాష్ట్రాల నుంచి 290 మంది యువతి యువకులు ఈ పోటీలకు హాజరు కాగా 17 అంశాలపై జట్లు బ్లాక్‌చ్కెన్, సైబర్ సెక్యూరిటీ విపత్తుల నిర్వహణ స్మార్ట్ ఎడ్యుకేషన్ రెన్యువబుల్ ఇంజనీరింగ్ అంశాలపై నూతన పరష్కారాలను ఆలోచనలను రూపొందించడానికి పోటీ పడ్డాయి.పోటీలలో తమిళనాడుకు చెందిన వివిద ఇంజనీరింగ్ కళాశాలల జట్లు ప్రతిభను చూపి నగదు బహుమతిని ప్రసంసా పత్రాలను అందుకున్నాయి. స్మార్ట్ ఎడ్యుకేషన్ అనే అంశంపై సరికొత్త టెక్నాలజీ ని రూపొందించిన తమిళనాడుకు చెందిన బన్నారి అమ్మన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్‌టెక్నాలజీ కర్ణాటకకు చెందిన బిఎన్ఎమ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్‌టెక్నాలజీ ఛీత్తస్ఘర్‌కు చెందిన భిలాయ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విజేతలుగా నిలిచాయి. సంప్రదాయేతర ఇందన వనరుల రంగంలో కొత్త సాంకేతిక పరికరాలను తయారు చేసిన తమిళనాడుకు చెందిన కెసిజి కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ , కె ఎల్ ఎన్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విజేతలకు గా నిలిచింది. ముగింపు సభకు గీతం ఇన్‌చార్జి వైస్ ఛాన్సిలర్ ప్రొఫెసర్ వై. గౌతమ్‌రావు ముఖ్య అతిదిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎ ఐ సి టి ఇ డైరెక్టర్ డాక్టర& ఎలగోవన్ కార్యక్రమం కోఆర్డినేటర్ బి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొని విజేతులను అభినందించారు.



సాగునీటి సంఘాల విజేతలకు ఎమ్మెల్యే అభినందన

6 లో



1971 ఇండో-పాక్ యుద్ధంలో భారతదేశం సాధించిన విజయానికి గుర్తుగా డిసెంబర్ 16న నిర్వహించే విజయ్ దివస్ సందర్భంగా స్థానిక ఆర్.కె. బీచ్ వద్ద గల విక్టరీ ఎట్ సీ వద్ద సోమవారం ఉదయం అమరవీరులకు నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్

అమరవీరులకు జిల్లా కలెక్టర్ నివాళి



# గంభీరం రిజర్వాయర్ ప్రాంతంలో జల క్రీడల సముదాయం



సీఎం చంద్రబాబు సూచనలతో కదలిక

విఎంఆర్డిఏ బోర్డు సమావేశంలో నిర్ణయం

ఆనందపురం, డిసెంబర్, 16, ప్రభాతవార్త

విశాఖ మహానగరానికి అతి సమీపంలో జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న గంభీరం రిజర్వాయర్ ప్రాంతంలో జలక్రీడల సముదాయం ఏర్పాటు చేయడానికి విఎం ఆర్ డిఎ బృహత్తర ప్రణాళిక రూపొందించాలని నిర్ణయించింది. దీంతో గంభీరం ప్రాంతం పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందడానికి ముందడుగు పడినట్టయింది. ఇక్కడ జల క్రీడలు సముదాయం ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలో చాలా ఏళ్ళ నుంచి ఉన్నా కార్యరూపం మాత్రం దాల్చలేదు. కాగా విశాఖ నగరం పరిసర ప్రాంతాలలో పర్యాటక వసతులు అభివృద్ధి చేయాలని సీఎం చంద్రబాబు చేసిన సూచన మేరకు వి ఎం ఆర్ డి ఎ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. అంతర్జాతీయ స్థాయిలో జలక్రీడలు సముదాయం ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు. గంభీరం వద్ద మూడు కొండల నడుమ పెద్దగెడ్డగా పిలవబడే ప్రాంతంలో

- తరువాయి 6లో..





## చలి పులి పంజాకు గజగజ వణుకుతున్న విశాఖ మన్యం

జి. మాడుగులలో 4.1, అరకు వ్యాలీలో 4.8 అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు.



- మిగతా 6 లో..

## ఎస్సీ ఎస్టీ న్యాయస్థానం సంచలన తీర్పు

6లో

## ప్రజా సంతృప్తే కొలమానంగా ప్రతి ఒక్కరూ పని చేయాలి

స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్ ప్రాతిపదికగా కార్యాచరణ రూపొందించాలి

కలెక్టర్ల కాన్ఫరెన్స్ అంశాలను అధికారులకు వివరించిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, డిసెంబర్, 16, ప్రభాతవార్త

ప్రజల సంతృప్తే కొలమానంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్ ప్రాతిపదికగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. విశాఖపట్టం రూపురేఖలు మార్చేలా ప్రతి ఒక్కరూ ప్రణాళికాబద్ధంగా పని చేయాలని, అంకిత భావం ప్రదర్శించాలని సూచించారు. విశాఖ వేదికగా జాతీయ, అంతర్జాతీయ సదస్సులు, సమావేశాలు జరుగుతాయని కావున ఈ మహానగరాన్ని మరింత అందంగా తీర్చిదిద్దేలా



వివరాలు 6లో..

## విశాఖ వేదికగా యథేచ్ఛగా రేషన్ బియ్యం రవాణా

అక్రమ రవాణాలో అధికార పార్టీ ముఖ్యనేత బంధువు

మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆరోపణ



వివరాలు 6లో..

## విఎంఆర్డీఏ ప్రజాదర్బార్‌కి విశేష ఆదరణ

విశాఖపట్నం, డిసెంబర్, 16, ప్రభాతవార్త

విఎంఆర్డిఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ నేతృత్వం లో ప్రారంభించిన ప్రజా దర్బార్ కి విశేష ఆదరణ లభించింది. గత వారంలో కంటే భారీగా భాదితుల సంఖ్య పెరిగింది. పెద్ద సంఖ్యలో





భాదితులు విఎంఆర్డిఏ కార్యాలయానికి తరలి వచ్చారు. సెల్లార్ లో రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు బారులు తీరారు. ఈ సమాచారం అందుకున్న

మిగిలింది 6లో..



## విశాఖ చేరుకున్న మంత్రి అనగాని

విశాఖపట్నం, డిసెంబర్, 16, ప్రభాతవార్త

రెండు రోజుల పర్యటన నిమిత్తం రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోమవారం విశాఖ చేరుకున్నారు. మంగళవారం విశాఖ కలెక్టర్ కార్యాలయంలో ఉత్తరాంధ్రకు చెందిన ఆరు జిల్లాల కలెక్టర్లతో భూ సంబంధ అంశాలపై మంత్రి సత్యప్రసాద్ సమీక్ష నిర్వహించనున్నారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతల నుండి మంత్రి సత్యప్రసాద్ అర్జీలు స్వీకరించనున్నారు.



## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఒక గోల్డెన్ డే

దివ్యాంగులు, వృద్ధులకు ప్రత్యేక కౌంటర్లు

జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్



విశాఖపట్నం, డిసెంబర్, 16, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రం లో ప్రతిష్టాత్మంగా నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఒక " గోల్డెన్ డే " గా పరిగణన లోకి జివిఎంసి తీసుకుంటుందని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్

మిగిలింది 6లో..





## నెలగంట మోగింది..!

ఉపమాక వెంకన్న ఆలయంలో ధనుర్మాసోత్సవాలు ప్రారంభం..

నేత్రపర్వంగా తొలిరోజు తిరువీధి సేవ...

6లో..

## 'జనవాణి' కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

మంగళగిరి పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే

పలు సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించగా, పలు సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే

ప్రజా సమస్యల వేదికగా మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం

6లో..



# ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన




మాధవదార, డిసెంబర్, 16, ప్రభాతవార్త

ప్లాస్టిక్ వినియోగం వదిలి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జీవీఎంసీ జోన్ –5 సహాయ వైద్య ఆరోగ్య శాఖ అధికారి సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. 50వ వార్డు జీవీఎంసీ హైస్కూల్లో విద్యార్థులకు ప్లాస్టిక్ నిషేధంపై సోమవారం అవగాహన కల్పించారు. జనవరి 1 నుంచి ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేదించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ ఎస్. జనార్దన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుధాకర్, ప్రిన్సిపల్ హేమలత, శానిటరీ సెక్రటరీ లు, శానిటరీ సూపర్‌వైజర్, సిబ్బంది పాల్గొన్నారు.

# 18 నుండి 'విభూతి యోగం'

## ప్రవచనాలు బోధన...

విశాఖపట్నం, డిసెంబర్, 16, ప్రభాతవార్త



వేదాంత ఇన్స్టిట్యూట్ విశాఖపట్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ నుండి 22వ తేదీ వరకు భగవద్గీత పదవ అధ్యాయము ప్రవచనాల ఉపన్యాస కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంస్థ సత్యానంద తెలిపారు. వైజాగ్ జర్నలిస్ట్ ఫోరంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర యూనివర్సిటీ డాక్టర్ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో జరగనున్న ఈ కార్యక్రమం పూర్తిగా ఉచితమన్నారు. ప్రతిరోజు సాయంత్రం 6:30 నుండి సాయంత్రం 7:45 వరకు జరుగుతుందని వెల్లడించారు. యోగా సుప్రీం మేనిఫెస్టేషన్ (వుభూతి యోగం) మీద ఇంగ్లీషులో జరుగు ప్రవచనాలు 42 శ్లోకాలతో ముడిపడి ఉన్నాయన్నారు. స్వామి పార్థసారథి శిష్యురాలైన సుశీలాజీ పై ప్రవచనాలు బోధించనున్నారన్నారు. ఆమె గత మూడు దశాబ్దాలుగా ప్రాచీనకాల వేదాంత శాస్త్రాన్ని అభ్యసిస్తూ ఎన్నో పరిశోధనలు చేశారన్నారు. మన భారతదేశ సనాతన ధర్మంలో అతి ముఖ్యమైన భగవద్గీత గురించి విద్యార్థి దశ నుండే తెలుసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు ద్వారా తెలుసుకోవచ్చునని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో ప్రతినిధులు హరినాథ్ రాజు, రావు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు

# రద్దు చేయాలని సిపిఎం ఆందోళన




ఆనందపురం, డిసెంబర్, 16, ప్రభాతవార్త

పెంచిన విద్యుత్ చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆద్వర్యంలో సోమవారం ఆనందపురం జంక్షన్ లో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీమిలి జోన్ నాయకులు ఎస్. అప్పలనాయుడు, కే. నాగరాణి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై భారాలు పెరిగాయని చెప్పారు. నిత్యావసరాల ధరలతో పాటు ఇప్పుడు ట్రూ అప్ పేరుతో విద్యుత్ చార్జీలు పెంచడం వలన వినియోగదారులు కోలుకోలేని పరిస్థితిలో ఉన్నారని చెప్పారు. స్మార్ట్ మీటర్లు బిగించి అదానికి కోట్లలో లాభాలు చేకూరుస్తున్నారని వివరించారు. ట్రూ అప్ సర్దుబాటు పేరుతో పెంచిన చార్జీలను ఉపసంహరించుకోవాలని, స్మార్ట్ మీటర్ల బిగింపు నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూ విద్యుత్ బిల్లులను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ముఠా కార్మికుల సంఘం నాయకులు శివశంకర్, బంగారు నాయుడు, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శరణ్య వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస వ్రతాలు

ఆనందపురం, డిసెంబర్, 16, ప్రభాతవార్త



మండలంలోని గంభీరంలో ఉన్న శ్రీ శరణ్య వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం నుంచి ధనుర్మాస వ్రతాలు ప్రారంభ మయ్యాయని ఆలయ ధర్మకర్త పైడా కృష్ణ ప్రసాద్ తెలిపారు. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తిరుప్పావై పారాయణం, పొంగలి, పులిహోర, దద్దోజనం చక్కెర పొంగలి ప్రసాదాలను స్వామివారికి సమర్పించారు. అలాగే వచ్చే జనవరి 10న ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు స్వామివారి ఉత్తర ద్వార దర్శనం కల్పించి ఆరు రకాల ప్రసాదాలను వితరణ చేయనున్నామని చెప్పారు. 11 న ఏడాదికి ఒకసారి మాత్రమే స్వామివారికి సమర్పించే కూడార్రై ప్రసాదాన్ని స్వామివారికి నివేదించి అనంతరం భక్తులకు అందజేస్తామన్నారు. 12న గోదాదేవిని పెండ్లి కుమార్తెను చేసి 13 ఉదయాన్ని భోగిమంటల సంబరాలు నిర్వహించి అనంతరం గోదా కళ్యాణం నిర్వహిస్తామని చెప్పారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృప పొందాలని పైడా కృష్ణ ప్రసాద్ ఈ సందర్భంగా కోరారు.

# బొత్సపేట అంగనవాడీ భవనాన్ని పూర్తి చేసి ప్రారంభించండి..

పద్మనాభం, డిసెంబర్, 16, ప్రభాతవార్త



మండలంలో బొత్సపేట గ్రామంలో అసంపూర్తిగా ఉన్న అంగనవాడీ భవనంను త్వరితగతిన పూర్తిచేసి ప్రారంభించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ భవనంను అప్పట్లో విద్యాశాఖ మంత్రిగా ఉన్న గంటా శ్రీనివాసరావు హయామాలో సుమారు పది లక్షల రూపాయలతో అసంపూర్తిగా నిర్మించారు. తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వ పాలకులు దీని ఊసేఎత్తలేదు. ఎన్నిసార్లు గ్రామ ప్రజలు,గ్రామ ఎంపీటీసీ కె.పైడినాయుడు అప్పటి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. ఐదు సంవత్సరాలైనా గత ప్రభుత్వం దీనిని పూర్తి చేయలేకపోయింది. దీంతో అన్నీ ఉండి అల్లుడు నోటిలో శని అన్నట్లుగా ఉంది ఈ భవనం పరిస్థితి. ఇప్పటికైనా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పందించి ఈ అంగనవాడీ భవనంను పూర్తి చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## అర్జీలు వచ్చిన 24 గంటలలోపు తెరచి

# పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలి

**పెండింగ్ అర్జీలు, పునరావృతం అయిన అర్జీదారులతో అధికారులు స్వయంగా మాట్లాడాలి**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో 213 విజ్ఞప్తులు**

**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**

విశాఖపట్నం, డిసెంబర్, 16, ప్రభాతవార్త



ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలను 24 గంటలలోపు ఓపెన్ చేసి, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, అవి పునరావృతం కాకుండా సంతృప్తి కరమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, ఆర్డీవో శ్రీలేఖ, జి వి ఎమ్ సి అడిషనల్ కమిషనర్ వర్మ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల సమస్యలను తెలుసుకుంటూ, అర్జీలను స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి వచ్చిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర, శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా అర్జీదారులతో మాట్లాడి, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని, అందువల్ల ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కు అర్జీలు పునరావృతం కాకుండా ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.

**అధికారులతో సమీక్ష సమావేశం**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రారంభానికి ముందుగా అధికారులతో జిల్లాకలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ నకు అత్యంత ప్రాధాన్యతనిస్తుందన్నారు. అధికారులు అర్జీదారులతో స్వయంగా మాట్లాడి ఖచ్చితమైన సమాచారాన్ని అందించి, ఎటువంటి పొరపాట్లకు తావులేని విధంగా పరిష్కరించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అర్జీ పునరావృతం అయ్యిందంటే జిల్లా అధికారులు అర్జీని స్వయంగా ఆడిట్ చేసి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు ఉన్నామనే విషయం అధికారులు అర్థం చేసుకుని, అదే స్ఫూర్తిని క్రింది స్థాయి సిబ్బందిలో నింపి త్వరిత గతిన, ఖచ్చితమైన సమాచారాన్ని అర్జీ దారులకు అందించి, అర్జీని ముగించాలన్నారు. అదే విధంగా 10 రోజుల్లోగా అర్జీలను పరిష్కారించాలన్నారు. పెండింగ్ వినతులు, పునరావృతం అయిన అర్జీలు, గ్రీవెన్స్ రిజిస్ట్రేషన్ తదితర అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. చెప్పు సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 213 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 59 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 16, జీవీఎంసీ సంబంధించి 64 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 74 వినతులు వచ్చాయి. వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు.

## జిల్లాలో దివ్యాంగులకు ఉపకరణాల గుర్తింపు శిబిరాలు

**డిసెంబర్ 19, 20, 21 తేదీలలో శిబిరాలు ఏర్పాటు - దీనిని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి -జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్.**

విశాఖపట్నం, డిసెంబర్, 16, ప్రభాతవార్త



దివ్యాంగులు, వయోవృద్ధుల సహాయ ఉపకరణాల గుర్తింపు శిబిరాలను ఈనెల 19 నుండి 21వ తేదీ వరకు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఉన్న దివ్యాంగులకు ఉచితంగా ఉపకరణాలు అందించేందుకు మూడు అసెంబ్లీ నియోజవర్గాల పరిధిలో గుర్తింపు శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ శిబిరాల్లో గుర్తించిన వారికి అవసరమైన పరికరాలను భారత ప్రభుత్వం గుర్తించిన హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కృత్రిమ అవయవాల తయారీ కేంద్రం ఆలిమ్%-%కో ద్వారా సరఫరా జరుతుందన్నారు. ఈనెల తేది 19 న భీమిలి నియోజకవర్గంలో రెడ్డిపల్లి జెడ్పీ హై స్కూల్ ఆవరణలో , 20 న విశాఖ సౌత్ నియోజకవర్గం పరిధిలో నీలమ్మ వేపచెట్టు వద్ద ఉన్న ఎం.జి.ఎం హై స్కూల్ లో, 21 న విశాఖ వెస్ట్ పరిధిలో పాత పోస్ట్ ఆఫీస్, క్వీన్ మేరీ హై స్కూల్ వద్ద ఈ శిబిరాలు నిర్వహించబడునని పేర్కొన్నారు. వీల్ చైర్, చంక కర్రలు, కాలిపర్స్, స్మార్ట్ కేన్/చేతి కర్ర, బ్రెయిలీ కిట్, స్మార్ట్ ఫోన్స్, శ్రవణ యంత్రాలు తదితర పరికరాలు అందజేస్తామన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే శిబిరాలకు సదరం ధ్రువీకరణపత్రం, ఆధార్ కార్డు, రెండు పాస్ ఫోటోలు, యూడీఐడీ కార్డు జిరాక్స్‌ను తీసుకుని రావాలన్నారు. జిల్లాలో గల దివ్యాంగులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ం

## ఆరిలోవ రెవెన్యూ సదస్సులో 602 దరఖాస్తులు స్వీకరణ

ఆరిలోవ, డిసెంబర్, 16, ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ రెవెన్యూ సభలకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు అన్నారు. ఈ మేరకు సోమవారం ఆరిలోవ హిందీ భవన్ వద్ద జరిగిన రెవెన్యూ సదస్సుకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెలగపూడి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి ప్రజలకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని, ఈ రెవెన్యూ సదస్సు అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భూ సమస్యలు పరిస్కారానికి సత్వ ర చర్యలు తీసుకునేలా రెవెన్యూ విభాగం చొరవ చూపాలని రెవెన్యూ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. 13వ వార్డ్ రామకృష్ణాపురం కు సంబంధించి 500 దరఖాస్తులు వచ్చాయని, గతంలో జీవో నెంబర్ 296, 388 ద్వారా దరఖాస్తు చేసినా పట్టా రాని వారితో కలిసి మొత్తం 602 దరఖాస్తులను రెవెన్యూ అధికారులు స్వీకరించారు. సదస్సులో దరఖాస్తులు చేసినవారికి నలభై ఐదు రోజుల్లో పరిష్కారం చేస్తామని ఆర్డీవో సందీత్ మాధుర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కిరణ్ పాల్, తెదేపా నాయకులు ఒమ్మి సన్యాసి రావు, బుడిమూరి గోవింద్, ఏడువాక సన్యాసిరావు, ఒమ్మి అప్పలరాజు, ఒమ్మి పోలరావు, గాడి సత్యం పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి

## నగర పోలీసు కమిషనర్ శంఖ బ్రత బాగ్చి

జగదాంబ, డిసెంబర్, 16, ప్రభాతవార్త



విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి అని నగర పోలీసు కమిషనర్ శంఖ బ్రత బాగ్చి కోరారు. ఆయన విశాఖ డాబా గార్డెన్స్ లో గల అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం లో ఆదివారం జరిగిన ఆర్క్ వ్యాలి (గతంలో కిడ్జ్ గార్డెన్) స్కూల్ 25 వ (సిల్వర్ జూబ్లీ) వార్షికోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి అని కోరారు. విద్యార్థులకు తల్లిదండ్రులు లక్ష్యాలు నిర్దేశించాలి అని కోరారు. విద్యార్థులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా వుండాలి అని అన్నారు. స్వామి వివేకానంద స్ఫూర్తిగా తీసుకుని జీవితంలో లక్ష్యం సాధించ వచ్చు అన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ఫిల్మ్ డైరెక్టర్, నటి శువశ్రీ ముఖర్జీ మాట్లాడుతూ, బాల్యం జీవితంలో మరపురాని రోజులు అని అభివర్ణించారు. పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సాయి లక్ష్మి మాట్లాడుతూ, పాఠశాలలో ఏటా వేసవిలో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజశేఖర్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

## తబలా కళాకారుడు జాకీర్ హుస్సేన్ మరణం బాధాకరం

**విశాఖ సకల కళాకారుల సంఘం సంతాపం**

జగదాంబ, డిసెంబర్, 16, ప్రభాతవార్త

భారతీయ శాస్త్రీయ కళల్ని ప్రపంచానికి పరిచయం చేసిన ప్రముఖ సంగీత విద్వాంసుడు జాకీర్ హుస్సేన్ మరణం భాధాకరమని విశాఖ సకల కళాకారుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి చెన్నా తిరుమలరావు సోమవారం ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు దశాబ్దాలుగా సంగీత విద్వాంసుడిగా ప్రపంచం ఖ్యాతిని సొంతం చేసుకున్న మహోన్నత వ్యక్తి జాకీర్ హుస్సేన్ అని కొనియాడారు.

## పాండ్రంగి వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాలు



పద్మనాభం, డిసెంబరు16, ప్రభాతవార్త:

మండలంలో పాండ్రంగి గ్రామంలో వేంచేసియున్న వేణుగోపాలస్వామి ఆలయంలో సోమవారం ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయాన్ని మామిడి తోరణాలతో అలంకరించారు. ఈ రోజు నుండి జనవరి 13 వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయని ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు. 13 న ఉదయం గోదాదేవి, వేణుగోపాలస్వామిలకు కళ్యాణం జరుగుతుందని అన్నారు. అలాగే ప్రతి రోజు ఉదయం స్వామి,అమ్మవార్లకు పలు వైదిక కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు.

## ఖైదీలు, కరెక్షన్ హోమ్ పిల్లల్లో

# పరివర్తనకు 'ప్రిజన్ టూ ప్రైడ్'

**ఇండియన్ ఆయిల్ చైర్మన్ ఏఎస్ సాహ్నీ**

జగదాంబ, డిసెంబర్, 16, ప్రభాతవార్త

ఖైదీలు, కరెక్షన్ హోమ్స్ లో ఉన్న పిల్లల జీవితాలలో మార్పు కోసం 'పరివర్తన్ – ప్రిజన్ టూ ప్రైడ్' ఫేజ్ తొమ్మిది, 'నయా దిశ – రీడిఫైనింగ్ ది ఫ్యూచర్' ఫేజ్ ఆరుని ఇండియన్ ఆయిల్ చైర్మన్ ఏఎస్ సాహ్నీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఫేజ్ లో 28 జైళ్లు, 14 కరెక్షన్ హోమ్స్ లో ఉన్న 1650 మందికి పైగా వ్యక్తులకు ఇండియన్ ఆయిల్ చేరువ కానుందన్నారు. ఇది ఖైదీలకు మరో అవకాశం కల్పించడమేనన్నారు. క్రీడల రూపంలో ప్రయోజనం కల్పించడం ఆనందాన్ని ఇస్తుందన్నారు. 38 నెలల్లో 29 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 150 ప్రదేశాలకు చేరువయ్యామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా 7,300 పైగా వ్యక్తుల జీవితాలు ప్రభావితమయ్యాయని తెలిపారు. ఈ ప్రయత్నాలన్నీ 'దేశానికి అగ్రస్థానం' అనే ఇండియన్ ఆయిల్ సిద్ధాంతాన్ని ప్రతిధ్వనింప చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమాలే కాకుండా 'ఉమీద్ – ఏ హోప్' ద్వారా పరివర్తన తెస్తున్నామన్నారు. జైలు శాఖ సహకారంతో ప్రస్తుత, ఒకప్పటి ఖైదీలతో ఇంధన స్టేషన్లను ఏర్పాటు చేశామన్నారు. న్యూ ఢిల్లీలోని ఒకానొక ఇండియన్ ఆయిల్ ఫ్యూయల్ స్టేషన్లో గత సంవత్సరం మొట్టమొదటి తీహార్ జైల్ స్టోర్ (టీజే) ప్రారంభించడమనేది అట్టడుగు వర్గాలను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడంలో ఒక మైలురాయిగా నిలిచిందన్నారు. ఆజాద్ కా మహోత్సవ్ పేరుతో దేశ 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆగస్ట్ 15, 2021న ఈ పరివర్తన్ – ప్రిజన్ టూ ప్రైడ్ కార్యక్రమం ప్రారంభించారని తెలిపారు. మొదటి ఫేజ్ జనవరి 26, 2023న కార్పొరేషన్ ప్రారంభించిందన్నారు.


## బోని రెవిన్యూ సదస్సులో పాల్గొననున్న మంత్రి అనగాని'

ఆనందపురం, డిసెంబర్, 16, ప్రభాతవార్త

మండలంలోని బోనిలో ఈ నెల 18 న జరగనున్న రెవిన్యూ సదస్సులో రెవెన్యూ, స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పాల్గొననున్నారని తహసీల్దార్ శ్యాం ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆ కార్యక్రమంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తో పాటు జిల్లా అధికారులు కూడా పాల్గొంటారని చెప్పారు. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 18 న జరగ వలసిన భీమన్నదొరపాలెం రెవెన్యూ సదస్సును జనవరి 8 న మధ్యాహం 2 గంటలు నుంచి సాయంత్రం 5 గంటలు వరకు నిర్వహిస్తామని రైతులు ఈ మార్పుని గమనించాలని తహసిల్దార్ శ్యామ్ ప్రసాద్ ఈ సందర్భంగా కోరారు.

## అనంత పద్మనాభస్వామి ఆలయంలో

# ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం.



పద్మనాభం, డిసెంబర్, 16, ప్రభాతవార్త

పద్మనాభం గ్రామంలో వేంచేసియున్న అనంత పద్మనాభస్వామి ఆలయంలో సోమవారం ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ ఆలయ అర్చకులు సీతారామాంజనేయస్వామి, రామాచార్యులు, పవనకుమారలు రంగనాయకస్వామి, గోదాదేవిలను బేడా ఉత్సవం నిర్వహించారు. ఈ రోజు నుండి జనవరి 13 నరానున్న సంక్రాంతి పండుగలో బోగి వరకు ఈ ధనుర్మాస ఉత్సవాలు జరగనున్నాయని అర్చకులు చెప్పారు. అయితే పూర్వం నుండి వస్తున్న సాంప్రదాయ ప్రకారం సంక్రాంతికి నెలరోజుల ముందుగా పెట్టనున్న నెల గంటను కూడా ఆలయ గాలి గోపురంపైన చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు వినిపించేటట్లు మ్రోగించారు. నేటితో ప్రజలు పండగ పనులు చేసుకుంటారు. అలాగే నెలరోజుల పాటు ప్రతిరోజు వేకువజామున నాలుగు గంటల నుండి ఆరు గంటల వరకు స్వామి, అమ్మ వార్లకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రినాయుడు, పద్మనాభం, పైడిరాజు, సన్నిబాబు పాల్గొన్నారు.





## నాటు సారా బట్టీలపై దాడులు.. భారీ బట్టి ధ్వంసం..



ఎలమంచిలి, డిసెంబర్ 16 ప్రభాతవార్త

ఎలమంచిలి ఎక్సైజ్ శాఖ పరిధిలో అచ్యుతా పురం మండలం పూడిమడక మత్స్యకార గ్రామంలో సోమవారం ఉదయం ఎక్సైజ్ సీఐ పి.తేజ వెంకట కుమార్ ఆధ్వర్యంలో ఎలమంచిలి, సబ్బవరం, అనకా పల్లి ఎక్సైజ్ శాఖ సిబ్బంది సహకారంతో పూడిమడక గ్రామ శివారులలో జీడి తోటలో తనిఖీ చేయగా భారీ నాటు సారాయి బట్టీని గుర్తించి 800 లీటర్ల పులుపు, 80 కేజీల బెల్లం, 50 కేజీల అమ్మోనియా ను గుర్తించి వాటిని ధ్వంసం చేశారు. ఎస్సై సోమయ్య, టాస్కోర్స్ సిఐ శ్రీనివాసరావు, అనకాపల్లి, సబ్బవరం ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

ఎలమంచిలి, డిసెంబర్ 16, ప్రభాతవార్త



వ్యవసాయ కూలీలకు నిత్యం పని కల్పిస్తూ జీవనోపాధి కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఏర్పాటు చేశారని, టిడిపి ప్రభుత్వంలో సజావుగా జరిగిన ఉపాధి హామీ పథకం, గత వైసిపి పాలనలో అవకతవకల గురై పక్కదోవపట్టడం జరిగిందని, నేడు దీన్ని సరి చేసుకుని అందరికీ ఉపాధి కల్పించే విధంగా అధికారులు వ్యవహరించాలని రాష్ట్ర రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరావు కోరారు. సోమవారం స్థానిక మండల కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ లో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రగడ మాట్లాడుతూ అందరికీ జీవనోపాధి కోసం ఏర్పాటు చేసిన పథకాన్ని ప్రతి ఒక్కరు వినియోగ పరుచుకునే విధంగా అధికారులు నాయకులు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కొండలరావు మాట్లాడుతూ జరిగిన2023, 2024 సంవత్సరంలో మండలంలో 709 పనులకు గాను పనిచేసిన వారికి కూలి రూపంలో ఏడు కోట్ల 9 లక్షలు, మెటీరియల్ రూపంలో 1 కోటి 60 లక్షలు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ ఏడాది కూడా చేసే పనులను గుర్తించడం జరిగింది. వ్యవసాయ పనులు పూర్తయ్యాక వాటిని ప్రారంభించడం జరుగుతుందన్నారు. పంచాయతీ వారిగా పనులు పాల్గొన్న జనాలు వివరాలను క్షుణ్ణంగా అధికారులు పరిశీలించారు. జిల్లాప్రాజెక్ట్ డైరెక్టర్ పూర్ణమాదేవి, విజిలెన్స్ అధికారి నిర్మలాదేవి, మండల అధ్యక్షులు బోధపు గోవిందు, ఉపాధ్యక్షులు రాజాన శేషు, ఎంపీటీసీలు, సర్పంచులు, పాల్గొన్నారు.

## సర్పంచ్ రెడ్డి వరహాలను అభినందించిన జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

నక్కపల్లి, డిశంబరు 16, ప్రభాతవార్త



జిల్లాలో రెండు గ్రామ పంచాయతీలకు రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ పంచా యతీ అవార్డులు తీసుకోవడం చాలా సంతోషకరవిషయమని అంటూ మండలం లోని న్యాయం పూడి సర్పంచ్ రెడ్డి వరహాల ను జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ అభినందించారు. ఈ సందర్భంగా కృషిచేసిన డిపిఓ శిరీష రాణి కో ఆర్డినేటర్ నాగలక్ష్మి ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ఈవో పి ఆర్ డి మజ్జి శ్రీనివాసరావు పంచా యతీ కార్యదర్శి నరసింహరాజులను అభినందించారు. జాతీయస్థాయిలో ఉత్తమ పంచాయతీగా అనకా పల్లి జిల్లా నుంచి న్యాయంపూడి తగరంపూడిలతోపాటు నక్కపల్లి మండలం డి ఎల్ పురం అనకాపల్లి మండలం తుమ్మపాల పంచాయతీలకు నాలుగో స్థానంలో ఉత్తమ పంచాయతీలుగా ధ్రువపత్రాలు కూడా అందజేశారని అవార్డులు పట్టికలో వీటిని కూడా చేర్చారని డిపిఓ శిరీష రాణి ముందుగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్‌కు వివరించారు.భారత రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ పంచాయతీ అవార్డులు (దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ శతత్ వికాస్ పురస్కారం-2024) పొందిన అవార్డులను షీల్డ్ (గ్రామా నికి కేటాయించిన నిధులను ఆమెకు చూపించారు. ఈ మేరకు సంతోషం వ్యక్తం చేసిన ఆమె ఇదే స్ఫూర్తి తో జిల్లాలో ఉన్న అధికారులు ప్రజాప్రతినిధులు పనిచేసి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. నక్కపల్లి మండలం న్యాయంపూడి గ్రామ పంచాయతీ సర్పంచ్ రెడ్డి వరహాలుబాబు, అనకాపల్లి మండలం తగరంపూడి గ్రామ పంచాయతీ సర్పంచ్ యాదగిరి అప్పారావులను జిల్లా కలెక్టరు విజయకృష్ణన్ సత్కరించారు. జిల్లా కలెక్టరు మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రజా ప్రతినిధులు మరింత బాగా పనిచేసి జిల్లాకు అనేక అవార్డులు సాధించాలని, ప్రతి పంచాయతీని ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దాలని తెలిపారు. జిల్లాలో గల అన్ని గ్రామపంచాయతీలు అవార్డులు పొందిన గ్రామపంచాయతీలను ఆదర్శంగా తీసుకొని పనిచేయాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం అగుటకు పథకంఅమలుకు సంబంధించిన అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. శాఖలకు ఇచ్చిన లక్ష్యాలకు మించి పనిచేయాలని, అన్ని రంగాలలో జిల్లాను ఉత్తమ స్థానంలో నిలపాలన్నారు. జాయింటు కలెక్టరు ఎం.జాహ్నవి, జిల్లా పరిషత్ సీఈవో నారాయణమూర్తి ఉన్నారు.



## ప్రజావాణిలో ఫిర్యాదుపై విచారణ..

ఎలమంచిలి డిసెంబర్ 16 ప్రభాతవార్త

రాంబిల్లి మండలం మూలజంప గ్రామ పంచా యతీలో గల గ్రామ కంతం భూమి ఎంతవరకు ఉన్నది, దానిని ఎవరు ఆక్రమించారు దాని వివరాలు అక్రమ కట్టడాలను తొలగిం చుటకు కొండగడ్డ పారే కాలువను పక్కుర్తి రాంబాబు గురువు నుంచి శారదా నది వరకు పూర్వపు కాలవలే అక్రమలను తొలగించి విస్తరించి శారదా నది వరకు పూర్తిగా అందుబాటులో చేయుటకు గ్రామంలో గల మంచి నీటి బావి చుట్టుపక్కన ఉన్న స్థలమును ఆక్రమణలు తొలగించి మంచినీటి భావి వెళ్లడానికి వీలుగా దారి ఉండే విధంగా చేయుట కు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపై ఎమ్మెల్యే ఈ ఫిర్యాదును అధికారులకు సిఫార్సు చేయగా సోమవారం రాంబిల్లి మండ లం ఈఓఆర్డి సర్వే నిర్వహించారు. త్వరలోనే అక్రమదారులు అందరికీ నోటీసులు ఇచ్చి కొండ గడ్డ కాలువను, గ్రామ కంతం భూములను ఆక్రమించుకున్నటువంటి అక్రమదారులను తొలగించుటకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మండల పార్టీ ఉపాధ్యక్షులు అందుకూరి ప్రసాద్ పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న జీతాలు చెల్లించాలంటూ ధర్నా

అనకాపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలల్లో పనిచేస్తున్న శానిటేషన్ (ఆయా) వర్కర్లకు 5 నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం, రెవెన్యూ డివిజన్ కార్యాలయంవద్ద సీఐటీయూ అధ్వర్యంలో ధర్నా జరిగింది. డిఈఓకి, ఆర్డిఓ కార్యాలయం ఏవోకి వినతి పత్రాలు అందించారు. సిఐటియు నాయకులు గంటా శ్రీరామ్ మాట్లాడుతూ 2015 నుంచి పనిచేస్తు కరోనా టైంలో కూడా ప్రాణాలను పణంగా పెట్టి పనిచేశారని, అయినప్పటికీ కనీస వేతనాలు ఇవ్వకపోవడం అత్యంత దుర్మార్గం అన్నారు. దశాబ్దాలుగా శానిటేషన్ కార్మికులుగా అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని మీరు వేతనాలు పెంచాలని, బకాయి పడ్డ దాదాపుగా 5 నెలల నుండి వేతనాలు వెంటనే ఇవ్వాలని అన్నారు. సెప్టెంబర్ 2వ తేదీన ప్రభుత్వం జిఓ నెం. 413 ప్రకారం పాఠశాల విద్య బడ్జెట్ అంచనాలు 2024-2026 ఆయాలు మరియు నైట్ వాచ్మెన్ వేతనాల కోసం 6,438,40 లక్షలు, టాయిలెట్ల క్లీనింగ్ కోసం రూ.2352.03 లక్షలు రిలీజ్ చేసినట్లు జిఓలు ఇచ్చి 2 నెలలకు సగం వేతనాలు రూ.3 వేలు, ఒక నెల పూర్తివేతనం రూ.6 వేలు చెల్లించారని అన్నారు. ఇంకా జూలై, ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 300 మంది విద్యార్థులకు ఒక ఆయాను నియమించాలనే ప్రభుత్వ నిర్ణ యాన్ని పునఃపరిశీలించాలని కోరారు. 300 మంది విద్యార్థులకు ఒక ఆయా ఉండటం వలన ఆయా లపైన విపరీతమైన పనిభారం పెరిగుతుందని, 50 మంది విద్యార్థులకు ఒక ఆయాను నియమించాలని అన్నారు. యర్రంశెట్టి లక్ష్మి, వద్దాది రూపావతి, యర్రంశేట్టి హరిక, నిమ్మకాయల నూకరత్నం, బొమ్మాల తులసి, వై.ఎర్రమ్మ, సింగంపల్లి అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీబొమ్మ జంక్షన్‌లో అన్న సమారాధన

అనకాపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త



పట్టణంలో గాంధీ బొమ్మ సెంటర్లో కొలువైన శ్రీ మోద కొండమ్మ అమ్మవారి పండగ సందర్భంగా సోమవారం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని 84వ వార్డు ఇం చార్జ్ కోరుకొండ రాఘవ ప్రారంభించారు. ఆలయ నిర్వాహకులు మొగ్గ శ్రీను, కోరుకొండ అప్పలసూరి, కరెడ్ల రాజేష్, కరణం శ్రీనివాసరావు, పొలిమేర భరణి, కేతిరెడ్డి ప్రసాద్, గేదెల సత్తిబాబు, కోట్ని శ్రీనివాసరావు. భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు వికలాంగులకు దుప్పట్లు పంపిణీ..



గొలుగొండ డిసెంబర్ 16, ప్రభాతవార్త

మండలంలో గొలుగొండ ఎస్సీ కాలనీలో వృద్ధు లకు వికలాంగులకు అనాథలకు ఉచితంగా దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. దాతలు అందించిన సహకారంతో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో ఉన్న నిరాశ్రయులు, వృద్ధులు వికలాంగులను క్రోడీకరించి కాలనీలో సమావేశం ఏర్పాటు చేసిన సరమండ లోవరాజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బోయిన బాల కుమారి, కోసూరు వాణి వీరికి సహాయ సహ కారాలు అందించారు. దుప్పట్ల పంపిణీ సహకారం అందించిన దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాల శానిటేషన్ వర్కర్లు బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలి..





ఎలమంచిలి డిసెంబర్ 16 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో పనిచేస్తున్న శానిటేషన్ (ఆయా)వర్కర్ల బకాయిలు వేతనా లను చెల్లించాలంటూ సిఐటియు డిమాండ్ చేసింది. సోమవారం పట్టణంలోని డిప్యూటీ డిఈఓ కార్యాలయం వద్ద వర్కర్లు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిఐటి యు మండల కార్యదర్శి శివాజీ మాట్లా డుతూ 5 నెలలుగా వేతనాలు అందక పోవడంతో వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు గురవుతున్నారని వెంటనే వారికి వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శానిటేషన్ (ఆయా) వర్కర్లు అతి తక్కువ 6000 వేతనాలతో పనిచేస్తున్నా రని, చాలీచాలని వేతనాలతో, నెలలు తరబడి వేతనాలు పెండింగ్లో ఉండటం వలన కుటుంబాలను పోషించలేక చాలా అవస్థలు పడుతున్నారని, ప్రతినెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, శానిటేషన్ పరికరాలు ప్రభుత్వం సరఫరా చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది వరలక్ష్మి, శకుంతల, మనీ, రాణి, నూకరత్నం, సత్యవతి, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## ధూళి అప్పలరాజు కుటుంబ సభ్యులు ఆదుకున్న జనసేన నాయకులు

నక్కపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త



మండలంలోని జానకయ్య పేటకు చెందిన ఇటీవల ధూళి అప్పలరాజు ఇటీవల మరణించిన నేపథ్యంలో ఆ కుటుం బాన్ని ఆ గ్రామ జనసేన నాయకులు ఆదుకున్నారు. జనసేన పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పురందాసు అప్పలరాజు నాయకత్వంలో రూ.65 వేల 300 ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబ సభ్యులకి అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.

## వాహన సేవకుల కూలి రేట్లలో కోత..



నక్కపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం వచ్చినా, అనుబంధ దేవాల యాలపై టీటీడీ ఎప్పటి లాగానే వ్యవ హరిస్తుంది అనడంలో ఈ సేవకులు కూలీ రేట్లులో కనిపించే వ్యత్యాసమే నిదర్శనం. ప్రాచీనమైన ఉపమాక క్షేత్రాన్ని టీటీడీ స్వాధీ నపర్చుకుని 9 ఏళ్లు పూర్తయింది. ఏడాది పొడవునా ఈ క్షేత్రంలో అనేక తిరువీధి సేవ లు జరుగుతుంటాయి. స్వామివారి వార్షిక కల్యాణోత్సవాలు, బ్రహ్మోత్సవాలు, ధనుర్మాసోత్సవాలు, శ్రావణమాసం ఉత్సవాలు జరుగుతుంటాయి. ఈ ఉత్సవాలు సందర్భంగా అనేక తిరువీధి సేవలు జరుగు తుంటాయి. మాఢవీధుల్లో స్వామివారి వాహనాలను స్థానికంగా వున్న వాహన బేరర్లే పురాతనం నుంచి మోస్తుంటారు. స్థానికంగా వాహన బేరర్లను బోగీలని పిలుస్తుంటారు. స్వామివారి పట్ల వున్న భక్తి భావం తో తాము చేస్తున్న వృత్తి. కూలి పనులను సైతం వదులుకుని, వాహన బేరర్లు తిరువీధి సేవల్లో వాహనా లను మోస్తుంటారు. ఇలా చాలా కుటుంబాల వారు ఒక్కరూపాయి నుంచి వాహనాలను మోసే వారు. దరిమిలా ఎండోమెంట్స్ హయాంలో దశాబ్దాల కాలం నుంచి వీరికిచ్చే నామమాత్రపు కూలి కూడా పెరు గుతూ వచ్చేది. టీటీడీ ఈ ఆలయాన్ని స్వాధీనపర్చుకున్న తరువాత కూడా వీరికి ఇచ్చే కూలిలో పెద్ద గా మార్పు కన్పించలేదు. అయినా స్వామివారి సేవ తరతరాల నుంచి వస్తోందన్న ఉద్దేశంతో వీరంతా వాహ నాలను వస్తూనే వస్తున్నారు. ప్రస్తుతం ఒక్కొక్కరికి రూ250లు చొప్పున కూలి ఇచ్చే వారు. ఈ ఏడాది అక్టో బరులో జరిగిన బ్రహ్మోత్సవాల్లో కూడా రూ.250లే టీటీడీ చెల్లించింది. సోమవారం నుంచి ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. కనీసం ఈ సారైనా టీటీడీ ఒక్కొక్కరికీ రూ.10 పెంచుతుందని వాహన బేరర్లు భావించారు. కానీ వీరికిచ్చే రూ.250లు కూలిలో రూ.50 తగ్గిస్తూ రూ.200 చొప్పునే ఇవ్వాలని టీటీడీ ఉత్తర్వులు జారీ చేసింది. ఇది చూసిన వాహన బేరర్లు తీవ్ర నిరాశ చెందారు. పెంచాల్సింది పోయి తగ్గించడమేమిటని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయాన్ని ఆలయ మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి దృష్టికి సోమ వారం కూలీలు తీసుకెళ్లారు. ఆలయ ఇన్స్పెక్టర్ కూర్మేశ్వరరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యను హెూంమంత్రి అనిత దృష్టికి తీసుకెళ్లి టీటీడీ జేఈవోతో మాట్లాడించి న్యాయం చేసేలా కృషి చేస్తామని బుజ్జి హామీ ఇచ్చారు. దీంతో యథావిధిగా వాహన బేరర్లు ధనుర్మాస సేవల్లో పాల్గొంటున్నారు.

## తుమ్మల బాబుని సత్కరించిన తోట నగేష్



నక్కపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త

కాకినాడ వుడా చైర్మన్‌గా సోమవారం ప్రమాణస్వీకారం చేసిన తుమ్మల బాబుని మర్యాదపూర్వకంగా జనసేన పార్టీ నాయకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్ కలిసి శుభాకాంక్షలు తెలు పుతూ ఘనంగా సత్కరించారు. అనంతరం కాకినాడ ఎమ్మెల్యే పంతం నానాజీలను కలిశారు. పాయకరావుపేట నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ గెడ్డం బుజ్జితో పాటు నక్కపల్లి పట్టణ జనసేన అధ్యక్షులు కోసూరి నాని బాబు ఉన్నారు.

## సర్పంచ్ రెడ్డి వరహాలను సత్కరించిన వైకాపా రాష్ట్ర నేత వీసం

నక్కపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త



మండలంలోని న్యాయం పూడి గ్రామపంచాయతీ ని జాతీయ ఉత్తమ పంచాయతీగా గుర్తింపు పొంది రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకొని గ్రామానికి వచ్చిన ఆ గ్రామ సర్పంచ్ రెడ్డి వరహాలును రాష్ట్ర వైకాపా నాయకులు వీసం రామకృష్ణ ఘనంగా సత్కరించారు. భారత దేశంలోనే న్యాయం పూడి గ్రామానికి పేరు తీసుకొచ్చా వని, ఒక్క గ్రామానికి కాదు ఇది అనకాపల్లి జిల్లాకి పేరు అని ఇది మర్చిపోలేని దని, ఇదే స్ఫూర్తితో ముందడుగు వేయాలని రామకృష్ణ వరహాలతో అన్నారు. వరహాలను సత్కరించిన వారిలో పొడగట్ల పాపారావు, పొడగట్ల వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## ఉపమాక వెంకన్న ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం..!

నక్కపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామం లో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసి యున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం నుండి ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభమ య్యాయి. తెల్లవారుజామున 5:30గంటలకు గరు డాద్రి పర్వతంపై గల స్వామివారి మూలవిరాట్‌కు ఆలయ అర్చకులు ప్రత్యేక అభిషేకము, దూప దీప, నైవేధ్యాలు నీరాజన మంత్ర పుష్పాలు వంటికార్యక్రమం నిర్వహించారు. కొండ దిగువన గల ఆలయ క్షేత్రపాలకుడు, నారద మహాముని ప్రతిష్ఠితమైన శ్రీ వేణుగోపాల స్వామి వారి సన్నిధిలోను ఉపాలయాల లోనూ పూజాధి కార్యక్రమములు, నిత్య హెూమాది కార్యక్రమాలు నిర్వహించిన తర్వాత శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారిని లక్క గరుడ వాహనము పైన శ్రీ గోదాదేవి అమ్మవారి ఉత్సవమూర్తులను పల్లకిలోనూ వేంచేపుచేసి తొలిరోజు గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ సన్నిధి వద్ద విశేష ప్రసాద నివేదనలు, గోదాదేవి అమ్మవారి వ్రత దీక్షలో భాగంగా తిరుప్పావైలోని మార్గళిత్తింగళ్ మదినిరైన్ద నన్నాళాల్ మొదటి పాశురముతో ప్రత్యేక నీరాజనాలు సమర్పించారు. అనంతరం తీర్థ గోష్ఠి భక్తులందరూ ప్రసాదాలు అందజేశారు.

## సర్వే నెంబర్ 737 సాగు రైతులకు రెవెన్యూ అధికారులు న్యాయం చేయాలి...

మాకవరపాలెం, డిసెంబర్ 16 ప్రభాతవార్త



సర్వే నంబర్ 737 సాగు రైతులకు పట్టాలి ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. ఈ మేరకు సోమవారం మండలంలోని రాచ పల్లి గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సు లో రైతులు దరఖాస్తు చేసారు. రాచపల్లి రెవెన్యూ పరిధిలోని 737 సర్వే నంబర్‌లో సుమారు 1600 ఎకరాలు బంజరు భూములను రైతు సాగు చేస్తున్నారు.సుమారు 300 మంది రైతులు గత నలభై సంవత్సరాలుగా సాగు చేస్తున్నప్పటికీ సాగు హక్కు కల్పించలేదని రెవిన్యూ అధికారులకు విన్నవించారు. బంజర సాగులో ఉన్న ఎరకన్నపాలెంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన రైతులు గత కొన్ని ఏళ్లకు అదే భూములను సాగు చేస్తూ మామిడి, జీడిమామిడి, టేకు తోటలో సైతం పెంచుకు న్నట్లు డిప్యూటీ తాసిల్దార్ సోమశేఖరుకు రైతులు వినతి పత్రం ద్వారా తెలియజేశారు. 40 సంవత్స రాలుగా సాగు చేస్తున్నప్పటికీ రెవిన్యూ అధికారులు స్పందించలేదని, ఇంతవరకు ఎటువంటి భూమి హక్కు కల్పించ లేదన్నారు. సాగురైతే అందరం కలిసి పలుమార్లు అధికారులకు వినతిపత్రం అందజేసిన అమ్మకు న్యాయం జరగలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సాగు రైతులకు న్యాయం చేయా లని రైతులందరూ మూకుమ్మడిగా దరఖాస్తు చేశారు. అదే విధముగా రాచపల్లి రెవిన్యూ పరిధిలోని రైతు లకు చెందిన జరాయితీ భూములు ఏపీఐఐసీలో ప్రభుత్వ భూములుగా నమోదు చేశారని, రైతులు వాపోయారు. దీంతో తన సొంత భూములను అవసరం మేరకు క్రయ, విక్రయాలు చేసుకునేందుకు అవ కాశం లేకుండా పోయిందన్నారు. దీనిపై డిప్యూటీ తాసిల్దార్ సోమశేఖర్ మాట్లాడుతూ రాచపల్లి రెవిన్యూ పరిధిలోని రైతులకు చెందిన జిరాయితి భూములు ఏపీఐఐసీలో నమోదైన విషయమై ఉన్నతాధికారులతో చర్చించి, రైతులకు న్యాయం చేస్తామన్నారు. రాచపల్లి రెవిన్యూ పరిధిలోని 737 సాగు చేస్తున్న రైతుల భూములపై పూర్తిస్థాయి విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని,రైతులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు పెట్ల భద్రాచలం గ్రామ రెవెన్యూ అధికారులు సాంబశివరావు రమణ సూర్యనారాయణ రమణ తదితరులు పాల్గొన్నారు.





## రెవెన్యూ సదస్సులో వినతుల వెల్లువ..



నక్కపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో భాగంగా సోమవారం మండలంలోని ఉపమాక రెవెన్యూ పరిధిలో తహశీల్దార్ ఆర్.నరసింహమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పెద్ద ఎత్తున వినతి పత్రాలను ఆ గ్రామ రైతులు వారి సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. ముందుగా తాసిల్దార్ ఆర్ నరసింహమూర్తి రెవెన్యూ సదస్సుల ప్రాధాన్యతను గ్రామ రెవెన్యూ రైతులకు వివరించారు. ఉప్మాక గ్రామానికి సంబంధించి రెండు ముఖ్యమైన సమస్యలు ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి నాయకత్వంలో గ్రామ కంతం సమస్య సర్వేనెంబర్ 112 సంబంధించి దేవస్థానం భూమిగా నమోదు కావడం వల్ల 22( ఏ)లో ఉండటం వలన గ్రామం అంతా ఈ సర్వే నెంబర్లో ఉండటం వల్ల ఎవరికి రిజిస్ట్రేషన్ కాకపోవడం వల్ల ప్రజలందరూ తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తక్షణమే తొలగించాలని బుజ్జి పేర్కొన్నారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు. అనంతరం గ్రామానికి సంబంధించి డంపింగ్ యార్డ్ లేకపోవడం వలన చెత్త ఎక్కడ ఏయాలో తెలియక ఇబ్బందులు పడుతున్నామని, అందుకు అవసరమైన 50 సెంట్లు భూమి కేటాయించాలని తాసిల్దారును కోరారు. పట్టాదారు పాస్ పుస్తకాలకు, రేషన్ కార్డులకు, భూములు సర్వేకు సంబంధించి వినతి పత్రాలు పలువురు అందజేశారు. ఈ సదస్సులో సర్వేర్ సత్తిబాబు ఆర్ఐ కన్నబాబు వీఆర్వో లతోపాటు పలురు గ్రామ పెద్దలు ఉన్నారు.

## దెందుకూరి, రెడ్డిలకు అభినందనల వెల్లువ..





నక్కపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త

మండలంలోని న్యాయం పూడి పంచాయితీకి జాతీయ ఉత్తమ పంచాయతీ రావడం పట్ల ఆ అవార్డు అందుకొని మండల పరిషత్ కార్యాలయం చేరుకున్న సర్పంచ్ రెడ్డి వరహాలుబాబు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి దెందుకూరు సీతారామరాజు, కార్యదర్శి నరసింహరాజులను గ్రామీణ ఉపాధి పథకం వెలుగు సిబ్బంది, ఏపీవో, ఏపీఎం భాగ్యలక్ష్మి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సత్కరించారు. సోమవారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయంలో వారిని అభినందిస్తూ ప్రజల కోసం కష్టపడాలని తపన కలుగుతుందని కష్టపడితే ఎటువంటి గుర్తింపు ఉంటుందా అనడానికి మాకు ఆదర్శంగా నిలిచారన్నారు.

## రామానుజన్ గణిత ప్రతిభా పరీక్షలో శ్రీప్రకాష్ విద్యార్థుల ప్రతిభ

పాయకరావుపేట డిసెంబర్ 16, ప్రభాతవార్త



విద్యార్థులలో దాగిఉన్న గణిత ప్రతిభా పాటవాలను వెలికి తీసేందుకు ప్రతియేటా రామచంద్రాపురం రామానుజన్ ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వహించిన రామానుజన్ గణిత ప్రతిభా పరీక్షల్లో స్థానిక శ్రీప్రకాష్ విద్యా సంస్థల3,4 తరగతుల విద్యార్థులు జిల్లాస్థాయిలో మొదటి ర్యాంకు సాధించినట్లు ఆ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్.విజయ్ ప్రకాష్ తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ సంవత్సరం సెప్టెంబర్ 15న ప్రథమ స్థాయిలో విద్యార్థులకు ఈ పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు.ఇందులో ప్రథమ స్థాయిలో అర్హత సాధించిన విద్యార్థులు ద్వితీయ స్థాయికి ఎంపిక అవుతారాన్నారు. ఈ పరీక్షల్లో ద్వితీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులకు నవంబర్ 17వ తేదీన రామానుజన్ 35వ జాతీయ గణిత ప్రతిభా పరీక్ష నిర్వహిస్తారాన్నారు. ఈ ప్రతిభా పరీక్షల్లో శ్రీ ప్రకాష్ విద్యార్థులు తుమ్మలపల్లి హారిక (3వ తరగతి),లెక్కల సత్య రోచన్(4వ తరగతి) జిల్లా స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించినట్లు ఆ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ తెలిపారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సిహెచ్. వి.కె. నరసింహారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.

## ఇకపై హెల్మెట్ విధిగా ధరించాల్సిందే..

అనకాపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త



ఇకపై అందరూ విధిగా హెల్మెట్ ధరించాల్సిందేనని ట్రాఫిక్ సీఐ ఎం. వెంకట నారాయణ తెలిపారు. అనకాపల్లి ట్రాఫిక్ పిఎస్ ఆధ్వర్యంలో టౌన్ పిఎస్ లిమిట్స్ లో హెల్మెట్ ర్యాలీ అవగాహన కార్యక్రమం బెల్లం మార్కెట్ నుండి పెరుగు బజార్, ఫోర్ రోడ్ జంక్షన్, ఆర్ టి సి కాంప్లెక్స్, శారద నగర్ బ్రిడ్జి మీదుగా ఫోర్ రోడ్ జంక్షన్ వరకు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి డిఎస్పీ శ్రావణి, అనకాపల్లి ట్రాఫిక్ సిఐ ఎం వెంకటనారాయణ, అనకాపల్లి టౌన్ సిఐ టీవీ విజయకుమార్, అనకాపల్లి రూరల్ సీఐ జి అశోక్ కుమార్, అనకాపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది, సిసిఎస్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, వివిధ షాపింగ్ మాల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ ఇకపై ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరించని యెడల అపరాధ రుసుము విధించబడుతుందని అన్నారు. హెల్మెట్ ధరించని యెడల లైసెన్స్ ని క్యాన్సిల్ చేయబడుతుందని తెలిపారు.

## జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 35 ఫిర్యాదులు

అనకాపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త



జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన 35 ఫిర్యాదులు అందాయని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలి పారు. వీటిలో ఆస్తి తగాదాలు, కుటుంబ కల హాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు ఉన్నాయని అన్నారు. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీ నేరుగా ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన రావు, ఎస్సై డి.వెంకన్న పాల్గొన్నారు.

### గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలపై

## సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం..

ఎలమంచిలి, డిసెంబర్ 16, ప్రభాతవార్త



పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గత ప్రభుత్వంలో చాలా తప్పులు జరిగాయని ఆ తప్పులన్నీ సరిదిద్ది నూతన ఓర వడికకు శ్రీకారం చుట్టాలని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి చేపడుతున్న పారదర్శకమైన పాలనకు ప్రతి ఒక్కరూ పనిచేయాలని గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో అధికారులు ఎక్కడ కూడా రాజీ లేకుండా పని చేయాలని, కూటమి ప్రభుత్వ అం దిస్తున్న పథకాలను లబ్ధిదారులకు చేరే విధంగా, ఎటు వంటి అవకతవకలకు పాల్పడకుండా అందించా లని కోరారు. గత ప్రభుత్వంలో జరిగిన అవగతవకలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులైన అధికారులపై చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడి అన్నపూర్ణ, ఎంపీపీ బోదుపు గోవింద్, వైస్ ఎంపీ రాజాన శేషు, జనసేన నాయకులు లవుడు లోవ రాజు, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తోడు స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్థిక సాయం..



చింతపల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త

ఆపదలో ఉన్నవారికి, అందునా అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అందించే సహాయం చాలా గొప్పది. అందులో దొరికే ఆనందం మరెక్కడా దొరకదు. ఇలాంటి సంఘటన చింతపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, చింతపల్లి మండలం, చింతపల్లి పంచాయతీకి చెందిన పెదపూడి మధు కుమార్తె పెదపూడి వర్షిని అనారోగ్యం బారిన పడటంతో తల్లితండ్రులు విశాఖపట్నంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో జాయిన్ చేసి వైద్యాన్ని చేయిస్తున్నారు. అయితే వర్షిని తల్లి తండ్రి రోజువారి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. విషయాన్ని తెలుసుకున్న తోడు స్వచ్ఛంద సేవా సంస్థ సంఘం చైర్మన్ మరియు చింతపల్లి పంచాయతీ సర్పంచ్ దురియాపుష్పలత, తోడు స్వచ్ఛంద సేవా సంస్థ సంఘం వైస్ చైర్మన్ దురియా హేమంత్ కుమార్ దంపతులు వర్షిని వైద్య ఖర్చుల నిమిత్తం కొంత నగదును అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న వర్షినికి తమవంతుగా కొంతైనా ఆర్థిక సహాయం చేయడం తృప్తినిచ్చిందని, ఆమె త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి రావాలని సర్పంచ్ పుష్పలత హేమంత్ కుమార్‌లు ఆకాంక్షించారు.తన కుమార్తె వైద్యం నిమిత్తం ఆర్థికంగా సహాయం అందించిన సర్పంచ్ దంపతులకు తాను రుణపడి ఉంటానని వర్షిని తండ్రి మధు అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సంఘం సభ్యులు ముత్తా శ్రీను, నమ్మి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## అడవిపందుల లక్ష్యంగా అక్రమ విద్యుత్ కనెక్షన్స్..!

కొయ్యూరు డిసెంబర్ 16 ప్రభాతవార్త



మండలంలోని యు.చీడిపాలెం పంచాయితీ, పలకజీడి పరిసర అటవి ప్రాంతంలో అడవి పందులే లక్ష్యంగా కొంతమంది అక్రమవిద్యుత్ కలెక్షన్లు ఏర్పాటు చేస్తుండడంతో, ఎప్పుడు ఏం అపాయం ముంచుకొస్తుందోనని చుట్టుపక్కల 15గ్రామాలలోని గిరిజనులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలంగా పలకజీడి పరిసరాల్లో వ్యవసాయాలను అడవి పందులు పాడు చేస్తున్నాయన్న కారణంతోను, మరి కొంతమంది అడవి జంతువులే లక్ష్యంగానూ అక్రమ విద్యుత్తు కనెక్షన్లు ఏర్పాటు చేస్తున్నట్టు ప్రచారం సాగుతోంది. అయితే ఈ విద్యుత్ వైర్లు తగిలి మనుషులకు ప్రాణముప్పు కలుగుతుందేమోనని చుట్టుపక్కల గ్రామాలైన సంగంవలస, నీలవరం, బంగారుబంద, నక్కలమెట్ట, బిళ్ళపాలెం, గంగవరం, ఈదులబంద, గొందికోట తదితర 15 గ్రామాల గిరిజనులు ఇప్పటికే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్టు తెలుస్తోంది. అయినప్పటికీ తగు చర్యలు లేకపోవడంతో, అక్రమ విద్యుత్ కనెక్షన్లు పరంపర కొనసాగుతూనే ఉండడంతో ఈ గ్రామాల గిరిజనులు భయం గుప్పెట్లో గడుపుతున్నారు.

## విడివికెల వద్ద రూ.1కోటి 52 లక్షల నిధులున్నాయి..



పాడేరు, డిసెంబర్16,ప్రభాతవార్త

వన్ ధన్ వికాస కేంద్రాల వద్ద రూ.1కోటి 52 లక్షల నిధులు అందుబాటులో ఉన్నాయని ఐటిడిఏ పి ఓ వి. అభిషేక్ వెల్లడించారు. వెలుగు అధికారులు, ఎపిఎంలతో వన్ ధన్ వికాస కేంద్రాల నిర్వహణ, వన్ ధన్ వికాస కేంద్రాల సభ్యులకు అందించిన శిక్షణలు, ఉత్పత్తులు, భవన నిర్మాణాలు, మౌలిక యంత్ర పరికరాలపై సోమవారం ఐటిడిఏ వీడియో కాన్ఫరెన్స్ హాలులో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈసందర్భంగా పీఓ మాట్లాడుతూ విడివికెలు బలోపేతానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఐటిడిఏ పరిధిలో 106 విడివికెలులో 39 విడివికేల వద్ద నిధులు ఉన్నాయని చెప్పారు. విడివికె సభ్యులకు శిక్షణలకు ఖర్చు చేయగా మిగిలిన నిధులను మూల ధన పెట్టుబడిగా వినియోగిం చాలని సూచించారు. అడుగులపుట్టు వి.డి.వి.కెలో రూ. 2.85 లక్షలు, రంగలోయ రూ.2.85 లక్షలు, గుత్తులపుట్టులో రూ.3.75లక్షలు, వంట్ల మామిడిలో రూ.2.81 లక్షలు, చినలబుడు రూ.3.35 లక్షలు, బీమవరం విడివికేలో రూ.4.51 లక్షల నిధులు ఉన్నాయన్నారు. ఇప్పటివరకు శిక్షణకు, యంత్ర పరికరాలకు ఖర్చు చేసిన నిధులకు యుటిలైజేషన్ సర్టిఫికేట్లు సమర్పించాలని చెప్పారు. 11 మండలాల్లో ఉన్న ఇ ఎం ఆర్ ఎస్ పాఠశాలలకు విడివికే ఉత్పత్తులను సరఫరా చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్. ప్రభాకర రావు, ఎం.వేంకటేశ్వరరావు, డి. ఆర్.డి.ఏ పి.డి.వి. మురళి, 11 మండలాల ఏరియా కో ఆర్డినేటర్లు, వెలుగు ఎపియంలు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల హక్కులు, సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలి..

పాడేరు,డిసెంబర్16, ప్రభాతవార్త





పాడేరులో ఎపి హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీస్ అసోసియేషన్ పాడేరు తాలూకా యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సభకు ఎపి హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అరవ పాల్ హాజరయ్యారని పాడేరు తాలూకా యూనిట్ అధ్యక్షుడు నడిగట్ల ప్రకాశరావు పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల హక్కులు, సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని అయన పిలుపుని చ్చారు. ప్రభుత్వం ద్వారా సిబ్బందికి రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలను పోరాడి సాధించుకోవాలని సిబ్బంది సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి వాటిని తీసుకెళ్లి పరిష్కార మార్గాలు అన్వేషిస్తామని అయన చెప్పారు. అల్లూరి జిల్లా మారేడుమిల్లి పి.హెచ్.సి లో విధులు నిర్వహిస్తున్న యల్.ప్రభావతి ఏ.ఎన్.ఎంపై ఇటీవల జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ విషయమై ఉన్నతాధికారులతో చర్చిస్తానని భవిష్యత్‌లో వైద్య సిబ్బందిపై దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల ప్రభుత్వం తొలగించిన హెల్త్ అసిస్టెంట్లను పునఃర్నియామకం జరుగునటు, హైకోర్టు నుండి నోటీసులు అందుకున్న హెల్త్ అసిస్టెంట్ల విషయమై ప్రభుత్వ ఉన్నతాధికారులతో చర్చిస్తామన్నారు. ఎపి హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీస్ అసోసియేషన్ ప్రభుత్వ గుర్తింపు పొందిన అసోసియేషన్ అయినందున అధిక సంఖ్యలో వైద్య ఉద్యోగులు సభ్యులుగా చేరేలా తాలూకా యూనిట్ల కార్యవర్గం ఉద్యోగులకు అవగాహన కలిపించాలన్నారు. రాష్ట్ర కార్యవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ వై .శ్రీనివాస్ ,ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు వినుకొల్లు రామకృష్ణ, జాయింట్ సెక్రటరీ పిచ్చేశ్వరరావు, వుమన్ సెక్రెటరీ పి రామా పాడేరు తాలూకా యూనిట్ అసోసియేట్ ప్రెసిడెంట్ గుల్లేలి సింహాద్రి, జనరల్ సెక్రెటరీ కె సుబ్రహ్మణ్యం మరియు అసోసియేషన్ కార్యవర్గం పాల్గొన్నారు.

## బాలరేవులకు బస్సు సౌకర్యం కల్పించండి..!

కొయ్యూరు డిసెంబర్ 16 ప్రభాతవార్త



మండలంలోని అతి మారుమూల బూదరాళ్ల పంచాయతీ పరిధి సుమారు 30 గ్రామాలకు కేంద్రంగా ఉన్న బాలరేవుల గ్రామానికి మండల కేంద్రం నుండి ఆర్టీసీ బస్ సర్వీస్ సౌకర్యం కల్పించాలని పంచాయితీ వాసులు ఆర్టీసీ విజయనగరం జోనల్ చైర్మన్ దొన్నుదొరకు వినతి నందించారు. బూదరాళ్ల పంచాయతీ సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ నేతృత్వంలో, ఆమె తనయుడు వార్డు మెం బర్ సాగిన సంజీవ్ సమక్షంలో పంచాయతీ వాసులంతా ఈ మేరకు ఆర్టీసీ చైర్మన్ కలిసి విన్నవించారు. బాలరేవుల గ్రామానికి ఆర్టీసీ బస్ సర్వీస్ ఏర్పాటు చేయడం వలన మారుమూలనున్న తమకు రవాణా సౌకర్యం అందుబాటులోనికి వస్తుందని గిరిజనులు అభ్యర్థించారు. స్థానిక బూదరాళ్ల పంచాయితీ వార్డ్ సభ్యులు సంజీవ్, తేజలు ఆర్టీసీ చైర్మన్ దొన్ను దొరను సోమవారం అరకువేలిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో కలిసి వినతిపత్రం అందజేశారు. త్వరలోనే బాలరేవుల గ్రామానికి బస్ సౌకర్యం ఏర్పాటు చేస్తామని ఆర్టీసీ చైర్మన్ హామీ ఇచ్చినట్టు వారుతెలిపారు. ఈ కార్యక్రమంలో అరకువేలి మండలం, పెదలబుడు పంచాయితీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, చిన్నాలుదొర పాల్గొన్నారు.

## జెడ్పీ నిధులతో బోరు నిర్మాణం

గూడెంకొత్తవీధి డిసెంబర్ 16 ప్రభాతవార్త



మండలంలో దామనపల్లి పంచాయితీ గొడుగు మామిడి గ్రామంలో జెడ్పీ నిధులతో బోరు నిర్మాణం చేపట్టారు. కొబ్బరికాయ కొట్టి జెడ్పిటిసి కిముడు శివరత్నం, ఎంపీపీ బోయిన కుమారి పనులను ప్రారంభించారు. వారు మాట్లా డుతూ దామనపల్లి పంచాయితీ పరిధిలో జెడ్పీ నిధులతో నాలుగు బోర్లు నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నామని త్రాగు నీటి సమస్య పరిష్కరించడం లక్ష్యంగా తాము పనిచేస్తున్నామన్నారు. నీటిని వృధా చేయకుండా సక్రమం గా వాడుకోవాలని అవసరానికి మించి నీటి వృధా చేయకూడదన్నారు.స్థానిక సర్పంచ్ కుందేరి రామకృష్ణ, వైసిపి నాయకులు బొబ్బిలి లక్ష్మణ్, ఎంపీటీసీ భీమరాజు, ఉపసర్పంచ్ చిలకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు విశాఖ జిల్లాలో ఏకసభ్య కమిషన్ పర్యటన

పాడేరు,డిసెంబర్16 ప్రభాతవార్త

షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణ పై నియమించిన ఏకసభ్య కమిషన్ విశ్రాంతి ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా ఈనెల 17, 18 తేదీలలో విశాఖ జిల్లాలో పర్యటిస్తారని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లా అధికార యంత్రాంగం, వివిధ ఉపకులాల సభ్యులు సంఘాలతో సమావేశమై వినతి పత్రాలు స్వీకరిస్తారని పేర్కొన్నారు. స్వీకరించిన వినతి పత్రాలు పరిశీలన చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తారని స్పష్టం చేశారు. షెడ్యూలు కులాలలో వివిధ ఉపవర్గాలు సామాజిక ఆర్థిక రాజకీయ విద్యా పరంగా ఉన్న లోటుపాట్లను పరిశీలిస్తారని చెప్పారు. కమిషన్ కు వినతి పత్రాలు, మెమోరాండాలు సమర్పించాలి అనుకున్న వారు తగిన ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో ఈనెల 18వ తేదీన ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విశాఖపట్నం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు.

## కిశోరి స్నేహ లక్ష్యంగా తీర్చిదిద్దుదాం..

డుంబ్రిగుడ రూరల్, డిశంబర్ 16ప్రభాతవార్త



కిశోరి వికాస సముహాలతో అభివృద్దే లక్ష్యంగా సాధికారితను సాధిద్దామని అధికారులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయ సమావేశ మందిరంలో కిశోర వికాస కార్యక్రమ శిక్షణ కార్యక్రమాన్ని సీడీపీవో నీలిమ ఆధ్వర్యాన నిర్వహించారు. ఎంపీడీఓ ప్రేమ్సాగర్, సీఐ హిమగిరి, ఎస్సై పాపినాయుడు, మండల గిరిజన సంక్షేమశాఖ సహాయ అధికారి మల్లికార్జున రావు, వైద్యాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో బాల్య వివాహాలను అరికట్టేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. 18 ఏళ్లలోపు కిశోర బాలికల అభ్యున్నతికి ఉన్నత పాఠశాలలు, కళాశాల స్థాయిలో ఉన్నత చదువులకు ఆసరగా నిలిచేందుకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. చిన్న వయస్సులో వివాహాలతో ఆరోగ్య సమస్యలకు ఉత్పన్నమవుతాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో కిశోర బాలికలకు ఉన్నత చదువులతోపాటు జీవన ప్రమాణాల మెరుగు, సమృద్ధికర పౌష్టికాహారం, వారి అభివృద్దే లక్ష్యంగా మెలుగుదామని ప్రతిజ్ఞను బూనినారు. సచివాలయ సిబ్బంది, వెలుగు, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోండి..



గూడెంకొత్తవీధి డిసెంబర్ 16 ప్రభాతవార్త

మండలంలో నిర్వహించు ప్రత్యేక ఆధార్ సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు.17వ తారీకు నుండి 20వ తారీకు వరకు రింతాడ సచివాలయం -2,జీకేవీది సచివాలయం-1 పూజారిపాకలు గ్రామాలలో అంగన్వాడి కేంద్రాలలో ప్రత్యేక ఆధార్ శిబిరాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.మార్పులు చేర్పులు జిల్లాల మార్పులు చేస్తారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ప్రత్యేక ఆధార్ క్యాంపుపై ప్రజా ప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

## గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

డుంబ్రిగుడ రూరల్, డిశంబర్ 16ప్రభాతవార్త



మండలంలోని కొల్లాపుట్టు, బిట్రగండ, కూడ, దేముడు వలస గ్రామాల్లో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. కొల్లాపుట్టు పంచాయతీ పరిధి బూసిపుట్టు కూడలిలో ఏర్పాటు చేసిన సదస్సులో ఇన్చార్జి తహసీల్దార్ ముజీబ్ ఆర్జీలు తీసుకోగా, కూడ, దేముడువలసలో ఆరఐ రాము గిరిజన రైతుల నుంచి ఆర్జీలు తీసుకున్నారు. భూ సమస్యలను సత్కరమే పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని వారన్నారు. విఆర్వోలు, సర్వేయర్లు, విఆర్ఎలు, గిరిజనులు పాల్గొన్నారు.

## శరభన్నపాలెంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొయ్యూరు డిసెంబర్ 16 ప్రభాతవార్త

మండలంలోని శరభన్నపాలెం రైతుసేవ కేంద్రంలో సోమవారం మండల వ్యవసాయాధికారిణి ఉమాదేవి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలుకేంద్రం ప్రారంభించారు. దీనిలో భాగంగా రైతులు ధాన్యం విక్రయించ దలుచుకున్న వాళ్లు తేమ శాతాన్ని 17%నికి మించకుండా జాగ్రత్తగా చూసుకొని సంభందిత కేంద్రానికి ఇవ్వాలని, అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్ర సిబ్బంది చెప్పే సూచనలు రైతులు తగువిధంగా పాటించాలని కోరారు. అలాగే ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర ఒక క్వింటాకు రూ.2300 గాను నిర్ణయించడమైనదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ప్రజా ప్రతినిధులు,రైతులు మరియు వ్యవసాయశాఖ సిబ్బంది, ఎంపీఈవోలు సత్తిబాబు,మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్గానిక్ మేళలో బెస్ట్ మార్కెటింగ్ రైతుగా కొర్ర కామరాజు ఎంపిక..


పాడేరు,డిసెంబర్16, ప్రభాతవార్త



విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీలో ప్రాఇంగంలో ఐదవ విశాఖ ఆర్గానిక్ మేళా గో అధరిత ప్రకృతి వ్యవసాయం, రైతు సాధికార సంస్థ ఆధ్వ ర్యంలో ఈ మేళ నిర్వహించారు. ఈ మేళా 12 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించారు.ఈ మేళలో అల్లూరి సీతారామ రాజు జిల్లా లొ నుంచి మూడు స్టాల్ ఏర్పాటు చేయగా ఒక స్టాల్ కొర్ర కామరాజు అనే రైతు స్టాల్ పెట్టారు.రైతు కొర్ర కామరాజు అనే రైతు హైదరాబాద్‌కి గుంటూరుకి కూరగాయలు మరియు చిరుధాన్యాలు మార్కెటింగ్ చేసారు.స్టాల్లో కొర్ర కామరాజు రైతు రోజుకు పదివేలు చొప్పున నాలుగు రోజులకు రూ.40 వేలు అమ్మడం విక్రయించారు. ఈ ఐదవ విశాఖ ఆర్గానిక్ మేళలో అల్లూరి జిల్లా అరకు వేలీ మండలం చోంపి పంచాయతీ చొంపి గ్రామానికి చెందిన రైతుని బెస్ట్ మార్కెటింగ్ రైతుగా ఎంపిక చేసి ఎల్ఎఫ్ఎస్ఎల్ మహమ్మద్క దివాన్ మైదీన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి అయన ఆధ్వర్యంలో రైతుకు ఘనంగా సన్మానం చేసారు.ఈ కార్యక్రమానికి రైతు సాధికార సంస్థ నుండి బి.ప్రభాకర్, జాతీయ కార్యదర్శి జలగం కుమారస్వామి,డీపీఎం భాస్కర్ రావు,స్టేట్ మార్కెటింగ్ ఎన్ ఎఫ్ ఏ భాను, జిల్లా మార్కెటింగ్ ఎన్ ఎఫ్ ఏ సుధాకర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 0-5 వయస్సు పిల్లలకు ఆధార్ నమోదు పూర్తి చేయాలి..

చింతపల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త



ఈనెల 17 ,18, 19, 20 తేదీలలో 0.5 సంవత్సరాల పిల్లలకు కొత్త ఆధార్ నమోదు, బయోమెట్రిక్ మరియు అప్డేట్లను పూర్తి చేయాలని ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేసిన సెక్రటేరియట్ డిజిటల్ అసిస్టెంట్లకు ఎంపీడీవో శ్రీనివాసరావు ఆదేశాలు జారీ చేశారు. మండలంలో సెక్రటేరియట్ పరిధిలో నాలుగు ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 17, 18, 19,20 తేదీలలో అన్నవరం, చౌడుపల్లి 2, కొత్తపాలెం 2, తమ్మింగులలో ఆధార్ కేంద్రాలు నిర్వహించి 0.5 పిల్లలకు కొత్త ఆధార్ నమోదు బయోమెట్రిక్ మరియు డాక్యుమెంట్ల అప్డేట్ ఆధార్ మొబైల్ క్యాంపులను నిర్వహిస్తారని, దీనికి మండల పరిధిలో గల నాలుగు ఆధార్ సెంటర్స్ అన్నవరం ,చౌడిపల్లి 2, కొత్తపాలెం 2, తొమింగుల డిజిటల్ అసిస్టెంట్లతో పాటు, చింతపల్లి సిడిపిఓ వారి ద్వారా అంగన్వాడీ కేంద్రాలలో ఆధార్ క్యాంప్ నిర్వహించుటకు 0.5 సంవత్సరాల వయసు గల పిల్లలను గుర్తించి అంగన్వాడీ కార్యకర్తల ద్వారా ఆధార్ కేంద్రానికి తీసుకురావడానికి సహకరించవలసిందిగా ఆయన సూచించారు. ఈ ఆధార్ మొబైల్ క్యాంపులను మండలంలోని 0.5 పిల్లలగల తల్లిదండ్రులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పెదవలసలో రెవెన్యూ సదస్సు 15 అర్జీలు స్వీకరణ

గూడెంకొత్తవీధి డిసెంబర్ 16 ప్రభాతవార్త



గ్రామాలలో రెవెన్యూ సదస్సులతో భూ సంబంధిత సమస్యలు పరిష్కారం అవుతాయని తహసిల్దార్ టి రామకృష్ణ అన్నారు. సోమవారం పెదవలస పంచాయితీలో నాలుగు రెవెన్యూ గ్రామాలలైన రంపుల, చాపరాతి పాలెం, పెదవలసలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు.భూ సంబంధిత సమస్యలపై 15 అర్జీలు స్వీకరించారు.భూమి పత్రాల మార్పులపై అవగాహన కల్పించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణతో ప్రజలు సంతోషంగా ఉన్నారని మంగళవారం సంకాడ పంచాయితీ పరిధిలో రెవెన్యూ సదస్సు నిర్వహించనున్నట్లు తహసిల్దార్ తెలిపారు.రెవెన్యూ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## పాలిటెక్నికల్ కళాశాలలో జాబ్ మేళా

పాడేరు,డిసెంబర్16,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో పాడేరు జిఎంఆర్ పాలి టెక్నికల్ కళాశాలలో ఈనెల 19వ తేదీన (గురువారం) ఉదయం 10గం.ల నుండి సాయంత్రం 3గం.ల వరకు 4 కంపెనీలతో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యా భివృద్ధి అధికారి డా.పీ.రోహిణి తెలిపారు. ఈ మినీజాబ్ మేళాలో రుద్ర కోపరటివ్ సర్వీసెస్, డెలివరీ, ఎన్ఎస్ ఇన్స్టుమెంట్స్, ఎయిర్టెల్ ప్రెమెంట్స్ బాంక్ కంపెనీలు పాల్గొంటున్నాయి. కావున జిల్లాలోని 18 సం,, నుండి 30సం,, మధ్య గల పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ ఆపై చదువు పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఇంటర్వ్యూకు పాన్ కార్డు, ఆధార్ కార్డు, సరిఫికేట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని తెలిపారు. ఇంటర్వ్యూలో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం 10 వేల నుండి 15 వేల వరకు ఇవ్వటం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ సదవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగ పరుచుకోవాలని రోహిణి కోరారు. మరిన్ని వివరములకు 6302636174 లేదా 9398338105 సంప్రదించాలన్నారు.

## తొలగించిన హెల్త్ అసిస్టెంట్లను నియమించాలి..

డుంబ్రిగుడ, రూరల్, డిశంబర్ 16, ప్రభాతవార్త



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్నటు వంటి హెల్త్ అసిస్టెంట్లను తొలగించిన వారిని వెంటనే నియమించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌బి పోతురాజు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సుభారు గత 20 ఏళ్లుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పనిచేస్తున్నటువంటి హెల్త్ అసిస్టెంట్లను రాష్ట్ర ప్రభుత్వం అన్యాయంగా తొలగించడం సరికాదన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో సుమారు 270 మంది హెల్త్ అసిస్టెంట్లు ఉన్నారని చెప్పారు. సుమారు 20 ఏళ్ల పాటు హెల్త్ అసిస్టెంట్లుగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని అటువంటి వారిని అకస్మాత్తుగా తొలగించడంతో వారు, వారి కుటుంబీకులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ అయిన ఔట్సోర్సింగ్ అయిన, ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న చిన్న ఉద్యోగస్తులైన వారిని కొనసాగించాలి తప్ప అకస్మాత్తుగా తొలగించడం భావ్యం కాదని చెప్పారు. ఆ ఉద్యోగాల మీద ఆధారపడి బ్రతుకుతున్న వారి కుటుంబీకులు రోడ్డున పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ స్పందించి తక్షణమే తొలగించిన హెల్త్ అసిస్టెంట్లను విధుల్లో కొనసాగించే విధంగా నియామక చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు టి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరులో సజావుగా రెవెన్యూ సదస్సు

కొయ్యూరు, డిసెంబర్ 16 ప్రభాతవార్త



సోమవారం మండలంలోని కొయ్యూరు గ్రామ సచివాలయంలో నిర్వహించిన గ్రామరెవెన్యూ సదస్సు సజావుగా సాగింది. రైతుల నుండి వచ్చిన వినతులను అధికారులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ప్రసాద్ మాట్లాడుతూ రైతుల నుండి స్వీకరించిన వినతులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి గాను సాధ్య సాద్యాలను క్షుణ్ణంగా అన్వేషించనున్నట్టు తెలిపారు. సాధారణ వినతులను సుమారు 45 రోజుల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకోనున్నట్టు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మా కాడ బాలరాజు, ఆర్ఐ దొర, వీఆర్వో గంగాధర్, పంచాయతీ కార్యదర్శి, విలేజ్ సర్వేయర్లు లక్ష్మి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## కాఫీ తోటలను సందర్శించిన జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



అరకులోయ డిసెంబర్ 16 ప్రభాతవార్త

అరకులోయ నియోజకవర్గం, అరకులోయ అనంతగిరి మండలాల పరిధిలోని, సంకరమెట్ట, బీసుపురం కాఫీ తోటలను సోమవారం రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ సందర్శించి, అక్కడి కాఫీ పండ్లను పరిశీలించి, దిగుబడి గురించి ఆరా తీశారు. జిసిసి చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ త్వరలో కాఫీ సీజన్ ప్రారంభం కానుందని, రైతులందరూ కాఫీని జీసీసీకి విక్రయించేలా చూడాలన్నారు. కాఫీ రైతులు దళారుల చేతిలో మోసపోకుండా, ఆర్థికంగా ఎదిగేలా కాఫీ రైతులందరూ జీసీసీ కి విక్రాయించాలని చెప్పారు. జీసీసీ కాఫీకి మంచి రేటు ఇస్తుందని, దీనిని కాఫీ రైతులందరూ గమనించాలన్నారు. కాఫీ రైతుల ఆర్థిక అభివృద్దే జిసిసి లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ వెంట పారెస్ట్ రేంజ్ అధికారి, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ శశి భూషణం నాయుడు, క్లస్టర్ ఇంచార్జి త్రినాథ్, అరకు అసెంబ్లీ ఆర్గనైజషన్ సెక్రటరీ దన్నయిక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా గ్రాండ్ క్రిష్మస్ వేడుకలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

అరకులోయ, డిసెంబర్ 16, ప్రభాతవార్త



అరకులోయ మండల కేంద్రంలో సోమవారం జరిగిన మెగా గ్రాండ్ క్రిస్మస్ వేడుకలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్యతిధిగా పాల్గొని సంఘ సభ్యులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ యేసు ప్రభువు అందరికి ప్రభువని, అందరికి మంచి చేసే గొప్ప దేవుడని, పాపుల కొరకు యేసు ప్రభువు రక్తం చిందించిన గొప్ప రక్షకుడన్నారు.అరకు అసెంబ్లీ ఇంచార్జి, ఆర్టీసీ విజయనగరం రిజియన్ జోన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర, అరకు అరకు అసెంబ్లీ జనసేన పార్టీ ఇం చార్జి శెట్టి చిరంజీవి, మండల అధ్యక్షులు శెట్టి బాబురావు, అరకు వేలి సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ సాగర సుబ్బా రావు, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ పలసీ శశి భూషణం నాయుడు, మాజీ సర్పంచ్ కొర్ర ఆనంద్,టీడీపీ నాయకులు అచ్చిబాబు, దన్నయిక రమేష్, త్రినాధ్, తిరుపతిరావు, నాగరాజు, చట్టు అప్పలరాజు, మురళి, సాగర్, టీడీపీ మహిళా నాయకులు కళావతి, ద్రౌపతి, పాల్గొన్నారు.

## లాగరాయిలో రెవెన్యూ గ్రామసభ

రాజవొమ్మంగి, డిసెంబరు 16, ప్రభాతవార్త





లాగరాయి గ్రామంలో సోమవారం రెవిన్యూ గ్రామసభ జరి గింది. రెవెన్యూ సమస్యలు ఉంటే గ్రామసభల్లో ప్రతీ ఒక్కరూ సమస్యలను అర్జీలు రూపంలో ఇవ్వాలని రెవిన్యూ ఇన్ స్పెక్టర్ చెల్లయ్యమ్మ అన్నారు. అనంతరం భూ సమస్యలపై 14 అర్జీలు వచ్చాయని విఆర్వో సంపతి నాగేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మిరియాల గనిలక్ష్మి, మాజీ సర్పంచ్, ఆదివాసీ నాయకులు వంతు బాలకృష్ణ, ఆర్.ఐ చెల్లయ్యమ్మ, విఆర్వో నాగేశ్వరరావు, సర్వేయర్ సుభాషిణి, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు..

## విద్యుత్ పొదుపు-పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యత



మాకవరపాలెం డిసెంబర్ 16 ప్రభాతవార్త

విద్యుత్తును పొదుపుగా వాడి, పరిరక్షించు కునేందుకు వినియోగదారులు కొన్ని చిట్కాలు పాటించాలని మండల విద్యుత్ శాఖ ఇంజనీర్ బాలకృష్ణ తెలిపారు. మేరకు సోమ వారం విద్యుత్ వారోత్సవాల్లో భాగంగా మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు విద్యుత్ వాడకంపై అవగాహన కల్పించారు. సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు డిసెంబర్ 16 నుంచి 20వ తేదీ వరకు జరుగుతున్నట్లు తెలిపారు. ప్రధానంగా ఇంధనం పొదుపుచేద్దాం- భావితరాలకు వెలుగునిద్దాం నినాదంతో వారోత్సవాలు జరుగుతు న్నట్లు తెలిపారు. ఇంధన పొదుపు మహోత్యంలో ప్రతి ఒక్క వినియోగదారులు పొదుపు చిట్కాలను పాటించడం ద్వారా విద్యుత్తు ఆదా చేయవచ్చన్నారు. కొన్ని చిట్కాలు వలన విద్యుత్తు ఆదా చేయడమే కాకుండా ఖర్చు తగ్గించవచ్చు అన్నారు. ప్రతి గృహంలో కార్యాలయంలో లైట్లో వాడకం జాగ్రత్తలు, ఇస్త్రీ పెట్టె వాడకం, ఎలక్ట్రికల్ కుక్కర్ వాడకంలోనూ, ఫ్రిజ్జు వాడకం, ఫ్యాన్లు వాడకం చిట్కాలు పాటించడం వలన విద్యుత్ ఆదాతో పాటు వృధా ఖర్చును తగ్గించవచ్చు అన్నారు. గృహోపకరణాలు వాడే ఏసీలు, వాషింగ్ మిషన్లు వాడకంలో మెలుకువలు పాటిస్తే చాలా వరకు విద్యుత్తు ఆదా చేయవచ్చు అన్నారు. ఇంటిలో విద్యుత్తు వాడకంలో చిట్కాలు పాటించడం వలన ఇంధన పొదుపుతోపాటు ఇంటి ఖర్చును తగ్గించుకునే అవకాశం ఉందన్నారు. విద్యుత్ వినియోగదారులు ప్రతి ఒక్కరూ చిన్నపాటి చిట్కాలు తెలుసుకోవడం ద్వారా ప్రభుత్వ భారంతో పాటు ఇంటి భారాన్ని కూడా తగ్గించుకున్న వాళ్ళం అవుతామన్నారు. ప్రతి ఒక్కరూ విద్యుత్ ఆదా మహోద్యమంలో పాల్గొనవలసిందిగా ప్రత్యేక పోస్టులను విడుదల చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సీతామహాలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారి మూర్తి, పిహెచ్‌సి వైద్యాధికారులు సీతాలక్ష్మి, కిరణ్, శెట్టుపాలెం సర్పంచ్ అల్లు రామనాయుడు తామరం సర్పంచ్ గొంతెన చల్లారత్నం సబ్ స్టేషన్ లైన్ ఇన్స్పెక్టర్ మాణిక్యాలరావు విద్యుత్ సిబ్బంది పోస్టుల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పంచాయతీల సమగ్రాభివృద్ధికి అవగాహన పెంచుకోవాలి..

మాకవరపాలెం డిసెంబర్ 16 ప్రభాతవార్త



గ్రామపంచాయతీలు సమగ్ర అభివృద్ధి చెందాలంటే సర్పంచులు, కార్యదర్శులు అవగాహనతో పరిచేయాలని ఎంపీడీవో సీతామహాలక్ష్మి తెలిపారు. ఈ మేరకు సోమ వారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్పంచులకు, కార్యదర్శులకు రెండు రోజులు అవగాహన కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీడీవో ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ పరంగా జరుగుతున్న అభివృద్ధి పనులను సర్పంచు, కార్యదర్శులు పూర్తి అవగాహనతో పని చేసినట్లయితే అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో గిడుతూరు సచివాలయ మహిళ - పోలీస్ మాట్లాడుతూ మనిషి వివిధ దశల్లో వారి ప్రవర్తన ఏ విధంగా ఉంటుందని దానిపై అవగాహన కార్యక్రమంలో వివరించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-2 మూర్తి, మాకవరపాలెం బూరుగుపాలెం వైద్యాధికారులు సీతాలక్ష్మి,కిరణ్ సెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామనాయుడు తామర సర్పంచ్ గొంతిన చెల్లారత్నం మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని కోళ్లఫారంలో మహిళా కూలి మృతి



మాకవరపాలెం డిసెంబర్ 16 ప్రభాతవార్త

కోళ్ల -ఫారంలో పనిచేస్తున్న మహిళా కూలి ఉరి వేసుకుని మృతి చెంది నట్లు ఎస్సై దామోదర్ నాయుడు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఉదయం 11గంటలకు మాకవరపాలెం మండలం జంగాలపల్లిలో ఒక పౌల్ట్రీ ఫార్మ్‌లో పనిచేస్తున్న గొల్లూరి సంతి(19) మహిళ చీరతో ఉరి వేసుకొని మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. జరిగిన సంఘటనపై ఎస్సై అందించిన వివరాల ప్రకారం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం బడిమెల గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. మండలం లోని జంగాలపల్లి గ్రామానికి చెందిన సత్యనారాయణ కోళ్ల ఫారంలో మృతురాలు గొల్లూరి సంతి, ఆమె భర్త కొర్ర చరణ్‌తో కలిసి కోళ్ల ఫారంలో పనిచేస్తున్నారు. ఈరోజు భార్యాభర్తల మధ్య జరిగిన వివాదం కారణంగా ఆమె మృతి చెందినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. సంఘటన స్థలాన్ని చేరుకున్న ఎస్సై పి.దామోదర్ నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్లు తెలిపారు.

## సప్పర్ల బెల్ట్ షాపుపై సీలేరు పోలీసులు దాడి..ఒకరి అరెస్టు

గూడెంకొత్తవీధి డిసెంబర్ 16 ప్రభాతవార్త :



అనాధికారికంగా అక్రమంగా ప్రైవేటు బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవని సీలేరు ఎస్సై రవీంద్ర అన్నారు. గాలికొండ పంచాయితీ సప్పర్లలో బెల్ట్ షాపుపై సీలేరు ఎస్సై రవీంద్ర తన సిబ్బందితో ఆదివారం రాత్రి సోదాలు నిర్వహించి బెల్ట్ షాపు నిర్వహిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద ఉన్న మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నూతన మద్యం విధానంలో ప్రైవేటు దుకాణాలకు అనుమతిని ఇచ్చిన తర్వాత బెల్ షాపులు నిర్వహణపై ప్రభుత్వం కఠినంగా నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ జీకేవీధి మండలంలో మాత్రం బెల్టు షాపులతో విచ్చలవిడిగా దందా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని బెల్ట్ షాపులు నిర్వహణపై అధికారుల పట్టించుకోలేదన్న ఆరోపణల నేపథ్యంలో ఆదివారం సాయంత్రం సోదాలు నిర్వహించి అక్రమ బెల్ట్ షాపు నిర్వహిస్తున్న పంద రామకృష్ణను అరెస్ట్ చేసి,32 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు. అనధికార బెల్టు షాపులపై అడ్డుకట్ట వేస్తూ అధికారులు దృష్టి సారించాలని ఇలానే పలుచోట్ల అక్రమ బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## అల్లూరి జిల్లా ఏజెన్సీలో ఆలయ నిర్మాణాలు




పాడేరు,డిసెంబర్16, ప్రభాతవార్త:

అల్లూరిజిల్లా పాడేరు మన్య ప్రాంతంలో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ నిధులు దేవాదాయ ధర్మదాయ శాఖ సహకారంతో జరిగిన దేవాలయాల నిర్మాణాలకు చెల్లించవలసిన పెమెంట్లను తక్షణమే చెల్లించాలని దేవాలయాలు నిర్మిస్తున్న ఆయా ఆలయ కమిటీల సభ్యులు పాడేరు ఐటిడిఏ కార్యాలయం సముదాయంలో ఉన్న అల్లూరి జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన. ధర్నా నిర్వహించారు. ఆలయ నిర్మాణాలకు చెల్లించవలసిన బకాయి నిధులను తక్షణమే విడుదల చేయాలని నినాదాలు చేసారు. అమరావతి నుంచి ఆలయాలు నిర్మాణాలకు చెల్లించవలసిన నిధులు జిల్లా కార్యాలయానికి వచ్చినా నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని 22 గ్రామాల నుండి వచ్చిన 64 మంది ఆలయ కమిమిటి సభ్యులు ఆరోపిస్తున్నారు. బిల్లుల కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు.ఆలయ నిర్మాణాలు చేపట్టిన తామంతా అప్పులు పాలయ్యామన్నారు.ఎప్పటి కైనా ఉన్నతాధికారులు స్పందించి నిధులు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.అంతేకాకుండా జిల్లా కార్యాలయంలో అధికారులు సక్రమంగా అందుబాటులో ఉండటంలేదని వారు ఆరోపించారు.ఈ నిరసన కార్యక్రమంలో సర్పంచ్ శ్రీ దుర్గమ్మ ఆలయాకమిటి అధ్యక్షులు సుభాష్, శ్రీ సీతారామ ఆలయ కమిటీ అధ్యక్షులు నండోలి కొండబాబు.శ్రీ రామాంజనేయ స్వామి ఆలయాకమిటి అధ్యక్షులు రిమెల అప్పలరాజు,22గ్రామాల నుండి 64 మంది ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు. జిల్లాకార్యాలయం నుండి ఆలయా కమిటిలకు డబులు వేయడంలేదు ఆఫీస్ సుట్టు మేము తిరుగుతున్నాం రేపు ఎల్లుండి అని సేపుతున్నారు ఆఫీస్ కి సరిగా యుండలేదు మేము అప్పుల పాలయి ఉన్నాం జిల్లా కార్యాలయంలో నిరసన కార్యక్రమంలో సర్పంచ్ శ్రీ సుభాష్ శ్రీ దుర్గమ్మ ఆలయాకమిటి అధ్యక్షులు. శ్రీ సీతారామ ఆలయ కమిటీ అధ్యక్షులు నండోలి కొండబాబు, రామాంజనేయ స్వామి ఆలయాకమిటి అధ్యక్షులు రిమెల అప్పలరాజు 22గ్రామాల నుండి 64 మంది ఆలయ కమిమిటి సభ్యులు పాల్గొన్నారు.

## 23 తేదీ వరకూ జెండర్ కార్యక్రమాలను చేయండి..

రాజవొమ్మంగి, డిసెంబరు 16, ప్రభాతవార్త



మహిళలు పురుషులతో సమానత్వం అంటూ ప్రభుత్వ నిర్వహిస్తున్న జెండర్ కార్యాక్రమాలను 23 తేదీ వరకూ గ్రామాల్లో చేయాలని మహిళా సమాఖ్య లీడర్లుకు ఏ. పి.యం రామాంజనేయులు అన్నారు. సోమవారం రాజవొమ్మంగి మండల సమాఖ్య సమావేశం అధ్యక్షురాలు పప్పుల బాలమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా బాల్య వివాహాలు నివారణ, మహిళా చట్టాలు, గృహహింస, పలు కార్యక్రమాలను ప్రతీ రోజూ నిర్వహించాలని ఏ. పి.యం.అన్నారు. అనంతరం రుణాలు వసూలు, జలఉత్సవం, గంజాయి నివారణపై కార్యక్రమాలు, ఆరోగ్య పోషణ వంటి అంశాలపై చర్చించారు. బ్యాంకు ఇన్స్యూరెన్స్ ఎన్ రోల్ చేయించుకోవాల్సిన వారు సకాలంలో చేయించు కోవాలని రాజవొమ్మంగి బ్యాంకు మేనేజర్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఏ. పి.యం రామాంజనేయులు, మండల సమైఖ్య అధ్యక్షురాలు పప్పుల బాలమ్మ,, ఉపాధ్యక్షులు ఎల్లం మంగ, ట్రెజరర్ కోసూరి లక్ష్మి, పప్పుల పైడమ్మ సి.సిలు యం.సుధాకర్, సి.హెచ్.వి.వి.సత్యనారాయణ, కె.లక్ష్మీ నారాయణ, వి.కళ్యాణ చక్రవర్తి, ఎల్.రామకృష్ణ, ఎల్.లింగమ్మ, సిబ్బంది రాజశేఖర్, విజయ్ రాజ్, వి.ఓఏలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బాల్య వివాహాలపై అవగాహన

అరకులోయ, డిసెంబర్ 16, ప్రభాతవార్త




అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యు కేషన్ ఆదేశాల మేరకు యాక్షన్ ప్లాన్ ఫర్ జెండర్ కాంపైన్ నయీచేతన 3.0లో భాగంగా లింగ సమానత్వ వారోత్సవాలు ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ పి చలపతి రావు మాట్లాడుతూ లింగ సమానత్వ వారోత్సవాలలో భాగంగా మూడవ వారం బాల్యవివాహాలను గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించడమన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పిల్లలకు పోష్టికాహార లోపం ఎక్కువగా ఉంటుందని, చిన్నవయసులో పెళ్లి చేసుకొని వదం వలన ఆరోగ్య సమస్యలు వస్తాయని చెప్పారు. సరైన వయసులో మాత్రమే వివాహం చేసుకోవాలని, చదువుకునే వయసులో వివాహం చేసుకోవడం వలన ఆర్థిక సమస్యలు రావడంతో పాటు చదువు వెనకబడుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కామర్స్ డిపార్ట్మెంట్ హెచ్. డి కె.శశి కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం వివాహ వయసును 18 సం. నుంచి 21 సంవత్సరాలకు పొడిగించడం జరిగిందని, ప్రతి ఒక్కరు 21 సంవత్సరాలు దాటిన తర్వాతే వివాహం చేసుకోవాలని తెలియ జేశారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన డుంబ్రిగూడ జిటిడబ్ల్యూ ఎస్‌హెచ్‌ఎం వి.సునీత, కొత్తబల్లుగుడ హెచ్‌ఎం టి.పద్మావతి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. పూర్వంలా కాకుండా ప్రభుత్వం మనకు ఎన్నో అవకాశాలు కల్పిస్తుందని, అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థినులం దరూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, ప్రతి ఆడపిల్ల మగ పిల్లలతో సమానంగా అన్ని రంగాలలో ఉండాలని, ప్రపంచంలో అంతరిక్షానికి స్త్రీలు వెళుతున్నప్పుడు ఇంకా బాల్యవివాహాలు చేసుకోవడం సరికాదన్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన డిగ్రీ కాలేజీ విద్యార్థులు

రంపచోడవరం, డిసెంబర్ 16, ప్రభాతవార్త




స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వ్యాయామ విభాగం నుంచి ఆదికవి నన్నయ యూని వర్సిటీ ఇంటర్ కాలేజీయేట్ అథ్లెటిక్స్ టోర్న మెంట్లో భాగంగా స్పీడ్ వాక్ రేస్‌లో బి.జీవన్ కుమార్ గోల్డ్ మెడల్, యు. భీమయ్య సిల్వర్ మెడల్, 10 కి.మీ రన్నింగ్ రేస్‌లో బ్రాంజ్ మెడల్ కె.రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, 5 కి.మీ రేస్‌లో సిల్వర్ మెడల్ ఎ.ఉదయ్ కిరణ్ రెడ్డి, 800 మీ., పరుగు పందెంలో బ్రాంజ్ మెడల్ కె.జాన్ రెడ్డి మరియు 200 మీటర్ల పరుగు పందెంలో బ్రాంజ్ మెడల్ కె.లలిత కైవసం చేసుకున్నారు. మెడల్స్ సాధించిన వారిని ప్రిన్సిపాల్ డా.కె.వసుధ, వైస్ ప్రిన్సిపాల్ కె.జి.వెంకటేష్, సీనియర్ అధ్యాపకులు యస్.ఆర్.బి.చక్రవర్తి, ఫిజికల్ డైరెక్టర్ కె.ప్రభాకర్ రావు అభినం దించారు. అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించారు.

## మోదాపల్లి రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి 24 అర్జీలు

పాడేరు,డిసెంబర్16,ప్రభాతవార్త



మీ భూమి మీ కోసం ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సు మోదపల్లి పంచాయితీ కేంద్రంలో సోమ వారం పాడేరు తహశీల్దార్ వి.త్రినాథరావు అధ్య క్షతన నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 6వ తేదీ నుంచి జనవరి 8వ తేదీ వరకు జరుగు తున్నాయి. ఈ సదస్సుల్లో భాగంగా మోదాపల్లి గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో 24 అర్జీలు ప్రజల నుంచి అందాయి. ఈ సందర్భంగా తహ శీల్దార్ వి.త్రినాథరావు మాట్లాడుతూ స్థానిక రైతులు పట్టాలు మార్పిడి చేసుకునేవారు మ్యూటేషన్ చేసు కునేవారు గ్రామసభలోనే తమ వద్ద అధికారులు వచ్చి ఈ సమస్యలను పరిష్కారం చేస్తారని అయన తెలియజేసారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ సర్పంచ్ పాలికి లక్కు మాట్లాడుతూ ఇందులో ముఖ్యంగా రేషన్ కార్డులు కొత్తవి, పిల్లలు అడ్డింగ్, అటవీ హక్కులు పట్టాలు కోసం ఎక్కువ మంది దర ఖాస్తు చేసుకున్నారు. దానితోపాటు మా గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామకంత భూములు అలాగే ఇల్లు స్థలాలు లేని వారు చాలామంది ఉన్నారు. గత ప్రభుత్వం కొన్ని రెవెన్యూ సమస్యలు ఐదు సంవత్సరాలలో పూర్తి చేయనివి కొన్ని ఉన్నాయి. అలాగే పంచాయతీ పరిధిలో రీ సర్వే అనేది పూర్తి స్థాయిలో విజయ వంతం చేసుకున్నామని వాటికి ఈ కూటమి ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేయాలని పాలిత లక్కు కోరారు. మీ భూమి మీ హక్కు నినాదంతో భూములకు రక్షణ కల్పించేలా లాండ్ గార్బింగ్ ఆక్ట్ 2024 ను ప్రవేశ పెట్టింది.అందుకే ప్రతి ఒక్కరూ భూమిని ప్రాణంగా చూసుకుంటున్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో భూ కబ్జాలు ,రికార్డు మార్పులు, రీ సర్వే పేరుతో ఎన్నో కష్టాలు తెచ్చిపెట్టింది. దీంతో ప్రజలు తీవ్ర శోభ అనుభవిస్తున్నారు. భూ సమస్యలపై బాధితులు ప్రభుత్వం చుట్టూ తిరగడం, దీనిని గమనించి ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి సమస్య పరిష్కార చేయాలనే కార్యక్రమం ప్రజలకు ఉప యోగపడుతుందని భావి స్తున్నాం అడంగల్ వన్ బి రిజిస్టర్ 22 ఏ జాబితాలను అందుబాటులో ఉంచా లని, 2019కీ ముందు భూమి రికార్డులు ఎలా ఉన్నాయో ఇప్పుడు ఉన్నాయో లేదో పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ కొర్ర మంగమ్మ, ఉప సర్పంచ్ సూరిబాబు, రాజరత్నం మండల డిటి, అర్ఐలు, విఆర్ఓలు, డిఏ మోదపల్లి గుర్రగరువు, కాంగడ్డ కారుబంధ గ్రామ పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

## పామాయిల్ సాగుతో సిరుల పంట

రాజావొమ్మంగి, డిసెంబర్ 16,ప్రభాతవార్త



పామాయిల్ సాగు చేయడం వలన అధిక దిగుబడును ఇచ్చే సిరుల పంటని పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ డిజిఎం ఎస్. ప్రకాష్ అన్నారు. సోమవారం రాజవొమ్మంగి మండలం చికిలింత గ్రామంలో రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహిం చారు. డీజీఎం ప్రకాష్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు చాలా అనుకూలమైన లాభదాయకమైన పంటని, ఆయిల్ ఫామ్ మొక్కలను రైతులకు ప్రభుత్వ సహకారంతో సబ్సిడీతో అందిస్తుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు ద్వారా ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను వినియోగించుకోవా లని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫీల్డ్ ఆఫీసర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగులో చీడ, పీడల నివరణ, యాజమాన్య పద్ధతులు, ఎరువులను సరైన సమయంలో వేయడం తదితర పద్ధతులు ఉపయోగించడం వలన అధిక దిగుబడి వస్తుందని వివరించారు. నీరు అందుబాటులో ఉన్న ప్రతి ప్రాంతంలోనూ పామాయిల్ సాగు చేయవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ సిబ్బంది క్లస్టర్ ఇంచార్జ్ ఎస్.రాంబాబు, ఫీల్డ్ సూపర్ వైజర్లు ఎస్.సతీష్, పి.కొండలరావు, సిహెచ్, దుర్గాప్రసాద్, గ్రామస్తులు పామాయిల్ రైతులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణాకు పుష్ప స్కెచ్..




చింతూరు డిసెంబర్ 16 ప్రభాతవార్త

గంజాయి అక్రమ రవాణాకు అక్రమార్కులు ఎన్నెన్నో వ్యూహరచనలు చేస్తున్నారు. పోలీసుల కళ్ళు గ ప్పి గంజాయిని తరలించడానికి పుష్పసీనులను తలపించే స్థాయిలో గంజాయి అక్రమ రవాణాకు వ్యూహరచన చేశారు. అయినా చింతూరు పోలీసులు స్మగ్లర్ల వ్యూహ రచనను చేజ్ చేశారు. గంజాయిని సీలేరు నుండి తమిళనాడు రాష్ట్రానికి ఒకవేళ కింద భాగంలో అరులు ఏర్పాటు చేసి గంజాయి ప్యాకెట్లను అందులో భద్రపరిచారు. రహస్యంగా గంజాయిని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు, అశోక్ లేలాండ్ వాహనం మరియు టూవీలర్ వాహనం 50 కేజీల గంజాయిని, సెల్ ఫోన్లను సీజ్ చేసి, కేసు నమోదు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వరావుపేట ప్రాంతానికి చెంది గంజాయి మత్తుకు అలవాటు పడి ,గంజాయి రవాణా చేస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని, అతను వద్ద రెండు కేజీలు గంజాయి ,ఒక టు వీలర్ వాహనం ను, సెల్ ఫోన్ లను సీజ్ చేసి ,కేసు నమోదు చేసినట్టు చింతూరు ఎస్ ఐ రమేష్ తెలిపారు.

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో షేక్ సాబ్జి వర్ధంతి..

డుంబ్రిగుడ రూరల్, డిశంబర్ 16ప్రభాతవార్త



మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో దిగవంత కామ్రేడ్ షేక్ సాబ్జీ గారి ప్రథమ వర్ధంతిని యుటిఎఫ్ మండల మండల అధ్యక్షుడు ఎస్ బాలకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాల్గొన్న యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కన్నయ్య మాట్లాడుతూ దిగవంత ఉభయగోదావరి జిల్లా పిడిఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై ఎంతో కృషి చేశారని అన్నారు.ఒక ప్రాథమిక పాఠశాలలో సామాన్య ఉపాధ్యాయునిగా బాధ్యతలు చేపట్టి అంచలంచేలుగా ఎదుగుతూ యుటిఎఫ్ లో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా 2021లో జరిగిన ఉభయగోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికై సంఘం పిలుపుమేరకు అప్రెంటిస్ విధానంపై, నోషనల్ ఇంక్రిమెంట్ సాధించడం, పాత పెన్షన్ విధానం సాధించుట కొరకు, అదేవిధంగా 117 జీవో రద్దు కొరకు రాష్ట్రంలో నలుమూలల జీపు జాత, బైకు జాత, బస్సు యాత్రలో చేపట్టి ప్రభుత్వంతో బలమైన గలము కలిగి పోరాటం చేశారని గుర్తు చేశారు. చివరి వరకు ఉద్యమ స్ఫూర్తితో సంఘ కార్యక్రమంలో బాధ్యతలు తీసుకొని మృతి చెందడం ఆయన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఏం మోహన్, మేఘనాథ్, జాకీరు రాజ్ కుమార్ ,శ్రావణ్, దుక్కు, తదితరులు పాల్గొన్నారు.

## నెలాఖరు నుంచి కాఫీ గింజలు కొనుగోలు ప్రారంభం..

చింతపల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త



చింతపల్లి సబ్ డివిజన్ పరిధిలో ఈనెలాఖరు నుంచి కాఫీ గింజలు కొనుగోలు ప్రారంభిస్తామని గిరిజన సహకార సంస్థ డి.ఎం.పి. దేవరాజు అన్నారు. సోమవారం పెదబరడ, కొండంచుల గ్రామాల్లో గిరిజన రైతులతో ఆయన సమావేశమయ్యారు. డీఎం మాట్లాడు తూ ప్రతి ఏడాది మాదిరిగానే ఈఏడాది కూడా గిరిజన సహకార సంస్థ ద్వారా గిరిజన రైతులకు గరిష్ట ధరలు అందించడం జరుగుతుందన్నారు. ఈఏడాది కాఫీ దిగుబడులు ఆలస్యం కావడం వల్ల రైతులు పండ్ల సేకరణ ఆలస్యమవుతుందన్నారు. రైతులు నాణ్యమైన పండ్లను సేకరించి పార్చిమెంట్ చేసుకోవాలన్నారు. మార్కెట్లో పార్చిమెంటుకు అధిక ధర లభిస్తుందన్నారు. జీసీసీ ద్వారా కిలో పార్చిమెంట్ రూ. 285, చెర్రీ రూ. 150, రొబస్టా రూ. 80 ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు జీసీసీ చెల్లిస్తున్న ధర కంటే తక్కువగా మార్కెట్లో గింజలను విక్రయించు కోరాదన్నారు. రైతులు జీసీసీ ద్వారా మార్కెటింగ్ చేసుకోవడం వల్ల మంచి ధర పొందవచ్చునన్నారు. దళారీలను ఆశ్రయించి నష్టపోరాదన్నారు. జీసీసీ సిబ్బంది రైతుల గృహాల వద్దకు వచ్చి కాఫీ గింజలను కొనుగోలు చేస్తారన్నారు. ఈఏడాది సబ్ డివిజన్ పరిధిలో 650 మెట్రిక్ టన్నుల గింజల కొనుగోలు లక్ష్యంగా చేసుకోవడం జరిగిందన్నారు. గిరిజన రైతులు జీసీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కాఫీ పల్పింగ్ లక్ష్య సాధనకు మ్యాక్స్ కృషి చేయాలి..

చింతపల్లి డిసెంబరు 16 ప్రభాతవార్త



కాఫీ పల్పింగ్ లక్ష్య సాధనకు మ్యాక్స్ కృషి చేయాలని పాడేరు ఐటీడీఏ ఏపీవో వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక ఎకో పల్పింగ్ యూనిట్ని సందర్శించిన ఆయన మ్యాక్స్ ప్రతినిధులు, లైజను వర్కర్లుతో ఏపీవో సమావేశమయ్యారు. ఈవార్షిక సంవత్సరంలో ఏజెన్సీ పదకొండు మండలాల నుంచి రెండు వేల మెట్రిక్ టన్నుల కాఫీ పండ్లను పల్పింగ్ చేయాలని లక్ష్యంగా చేసుకోవడం జరిగిం దన్నారు. నవంబరులో పల్సింగ్ ప్రారంభించినప్పటికి నేటి వరకు కేవలం 250 టన్నులు మాత్రమే పల్సింగ్ చేయడం జరిగిందన్నారు. ఈఏడాది కిలో కాఫీ పండ్లకు రూ.44 గరిష్ఠ ధర చెల్లించడం జరు గుతుందన్నారు. కాఫీ గింజలు విక్రయించగా వచ్చిన ఆదాయం నుంచి రైతులకు బోనస్ కూడా అం దజేయడం జరుగుతుందన్నారు. ఈవిషయాన్ని లైజన్ వర్కర్లు, మ్యాక్స్ డైరెక్టరు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కాఫీ పండ్ల సేకరణ వేగవంతం చేయాలన్నారు. రైతులు నాణ్యమైన పండ్లను మాత్రమే సేకరించాలని అవగాహన కల్పించాలన్నారు. కాపి పల్సింగ్ లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు ప్రతి ఒకరు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో కాఫీ ప్రాజెక్టు ఏడీ ఇన్చార్జి అప్పల నాయుడు, మ్యాథ్స్ చైర్మన్ సెగ్గె కొండలరావు పాల్గొన్నారు.

## పంచాయితీలు అభివృద్ధి ప్రణాళికలపై ప్రజాప్రతినిధులకు శిక్షణ

రాజావొమ్మంగి, డిసెంబరు 16 ప్రభాతవార్త



పంచాయితీలు అభివృద్ధి ప్రాణాళికలపై ప్రజాప్రతినిధులకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఒక రోజు శిక్షణా కార్యక్రమం ఎంపిపి గోము వెంకట లక్ష్మి అధ్యక్షతన ఎంపీడీఓ ఎల్.యాదగిరేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. పంచాయితీల్లో ఉన్న వనరులు ఉపయోగించుకోవాలని ఎంపిపి వెంకటలక్ష్మి, జడ్పీటీసీ వడుగుల జ్యోతి అన్నారు. గ్రామ పంచాయితీ 2025.26 సం. ప్రణాళికలుపై ట్రెయినర్ కోటేశ్వరరావు ప్రజాప్రతినిధులకు శిక్షణలో వివరించారు. గ్రామానికి అవసరమైన కార్యక్రమాలను గుర్తించి ప్రణాళికలను చేయాలన్నారు. డివిజనల్ పంచాయితీ అధికారి నరసింహారావు మాట్లాడుతూ ప్రణాళికలు తయారు చేస్తేనే కేంద్రం నుండి 15 వ ఆర్థిక సంఘ. నిధులు వస్తాయని అన్నారు. ఉపాధి హామీ నిధులు ద్వారా పంచాయితీ అభివృద్ధి పనులను చేసుకోవచ్చునని ఏ. పి.ఓ సురేష్ కుమార్ అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి గోము వెంకటలక్ష్మి, జడ్పీటీసీ వడుగుల జ్యోతి , ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు, వైస్ ఎంపిపి జుర్రా రాజేశ్వరి, ఏ. పి.ఓ సురేష్ కుమార్, ఏ. పి.యం. రామాంజనేయులు, యంపీటీసీలు కె.చిన్నాలమ్మ, ఎస్.లోవలక్ష్మి, కనిగిరి గంగదుర్గ, సర్పంచులు జి.రమణి, కె.వెంకటలక్ష్మి, ఏ.సుబ్బలక్ష్మి, బి.సుబ్బలక్ష్మి, ఎం.గనిలక్ష్మి, టి అదిరాజు, డి.నాగేశ్వరరావు, బి.సత్యనారాయణ, బి.బుజ్జమ్మ, ఇన్ ఛార్జి ఇ.ఓ.పి.అర్. డి కోటేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శులు శ్రీనివాసరావు, కిషోర్, వంశీ, శిరీష, బాలురెడ్డి, నాగూర్ వల్లీ, రాంబాబు, శ్రీనివాస్, రాంబాబు, హేమశ్రీ, కృష్ణమూర్తి, పాల్గొన్నారు.

## ఉపాధి పనులపై సామాజిక తనిఖీ..

చింతపల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త

మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం పనులపై సామాజిక తనిఖీ నిర్వహించను న్నట్టు ఎంపీడీవో యూఎస్వీ శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో 15వ సామాజిక తనిఖీపై ఉపాధి హామి పదకం క్షేత్ర స్థాయి ఉద్యోగులు, సామాజిక తనిఖీ బృందంతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 2023-24 వార్షిక సంవత్స రంలో జరిగిన రూ.6,35,41,594 పనులకు సంబంధించి సామాజిక తనిఖీ నిర్వహించడం జరుగుతుం దన్నారు. సామాజిక తనిఖీ బృందం సభ్యులు గ్రామాల్లో పర్యటించి క్షేత్ర స్థాయిలో పనులు జరిగిన తీరును క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. సామాజిక తనిఖీ ఆధారంగా ప్రజావేదిక నిర్వహించడం జరుగుతుందన్నారు. సామాజిక తనిఖీ బృందానికి ఉపాధి హామి పథకం ఉద్యోగులు, ప్రజలు సహకరించాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్ఆర్ఆజీఎస్ ఏపీడీ లోకేశ్, పీఆర్ ఏఈ బాలకశోర్ పాల్గొన్నారు.


बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda 117
బ్యాంక్ ఆఫ్ బరోడా
మహారాణిపేట బ్రాంచ్
డోర్ నెం.13-26-2, అపరూప ఆర్కేడ్, మహారాణిపేట, విశాఖపట్నం-530020
ఫోన్ : 0891-2706218, ఇ-మెయిల్ : vjvish@bankofbaroda.com

**ఋణగ్రహీత కొరకు నోటీసు**

(SARFAESI ACT, 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (2) క్రింద)

ఋణగ్రహీత : శ్రీ గొర్లె జంగం నాయుడు, తండ్రి. జి. సూర్యనారాయణ నాయుడు, డి.నెం. 2-335, ఇందిరా నగర్, పాత డైరీ ఫార్మ్, విశాఖపట్నం-530040.

మరొక చిరునామా : శ్రీ గొర్లె జంగం నాయుడు, తండ్రి. జి. సూర్యనారాయణ నాయుడు, ఫ్లాట్ నెం. 204, 1వ అంతస్తు, బృందావనం అపార్ట్‌మెంట్స్ బ్లాక్-II, సంగివలస గ్రామం, భీమునిపట్నం మండలం, విశాఖపట్నం.

హామీదారు : శ్రీమతి గొర్లె రమాదేవి, భర్త. గొర్లె జంగం నాయుడు, డి.నెం. 2-335, ఇందిరా నగర్, పాత డైరీ ఫార్మ్, విశాఖపట్నం-530040.

మరొక చిరునామా : శ్రీమతి గొర్లె రమాదేవి, భర్త. గొర్లె జంగం నాయుడు, ఫ్లాట్ నెం. 204, 1వ అంతస్తు, బృందావనం అపార్ట్‌మెంట్స్ బ్లాక్-II, సంగివలస గ్రామం, భీమునిపట్నం మండలం, విశాఖపట్నం.

మరొక చిరునామా : శ్రీమతి గొర్లె రమాదేవి, భర్త. గొర్లె జంగం నాయుడు, డోర్ నెం. 16-789, 2వ అంతస్తు, 9వ వీధి, శ్రీకాంత్ నగర్, ఆరిలోవ, విశాఖపట్నం-530040.

విషయము : మా బ్యాంక్ ఆఫ్ బరోడా, మహారాణిపేట బ్రాంచ్ విశాఖపట్నం నుండి మంజూరు చేయబడిన ఖాతా నెం.75550600001135 శ్రీ గొర్లె జంగం నాయుడు (ఋణగ్రహీత) గారి పేరున కలదు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-3 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా తేది.04.11.2024 న మీకు తిరుగు రశీదులతో కూడిన డిమాండ్ నోటీసు మీచే పొందుపరచబడిన చిరునామకు జారీచేయడమైనది. మీరు చిరునామాలో లేనందున తపాల శాఖ వారిచే బ్రాంచికు తిరుగు వచ్చినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది. మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ తేది.29.10.2024 నుండి నిరర్ధక ఆస్తిగా (ఎన్.పి.ఎ) పరిగణించబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు బకాయి మొత్తము తేది.31.10.2024 నాటికి రూ.31,21,689.76 పై (అక్షరాల ముప్పై ఒక్క లక్షల ఇరవై ఒక్క వేల ఆరు వందల ఎనభై తొమ్మిది రూపాయల డెబ్బై ఆరు పైసలు మాత్రమే) తేది.01.11.2024 నుండి జమకూడని వడ్డీ ప్లస్ చట్టపరమైన ఇతర ఛార్జీలు మరియు ఇతర ఛార్జీలుతో మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకుపైన పేరా 1లో పేర్కొన్న విధంగా బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ ఆఫ్ బరోడా వారి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకము, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) ద్వారా బదిలీ చేయుట నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం జారీచేయబడినది.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-ఎ : విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం మండలం, భీమునిపట్నం మున్సిపాలిటీ, సంగివలస ఏరియా దగ్గర, డోర్ నెం. 7-42-6/2 దగ్గర, బ్లాక్ నెం. 42, వార్డు నెం. 9, సంగివలస గ్రామం యొక్క సర్వే నెం. 50/1 భాగం, 55/1,2,6,8,9 & 55/10 ప్రకారం ఎకరా 0-94 సెంట్లులోని మొత్తం విస్తీర్ణం 1833.47 చ॥గ॥లు లేదా 1533 చ॥మీ॥లు లేదా ఎకరా 0-3788 సెంట్లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న విస్తీర్ణం 45.475 చ॥గ॥లు లేదా 38.199 చ॥మీ॥లు స్థలం నందు బృందావనం గ్రూప్ హౌసింగ్ లే-అవుట్ వైడ్ ఎల్.పి.నెం. 27/2012 యొక్క ఉడా ఆమోదిత లే-అవుట్‌లోని నిర్మించబడిన బృందావనం అపార్ట్‌మెంట్ బ్లాక్-II నందు ప్లింత్ ఏరియా 1100 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలతో కలిపి) మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం. 204 & స్టిల్ట్ ఫ్లోర్‌లోని 100 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో కలదు. బృందావనం అపార్ట్‌మెంట్ బ్లాక్-2 నందు స్థలం హద్దులు : తూర్పు : బ్లాక్-3 & సౌకర్యాల ఏరియా, దక్షిణం : లే-అవుట్ హద్దు & ఇతరుల భూమి, పడమర : బ్లాక్-1, ఉత్తరం : 30 అ॥ల లే-అవుట్ రోడ్డు. స్థలం కొలతలు : తూర్పు నుండి పడమర : 92.4 అ॥లు లేదా 28.182 మీ॥లు, ఉత్తరం నుండి దక్షిణం : 180.9 అ॥లు లేదా 55.1745 మీ॥లు. మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం. 204 యొక్క హద్దులు : తూర్పు : కామన్ కారిడార్, దక్షిణం : మెట్లు, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

అమ్మకం దస్తావేజు నెం. 2620/2018, తేది. 30.06.2018 ప్రకారం శ్రీ గొర్లె జంగం నాయుడు గారి పేరున కలదు.

తేది : 16.12.2024
ప్రదేశం : విశాఖపట్నం
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

# స్థలం కనబడితే చాలు ఆక్రమణకు గురి

**మెరకముడిదాం, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

మండలంలో ప్రభుత్వం స్థలం ఖాళీగా కనిపించిదంటే చాలు, అక్కడ దేగల్లా వాలిపోవడం పారిపాటిగా మారింది. ఇప్పటికే మండలంలో ప్రభుత్వానికి సంబందించిన చెరువులు, కొండలు చాలా ఆక్రమణకు గురైన విషయం తెలిసిందే. అందులో భాగంగా గర్భాం గ్రామంలో గల బస్సు స్టాండ్‌కు ఆనుకుని సర్వే నెంబర్ 246/4లో 20 సెంట్లు ప్రభుత్వ స్థలం ఉంది. ప్రస్తుతం భూములు ధరలు బట్టి కోట్లు రూపాయలు విలువ చేసు ంది. ఈ స్థలాన్ని 1983 సంవత్సరంలో ప్రభుత్వం వద్ద పోస్టల్ శాఖ 300 రూపాయలకు విక్రయించడం జరిగింది. అయితే ఇప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వ పోస్టల్ శాఖకు పక్కా భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయకపోవడంతో స్థలం ఖాళీగా ఉంది. దీంతో ఇదే అదునుగా స్థానికులు పోస్టల్ శాఖ స్థలంపై కన్నేసి ఆక్రమణకు పాల్పడుతన్నారు. కోట్ల రూపాయలు విలువ చేసే స్థలం అయినందువల్ల స్థానికులు కొందరు ఆవులుపేరుతో ఆక్రమించుకోగా, మరికొందరు తమదే స్థలం అంటూ స్లాగ్‌రాయి వేసి స్థలానిన ఆక్రమించుకునే పరిస్థితిలో ఉన్నారు. ప్రభుత్వం స్థలంను ఇంత బహిరంగంగా స్థానికులు వాటాలు వేసుకుంటున్నారు. సంబందిత అధికారులు పట్టించుకోకపోవడం విశేషమని చెప్పవచ్చు. ఈ స్తలం పోస్టల్ శాఖాది అని బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ, బోర్డును తొలగించి మరీ ఆక్రమణ దారులు అక్రమించుకోవడం పలువురు విస్మయానికి గురిచేస్తందనండంలో అతిశయోక్తి లేదు. గతంల ఇదేస్థలంలో గర్భాం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఈ స్థలం తమదేనంటూ చుట్టూ కంచె వేయటం జరిగింది. అయితే అప్పట్లో పోస్టల్‌శాఖ ఫిర్యాదు మేరకు పోలీస్‌శాఖ సహకారంతో రెవెన్యూశాఖ కంచెను తొలగించింది. అయినప్పటికీ మళ్ళీ అదే స్థలాన్ని స్థానికులు ఆక్రమించుకోవడం గమనార్హం. దీనిని బట్టి చూస్తే సంబందత అధికారులు ఏ విధంగా విధులు నిర్వహిస్తునానరు ఉన్నతాదికారులకే తెలియాలి మరి కోట్లు విలువ చేసే ప్రభుత్వం స్థలం పరులు పాలు అవుతున్నా పట్టించుకునే నాదుడు కరువయ్యాడు. ఇప్పటికైనా సంబందిత ఉన్నతాధికారులు స ్పందించి పోస్టల్ శాఖకు సంబందించిన స్థలంలో ఉన్న ఆక్రమణలు తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# హామీలు అమలు చేయడం కూటమి లక్ష్యం : ఎమ్మెల్యే



**శృంగవరపుకోట, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి తెలిపారు. సోమవారం ఎస్.కోట పట్టణంలో రామనగర్‌లో ఐదు లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు డ్రైనేజీ సహ పలు అభివృద్ధి పనుల నిర్మాణాలకు సంబందించి ఎమ్మెల్యే కోళ్ళ శంకుసాథపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు జి.ఎస్.నాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్, జనసేన మండల నాయ కులు ఒబ్బిన సన్యాసినాయుడు, టీడీపీ నాయకులు వాకాడ బాలు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోను రాణించాలి

**గరివిడి, డిసెంబర్ 16 ప్రభాతవార్త**




విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోను రాణించాలని చీపురుపల్లి డిఎస్పీ సూరాడ రాఘవులు విద్యార్థి లోకానికి ఉద్బోదించారు. ఆటలే ఆరోగ్యానికి మూల మన్నారు. మైదానంలో ఆటలు ఆడితేనే విద్యార్థుల మెదడు చురుకుగా పని చేస్తుందని స్పష్టం చేశారు. గరివిడి పశువైద్య కళాశాలలో క్రీడా దినోత్సవం వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి విద్యార్థి క్రీడల్లో రాణించి ప్రతిభావంతులైన క్రీడాకారులుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. తొలుత క్రీడా జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్రీడా జ్యోతితో విద్యార్థులు మార్చ్‌ఫాస్ట్ చేసి డిఎస్పీకి జ్యోతిని అందించారు. క్రీడాపోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కళాశాల అసోసియేషట్ డీన్ డాక్టర్ క్కన శ్రీను అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ కె.సంధ్యారాణి ఆధ్వర్యంలో జరిగిన క్రీడా దినోత్సవ వేడుకలు అద్యంతం ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆనందకరంగా సాగాయి. ఆహుతులకు, అతిధులకు విద్యార్థులు మార్చ్‌ఫాస్ట్‌తో గౌరవ వందనం గావించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి సి.ఐ జి.శంకరరావు విద్యార్థులతో క్రీడా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వల్లాపురం ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయలు వి.అప్పారావు, వెయిట్ లిఫ్టింగ్ కోచ్‌పై వి.ప్రసాద్ కళాశాలకు చంఎదిన పశువైద్య బోదకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆత్మహత్యలు చేసుకోవాల్సిందేనా :గద్దే



**చీపురుపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న తమ జిరాయితీ భూములు గత ప్రభుత్వం జరిపిన సర్వేల కారణంగా వందలాది ఎకరాలు నిషేధిత భూముల జాబితా (22ఎ) లోకి మారిపోవడంతో గత్యంతరం లేక తాము ఆత్మహత్యలు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ప్రభుత్వ మాజీ విప్, రాష్ట్ర పౌరసరఫరాలశాఖ డైరెక్టర్ గద్దె బాబూరావు అన్నారు. సోమవారం చీపురుపల్లి మండలంలో ఇప్పి గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సుకు ఆయన హాజరయ్యారు. పేరిపి రెవెన్యూ పరిధిలో తన పేరుతో ఉన్న జిరాయితీ సాగు భూమిని సైతం గత ప్రభుత్వంలో అధికారులు పైరవీలకు తలొగ్గి నిషిద్ధ భూముల జాబితాలో పెట్టడం దురదృష్టకరమని ఆయన అన్నారు. పేరిపి రెవెన్యూ పరిధిలో సుమారు 350 ఎకరాలు భూమిని సాగు చేసుకుంటున్నా రైతులు వారి జిరాయితీ భూములు మొత్తం నిషేధిత జాబితాలో చేర్చడంతో సమస్య వచ్చిందని, కాలపోతే తమకు ఆత్మహత్యలే శరణ్యం అంటూ ఆందోళన చెందుతున్నారన్నారు. అదే రెవెన్యూ పరిధిలో గల తన జిరాయితీ భూమిని కూడా ప్రభుత్వ నిషేధిత జాబితాలో చేర్చడం శోచనీయమన్నారు. ఇప్పటికే పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ పరిష్కారం లభించకపోవడం బాధాకరమన్నారు. గ్రామ రెవెన్యూ అధికారి స్థాయి నుంచి జిల్లా కలెక్టర్ వరకు తమ భూములను సర్వే జరిపి జిరాయితీ భూములుగా మార్చాలంటూ ఈ సందర్భంగా ఆయన రైతుల తరపున తహశీల్దార్ రాజారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ చీపురుపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి విసినిగిరి సుందరరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ డి.రామ్‌కుమార్, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మెపాడ తేజేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్ సెక్యూరిటీ సిబ్బందితో కరపత్రం విడుదల

**సాలూరు, డిసెంబర్ 16 ప్రభాతవార్త**



సాలూరు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సోమవారం ఏఐయుటియుసి జిల్లా అధ్యక్షురాలు బి.రాధ ఆధ్వర్యంలో జరిగే ఆరవ రాష్ట్ర మహా సభను విజయవంతం చేయాలని శానిటేషన్ ఇంకా సెక్యూరిటీ సిబ్బందితో కరపత్రం విడుదల చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖలోని ప్రభుత్వ ఆసుపత్రులు బోధన శాలలలో పనిచేస్తున్న పేషెంట్‌కేరింగ్ శానిటేషన్ సెక్యూరిటీ కాంట్రాక్ట్ విధానాలు రద్దుచేయాలని ఆరో మహాసభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా పోరాట ఫలితంగా సాధించిన విజయాలు జాతీయ పండుగ సాధారణ సెలవులు వంటివి సాధించుకున్నప్పటికీ కొన్ని హాస్పటల్స్ వర్కర్స్‌కి అమలు కాకపోవడం అన్యాయమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్యశాఖలో పని చేసే సిబ్బందికి ఒకే వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు విశ్వేశ్వరరావు శివ స్వామి అర్జున్ పాల్గొన్నారు.

# తారు రోడ్డు పనులు సకాలంలో పూర్తి చేయాలి : ఎంఎల్ఏ లోకం నాగమాధవి

**నెల్లిమర్ల, డిసెంబరు 16 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానం పక్కనే ఉన్న నీలాచలం కొండ(బోడి కొండ) మెట్టు మంజూరైన తారు రోడ్డు పనులను వేగవంతంగా చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఎంఎల్ఏ లోకం నాగ మాధవి ఆదేశించారు. ఈ రోడ్డు పనులను ఆమె సోమ వారం పరిశీలించారు. పనులు ఏ స్థాయిలో ఉన్నాయి? ఎప్పటికి పూర్తి చేయగలరు ? అనే విషయాలపై ఆరా తీశారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని జరుగనున్న గిరి ప్రదక్షిణ నాటికి ఈ రోడ్డు పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చనమల్ల వెంకటరమణ, కరుమజ్జి గోవిందరావు, ఎడ్ల గోవిందరావు, ఎం.ఎం.నాయుడు,గదల అప్పలనాయుడు,నప్పట్ల సైదిరాజు, ఎల్లంటి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**నెల్లిమర్ల, డిసెంబరు 16 ప్రభాతవార్త**



గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు, ప్రధానంగా భూయజమానులు సద్వినియోగం చేసుకోవాలని మండల నోడల్ అధికారి ,గృహ నిర్మాణ శాఖ జిల్లా పి.డి పి.కూర్మినాయుడు అన్నారు. మండలం లోని అలుగోలు గ్రామంలో సోమవారం రెవెన్యూ సదస్సు జరిగింది. గ్రామంలో ముందుగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. నోడల్ అధికారి కూర్మినాయుడు మాట్లాడుతూ భూ సంబంధిత సమస్యలు పరిష్కారానికి ఈ సదస్సులు దోహదపడతాయని అన్నారు. సమస్యలకు సంబంధించి తమకు వినతులు అందజేస్తే పరిష్కార చర్యలు చేపడతామని అన్నారు. వైస్ ఎంపీపీ సారిక వైకుంఠనాయుడు, సర్పంచ్ అలుగోలు బంగారమ్మ,టిడిపి నాయకుడు కరుమినేని దివాకర్, తహశీల్దార్ బి.సుదర్శనరావు,హెచ్‌డిటి రవిశంకర్, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్,వీఆర్వో రవికుమార్, మండల సర్వేయర్ టి.దివ్య మానస తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ గిరిజన గ్రామాలకు రెవెన్యూ సదస్సు ఒక వరం



**పాచిపెంట, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం చేపడుతున్న రెవెన్యూ సదస్సులు మారుమూల గిరిజన ఏజెన్సీ గిరిజన గ్రామాల్లో ఒకటైన చిట్టెలుబ గ్రామంలో సోమవారం రెవెన్యూ సదస్సు తహశీల్దార్ డి.రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. గిరిజనులు ఏజెనీసలో పోడు వ్యవసాయం చేస్తున్న చనిపోయిన గిరిజన రైతులకు వారి వారసులైన కుటుంబ సభ్యులకు ఆ పట్టాల అందజేయాలని తహశీల్దార్ కోరారు. ఏజెన్సీలో సాగు చేస్తున్న వారికి ముటేషన్లు చేసే రైతు భరోసా పథకం వర్తింపు చేసే విధంగా అధికా రులు చర్యలు చేపట్టాలని ఆర్జీలు అందజేశారు. అదేవిధంగా అంత సర్వేలు అంటున్నా సర్వేచేయించి పట్టాలను చేయాలని అలాగే ఏజెన్సీలో నివసిస్తునన గిరిజనులకు షెడ్యూల్డ్ ఏరియా సర్టిఫికేట్లు మంజూరు చేయాలని తహశీల్దార్‌కు పలువురు గిరిజన నేతలు ఆర్జీలు పెట్టుకున్నారు. తహశీల్దార్ మాట్లాడుతూ మీ సమస్యలను ఉన్నత రెవెనూయ అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కరించేం దుకు తమ వంతు సహాయం చేస్తారని గిరిజనులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా ఏజెన్సీ గిరిజన రగామంలో డిప్యూటీ తహశీల్దార్ జి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మరో గిరిజన గ్రామంలో సదస్సు నిర్వహించారు.

# నేడు, రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**మక్కువ, డిసెంబర్ 16 ప్రభాతవార్త**



33/11 మావుడి సబ్‌స్టేషన్ పరిధిలో గల 11 కె.వి చింతలవలస పీడర్‌పైన 33 కె.వి మామిడిపల్లి నుంచి మావుడి పీడర్ పైన నేడు, రేపు రెండు రోజులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంట ల వరకు ఆర్.డి.ఎస్.ఎస్ పనులు నిమిత్తం విద్యుత్ నిలిపి వేయడం జరుగుతుందని పార్వతీపురం మన్యం జిల్లా విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె.గోపాలరావు నాయుడు తెలిపారు. త్రీఫేజ్ సరఫరా ఉద యం 4గంటల నుంచి పది గంటల వరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. వినియోగదారులందరూ సహకరించాలిసందిగా ఆయన కోరారు.

# బిఎస్ఎఫ్ పరీక్షా ఫలితాల్లో సాయికుమార్ ఎంపిక

**దత్తిరాజేరు, డిసెంబర్ 16 ప్రభాతవార్త**



దత్తిరాజేరు బోర్డు సెక్యూరిటీ ఫోర్స్ ఉద్యోగ నియామక పరీక్షా ఫలితాల్లో విజయనగరం జిల్లా మెరకముడిదాం మండలంలో బుదరాయివలస గ్రామానికి చెందిన సారికి సాయికుమార్ బిఎస్ఎఫ్ ఉద్యోగంలో అర్హత సాధించాడు. ఆయన చిన్నప్పటి నుంచి తాతా అయిన కలిశెట్టి చిన్నంనాయుడు ఇంటి వద్ద ఉండి మరడాం హైస్కూల్లో కష్టపడి చదువుకున్నానన్నారు. విజయనగరంలో విశ్రాంతి ఆర్మీ ఉద్యోగి దాసరి రామారావు వద్ద ఉచిత కోచింగ్ తీసుకుని బిఎస్ఎఫ్ పరీక్ష ఫలితాల్లో 101 మార్కులు వచ్చాయని ఉద్యోగానికి ఎంపికయ్యానన్నారు. తండ్రి ఆదినారాయణ లారీడ్రైవర్ తల్లి గృహిణి కొడుకు ఉద్యోగం రావడంతో తల్లిదండ్రులు ఆనందం పొందారు.

# సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాదన కోసం, జిపిడిపికి అనుసంధానం



**గరుగుబిల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**

మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల అద్యక్షుడు ఉరిటి రామారావు అధ్యక్షతన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన కోసం మండలస్థాయి అధికారులకు, సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి మండల లెవెల్ లోకేషన్స్ ఆఫ్ నస్లయిన్‌బుల్ డెవలప్‌మెంటు గోల్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ రోజు రరేపు మరుపెంట, గిజబ, తోటపల్లి, నాగూరు, లఖనాపురం, రావివలస, చిలకాము, సంతోషపురం, సుంకి, ఉల్లిభద్ర, కొంకడివరం, ఉద్దవోలు, దలైవలస గ్రామాలకు శిక్షణ జరుగుతుందని ఆయన అన్నారు. సంబందిత అధికారులు మాట్లాడుతూ సుస్టిరాభవృద్ధి లక్ష్యాల స్థానికరణ, జిపిటిపికి అనుసందానం చేస్తే దేశ పురోగతిని తగిన దిశ, నిర్దేశం చేసేందుకు ఉపయోగపడుతుందన్నారు. భారత ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలు పథకాలు అమలు చేయడంలో స్థానిక ప్రభుత్వాలు కూడా కీలకపాత్ర పోషిస్తాయి పేదరిక నిర్మూలన ఆహార భద్రత అందరికీ ఆరోగ్యం నాణ్యమైన విద్య లింగ సమానత్వం నీరు, పారిశుధ్యం ఉపాధి ఉంటే ప్రాముఖ్య అంశాలలో తప్పనిసరిగా గ్రామీణ అభివృద్ధి సంస్థలు, లక్ష్యాలతో అను సందానించడం ఉంటాయి. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల వెనుకబడి పోకుండా ఉండేలా పేదరికం లేని మెరుగైన జీవనోపాదులుగు గ్రామం, ఆరోగ్యమైన గ్రామం, పిల్లల స్నేహపూర్వక గ్రామం, నీటి సమృద్ధి కలిగిన గ్రామం పరిశుభ్రమైన హరిత గ్రామం, స్వయం సమృద్ధితో మౌళిక సదుపాయల గ్రామం, సామాజిక న్యాయం కోసం పంచాయతీ ప్రణాళికలు సిద్ధం చేయాలని రాజ్యాంగ పద్దతిగా ఆదేశించాపడ్డాయని అధికారులు ప్రజాప్రతినిధులు తెలియజేశారు. ఎంపిడివో జి.పైడితల్లి, ఈవోపిఆర్డి ఎల్.గోపాలరావు, ఎంపిహెచ ఒ ప్రకాష్, ఏఒ ఎస్ అర్జునరావు, ఎపిఎం పి.అప్పలనాయుడు, తదితరులు పల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులకు 12 దరఖాస్తులు




**వేపాడ, డిసెంబర్ 16 ప్రభాతవార్త**

మండలంలోని వావిలపాడు, చామలదేవి అగ్రహారం రెవెన్యూ పరిధిలో సోమవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో రైతుల నుంచి ముటేషన్ కోసం 12 దరఖాస్తులు వచ్చినట్లు తహశీల్దార్ జి.రాములమ్మ విలేకర్లకు తెలిపారు.

# క్షయవ్యాధి నిర్మూలనకు నడుం బిగించాలి : ఎమ్మెల్యే

**లక్కవరపుకోట, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**




ప్రపంచాన్నిప పట్టిపీడిస్తున్న క్షయవ్యాధిపై ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉంటే ఈ వా ్యధి బారిన పడకుండా ఉంటారని ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పంచా యతీ కార్యాలయం వద్ద ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన జాతీయ క్షయవ్యాధి నిర్మూలన డే ర్యాలీలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకప్పుడు ఈ క్షయ ప్రపం చాన్ని వణికించిందని దీనికి మందు కనిపెట్టిన తరువాత క్షయ మరణాలు తగ్గాయన్నారు. పొగ తాగడం కలుషిత వాతావరణలో జీవించడం అలగే పౌష్టికాహార లోపం మద్యం తాగడం ఇతర వ్యసనాల కారణంగా ఈ వ్యాధి ఊపిరితిత్తులు ఎముకులు ఇతర బాగాలకు సంక్రమిస్తుందని వైద్యులు చెబుతున్నా రని ఈ వ్యాధిని సరైన సమయంలో గుర్తించి మందులు వాడితే తగ్గిపోతుందని ఈ వ్యాధి నివారణకు అన్ని మందులు ప్రభుత్వమే ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ద్వారా అందజేస్తుందని తెలిపారు. మంచి అలవాట్లతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ జీవించాలని ఆరోగ్యమే మహాబాగ్యమని పెద్దలు చెప్పిన మాటను అందరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. తహశీల్దార్ వరప్రసాదరావు, డాక్టర్ అనిల్‌కుమార్, గవర కార్పొరేషన్ డైరెక్టర్ మల్ల రామకృష్ణ, కార్యదర్శి జానకి స్వరూప సచివాలయ స్బిబంది పాల్గొన్నారు.

# రామతీర్థంలో ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం

**నెల్లిమర్ల, డిసెంబరు 16 ప్రభాతవార్త :**




ప్రస్దిద పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవ స్థానంలో సోమవారం ధనుర్మాస ఉత ్సవాలు ప్రారం భమయ్యాయి. సూర్యుడు ధనుర్ రాశిలో ప్రవేశించిన ఈ నెల రోజులను దనుర్మాసంగా వ్యవహ రిస్తూ ఈ నెల రోజులు కూడా శ్రీవైష్ణవ ఆలయాల్లో సూర్యోదయానికి ముందే దేవాలయంలో ప్రాత:కాలార్చన, బాలభోగం జరుగుతుందని ప్రధాన అర్చకులు ఖండవిల్లి సాయిరామాచార్యులు తెలిపారు. దేవాలయంలో సోమవారం ఉదయం 6.57 గంటలకు సూర్యుడు ధనుర్ రాశిలో ప్రవేశించిన సందర్బంగా ధనుర్మాస ఉత్స వాలను ప్రారంభించడానికి సూచికగా తూర్పు గోపురంలో నెల గంట ఏర్పాటుచేశారు. ప్రాత:కాలార్చన, బాలభోగం, తిరుప్పావైసేవా కాలం, మంగళాశా సనం, ఉపాలయ్యాల్లో తిరుప్పా వై సేవా కాలం, మంగళాశాసనం, నిర్వహించి గోదాదేవి అమ్మవారిని పల్లకిలో దేవాలయం బేడా మండపంలో ఊరేగింపు చేశారు. వచ్చే నెల 13వ తేదీన భోగి పండుగ నాడు గోదా అమ్మవారి కళ్యాణం వరకు ఈ ధనుర్మాసం ఉత్స వాలు జరుగుతాయని సాయిరామాచార్యులు తెలిపారు. యాగశాలలో సుందర కాండ హవనం, ఉత్సవ మూర్తుల వద్ద నిత్యకళ్యాణం నిర్వహించారు. అనంతరం స్థానాచార్యులు గొడవర్తి నరసింహాచార్యులు తిరుప్పావై పై ఉపన్యాసం చేశారు. దేవస్థానం ఇఓ వై.శ్రీనివాసరావు పర్యవేక్షణలో అర్చకులు నిర్వహించారు

# సుస్థిర అభివృద్ధిపై ప్రారంభమైన శిక్షణ

**వేపాడ, డిసెంబర్ 16 ప్రభాతవార్త**



సుస్థిర అభివృద్ధిపై వేపాడ మండల పరిషత్, వెలుగు కార్యాలయంలోనూ రెండు రోజుల పాటు న్విహించనున్న శిక్షణా కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ శిక్షణకు సచివాలయాల సిబ్బంది, అధికారులు, సర్పంచ్‌లు హాజర య్యారు. ఎంపిడివో సి.హెచ్.సూర్యనారాయణ, జడ్పీటీసీ ఎస్.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

# స్త్రీనిధి కింద 160 కోట్ల రుణాలు

**రామభద్రపురం, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**



జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి స్త్రీ నిధి పథకం కింద జిల్లాలో 160 కోట్లు రుణాలు ఇవా ్వలని లక్ష్యంగా పెట్టుకున్నామని స్త్రీనిధి జిల్లా మేనేజర్ కె.రమేష్ తెలిపారు. మండలంలో వెలుగు కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఇప్పటివరకు 131 కోట్లు నాలుగు లక్షల రూపాయలు 16,937 మంది మహిళలకు రుణాలు అందించామని తెలిపారు. మిగతా లక్ష్యాన్ని వచ్చే ఏడాది మార్చిలతోగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రికవరీ పథకంలో ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఆవులు, గొర్రెలు, గేదెలు పెంపకం చేపట్టడంలో మహిళలు ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకుంటున్నారని తెలిపారు. రామభద్రపురం, దత్తిరాజేరు, గజపతి నగరం, మెంటాడ, బొబ్బిలి, బాడంగి క్లస్టర్ ఉన్న పరిధిలో ఉన్న మండలంలోని స్త్రీనిధి పథకం కింద 5600 మంది డ్వాక్రా మహిళలకు 32కోట్ల 75 లక్షలు రుణాలు అందించామని తెలిపారు. అలాగే స్త్రీనిధి పథకంలో బాగస్వాములు ఆయిన మహిళలకు సురక్ష బీమా సౌకర్యం కల్పించమని తెలిపారు. రెండు సంవత్సరాల కాల పరిమితులు రుణం తీసుకున్న మహిళ మరణిస్తే అప్పటికి ఉన్న మొత్తన్ని మాఫీ చేస్తామని తెలిపారు. ఏపిఎం కోట్ల అన్నపూర్ణ, సీసీలు బాలకృష్ణ, శ్రీహరి పాల్గొన్నారు.

# దివంగత సైనికుడి కుటుంబానికి రూ.30 వేలు ఆర్ధికసాయం

**నెల్లిమర్ల,డిసెంబరు 16 ప్రభాతవార్త**



నగరపంచాయితీ పరిధిలోని జరజాపుపేటలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సిఆర్‌పిఎఫ్ జవాన్ కాళ ్ల మోహనరావు కుటుంబానికి అదే గ్రామానికి చెందిన మాజీ సైనికులు, సైనిక ఉద్యోగులు కలిసి 30 వేల ఆర్థిక సాయం అందజేశారు.శలవుపై స్వగ్రామం వచ్చి అనారోగ్యానికి గురై మోహనరావు మృతి చెందిన సంగతి తెలిసిందే.ఈ నేపధ్యంలో సైనికులు, మాజీ సైనికులు కలిసి సమకూర్చిన ఈ మొత్తాన్ని వారు సోమవారం స్వర్గీయ మోహనరావు కుటుంబీకులకు అందజేశారు.

# సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలి

**చీపురుపల్లి, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**



గ్రామాల వారీగా అధికారుల పాలకులు సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలని చీపురుపల్లి ఇవోపిఆర్‌డి సురేష్ అన్నారు. ఏపీఎస ఐ ఆర్డీసీ ఆర్.విజయవాడ వారి లేఖ ప్రాప్తికి సోమవారం నాడు చీపురుపల్లి మండల ప్రజాపరిషత్ చీపురుపల్లి వారి కార్యాలయం నందు సర్పంచ్‌లకు, మండల స్థాయి అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను స్థానికంగా తీసుకుని వెళ్లడంపై రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల పాటు జరగనున్న ఈ శిక్షణ కార్యక్రమాలను పాలకులు అధికారులు సద్వినియోగం చేసుకోవాలని గ్రామాల వారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి ఐ.సురేష్, విస్తరణాధికారి చీపురుపల్లి డిఆర్‌ఎస్ పద్మజ, ప్యాకల్టీ ఐటిసి, సామర్లకోట, శ్రీదేముడు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల రైతులకు అవగాహన సదస్సు

**మక్కువ, డిసెంబర్ 16 ప్రభాతవార్త**



మార్కొండపుట్టి పంచాయతీలో సోమవారం అరటి బోదుల నుంచి నార తీసే ప్రక్రియ పైన మహిళా సంఘాలకు,. రైతులకు ఉద్యానశాఖ అధికారిణి ప్రత్యూషభాను, వెలుగు సిసి అనిల్‌కుమారి అవగాహన కల్పించారు. అరటి బోదులు వృదాగా పోణ్ ఇవ్వకుండా దాని నుంచి సంపద ఏ విధంగా సృష్టించుకోవాలన్న అంశాలపై అవగాహన సదస్సులో సభ్యులకు తెలియపరిచారు. మహిళా సంఘాల ద్వారా ఈ ప్రక్రియ చేసుకుంటే యంత్రాలు సమకూర్చుతామని లేదా వ్యక్తిగతంగా రైతులు శ్రద్ధ చూపితే ఆసక్తిగల రైతులు నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని ఉద్యానశాఖ అధికారిణి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిహెచ్‌ఎ సత్యవతి, వివో గంగాడ అనిత, స్థానిక టీడీపీ నాయకులు బొంగు వాసుదేవరావు రైతులు వెలుగు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

# 45 రోజుల్లో రైతులు భూ సమస్యను పరిష్కారం చేస్తాం

**దత్తిరాజేరు, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**



రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై రైతులు ఇచ్చిన దరఖాస్తులను 45 రోజుల్లో పరిష్కారం చేస్తామని ఇన్‌చార్జి తహశీల్దార్ వరప్రసాద్ అన్నారు. మండలంలోని మరడాం మర్రివలస గ్రామ సచి వాలయం వద్ద రెవెన్యూ సదస్సులను సోమవారం నిర్వహించారు. రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి 38 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇవన్నీ ఆన్‌లైన్ చేశామని పూర్తిస్థాయిలో రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. పి.డి శాంతకుమారి సూపర్‌వైజర్ శ్యామలత సర్పంచ్ భర్త శంకరరావు, ఉప సర్పంచ్ నర్సింగరావు విఆర్ఒలు పాల్గొన్నారు.

# హౌసింగ్ లోన్ ఇవ్వలేదని ధృవీకరణ పత్రం ఇవ్వండి



**శృంగవరపుకోట, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**

ఎస్.కోట జగనన్న హౌసింగ్ కాలనీకు హౌసింగ్‌లోన్ ఇవ్వలేదని ధృవీకరణ పత్రం రాసివ్వాలని ఎస్.కోట జనసేన పార్టీ నాయకులు వబ్బిన సన్యాసినాయుడు ఆధ్వర్యంలో సోమవారం ఎంపిడివో కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌లో ఎంపిడివో సతీష్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వబ్బిన విలేకర్లతో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో మంజూరైన ఇళ్ల పట్టాలుపైన మొత్తం ఇంటి నిర్మాణానికి లక్ష 80 వేలు లక్షల కాగా ఇందులో వడ్డీ లేని రుణం 35 వేలు, ఇసుక నిమిత్తం 15 వేలు మెటీరియల్ నిమిత్తం 40 వేలు ఇలా మొత్తం 2,70 వేలు లక్షల లబ్దిదారులకు ముట్టినట్లు తప్పుడుగా పట్టాపై ముద్రించారన్నారు. ఇక హౌసింగ్ లోన్ కోసం బ్యాంకులకు వెళ్ళగా మీ పట్టాపై లోన్ ఉందని బ్యాంకు అధికారులు చెబుతున్నారని మాకు లోన్ క్లోజ్ చేసినట్లు బ్యాంకు నుంచి ఎన్ఒసి ఇప్పించాలని లేదా లోన్ ఇప్పించానలి కోరుతూ వినతి పత్రం అందజేశామని ఆయన తెలిపారు. అలాగే ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. హౌసింగ్ ఉపాధి అధికారులతో మాట్లాడి సమస ్యలను పరిష్కరిస్తామని ఎంపిడి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ లబ్దిదారులు జనసేన శ్రేణులు పాల్గొన్నారు.

# క్షయవ్యాధిపై అవగాహన

**గరివిడి, డిసెంబర్ 16 ప్రభాతవార్త :**



మండల కేంద్రానికి సమీపం డిఎఫ్ఎన్ ప్రాంతంలో గల రాధికా వెజిటబుల్ ఆయిల్స్‌ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ కార్మికులకు గరివిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో క్షయవ్యాధిపై అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. క్షయవ్యాధి వంద రోజులు క్యాంపైన్‌లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో సి.హెచ్.సి వైద్యాధికారిణి రాజ్యలక్ష్మి కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ముందుస్తుగా వ్యాధి నిరోధక వ్యాక్సిన్ వేశారు. క్షయవ్యాధిపై అవగాహన కల్పిస్తూ టిబిపై అవగాహన లేకపోవడం వల్లే కేసులు పెరిగాయన్నారు. ప్రభుత్వం అందిస్తున్న మందులు వాడాలని వ్యాధిగ్రస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్ సి పార్మసిస్ట్ సత్యంనాయుడు, సిబ్బంది రాధికా వెఇటబుల్ ఆయిల్స్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మన్వేందర్ మోర్, టిబి సూపర్‌వైజర్ జి.లలిత తదితరులు పాల్గొన్నారు.

## ఇంతకీ...ఈ రోడ్డు ఉంటుందా..! ఊడుతుందా..!

### మరమ్మతులు చేస్తున్న మరుచటి రోజే రాళ్లు తేలుతున్న బీటీ రహదారులు

వీరఘట్టం, డిసెంబర్ 16 ప్రభాతవార్త



మరమ్మతులు గురైన బీటీ రహదారులను మెరుగుపరిచేందుకు ప్రస్తుతం అతి వేగంగా జరుగుతున్నాయి. అయితే ప్రస్తుతం చేస్తున్న ప్యాచ్ వర్క్‌లు నాణ్యత లోపంగా కనిపించడంతో ఇంతకీ ఈ రోడ్డు ఉంటుందా... ఊడుతుందా.. అంటూ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చిట్టపుడివలస జంక్షన్ నుంచి యు.వెంకంపేట జంక్షన్ వరకు పలు చోట్ల వేసిన ప్యాచ్ వర్క్‌ల పనుల్లో నాణ్యత లోపించడంతో రాళ్లు తేలిపోయి ప్రమాదాలకు గురి కావల్సిన పరిస్థితి నెలకొంది. దీని కారణంగా వాహనాలు అదుపు తప్పి పడిపోతున్న సంఘటనలు కూడా లేకపోలేదు. దీన్ని బట్టి చూస్తే రహదారులు నిర్మాణాలు ఏ విధంగా చేపడుతున్నారో ఇట్టే అర్థమవుతుంది. ఇదిలా ఉంటే చిన్న చిన్న గుంతల్ని అక్కడక్కడ కప్పుతున్నారే తప్ప అసలైన గుంతల్ని ప్రమాదాలకు కారణమవుతున్న పెద్ద గుంతల నిర్మాణాన్ని చేపట్టకపోవడం విడ్డూరమే మరి. గత ప్రభుత్వ హయాంలో రహదారుల అభివృద్ధిలో గత పాలకులు నిర్లక్ష్యం చేయడంతో రహదారులన్నీ శిథిలావస్థకు చేరుకున్నాయి. దీనిని గమనించి ప్రస్తుత కూటమి ప్రభుత్వం ముందుగా ప్యాచ్ వర్క్‌లతో ప్రయాణాలకు ఇబ్బందులు లేకుండా చూడాలనే ధృడ సంకల్పంతో కోట్లాది రూపాయలు వెచ్చించి పనులను ప్రారంభించింది. అయితే ఇటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గానీ, అటు ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ గాని నిధులను మంజూరు చేస్తూ పనుల్లో నాణ్యత లోపిస్తే మాత్రం సహించేది లేదంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నా ఇక్కడ గుత్తేదారులకు మాత్రం చీమకుట్టినట్లయినా లేకపోవడం విడ్డూరమే మరి. అయితే ఈ పనులను పర్యవేక్షించాల్సిన అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల ప్రజల నుంచి విమర్శలకు దారి తీస్తుంది. ఏదో ఉమ్మితడి పనులతో మమా అనిపించే కంటే నాణ్యంగా నిర్మాణాలు చేపట్టి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావడమే కాకుండా వాహన చోదకులకు ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## నేటి నుంచి సర్పంచ్‌లకు, అధికారులకు శిక్షణ

వీరఘట్టం, డిసెంబర్ 16 ప్రభాతవార్త

స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈ నెల 17, 18 తేదీల్లో అలాగే 19, 20 తేదీల్లో రెండు బ్యాచ్‌లుగా విడదీస్తూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సర్పంచ్‌లకు, అధికారులకు శిక్షణ నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎంపీడీఓ బి.వెంకటరమణ సోమవారం విలేకర్లకు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భాగంగా ఎల్ఎస్‌డిజిఎస్ కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమాన్ని ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. కావున మండలంలోని సర్పంచ్‌లు, మండలస్థాయి అధికారులు, కార్యదర్శులు అన్ని సచివాలయాల సిబ్బంది తప్పనిసరిగా హాజరు కావల్సిందిగా ఆయన కోరారు.

## ఘనంగా ప్రారంభమైన ధనుర్మాసోత్సవాలు

వీరఘట్టం, డిసెంబర్ 16 ప్రభాతవార్త

మండల కేంద్రం వీరఘట్టంలోని తెలగవీధిలో ఉన్న శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ప్రముఖ యజ్ఞకర్త ఎస్.వి.ఎల్.ఎన్.శర్మయాజీ ఆధ్వర్యంలో సోమవారం నుంచి ధనుర్మాసోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నెల రోజుల పాటు ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించనున్నారు. ఈ నెల 26వ తేదీన బహుళ ఏకాదశి, జనవరి 2వ తేదీన శ్రవణ నక్షత్రం 10వ తేదీన వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజల్ని నిర్వహించనున్నట్లు యాజీ తెలిపారు. కావున భక్తులు విరివిగా పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించవల్సిందిగా ఆయన కోరారు.

## సాంకేతిక పరిజ్ఞానంతో నూతన ఆవిష్కరణలు



ఆముదాలవలస, డిసెంబర్ 16 ప్రభాతవార్త

సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతుందని, తద్వారా సమాజంలో నూతన ఆవిష్కరణలు సాధ్యమవుతాయని ఇమ్మాన్యుయేల్ కంప్యూటర్ సంస్థ అధినేత పొన్నాడ విజయకృష్ణ అన్నారు. నూతన శాఖలో ఆముదాలవలస, సరుబుజ్జిలి, నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చెందిన ఒకేషనల్ విద్యార్థులకు ఆన్‌ది జాబ్ ట్రైనింగ్‌లో భాగంగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు విజయకృష్ణ తెలిపారు. భవిష్యత్తు అంతా కంప్యూటర్ యుగానిదేనని, నేటి నాగరిక సమాజం ఇప్పటికే కంప్యూటర్‌తో విడదీయలేని బంధాన్ని ఏర్పరుచుకుందని విజయ్‌కృష్ణ అన్నారు. కంప్యూటర్ విద్య అభ్యసించిన విద్యార్థులకు భవిష్యత్తు బంగారు బాట అవుతుందని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నరసన్నపేట ఒకేషనల్ విద్యార్థులకు సోమవారం విజయకృష్ణ ప్రత్యేక అవగాహన కల్పించారు. సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలను మనమే సృష్టించుకోవాలని తెలిపారు. నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సునవరపు సత్యనారాయణ సూచనలతో ఒకేషనల్ విద్యార్థులకు కంప్యూటర్ ఎడ్యుకేషన్ ద్వారా ఒక రోజు ఒకేటీ కార్యక్రమం నిర్వహించామని ఇమ్మాన్యుయేల్ కంప్యూటర్స్ డైరెక్టర్స్ ప్రవీణ్ ప్రసాద్, కొర్రాయి రవి, కూన హరిప్రసాద్ పేర్కొన్నారు. ఇటీవల జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి శివ్వాల తవిటినాయుడు, సీనియర్ ప్రిన్సిపాల్ శ్యామ్‌బాబు కంప్యూటర్ సంస్థను సందర్శించి, శిక్షణను పరిశీలించారని సంస్థ నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులతో పాటు గృహిణులు, ఉద్యోగులు కూడా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంఎస్ ఎక్సెల్, వర్డ్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఈ మెయిల్ సృష్టించడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి, కంప్యూటర్ ప్రాక్టికల్స్ నిర్వహించారు.

## కందిరీగల దాడిలో పలువురుకు గాయాలు

కోటబొమ్మాళి, డిసెంబర్ 16 ప్రభాతవార్త



పంచాయతీ పరిధిలో గల బంజీరుపేట గ్రామానికి చెందిన పలువురు రైతులపై సోమవారం కందిరీగలు దాడి చేశాయి. కొంత మంది రైతులు పొలంలో వ్యవసాయ పనులకు వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి వస్తుండగా గ్రామ సమీపంలో గల తేనె పట్ట కందిరీగలు వారిపై దాడి చేశాయి. వెంటనే వారికి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లి చికిత్సను అందించారు. రెండు రోజుల క్రితం తోటలకు వెళ్లిన గొర్రెల, మేకల కాపర్లపై దాడి చేశాయని, సోమవారం పొలం పనులు ముగించుకుని ఆదరాబాదరాగా ఇంటికి వస్తున్న సమయంలో కందిరీగలు తమపై దాడి చేశాయని గ్రామానికి చెందిన రైతు శిమ్మ తవిటిరావు తెలిపారు.

## స్థిరమైన అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలి : ఎంపీడీఓ ఫణీంద్రకుమార్

కోటబొమ్మాళి, డిసెంబర్ 16 ప్రభాతవార్త



పంచాయతీలలో స్థిరమైన అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపీడీఓ కప్పిలి ఫణీంద్రకుమార్ అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్, వెలుగు కార్యాలయాల్లో నిర్వహించిన మండలస్థాయి అధికారులకు, సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి నిర్వహించిన శిక్షణ తరగతుల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరిక నిర్మూలన, ఆకలి బాధలను నివారించి ఆహార భద్రతను కల్పించడం, నాణ్యమైన విద్య, వైద్యం, త్రాగునీరు, లింగ అసమానత్వం రూపుమాపడం వంటి లక్ష్యాలు ఏర్పాటు చేసుకున్నామని లక్ష్యాల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ద్వారా మనం సాధించగలుగుతామని, ప్రస్తుత కార్యక్రమంలో ఈ లక్ష్య సాధన కోసం క్షేత్రస్థాయి ఈసుకు వెళ్లి మరింత మర్గదంతంగా ప్రభుత్వ విధానాలు అమలు పర్చి లక్ష్య సాధనలో ప్రపంచంలో మన దేశాన్ని, దేశంలో మన రాష్ట్రాన్ని ఉత్తమ స్థానంలో నిలబెట్టడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి జె.ఆనందరావు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులతో రైతులకు మేలు

ఆముదాలవలస, డిసెంబర్ 16 ప్రభాతవార్త



గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం వలన రైతులకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని తహశీల్దార్ రాంబాబు అన్నారు. కొర్లకోట గ్రామ సచివాలయంలో సోమవారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ప్రయోజనాల కోసం నిర్వహించే ఈ సదస్సులను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని సూచించారు. గ్రామాల్లో నెలకొన్న భూముల సమస్యలను సత్వరమే పరిష్కరించడం జరుగుతుందన్నారు. భూరికార్డుల్లో ఎటువంటి తప్పులు ఉన్నా తగిన ఆధారాలతో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. గ్రామంలో ఉన్న రైతు సమస్యల గురించి సవల దిద్దేశ్యరావు, బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పేడాడ సూరపునాయుడు వినతిపత్రాలు అందజేశారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పప్పల గోవిందరావు, మండల సర్వేయర్ బొడ్డేపల్లి గోవిందరావు, సచివాలయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాంకు సేవలపై అవగాహన



కోటబొమ్మాళి, డిసెంబర్ 16 ప్రభాతవార్త

బ్యాంకులు ప్రజలకు, విద్యార్థులకు అందించే సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు స్థానిక గ్రామీణ బ్యాంకు మేనేజర్లు సీహెచ్ అనిల్‌కుమార్, బి.చంద్రశేఖర్‌లు అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఒకేషనల్ విద్యార్థులకు జాబ్ ట్రైనింగ్‌లో భాగంగా కొత్తపేటలో గల జర్జంగి వికాస్ గ్రామీణ బ్యాంకులో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు పనితీరు, అందించే సేవలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ టి.సంతోషి, అధ్యాపకులు పి.రాజసురేష్, డి.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ మెడలో పుస్తెలతాడు చోరీకి విఫలయత్నం

### -టీచర్ తలపై రాయితో కొట్టిన నిందితుడు

కవిటి, డిసెంబర్ 16 ప్రభాతవార్త



కవిటి మండలం బైరిపురం గ్రామానికి చెందిన బొర్ర భారతీదేవి (51) బొర్రపుట్టుగ ఎంపీపీ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పని చేస్తున్న స్కూల్‌కి నడుచుకుంటూ ఆమె ఇంటి నుంచి బయలుదేరింది. సుమారు 9.15 నిమిషాలకు చండిపుట్టుగ నాలుగురోడ్ల జంక్షన్ సమీపంలోకి చేరుకోగా గుర్తు తెలియని వ్యక్తి ఆమెను వెంబడించి ఆమె బంగారు పుస్తెలతాడును లాక్కోవడానికి ప్రయత్నించారు. కాని ఆమె గట్టిగా పట్టుకుంది. అప్పుడు గుర్తు తెలియని నిందితుడు ఆమెను ముందుకు తోసి రాయితో ఆమె తలపై కొట్టాడు. బైక్ శబ్ధం విని సొత్తు తీసుకోకుండా పారిపోయాడు. ఫలితంగా తల, ముఖం అంతా రక్తస్రావం అయ్యింది. అనంతరం పంది తిరుపతిరావు మోటార్‌సైకిల్‌పై పాఠశాలకు వెళ్లి జరిగిన విషయం చెప్పగా అక్కడి నుంచి ఆటోలో కవిటి సీహెచ్‌సికి తరలించారు. ఆమె ఫిర్యాదు మేరకు కవిటి ఎస్సై వి.రవివర్మ కేసు నమోదు చేసి ముమ్మరంగా బృందాలతో దర్యాప్తు చేస్తున్నారు. నిందితుని వివరాలు తెలియ రాలేదు.

## పలు కార్యక్రమాలకు హాజరైన బిజెపి సీనియర్ నేత 'సిరిపురం'

కొత్తూరు, డిసెంబర్ 16 ప్రభాతవార్త:



పాతపట్నం నియోజకవర్గ భారతీయ జనతాపార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజిక, పారిశ్రామిక, విద్యావేత్త సిరిపురం తేజేశ్వరరావు (ఎస్‌టిఆర్) ఆదివారం ముమ్మరంగా పలు కార్యక్రమాల్లో పాల్గొంటూ బిజీగా గడిపినట్లు ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఈ మేరకు ఆయన కొత్తూరు మండలం ఆకులతంపర గ్రామంలో స్థానిక సర్పంచ్ నాగళ్ల అప్పన్న నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు. నూతన గృహ ప్రవేశం చేసిన సర్పంచ్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపి ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. అలాగే మన్యం పార్వతీపురం జిల్లా పాలకొండ పట్టణానికి చెందిన శ్రీవివేకానంద హైస్కూల్ యాజమాన్యం ఆహ్వానం మేరకు శ్రీవివేకానంద సేవా భారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. అనంతరం బహుమతి ప్రధానం చేశారు. రాజాం మండలంలో ఏర్పాటు చేసిన తూర్పుకాపు వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు కాపు పెద్దలు, విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, శ్రీకాకుళం అర్బన్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొరికాన రవికుమార్, మాజీ డీసీసీబీ అధ్యక్షులు డోల జగన్మోహనరావు, కరిమి రాజేశ్వరరావులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో సిరిపురం తేజేశ్వరరావు పార్లమెంట్ సభ్యులను, మంత్రివర్యులను మర్యాదపూర్వకంగా కలిసిపుష్పగుచ్ఛాలు అందించి వారందరినీ దుశ్శాలువతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గం భాజపా సీనియర్ నేత సిరిపురం తేజేశ్వరరావు వెంట భారతీయ జనతాపార్టీ నాయకులు వలురౌతు ప్రసాదరావు, కొత్తూరు మండల భాజపా అధ్యక్షులు చోడవరపు నరసింహమూర్తి, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉలిక్కిపడ్డ గాజుల కొల్లివలస నిర్వాసిత కాలనీ

### మహిళ దారుణ హత్య -పరారీలో నిందితుడు

ఆముదాలవలస, డిసెంబర్ 16 ప్రభాతవార్త



ఆముదాలవలస మండలం గాజుల కొల్లివలస నిర్వాసిత కాలనీలో ఆదివారం అర్ధరాత్రి మహిళ దారుణ హత్యకు గురైంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు మేరకు నిర్వాసిత కాలనీకి చెందిన దామోదర పద్మ (35) అనే మహిళ అదే గ్రామానికి చెందిన సొండి సురేష్ చేతిలో హత్యకు గురైంది. ఈ హత్యకు గల ప్రధాన కారణం వివాహేతర సంబంధంగా భావిస్తున్నారు. హత్య చేసిన నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. హత్యకు గురైన పద్మ గత కొంతకాలంగా తన ఇద్దరు కుమార్తెలతో కలిసి నిర్వాసిత కాలనీలో నివాసం ఉంటుంది. పద్మ భర్త దామోదరకృష్ణ ఇటీవల అనారోగ్యంతో మృత్యువాత పడ్డాడు. భర్త మృతి చెందడంతో పద్మ కూలి పనులు చేసుకుంటూ తన కుమార్తెను చదివించుకుంటూ జీవనం కొనసాగిస్తుంది. పద్మకు పక్కింటిలో ఉన్న సురేష్‌తో పరిచయం ఏర్పడడంతో కలిసి మెలిసి ఉండేవాళ్లు. భర్త లేని పద్మకు అన్నీ తానై సురేష్ చూసుకునేవాడు. పద్మ ఇటీవల వేరే వ్యక్తితో తరచుగా మాట్లాడడం చూసిన సురేష్ ఆమెపై కక్ష పెంచుకున్నాడు. భవానిమాల ధారణలో ఉన్న సురేష్ ఆదివారం రాత్రి పద్మ ఇంటికి వెళ్లి తలుపులు కొట్టడంతో ఆమె తలుపులు తీసింది. దీంతో సురేష్, పద్మల మధ్య కాసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. సురేష్ తన వెంట తెచ్చుకున్న కత్తితో పద్మపై ఛాతిపై దాడి చేశాడు. ఛాతిపై బలమైన గాయం తగలడంతో పద్మ అక్కడికక్కడే రక్తపు మడుగులో మృతి చెందింది. ఈ ఘర్షణ వాతావరణానికి నిద్రిస్తున్న ఇద్దరు పిల్లలు లేచి చూసేసరికి తల్లిని చూసి వెంటనే కేకలు వేయడంతో నిందితుడు పరారయ్యాడు. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందజేయడంతో ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని దర్యాప్తు నిర్వహిస్తున్నారు. ఈ సంఘటపై ఎస్సై కె.వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.



## సాధువు దారుణ హత్య

ఇచ్ఛాపురం, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

లొద్దపుట్టి ధనరాజ తులసమ్మ ఆలయ సమీపంలో ఓ సాధువును దారుణంగా హత్య చేసినట్లు సీఐ చిన్నంనాయుడు చెప్పారు. సుమారు 24 సంవత్సరాలు వయస్సు ఉన్న పట్ట స్వామి అనే సాధువు యాచక వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం రాత్రి బండరాయితో తలపై బలంగా బాదడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు చెప్పారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపర్చినట్లు చెప్పారు. కేసును రూరల్ ఎస్సై శ్రీనివాసరావు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని చెప్పారు. సాధువు గురించి సమాచారం తెలిసిన వారు 6309990869 లేదా 6309990827 నెంబరుకు సమాచారం ఇవ్వాలని చెప్పారు.

## మహిళ మెడలో పుస్తెలతాడు చోరీ



ఇచ్ఛాపురం, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

సర్కిల్ పరిధిలో చెయిన్ స్నాచర్లు రెచ్చిపోతున్నారు. ఒకేరోజు ఇద్దరు మహిళల మెడలో బంగారం చెయిన్‌లు చోరీ చేసిన సంఘటన జరిగింది. బెల్లుపడకు చెందిన లండ నీలవేణి అనే మహిళ బిజెపి పార్టీ కార్యకర్తగా పని చేస్తున్నారు. ఈమె హౌసింగ్ ధరఖాస్తులను ఎమ్మెల్యే బెందాళం అశోక్‌కు అందించేందుకు రామయ్యపుట్టుగనకు స్కూటీతో కుమార్తె సంధ్యతో కలిసి వెళ్తుండగా బెల్లుపడ ఈదుపురం రోడ్డులో గిరి ఇటుకల బట్టీ సమీపంలో ఒక వ్యక్తి ద్విచక్ర వాహనంపై వచ్చి ఈదుపురం వెళ్లేందుకు దారి ఎటు అని ప్రశ్నించి ఆమె మెడలోంచి సుమారు 3 తులాల బంగారం పుస్తెలతాడును తెంపుకుని పరారయ్యాడు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్సై శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శానిటేషన్ వర్కర్ల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలి

కొత్తూరు, డిసెంబర్ 16 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న శానిటేషన్ వర్కర్ల ఆరు నెలల వేతన బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సిర్లప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సిర్ల ప్రసాద్ మాట్లాడుతూ శానిటేషన్ వర్కర్ల యూనియన్ నాయకులు కె.భవాని, పద్మ, చల్ల చందమ్మలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న శానిటేషన్ వర్కర్లు గడచిన ఆరు నెలల వేతనాలు అందక అప్పులు చేసి బ్రతుకుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు శానిటేషన్ వర్కర్లకు గ్లౌజులు, చీపుర్లు, యూనిఫాం ఇవ్వాలని ఆయన కోరారు. అనంతరం ఎంఈఓ గోవిందరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, వెంకటమ్మ, శాంతి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## నేటి నుంచి మున్సిపాలిటీలో ఆధార్ స్పెషల్ డ్రైవ్‌లు

ఇచ్ఛాపురం, డిసెంబర్ 16 ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధిలో ఈ నెల 17 నుంచి 28 వరకు ఆధార్ స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎన్.రమేష్ చెప్పారు. ఆరు సంవత్సరాల్లోపు పిల్లలకు ఆధార్‌కార్డులు జారీ చేసేందుకు అంగన్వాడీ కేంద్రాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 17 మరియు 18 తేదీల్లో బొబ్బిలివీధి, పెద్దకంసాలవీధి, పొందరవీధి, చిన్నమేదరవీధి అంగన్వాడీ కేంద్రాలకు బెల్లుపడ సచివాలయంలో, 19 మరియు 20 తేదీల్లో స్వేచ్ఛావతి అమ్మవారి గుడి వద్ద, 26న రత్తకన్న నాయుడువీధి కేంద్రం వద్ద, 27న గొల్లవీధి కేంద్రం వద్ద, 28న పురుషోత్తపురం కేంద్రంలో విజయ్‌కుమార్ ఆధార్ సేవలు అందిస్తారని తెలిపారు.

## అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



శ్రీకాకుళం, డిసెంబర్ 16 ప్రభాతవార్త

మీకోసం (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ) అర్జీలు పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత నివ్వాలని, అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) మీకోసం కార్యక్రమం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధ్యక్షతన జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో పాటు ఇన్‌చార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి అప్పారావు, జిల్లా పరిషత్ సీఈఓ శ్రీధర్ రాజు, డిఆర్‌డిఏ పీడీ కిరణ్‌కుమార్‌తో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. అర్జీలను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. మీకోసం ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో డీపీఓ కె.భారతీ సౌజన్య, జిల్లా ఉద్యాన అధికారి ఆర్.వి.ప్రసాదరావు, బిసి కార్పోరేషన్ ఈడీ గెడ్డెమ్మ, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి అనురాధ, డిఎస్ఓ సూర్యప్రకాష్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శాంతిశ్రీ, డ్వామా పీడీ బి.సుధాకరరావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ కళ్యాణ్‌బాబు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై సంపూర్ణ మద్దతు తెలుపుతూ రిప్రజెంటేషన్ అందజేత



శ్రీకాకుళం, డిసెంబర్ 16 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ఎస్సీలను వర్గీకరణ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన రిటైర్డ్ ఐఎఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా శ్రీకాకుళంలో ఎస్సీ ప్రజలతో ఎస్సీ వర్గీకరణ కోసం వారి అభిప్రాయాలను తెలుసుకొనుటకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సవలపురపు వెంకటరమణ మాదిగ మిశ్రాకు ఎస్సీ వర్గీకరణ చేయుటకు మేము సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుంచి ఎస్సీలో గల అన్ని ఉపకులాలకు సమాన న్యాయం జరగడం లేదు కనుక ఈ కమిషన్ ద్వారా అన్ని కులాలకు అన్ని రంగాల్లో న్యాయం జరగడానికి ఈ ఎస్సీ వర్గీకరణ ఉపయోగ పడుతుందని రమణ మాదిగ, కమిషన్ చైర్‌పర్సన్‌కు తెలియజేశారు.

## ఆరోగ్యకరమైన పేదరికం లేని గ్రామంగా తీర్చిదిద్దండి

హిరమండలం, డిసెంబర్ 16 ప్రభాతవార్త



ప్రతి గ్రామం పేదరికం లేని గ్రామంగా తీర్చిదిద్దాలని ఎంపీడీఓ ఆర్.కాళీవరప్రసాదరావు, ఎంపీపీ ప్రతినిధి టి.తిరుపతిరావులు అన్నారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు స్థానికీకరణపై రెండు రోజులు శిక్షణా కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. ఈ శిక్షణ మండల స్థాయి అధికారులకు, సర్పంచ్‌లకు పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి ఇవ్వడం జరిగింది. మండల పరిషత్ కార్యాలయంలో, వెలుగు కార్యాలయంలో రెండు బ్యాచ్‌లుగా నిర్వహించారు. ఈ రెండు రోజుల శిక్షణలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు 9 థీమ్స్‌పై పూర్తిస్థాయి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ, ఎంపీపీ ప్రతినిధులు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన గ్రామంగా పేదరికం లేని గ్రామంగా పిల్లలు, మహిళలు స్నేహపూర్వక గ్రామంగాను, నీటి సమృద్ధి గ్రామంగాను, సుపరిపాలన కలిగిన గ్రామంగా మనమంతా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 23 మంది సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఈఓపిఆర్‌డి దుంపల గోవిందరావు, ఎంపీడీఓ ఎఓ శ్రీనివాసరావు, ఎంఈఓ కె.రాంబాబు, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈఈ ఎ.సాగర్, ఏఓ గాయత్రి, పశువైద్యాధికారి రాజేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలపై భారాలు మోపడం తగదు : మాజీ ఎమ్మెల్యే

హిరమండలం, డిసెంబర్ 16 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలిపి వేసిందని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. నిత్యావసరాల నుంచి కూరగాయల ధరలు పెరిగిపోవడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోవడం లేదని, సంక్షేమ పథకాలు అమలు కావట్లేదని, రైతులు, మహిళలు, యువత, ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు.

## ఐటీడీఏ గ్రీవెన్స్‌కు 43 వినతులు

సీతంపేట, డిసెంబర్ 16 ప్రభాతవార్త



ఐటీడీఏ ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజా గ్రీవెన్స్‌కు 43 వినతులు వచ్చినట్లు ఏపీఓ చిన్నబాబు తెలిపారు. పాతపట్నం మండలం బురికిపేట గ్రామానికి చెందిన ఎల్.కరువమ్మ హౌసింగ్ బిల్లు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. మెలియాపుట్టి మండలం ఎర్రమానుగూడ గ్రామానికి చెందిన సవర శ్రీరాములు పొజిషన్ సర్టిఫికేట్ మంజూరు చేయాలని సీతంపేట మండలం సవరపాడు గ్రామానికి చెందిన మండంగి వాసుబాబు కర్రల మిషన్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. బంధమానుగూడ గ్రామానికి చెందిన సవర మీన మినీ అంగన్వాడీ సెంటర్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఈఈ రమాదేవి, డీడీ అన్నదొర, పిహెచ్‌ఓ వెంకట గణేష్, వెలుగు ఏపీడీ సన్యాసిరావు, డిప్యూటీ డీఈఓ నారాయుడు, సీడీపీఓ రంగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో గిరిజన విద్యార్థుల ప్రతిభ

సీతంపేట, డిసెంబర్ 16 ప్రభాతవార్త



ఆంధ్ర వనవాసి కళ్యాణ ఆశ్రమం ఆధ్వర్యంలో పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీల్లో సీతంపేట ఐటీడీఏ పరిధిలోని దోనుబాబు ఆశ్రమ పాఠశాలకు చెందిన గిరిజన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీల్లో దోనుబాయి ఆశ్రమ పాఠవాలకు చెందిన ఎ.కిరణ్, సవర సూర్యం అనే విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. టీమ్ చాంపియన్ షిప్ కూడా దోనుబాయి పాఠశాల విద్యార్థులు సాధించడం పట్ల ఐటీడీఏ ఏపీఓ చిన్నబాబు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీడీ అన్నదొర, డిప్యూటీ డీఈఓ నారాయుడు, హెచ్ఎం సుకుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు ఆర్‌సిరెడ్డి, దిలీప్, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



# బరువు తగ్గి అందాల పోటీలో నెగ్గింది..

అధిక బరువు... ఎన్నో సమస్యలకు కారణమవుతుంది. 40 ఏళ్ల చాందినీ సింగ్ విషయంలో కూడా అలాగే జరిగింది. ఒకానొక సమయంలో వంద కిలోలకు పైగా బరువు పెరిగిన ఆమెను.. వివిధ రకాల ఆరోగ్య సమస్యలు చుట్టుముట్టాయి. అయినా వాటిని జయించి, బరువు తగ్గి నాజూగ్గా మారింది. ఈ ఆత్మవిశ్వాసమే.. ఆమె అందాల పోటీల వైపు అడుగులు వేసింది. ఇటీవలే 'మిసెస్ గ్రాండ్ యూఎస్ఏ 2024' కిరీటం నెగ్గిన ఆమె.. ప్రస్తుతం మిసెస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ యూఎస్ఏ 2024 పోటీలో నిలిచింది. సాధించాలన్న పట్టుదల ఉంటే ఏది మన విజయానికి అడ్డుకాదని నిరూపించిన చాందిని స్ఫూర్తి గాథ ఇది!

భారతీయ మూలాలున్న చాందిని సియాటెల్లో స్థిరపడింది. ఇల్లాలిగా, తల్లిగానే కాదు.. వ్యాపారవేత్తగానూ పేరు సంపాదించిందామె. ప్రస్తుతం తారే అనే పిల్లల ఫుట్వేర్ బ్రాండ్కు సహ వ్యవస్థాపకురాలిగా కొనసాగుతోంది. అయితే గర్భం ధరించక ముందు తన ఆరోగ్యంపై అంత శ్రద్ధ పెట్టేది కాదు చాందిని. ఈ నిరక్ష్యమే తన అధిక బరువుకు కారణమైందని చెబుతోందామె.

**118 కిలోల బరువుతో..!** కుటుంబ, బాధ్యతల్లో పడిపోయి నా ఆరోగ్యాన్ని నిరక్ష్యం చేశా. తీసుకునే ఆహారం విషయంలోనూ నిరక్ష్యంగా ఉండేవాన్ని ఇదే కొన్నాళ్లకు నేను విపరీతంగా బరువు పెరిగేందుకు కారణమైంది. ఒకానొక దశలో 118 కిలోలకు చేరుకున్నారు. నాకు సరిపోయే దుస్తులు దొరకడం కూడా కష్టమయ్యేది. దాంతో కొలతలిచ్చి మరీ కుట్టించుకునేదాన్ని. ఇక నాకున్న పీసీఓఎస్ సమస్య కారణంగా గర్భం ధరించడం కూడా కష్టమైంది. ప్రెగ్నెన్సీ వచ్చాక మధుమేహం, రక్తపోటు, ఊబకాయం.. తదితర సమస్యలు చుట్టుముట్టాయి. దీనితో డాక్టర్ సలహా ప్రకారం రెండు, మూడు త్రైమాసికాలు పూర్తిగా బెడ్ రెస్ట్ తీసుకోవాల్సి వచ్చింది. దీంతో శారీరక శ్రమ ఎక్కువ బరువు పెరిగిపోయా. ఇక పాపాయి పుట్టాక ఇంకా బరువు పెరిగా, ఇలా అధిక బరువు కారణంగా చుట్టుముట్టిన ఆరోగ్య సమస్యలను దూరం చేసుకోవాలంటే కచ్చితమైన ఆహార నియమాలు పాటించడం, వ్యాయామాలు చేయడం తప్పనిసరి అని వైద్యులు చెప్పారు. దాంతో నా లైఫ్ స్టైల్ మార్చుకోవాలన్న పట్టుదల పెరిగింది.. అంటూ చెప్పుకొచ్చింది.

**ఆహారం.. వ్యాయామం:** చాలామంది, నాజూగ్గా అందంగా కనిపించడానికే బరువు తగ్గుతారు. కానీ తాను వీటితో పాటు తనకున్న ఆరోగ్య సమస్యల గురించి చెబుతోంది. బరువు తగ్గాలని నిర్ణయించుకున్న మరుక్షణం నుంచి దీని కోసం ఏమేం చేయాలో తెలుసుకోవడం మొదలు పెట్టిన నిపుణుల సలహా మేరకు తీసు కోవాల్సిన ఆహార నియమాలను ప్లాన్ చేసుకున్నా. త్వరగా బరువు తగ్గడం కంటే ఒక క్రమ పద్ధతిలో నిదానంగా తగ్గడమే ఆరోగ్యకరమని తెలుసు కొని.. అందుకు తగిన దీర్ఘకాలిక లక్ష్యాల్ని ఏర్పాటు చేసుకున్నా. అన్నం, రోటీ, పనీర్, చికెన్.. రోజువారీ రోజువారీ మెనూలో చేర్చుకునేదాన్ని. అలాగని నాకు నచ్చిన పదార్థాలను పక్కన పెట్టలేదు. వాటినే ఆరోగ్యకరంగా తీసుకోవడం మొదలుపెట్టా. ఏది ఎంచుకోవాలో ప్రొటీన్లుఫైబర్ ఎక్కువగా, క్యాలరీలు తక్కువగా ఉండేలా జాగ్రత్తపడ్డా. ఇక బయట తినడం చాలావరకు తగ్గించేశా. జంక్ ఫుడ్ పూర్తిగా పక్కన పెట్టేశా. వీటన్నింటితో పాటు ఎక్కువసార్లు తక్కువ మోతాదులో ఆహారం తీసుకోవడం నాకు మేలు చేసింది.

**ఇక వ్యాయామాల విషయానికొస్తే..** వాకింగ్, జాగింగ్, కార్డియో, బరువులెత్తడం.. స్థిర సాధన చేశాను. అయితే ఒక్కోసారి వర్కవుట్ వల్ల గాయాలయ్యేవి.. అలసటగా అనిపించేది.. అప్పుడు కాస్త నిరాశ పడినా.. పాజిటివిటీతో ముందుకు సాగాను. వీటన్నింటి ఫలితంగానే కొన్నేళ్లలోనే 48 కిలోలు తగ్గాయి.. 70 కిలోలకు చేరుకున్నాయి. దీంతో రక్తపోటు, మధుమేహం, అధిక బరువు.. ఇలా అన్ని సమస్యలూ అదుపులోకొచ్చాయి.. అంటోంది చాందిని.

**అందాల రాణిగా!** అధిక బరువును తగ్గించుకొని.. ఆరోగ్యాన్ని పెంచుకున్న చాందిని.. తనలో వచ్చిన శారీరక మార్పులను చూసి మురిసి పోయింది. అప్పటిదాకా ఒక రకమైన ఆత్మన్యూనతతో, అభద్రతా భావంతో నలిగిపోయిన ఆమెలో ఈ మార్పులు ఆత్మవిశ్వాసాన్ని నింపాయి. కంఫర్ట్ జోన్ నుంచి బయటికొచ్చి ఏదైనా సాధించ గలననే నమ్మకాన్ని పెంచుతుంది. ఈ పాజిటి విటీనే తనను అందాల పోటీల వైపు అడుగు లేయించిందని చెబుతోంది బ్యూటి ఫుల్ మామ్. ప్రస్తుతం నాకు 30 ఏళ్లు. ఈ వయసులో కొంత మంది మహిళలు ఏది సాధించ లేమనుకుంటారు. కానీ మన తపనను నెరవేర్చుకోవడానికి వయసు అడ్డు కాదని నిరూపించాలను కున్నా. ఈ విధంగానే 'మిసెస్ గ్రాండ్ యూఎస్ఏ' పోటీల గురించి తెలిసింది. వెంటనే దీనికి దరఖాస్తు చేసుకున్నా. అయితే కిరీటం గెలుస్తానని ఊహించలేదు. నా ఆత్మవిశ్వాసం, కుటుంబ ప్రోత్సాహమే నాకు ఈ విజయాన్ని అందించాయి..' అంటూ ఈ బ్యూటీ క్వీన్.. ఇటీవలే ముగిసిన ఈ పోటీల్లో కిరీటం.. వేదికపై మరోసారి తన ఆత్మవిశ్వాసాన్ని చాటు కుంది. ప్రస్తుత 'మిసెస్' గ్రాండ్ ఇంటర్నేషనల్ యూఎస్ఏ 2024' అందాలపోటీల్లో టాప్8లో పోటీ పడుతోంది అందాలరాశి. □



## తిరుప్పావై

## 2వ పాశురము

వైయత్తు వాళ్వీర్గాళ్! నాముమ్
సమ్ పావైక్కు
షెయ్యుమ్ కిరిశైగళ్ కేళీరో,
పాఱ్కడలుళ్
పైయత్తుయిన్ఱ పరమ పడిసాడి,
నెయ్యుణ్ణోమ్ పాలుణ్ణోమ్
నాట్కాలే నీరాడి
మైయిట్టెళుతోమ్ మలరిట్టు
నాముడియోమ్
శెయ్యాదన శయ్యోమ్ తీక్కుఱళై
చ్చెన్రోదోమ్,
ఐయముమ్ పిచ్చైయు
మాన్దనైనయమ్ కైకాట్టి,
ఉయ్యుమాఱెణ్ణి యుకన్దేలో
రెమ్బావాయ్



ఈ లోకములో ఆనందం అనుభవింపదలచిన గోపికలారా! ఈ వ్రతమునకు చేయవలసిన కార్యక్రమములను వివరంగా వినండి. పాలసముద్రములో నిదురించుచున్న పరాత్పరుని యొక్క పాదముల గురించి మెల్లగా పాడుదాం. తెల్లవారు ఝామునసే స్నానము చేసి, కన్నులను కాటుకతో అలంక రెంచక పూలను తలలోముడవక, ఇతరులకు, బాధలు కలిగించు. మాటలు అనక జ్ఞానులు తృప్తి పొందువరకు భిక్షను ఇచ్చి జీవించు విధానమును అలవాటు చేసుకొను కొందము. ఇదంతా విని మీరు ఆనందించాలని నా కోరిక అని గోపిక ఇతర గోపికలను ఆహ్వానిస్తున్నది.

ఫలం: "మంచి చెడుల విషయం తెలుసుకొనే జ్ఞానం"


# ఈ మాసంలో ముగ్గేద్దాం!

**ధనుర్మాసం వచ్చిందంటే చాలు తెలుగునాట నెలపట్టడం మొదలవుతుంది. రోజుకో ముగ్గు.. ఎవరిది బాగుంది? నీదా..నాదా? పెద్ద ముగ్గు ఎవరిది అంటూ ఎన్ని పోలికలో ఊరంతా సందడిగా మారిపోతుంది. ఇంతకీ ఎప్పటిదీ ముగ్గు? ఈ సంప్రదాయానికి ఆధునిక యుగంలో చోటుందా? తెలుసుకుందాం..**

తెల్లవారుజామున ఇంకా సూర్యుని జాడైనా కనిపించదు. ఆ సమయంలో వాకిలిని శుభ్రం చేసి, చక్కగా కళ్లాపి జల్లి.. అందమైన ముగ్గును వేస్తుంది ఇల్లాలు. ఏ పనైనా దాని తరవాతే. తెల్లారకముందే వేసే ముగ్గు. చీకటి నుంచి వెలుగులోకి ప్రయాణానికి సూచికగా భావిస్తారు. దైవమంటే నమ్మకం ఉన్నా లేకపోయినా.. ఈ సృష్టిని నడిపే ఓ శక్తి మాత్రం ఉందని అనాదిగా నమ్ముతున్న మాటే! ఆ శక్తినీ.. భూమాతనీ ఆరాధించే మార్గంగానూ 'ముగ్గు'నునమ్ముతారు. ఇప్పటికీ వేడుకలు, పండుగలు, పూజలు.. ఏవైనా రంగవల్లిక వేయడం పరిపాటి.. వీటి ఉనికి రాతియుగం నుంచే ప్రారంభమైంది. పైగా భారతీయ సంప్రదాయంలో ఎదుటివారి కడుపు నింపడం.. దేవుడి సేవ ఒకటేనని భావిస్తారు.కలిగినవారు ఎంతమందికైనా భోజనం పెట్టగలరు. మరి లేనివాళ్లు? ఏ జీవికి తిండి పెట్టినా అదే పుణ్యం. పైగా సృష్టిలో ఒక జీవి మరో జీవిమీద ఆధారపడి జీవిస్తుంది. అలా మనకు పరోక్షంగా సాయపడే సూక్ష్మజీవులు, పక్షుల కడుపు నింపొచ్చని బియ్యప్పిండినే అందమైన ముగ్గుగా తీర్చిదిద్దుతాం. అంటే వాటి కడుపు నింపడం ద్వారా మనకు మనం సాయం చేసుకున్నట్టు కూడా సైన్స్ చెప్పే 'ఆ హారగొలుసు'కి సూచికే ఇది.

**రెండు విధాలా ఆరోగ్యం!** ఎన్నైనా చెప్పండి... ఇది పాతకాలం ఆచారం. మావి జీవితాలు, కాలు బయట పెడితే వాహనంలోకే అలాంటి ఫాస్ట్ జీవితాలకు ముగ్గులు, రంగులద్దడం కుదరదంటారా? మోడరన్ సైన్స్ని అబ్బురపరిచే శక్తి ముగ్గుది. కోపంలో ఉన్నవారిని ఓసారి ముగ్గు చూసి రమ్మనండి. ఆ గీతల్లోని మాయ మెదడుని శాంతపరుస్తుంది. అంటే నెగెటివ్ ఎనర్జీని ఆపగలదని, సరి, బేసి, మధ్యచుక్క అంటూ ఎన్నెన్ని రకాలుగా చుక్కలు పెడతాం ఒక చుక్కని మరోచుంచడి జాగ్రత్తగా కలుపుతాం. లెక్కలంటే కొరుకుడుపడని వారికి చక్కని మార్గం. తదేకంగా చేస్తాం కాబట్టి. ఏకాగ్రత కుదురుతుంది. మెదడుకీ వ్యాయామం వంగి లేదా కూర్చొని చేస్తూ వేస్తుంటాం కాబట్టి, శరీరానికి కసరత్తులు చేసిన ప్రయోజనం. ఆఫ్రికాలో ఒక జాతి... ఇంటిగోడలు, తమవాళ్లు ఎక్కువగా తిరిగే చోట్ల ముగ్గును తలపించేలా గీస్తారు. వాటిని చూశాక వారిపై దాడిచేసే క్రూరమృగాలు దారి మళ్లించుకుని వెళ్లిపోతాయట. మనదేశంలోనూ కొన్ని ఇంట్లో తలుపులు, గోడలపై ముగ్గులతో అలంకరించడం చూస్తుంటాం. వీటి పరమార్థం మనసుని తేలికపరచడమే బిహేవియర్, మెమరీ సంబంధిత చెరపీల్లోనూ ముగ్గును భాగం చేస్తున్నారంటే దీని ప్రాధాన్యమెంతో అర్థం చేసుకోండి. సైన్స్నే అబ్బురపరిచే కళ ఇది. మన పూర్వీకులు మనకు అందించిన సంపద. అందుకే.... చిన్నదో పెద్దదో ముంగిట ఓ ముగ్గెద్దాం ఇంటికి అందం... మనసుకి స్థాయి! □

## రంగవల్లీ



17 చుక్కలు
3 వరుసలు
3 వచ్చే వరకు
సరి చుక్క



సి.రాజ్యలక్ష్మీ
ఎస్.ఆర్ నగర్, హైదరాబాద్



## ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా
ఎడిటర్, 'చెలి' వార్త, నం.396,
లోయర్ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్
పక్కన, హైదరాబాద్-80.
Gmail: cheli@vaartha.com

# బ్రెడ్ రోల్స్

**కావలసిన పదార్థాలు:** బ్రెడ్ స్లయిసెస్: 8, ఆలుగడ్డలు: 2 (మధ్య రకానివి), ఉల్లిగడ్డ: ఒకటి, పచ్చిమిర్చి: నాలుగు, కొత్తిమీర తురుము: ఒక టేబుల్ స్పూన్, కారం: ఒక టీస్పూన్, ఉప్పు: తగినంత, ధనియాల పొడి: ఒక టీస్పూన్, నూనె: వేయించ డానికి సరిపడా.



**బ్రెడ్ రోల్స్ తయారీ విధానం:** ముందుగా ఆలుగడ్డలను ఉడకబెట్టి పొట్టు తీసుకోవాలి. ఒక గిన్నెలో ఉడికించిన ఆలు గడ్డలు, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, ఉల్లి పాయ ముక్కలు, కారం, ఉప్పు, ధనియాల పొడి, కొత్తిమీర తురుము వేసి బాగా కలిపి ముద్దలా చేసుకోవాలి. బ్రెడ్ స్లయిసుల అంచులు తీసేసి నీటిలో ముంచి అరచేతిలో వేసుకుని నీరు పోయేలా ఒత్తి, మధ్యలో ఆలుగడ్డ మిశ్రమం ముద్దపెట్టి అంచులు మూసి బుల్లెట్లలా చేసుకోవాలి. స్టవ్మీద కడాయి పెట్టి, వేయించడానికి సరిపడా నూనెపోసి, వేడ య్యాక చేసి పెట్టుకున్న రోల్స్ వేసి దోరగా వేయించుకుంటే బ్రెడ్ రోల్స్ రెడీ. టమాట సాస్, గ్రీన్ చట్నీ వీటికి చక్కని జోడీ. □

# అమ్మాయిలకు డబ్బు విలువ తెలిసేలా!



ఈ రోజుల్లో మది తల్లిదండ్రులు పిల్లల ఆనందం కోసం విచ్చలవిడిగా డబ్బు ఖర్చు చేయడం, వారు అడిగినంత కొనివ్వడం. ఫలితంగా వారికి డబ్బు విలువ తెలియకుండా పోయే. అవకాశ ఉంటుంది. ఇది వారి భవిష్యత్తుకు ఏమాత్రం మంచిది కాదు. కాబట్టి, పిల్లలకు చిన్నప్పటి నుంచే డబ్బు తెలిసేలా ఉండాలని నిపుణులు దీనికోసం వాడు చేయగలిగే కొన్ని విధంగా పనులను అప్పగించండి. సరిగా ఇస్తే బహుమతిగా కొంత నగదు ఇవ్వండి. ఒకవేళ పనిలో నాణ్యత లేకపోతే తక్కువ డబ్బు ఇవ్వండి. దీనివల్ల డబ్బులు సులభంగా రావనే విషయం వారికి అర్థమవుతుంది. ఫలితంగా వారు డబ్బుకు విలువివ్వడం మొదలు పెడతారు. ఆ వ్యత్యాసాన్ని తెలియజేయండి.. ఆశక్తి, అవసరానికి మధ్య ఎంతో వ్యత్యాసం ఉంటుంది. అది తెలిస్తే ఎవరైనా తమ ఖర్చులను అదుపులో పెట్టుకోవచ్చంటున్నారు నిపుణులు, తల్లిదండ్రులుగా మీ పిల్లలకు ఇదే విషయాన్ని చెప్పండి. ఇలా చేయడం వల్ల వారు చేసే ఖర్చును వారే అదుపులో పెట్టుకునే అవకాశం ఉంటుంది. దీనికోసం మీ అమ్మాయి ఏదైనా వస్తువు కొనమని అడిగితే అది తప్పనిసరిగా కావాలా? లేకపోయినా పర్లేదా? అని అడిగిన నిర్ణయం తీసుకోండి. ఇదే పద్ధతిని మీ అమ్మాయికి క్రమంగా అలవాటు చేయండి. ఈ ఆలోచించడం వల్ల వారు భవిష్యత్తులో బలమైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోగలుగుతారు.

**చిన్నప్పటి నుంచే...** కొంతమంది అమ్మాయిలు సంపాదించిన తర్వాత షాపింగ్ పేరుతో ఉద్యోగం విపరీతంగా డబ్బులు ఖర్చు చేస్తారు. ఇంకొంతమంది అమ్మాయిలు క్రెడిట్ కార్డులను ఇష్టం వచ్చినట్లు వాడేస్తుంటారు. ఇలాంటి అలవాట్లు అప్పుల ఊబిలోకి దించుతాయి. ఆర్థిక అస్థిరత్వానికి దారితీస్తాయి. కాబట్టి, పొదుపు చేయడం వల్ల కలిగే లాభాలను అమ్మాయిలకు చిన్నప్పటి నుంచే వివరించాలి. పిల్లలకు చిన్నప్పటి నుంచే పొదుపును అలవాటు చేసే కొన్ని రకాల యాప్లు కూడా ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి. అలాంటి వాటి గురించి కూడా వారికి తెలియచేయాలి. అలాగే కాస్త పెద్ద వయసు పిల్లల్ని చిన్న చిన్న పెట్టుబడుల దిశగా కూడా ప్రోత్సహించాలి. □

# మెనోపాజ్‌లో శాకాహారం ?



మోనోపాలిలో ఆహారంలో మార్పు చేయాలంటే.... ఈ జాగ్రత్తలు తీసుకోవాలి

- మాసాహారంలో ప్రొటీన్ పుష్కలం. అది మానేసేటప్పుడు- శాకాహారంలో ప్రొటీన్ వనరులైన సోయామిల్క్ టోఫు.. వంటివి తప్పక చేర్చాలి. అయితే శరీర బరువును బట్టి ప్రొటీన్ అవసరమవు తుంది. మెనోపాజ్ లో ప్రతి కిలోకి దాదాపు ఒక గ్రా. ప్రొటీన్ తీసు కోవాల న్నది మర్చి పోకూ డదు.
- ఒమేగా ఫ్యాటీ ఆమ్లాలు ఉండే గింజల్నీ, నట్స్నీ ఆహారంలో చేర్చాలి. అవిసెలు, చియా, బాదం, వాల్నట్స్.. వంటి వాటివల్ల గుండె పనితీరు బాగుంటుంది. ఇవీ మోతాదులో అంటే 35గ్రా. మించకూడదు.
- ఐరన్, కాల్షియంకోసం పాలకూర, బచ్చలి, ఫోర్టిఫైడ్ సెరియల్స్, పప్పుధాన్యాలు తినాలి. విటమినన-సి ఎక్కువగా ఉన్న పండ్లు తింటే పోషకాల శోషణ మెరుగవుతుంది.
- క్యాబేజీ, కాలీఫ్లవర్, బ్రాకలీలు ఈస్ట్రోజన్ స్థాయుల్ని పడిపోకుండా చేస్తాయి. ఓట్స్, ముడిధాన్యాలు, చిరు ధాన్యాలు, ఆకుకూరల్లోని విటమిన్-బి6, మెగ్నీషియం కూడా ఈ హార్మోన్ శాతాన్ని తగ్గనివ్వవు.
- విటమిన్-బి12 శాకాహారంలో దొరదు. అలాగే కాల్షియం, విటమిన్-డి.. వంటివి కూడా ఆహారం ద్వారా పూర్తిస్థాయిలో అందక పోవచ్చు. కాబట్టి ఇవన్నీ ఫోర్టిఫైడ్ ఫుడ్స్ లేదా సప్లిమెంట్స్ రూపంలో తీసుకో వచ్చు. లేదా కాల్షియం కోసం తక్కువ కొవ్వు ఉన్న డెయిరీ ఉత్పత్తుల్ని తీసుకున్నా మంచిదే. ఆరోగ్యకర మైన ఆహారంతో పాటు వ్యాయమం తప్పని సరి. అప్పుడే కొవ్వు కణాలు ఈస్ట్రోస్ అనే ప్రత్యేక హార్మోన్ను ఉత్పత్తి చేస్తాయి. కాబట్టి ఈ జాగ్రత్తలు తీసే కుంటే మెనోపాజ్ సమస్యల్ని అధిగమించ వచ్చు. □

# నవ యవ్వనంగా ..

**వయసు పైబడు తున్న కొద్దీ ముఖంపై ముడతలు ఏర్పడటం సహజం.** దీనిని తరచుగా తరచుగా బ్యూటీపార్లర్కి వెళతారు. యాంటీ ఏజింగ్ క్రీములు రాయడం, ట్రీట్మెంట్ తీసుకుంటారు. అయితే వీటితో పాటు ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవడం ద్వారా మరింత యవ్వనంగా కనిపించవచ్చు. మరి ' మెరిసి పోవడానికి ఆహారంలో తప్పనిసరిగా భాగం చేసు కోవాల్సిన కొన్ని పదార్థాల గురించి తెలుసుకుందామా..



**ఉసిరి..** ఉసిరిలో విటమిన్ 'సి' అధికంగా లభిస్తుంది. అలాగే చర్మపోషణకు అవసరమైన ఖనిజ పదార్థాలు కూడా ఇందులో పుష్కలంగా లభిస్తాయి. ఇందులోని పోషకాలు రక్తప్రసరణ సక్రమంగా జరిగేలా చూస్తాయి. దీనివల్ల చర్మానికి సరైన పోషణ అందుతుంది. ఫలితంగా చర్మం ముడతలు పడటం తగ్గి యవ్వనంగా కనిపిస్తుంది. ఉసిరిని తినడం వల్ల జుట్టు రాలే సమస్య కూడా తగ్గ ముఖం పడు తుంది.

**సాల్మన్ చేపలు...** సాల్మన్ చేపలో ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు, ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. ఈ ఫ్యాటీ ఆమ్లాలు చర్మంపై పొరలా ఏర్పడి అవి పాడవకుండా చేస్తాయి. అందుకే వారానికోసారి ఈ చేపను ఆహారంగా తీసుకోవాలి. ఫలితంగా చర్మం ఆరోగ్యంగా తయారవు తుంది.



**డ్రైఫ్రూట్స్:** జీడిపప్పు, పిస్తాలాంటులను తినడం ద్వారా ఆన్తరేనిక్ కప్పులు నీటమిల్ మిల్స్ ఆంటిమెట్లు ఆధునిక పుష్కలంగా అభివృద్ధి చెందుతాయి. ఆరోగ్యంగానే కాదు. అందుగానూ తయారవ్వవచ్చు అయితే వీటిని మరి ఎక్కువగా తినడం వల్ల చాపయ్యే కేరోటెంది. అందువల్ల మోశాను మించకనంతా జాగ్రత పడాలి



**వెల్లుల్లి:** వెల్లుల్లిలో ఉండే మందుల గుజులు రక్తాన్ని శుద్ధి చేసి చెడు కొలాలిని బయటకు పంపుతాయి. ఫలితంగా ముఖం మీద వచ్చే ముడతలు తగ్గుముఖం పడతాయి. కొందరిలో బరువు తగ్గడం చర్మం సాగినట్లుగా అవుతుంది. తిరిగి దాన్ని బిగుతుగా మార్చ డంలో వెల్లుల్లిపాత్ర కీలక పాత్ర పోషిస్తుంది. జాతి పండ్లలో నీటి శాతం ఎక్కువ ఉంటుంది అలాగే విటమిన్ఖి కూడా పుష్కలంగా లభిస్తుంది. ఇది చర్మ ఆరోగ్యానికి ఏంటో తోడ్పడుతుంది. కాబట్టి వీటిని రోజూ తింటూ ఉండాలి. రోజూ సరైన మోతాదులో నీళ్లు తాగడం వల్ల చర్మానికి కావాల్సిన తేమ అందుతుంది. □

# వణుకుడు వ్యాధికి ముద్ర

**వణుకుడు వ్యాధి...** దీన్నే పార్కిన్సన్స్ వ్యాధిగానూ పిలుస్తారు. దీన్ని వాయు ముద్రతో తగ్గించుకోవచ్చు. సుఖాసనం లేదా పద్మాసనంలో కూర్చొని వెన్నెముకను నిటారుగా ఉంచాలి. ఆపై చేతుల్ని మోకాళ్లపైన ఉంచి మెల్లగా అరచేతుల్ని పైకి పెట్టి ఉంచండి. ఇప్పుడు చిత్రంలో చూపినట్లుగా చూపుడు వేలిని మడవండి. ఆపై బొటనవేలి సాయంతో చూపుడు వేలిని అదిమి పెట్టండి. ఆపై మిగిలిన మూడు వేళ్లను నిటారుగా ఉంచాలి. ఈ స్థితిలో కళ్ళు గ్రూసుకుని ఊపిరి తీసుకుని ప్రశాంతంగా శ్వాసమీద దృష్టి పెట్టండి. ఇలా 1015 నిమిషాలపాటు సాధన చేయాలి. ఈ ముద్ర కీళ్ల నొప్పుల్నీ, గ్యాస్ట్రిక్ సమస్యల్నీ, పార్కిన్సన్స్ వ్యాధి తగ్గుతుంది. మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నరాలను ఉత్తేజితం చేస్తుంది. చర్మం, గోళ్లు, జుట్టు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. వాత దోషాలను నివారిస్తుంది. ఇది నాడీ వ్యవస్థకూ మంచిది. మెరుగైన ఫలితాల కోసం ఈ ముద్ర వేస్తూనే... యాంటీ ఆక్సిడెంట్లు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి. పండ్లూ, కూరగాయల్లో ఇవి ఎక్కువ, కాబట్టి వీటిని రోజూ తీసుకోండి నీరు ఎక్కువగా తాగాలి. శరీరానికి ప్రొటీన్లు అందేలా చూసుకోండి. గుడ్లు, డ్రైఫ్రూట్స్, బీన్స్ ఆహారంలో భాగమవ్వాలి. నిద్రలేమి, జలుబు, జ్వరం, గుండె సమస్యలున్న వారు డాక్టర్ సలహా మేరకే ఈ ముద్రను వేయండి. □





# గోడపై పెన్సిల్ గీతలా?

పిల్లలు ఇంటిని తేలికగా గుర్తించొచ్చు. అదెలాగంటే... గది గోడల నిండా ఉంటే రంగురంగుల పెన్సిళ్ల గీతలే, ఆ ఇంట్లో చిన్నారులు చెబుతుంటారు. వాళ్లలోని సృజనాత్మకతకు ప్రతీకలుగా కనిపించే ఆ గీతాలు చూడముచ్చటగానూ ఉంటాయి. అయితే ఇల్లంతటినీ శుభ్రపరిచేటప్పుడు ఆ గోడలు కూడా మెరిస్తే బాగుండును అనిపిస్తుంది కదూ..

- రెండు చెంచాల బేకింగ్సోడాకు తగినంత నీటిని కలిపి పేస్టులా కలపాలి. దీన్ని రంగు పెన్సిళ గీతలున్న చోట రుద్ది, ఆపై కాటన్ వస్త్రంతో తుడిస్తే చాలు.
- రెండు చెంచాల బేకింగ్సోడాకు తగినంత నీటిని కలిపి పేస్టులా కలపాలి. దీన్ని రంగు పెన్సిల్ గీతలున్న చోట రుద్ది, ఆపై కాటన్ వస్త్రంతో తుడిస్తే చాలు.
- తెల్లని రంగు టూత్పేస్టును పెన్సిల్ గీతలున్నచోట రాయాలి.తర్వాత బ్రష్తో శుభ్రపరిస్తే చాలు
- గ్లాస్ క్లీనర్, శానిటైజర్ లేదా వెనిగర్లో ముంచిన కాటన్ ప్యాడ్ను గీతాలపై రుద్దినా చాలు. ఆ ప్రాంతమంతా శుభ్రపడుతుంది.
- మయోనైజ్ను ఉపయోగించి కూడా పెన్సిల్ గీతాలను దూరం చేయొచ్చు. చిన్న చెంచాతో మయోనీజ్ను తీసుకుని గీతలున్నచోట రాసి గుండ్రంగా రుద్దాలి. ఆ తర్వాత డిష్వాషింగ్ సోప్ను కరిగించిన నీటిలో ముంచిన వస్త్రంతో తుడిస్తే గీతలు మటుమాయం అవుతాయి.
- కీరదోస ముక్కతో పెన్సిల్ గీతలున్న చోట రుద్ది, ఆ తర్వాత పొడి వస్త్రంతో తుడిస్తే చాలు. గోడ శుభ్రపడుతుంది. అలాగే క్రేయాన్స్ మరకలున్నచోట రబ్బరుతో మృదువుగా రుద్దినా ఫలితం ఉంటుంది. □

17-12-TERA PAGE 8.qxd:17-12-TERA PAGE 8.qxd 1/1/02 6:21 AM Page 1



తెర

# 'యుఐ' ప్రీ రిలీజ్

సూపర్ స్టార్ ఉపేంద్ర మచ్ ఎవైటెడ్ ఫ్యూచరిస్టిక్ ఎక్స్‌ట్రావ గంజా యుఐ ది మూవీతో అలరించ డానికి సిద్ధంగా వున్నారు. లహరి ఫిల్మ్, జి మనోహరన్ వీనస్ ఎంటర్‌టైనర్స్ కెపి శ్రీకాంత్ ఈ చిత్రాన్ని హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. నవీన్ మనో హరన్ సహ నిర్మాత. గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ ఈ చిత్రాన్ని తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నారు. సెన్సేష నల్ ప్రమోషనల్ కంటెంట్‌తో ఈ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసిన ఈ చిత్రం డిసెంబర్ 20న విడుదలకానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. స్టార్ డైరెక్టర్ బుచ్చిబాబు సాన, నిర్మాత ఎస్ కే ఎన్ అతిధులుగా హాజ రైన ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సూపర్ స్టార్ ఉపేంద్ర మాట్లాడుతూ, అంద రికీ నమస్కారం. ముందుగా తెలుగు ఇండస్ట్రీకి కృతజ్ఞతలు. ఇండియానే కాదు.. వరల్డ్ నే షేక్ చేస్తుంది టాలీవుడ్. 1000 కోట్లు, 2000 కోట్లు సినిమాలతో బ్లాక్ బస్టర్ హిట్స్ కొడుతున్నారు. అయినప్పటికీ ఒక చిన్న టాలెంట్ ని చూసి కూడా గొప్పగా ఆదరిస్తున్నారు. దానికి నేనే నిదర్శనం. మీ ప్రేమను చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. బుచ్చిబాబు ఉప్పెన సినిమా చూసి షాక్ అయ్యాను. ఆయన ఫస్ట్ సినిమాల అనిపించలేదు. రామ్ చరణ్‌తో నెక్స్ట్ ఫిల్మ్ చేస్తున్నారు. ఐ విష్ హిం ఆల్ ద వెరీ బెస్ట్. బేబీ సినిమా నాకు చాలా నచ్చింది.అలాంటి ఆలోచన దర్శక నిర్మాతలకు ఎలా వచ్చిందో అని ఆశ్చర్యపోయాను. నిర్మాత ఎస్ కే ఎన్‌కి ఆల్ ది వెరీ బెస్ట్. వారు ఈ వేడుకకు రావడం చాలా ఆనందంగా ఉంది. తెలుగుఆడియన్స్‌కి మనస్పూర్తిగా కృతజ్ఞతలు. నేను 20 ఏళ్ల క్రితం చేసిన సినిమాల్ని ఇంకా గుర్తుపెట్టుకుని నన్ను ఇంత గొప్పగా ఆదరిస్తున్నారు. మీ అందరి ప్రేమ, ప్రోత్సాహంచూస్తుంటే ఇంకా అద్భుతమైన సినిమాలు తీయాలని తపన కలుగు తుంది. ఈ గొప్పతనం అంతా ప్రేక్షకులదే. నిర్మాత కె.పి శ్రీకాంత్‌కి ఈసినిమా ఐడియా చెప్పాను. ఆయన లహరి లాంటి గొప్ప సంస్థని తీసుకొ చ్చారు. ఇలా అందరూ కలిసి ఈ సినిమాని ఒక అద్భుతంగా మార్చారు. ఇది రెగ్యులర్ ఫిల్మ్ లాగా ఉండదు. ఒక కొత్త సినిమాని ఎక్స్పీరియన్స్ చేస్తారు. ఇది ఒక ఇమేజినరీ వరల్డ్ లా ఉంటుంది. మ్యూజిక్ డైరెక్టర్ అజినీస్, ఆర్ డైరెక్టర్ శివ కుమార్, కెమెరామెన్ వేణు, ప్రజ్వల్, ఫైట్ మాస్టర్స్ రవివర్మ థ్రిల్లర్‌మంజు ఇలా అందరూ వచ్చి నా విజన్ కి హెల్ప్ చేశారు. రేష్మ ఎక్స్ట్రార్డినరీగా పెర్ఫార్మ్ చేసింది. తనకి చాలా మంచి ఫ్యూచర్ ఉంటుంది. రాంబాబు అన్ని సాంగ్స్ బ్రహ్మాండంగా రాశారు. పార్థసారథి ఈ సినిమాని ఒక తెలుగు సినిమాలాగే ప్రజెంట్ చేశారు. నేను చూసుకున్నప్పుడు కన్నడ ఒరిజినలా తెలుగు ఒరిజినలా అనే డౌట్ వచ్చింది. నాకు చిరంజీవి ఫ్యామిలీతో 30 ఏళ్లుగా అనుబంధం ఉంది. ఆయనతో ఒక సినిమా చేయాలని వన్ ఇయర్ ట్రావెల య్యాను. అప్పుడే తెలుగు ఇండస్ట్రీ స్పెషాలిటీ అర్థమైంది. ఇక్కడ చాలా కష్టపడి ఎన్నో వెర్షన్స్ రాసి ఒక సీను తీస్తారు. ఇక్కడ చాలా నేర్చుకున్నాను. అల్లు అరవింద్ ఈ సినిమాని తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. అది మాకు చాలా స్పెషల్. యు ఐ సినిమా ఒక మెటఫరికల్‌గా ఉంటుంది. ఇందులో సింబాలిజం ఉంటుంది. ఆడియన్స్ మీద కాన్ఫిడెన్స్‌తో ఈ సినిమాని చేశాను. ఈ సినిమాని మీరందరూ డీకోడ్ చేస్తారు. కల్ట్ అనేది ఆడియన్స్‌లోనే ఉంది.




# 'బచ్చల మల్లి' ట్రైలర్ లాంచ్

హీరో అల్లరి నరేష్ బచ్చల మల్లి మునుపెన్నడూ చూడని రగ్గడ్ అవతార్‌లో కనిపిస్తున్నారు. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగాదేవి దర్శకత్వంలో సామజవరగమన, ఊరు పేరు భైరవకోన వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించిన హాస్య మూవీస్ పతాకంపై రాజేష్ దండా, బాలాజీ గుత్తా నిర్మించిన ఈ రస్టిక్ యాక్షన్ డ్రామా ఈ నెల 20న విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా టీజర్, పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది. నేచురల్ స్టార్ నాని ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు.




బచ్చల మల్లి (అల్లరి నరేష్) వర్షంలో అపస్మారక స్థితిలో పడివున్న సీన్ తో ట్రైలర్ ఆసక్తికరంగా ఓపెన్ అయ్యింది. రావు రమేష్ పోషించిన పోలీసు అధికారి పాత్ర బచ్చల మల్లి నిరక్ష్య ప్రవర్తనను హైలైట్ చేసే కీలకమైన సంఘటనలను వివరిస్తాడు ఒకటి సత్యవరం జాతరలో జనంతో అతని హింసాత్మక ఘర్షణ, మరొకటి అతను వేశ్య కోసం పోలీసులపై దాడి చేయడం. అతని ఫెరోషియస్ గతం ఉన్నప్పటికీ, ఒక అమ్మాయి అతని జీవితంలోకి ప్రవేశించడంతో మార్పుకు దారితీస్తుంది. అయితే వీరి బంధాన్ని ఆమె తండ్రి వ్యతిరేకిస్తున్నాడు. ఏదో త్రెట్ చూడటంతో ట్రైలర్ ఎక్సయిటింగ్ ముగుస్తుంది. ఈ ట్రైలర్ ప్రేక్షకులను కట్టి పడేస్తుంది. సినిమాపై చాలా క్యురియాసిటీని పెంచింది. అల్లరి నరేష్ బోల్డ్, రగ్గడ్ మొండి పట్టుదల గల పాత్రలో ఆరద గొట్టారు. ఈ పాత్ర కోసం పూర్తి మేకోవర్అయ్యారు. పవర్ ఫుల్ పెర్ఫామెన్స్ ఇచ్చారు. అమృత అయ్యర్ ప్రేమికురాలిగా అద్భుతంగా కనిపించింది. ఈ ట్రైలర్‌లో రోహిణి, రావు రమేష్, అచ్యుత్ కుమార్, బలగం జయరామ్, హరి తేజ, ప్రవీణ్, వైవా హర్షతో సహా ఇతర ప్రముఖ నటీనటులు కూడా ఉన్నారు. సుబ్బు మంగాదేవి ఇంటెన్స్ కథను తీసుకుని, గొప్ప ఎంగేజ్‌మెంట్ తో ప్రజెంట్ చేశారు. కథనం ప్రారంభం నుండి ముగింపు వరకు కట్టిపడేస్తుంది. రిచర్డ్ ఎం నాథన్ సినిమాటోగ్రఫీ, విశాల్ చంద్రశేఖర్ బీజీఎం అద్భుతంగా వున్నాయి. హాస్య మూవీస్ హై ప్రొడక్షన్ వాల్యూస్ ట్రైలర్‌లో స్పష్టంగా కనిపిస్తాయి. చోటా కె. ప్రసాద్ ఎడిటింగ్ షార్ప్‌గా వుంది. సుబ్బు మంగదేవి కథ, సంభాషణలు రాశారు, విప్పర్తి మధు స్క్రీన్‌ప్లేను నిర్వహించగా, అదనపు స్క్రీన్‌ప్లేకి విశ్వనేత్ర సహకారం అందించారు. టీజర్ భారీ అంచనాలను సృష్టించగా, ట్రైలర్ ఆ అంచనాలను మరింత ఎత్తుకు తీసుకెళ్లింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈ సినిమా టీజర్ చూసి నరేష్‌కి ఫోన్ చేశాను. ఈ సినిమా కోసం ఏదైనా చేయాలనే ఉందని చెప్పాను. సినిమా ఖచ్చితంగా హిట్ అయిపోయింది, అది బ్లాక్ బస్టరా, ఏ రేంజ్ అనేది టైం డిసైడ్ చేస్తుందని చెప్పాను. నాకు నేనుగా ఈవెంట్‌కి వచ్చాను. ఈ సినిమా ట్రైలర్ లాంచ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. నరేష్ హిట్ కొడతాడనే నమ్మకం ఆడియన్స్‌లో కూడా వచ్చేసింది. సుబ్బు నాఫేవరెట్ అసిస్టెంట్ డైరెక్టర్. మజ్ను సినిమా చేస్తున్నప్పుడు తను నా వన్ మేన్ ఆర్మీ. ఏ అవసరం ఉన్నా తననే అడిగేవాణ్ణి. ఆ సినిమా సక్సెస్‌లో సగం క్రెడిట్ తనది కూడా. అప్పుడే తను డైరెక్ట్ అయిపోతాడని చెప్పాను. తన జర్నీ చూసినప్పుడు చాలా ఆనందంగా ఉంది. బచ్చలమల్లి చూసినప్పుడు సుబ్బుకి తన బలం దొరికిందని అనిపించింది.

# యువి క్రియేషన్స్‌లో 'ఘాటి'

క్వీన్ అనుష్క శెట్టి, క్రిష్ జాగర్ల మూడి దర్శకత్వం వహించిన మోస్ట్ అవైటెడ్ మూవీ ఖిఘాటిఖి గ్లింప్స్‌లో ఇంటెన్స్ వైలెంట్ క్యారెక్టర్ లో అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇది పాన్‌ఇండియా సంచల నం బాహుబలి తర్వాత, అనుష్క నుంచి ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న మరో పాన్‌ఇండియా మూవీ. యువి క్రియేషన్స్ సమర్పణ లో రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మిస్తున్నారు. వేదం బ్లాక్ బస్టర్ విజయం తర్వాత అనుష్క,క్రిష్‌ల కలయికలో వస్తున్న రెండవ చిత్రం ఘాటి, ఇది గీజు క్రియేషన్స్‌తో కలిసి అనుష్క నాల్గవ సినిమా. గ్లింప్స్‌తో క్యురియాసిటీని క్రియేట్ చేసిన తర్వాత, మేకర్స్ ఇప్పుడు విడుదల తేదీని అనౌన్స్ చేశారు ఏప్రిల్ 18న ఈ చిత్రం వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. సమ్మర్ రిలీజ్‌కి పర్ఫెక్ట్ టైం. ఈ అనౌన్స్మెంట్ క్రిష్, అనుష్క, ఫిల్మ్ మేకర్స్‌తో కూడిన ఫన్ వీడియో ద్వారా వచ్చింది. పాన్‌ఇండియా మూవీ కోసం సమ్మర్ రిలీజ్ సరైన సీజన్. విడుదల తేదీ పోస్టర్‌లో అనుష్క చీర కట్టుకుని టెర్రిఫిక్ లుక్‌లో కనిపించింది. చేతిలో తుపాకీతో కొండపై నిలబడి, ఆమె శరీరం అంతటా చెల్లాచెదురుగా ఉన్న రక్తపు గుర్తులతో, ఇంటెన్స్ లుక్‌ని ప్రజెంట్ చేస్తోంది. విక్టిమ్, క్రిమినల్, లెజెండ్ అనే ట్యాగ్‌లైన్‌త ఘాటీ అద్భుతమైన కథనాన్ని, మానవత్వం, మనుగడ , ముక్తికి హామీ ఇస్తుంది. క్రిష్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం విసెరల్, యాక్షన్‌ప్యాక్డ్ ఎక్స్ పీరియన్స్ అందించనుంది. ఈ చిత్రానికి టాప్ టెక్నికల్‌టీమ్ పని చేస్తున్నారు. మనోజ్ రెడ్డి కాటసాని సినిమాటోగ్రఫీని అందిస్తుండగా, నాగవెల్లి విద్యాసాగర్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రానికి తోట తరణి ఆర్ట్ డైరెక్టర్ కాగా, చాణక్య రెడ్డి తూరుపు ఎడిటర్. చింతకింది శ్రీనివాసరావు కథ అందించగా, సాయిమాధవ్ బుర్రా మాటలు రాశారు.ఈ చిత్రం హై బడ్జెట్‌తో, అత్యున్నత స్థాయి సాంకేతిక ప్రమాణాలతో భారీ స్థాయిలో రూపొందుతోంది.



# 'ప్రణయ గోదారి' దర్శకుడు విఘ్నేశ్ సక్సెస్ మీట్

సదన్ హీరోగా, ప్రియాంక ప్రసాద్ హీరోయిన్‌గా తెరకెక్కిన ప్రణయ గోదారి చిత్రం డిసెంబర్ 13న రిలీజ్ అయింది. పిఎల్ విఘ్నేష్ దర్శకత్వంలో రూపొందిన ప్రణయ గోదారి మూవీని పిఎల్‌వి క్రియేషన్స్‌పై పారమళ్ళ లింగయ్య నిర్మించారు. ఈ సినిమాకు ఆడియెన్స్ నుంచి మంచి ఆదరణ దక్కింది. చిత్రాన్ని ఇంతలా ఆదరిస్తున్న ఆడియెన్స్‌కు, మీడియాకు థాంక్స్ చెప్పేందుకు ప్రణయగోదారి టీం సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్య క్రమంలో దర్శకుడు విఘ్నేశ్ మాట్లాడుతూ, చిన్న చిత్రమైనా పెద్ద హిట్ అందించిన ఆడియెన్స్, మీడియాకి థాంక్స్. సినిమా చూసిన ప్రతీ ఒక్కరూ టీంను అభినందించారు. విజువల్స్, పాటలు ఇలా ప్రతీదాని గురించి మాట్లాడారు. కొత్త టీం అయినా చాలా బాగా చేశారని మెచ్చుకున్నారు. ఆడి యెన్స్ ఫీడ్ బ్యాక్ విని మాకు చాలా ఆనందమేసింది. ప్రేక్షకులు బాగానే ఉందని అన్నారు. కానీ మీడియా వారు ఎలాంటి రివ్యూలుఇస్తారో అని అనుకున్నాం. మీడియా కూడా మా మూవీని మెచ్చు కుంది. ఇంతపెద్ద విజయాన్ని అందించిన ప్రతీఒక్కరికీ థాంక్స్ అని అన్నారు. హీరోయిన్ ప్రియాంక ప్రసాద్ మాట్లాడుతూ, మా సినిమాను అందరూ మెచ్చుకుంటున్నారు. నా పాత్రకు మంచి రెస్పాన్స్ వస్తోంది. అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. నాకు ఇంత మంచి ఛాన్స్ ఇచ్చిన దర్శక, నిర్మాతల కు థాంక్స్. సదన్‌సెట్‌లో మా అందరినీ నవ్విస్తూ ఉంటారు. సాయి కుమార్‌తో పని చేయడం ఆనందంగా ఉంది. మా సినిమాకు ఇంతప్రేమను ఇస్తున్న ఆడియెన్స్‌కు థాంక్స్ అని అన్నారు. సంగీత దర్శకుడు మార్కండేయ మాట్లాడుతూ, మా ఈ చిన్న ప్రయత్నాన్ని అందరూ ఆదరిస్తున్నారు. మా సినిమా జనాల్లోకి తీసుకెళ్లడంలో మీడియా ముఖ్య పాత్రను పోషించింది. నేను ఇచ్చిన పాటలను అందరూ ఎంజాయ్ చేస్తున్నారు. మా సినిమాను ఇంత బాగా ఆదరిస్తున్న ఆడియెన్స్‌కు థాంక్స్ అని అన్నారు. నటుడు సునీల్ రావినూతల మాట్లాడుతూ, మా సినిమాకు అన్ని చోట్లా పాజిటివ్ టాక్‌వచ్చింది. చాలారోజుల తరువాత అందమైన ప్రేమ కథా చిత్రాన్ని చూశామని అంటున్నారు. కథకు తగ్గ విజువల్స్, పాటలు ఉన్నాయని అన్నారు. మార్కండేయ పాటల్ని అందరూ మెచ్చుకుం టున్నారు. మాచిత్రానికి ఇంత మంచి విజయాన్ని ఇచ్చిన ఆడియెన్స్‌కు థాంక్స్.




# డాన్ పిక్చర్స్‌లో శివకార్తికేయన్

ట్యాలెంటెడ్ హీరో శివకార్తికేయన్ తన మైల్ స్టోన్ 25వ మూవీ కోసం నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ సుధా కొంగరతో కొలాబరేట్ అవుతున్నారు. ఈ హైలీ యాంటిసిపేటెడ్ మూవీలో జయం రవి, అథర్వ, శ్రీలీల కీ రోల్స్ పోషించనున్నారు. ఈ చిత్రాన్ని డాన్ పిక్చర్స్ బ్యానర్ పై ఆకాష్ బాస్కరన్ గ్రాండ్‌గా నిర్మించనున్నారు. ఈ మచ్ అవైటెడ్ మూవీని మేకర్స్ తాజాగా అనౌన్స్ చేశారు. ఈ సందర్భంగా నిర్మాత ఆకాష్ బాస్కరన్ మాట్లా డుతూ, మా ప్రొడక్షన్ నం.2 చిత్రాన్ని తన అసాధారణ నటనతో ప్రేక్షకుల హృదయాల్లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ప్రతిభావంతుడైన హీరో శివకార్తికేయన్‌తో గ్రాండ్‌గా నిర్మిస్తునందుకు ఆనందంగా వుంది. శివకార్తికేయన్ 25వ చిత్రాన్ని నిర్మించడం మాకు గొప్ప సంతోషాన్ని ఇస్తోంది. ఈ మైల్ స్టోన్ ప్రాజెక్ట్ జాతీయ అవార్డు విన్నర్ డైరెక్టర్ సుధా కొంగర దర్శకత్వం వహిస్తున్నారు. ఇది అత్యంత భారీ అంచనాల చిత్రాలలో ఒకటిగా నిలుస్తోంది. అసాధారణమైన కథలను ఎంచుకునే నటులు జయం రవి, అథర్వ, శ్రీలీల ఈ ప్రాజెక్ట్‌లో చేతులు కలపడం మాకు సంతోషంగా ఉంది. ప్రతిష్టాత్మకగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి రవి కె. చంద్రన్ సినిమాటోగ్రఫర్‌గా వ్యవహరిస్తుండగా, సెన్సేషనల్ కంపోజర్ జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం సమకూర్చనున్నారు. ఇది బి.జు. ప్రకాష్‌కి 100వ సినిమా కావడం మరింత ప్రత్యేకం. థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ అందిస్తుందని మీకు హామీ ఇస్తున్నాము అన్నారు. నటీనటులు: శివకార్తికేయన్, జయం రవి, అథర్వ, శ్రీలీల, రచన, దర్శకత్వం: సుధా కొంగర, నిర్మాత: ఆకాష్ బాస్కరన్, బ్యానర్: డాన్ పిక్చర్స్, సంగీతం: జీవి ప్రకాష్ కుమార్, డీవోపీ: రవి కె. చంద్రన్ పీఆర్వో: వంశీ శేఖర్.





నయన తార నయా లుక్

# అందరికి నచ్చే మూవీ 'విడుదల-2'

విజయ్ సేతుపతి, వెట్రీమారన్ కల యికలో రూపొందిన విడుదల 1 చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్‌గా విజయ్‌సేతుపతి, వెట్రీమారన్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం విడుదల2. డిసెంబరు 20న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రముఖ నిర్మాత, శ్రీ వేధాక్షర మూవీస్ అధినేత చింతపల్లి రామారావు. ఈ చిత్ర తెలుగు హక్కులను దక్కించుకున్నారు కాగా ఈ చిత్రం ప్రమోషన్స్‌ల్లో భాగంగా హీరో విజయ్ సేతుపతి, హీరోయిన్ మంజు వారియర్ ఆదివారం హైదరాబాద్‌కు విచ్చేశారు. ఈ సందర్భంగా చిత్రం యూనిట్ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా హీరో విజయ్ సేతుపతి మాట్లాడుతూ, విడుదల2 సినిమాలో నటించడం ఎంతో గర్వంగా ఉంది. తెలుగు ప్రేక్షకులకు ఇచ్చే సపోర్ట్ ఎంతో గొప్పగా ఉంటుంది. ఇటీవల నా మహారాజా చిత్రాన్ని సూపర్‌హిట్ చేశారు. ఆ కోవలోనే విడుదల2 కూడా మిమ్ములను ఎంతగానో అలరిస్తుందనే నమ్మకం వుంది. ఇళయరాజా సంగీతం ఈ చిత్రానికి బాగా ప్లస్ అవుతుంది. అందరూ ఈ చిత్రాన్ని థియేటర్‌లో ఎక్స్‌పీరియన్స్ చేయాలి. అందరిని ఎంతో సంతృప్తి పరిచే చిత్రమిది అన్నారు. నిర్మాత రామారావు మాట్లాడుతూ, విడుదల2 ప్రమోషన్స్ కోసం వచ్చిన నట దళపతి విజయ్‌సేతుపతి, సహజ నటి మంజు వారియర్‌కు నా ధన్యవాదాలు. భారతదేశంలోని హీరోలందరూ వెట్రీమారన్ దర్శకత్వంలో నటించాలని కోరుకుంటారు. అలాంటి దర్శకుడు, విజయ్ సేతుపతి కలయికలో రాబోతున్న ఈ సినిమా ఎలా ఉంటుందో.. మిమ్ములను ఎలాంటి ప్రపంచంలోకి తీసుకవెళుతుందో డిసెంబరు 20న థియేటర్స్‌లో చూడబోతున్నారు. అందరూ ఇది తమిళ సినిమా అనుకుంటున్నారు. కానీ ఇది తెలుగు నెటివిటికి దగ్గరగా వున్న సినిమా. మన తెలుగు నాట జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా, తెలుగు నాట ఉన్న సమస్యలను బేస్ చేసుకుని వెట్రీమారన్ తీసిన సినిమా ఇది. ఈ చిత్రానికి ఇళయారాజా గారు ఆయన సంగీతంతో ప్రాణం పోశారు. పీటర్ హెయిన్ ఫైట్స్ ఈ చిత్రానికి హైలైట్‌గా ఉంటాయి. ఇప్పటి వరకు ఇండియన్ స్క్రీన్‌పై చూడని పోరాట ఘట్టాలు ఈ చిత్రంలో ఉంటాయి. ఈ చిత్రం 257 రోజులు షూటింగ్ జరిగితే ఈ చిత్రం కోసం 127 రోజులు విజయ్ సేతుపతి షూట్ చేశారు. ఈ చిత్రం తెలుగు, తమిళ భాషల్లో సంచలన విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందిఅన్నారు. మంజు వారియర్ మాట్లా డుతూ, ఈ చిత్రం ప్రమోషన్‌లో పాల్గొనటంహ్యాపీగా ఉంది. ఈ సినిమా నా కెరీర్‌లో ఎంతో ప్రత్యేకమైనది. గతంలో అసురన్ సినిమాకు వెట్రీమారన్ దర్శకత్వంలో పని చేశారు.



# బంగారు బాబు కొడుకు నిశ్చితార్థం

తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఎన్నెన్నో ప్రతిష్టాత్మక చిత్రాలకు ఫైనాన్స్ చేసిన ప్రముఖ ఫిలిం ఫైనాన్సర్, ఆర్ సెక్యూర్డ్ ఫైనాన్స్ అధినేత బంగారు బాబు (ఈ.వి. రాజారెడ్డి) చిన్న కుమారుడు క్రాంతి రెడ్డి నిశ్చితార్థం ప్రముఖ పారిశ్రామికవేత్త సీతా రామిరెడ్డి రామ సీత దంపతుల కుమార్తె శిరీషతో హోటల్ తాజ్ కృష్ణలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పలువురు రాజకీయ, సినీ, వ్యాపార, ప్రముఖులు విచ్చేసి నూతన వధూవరులకు అభినందనలు తెలియజేశారు. తెలుగు చిత్ర పరిశ్రమలోని ప్రముఖ నిర్మాతలు, దర్శకులు అందరి తోటి విశేషమైన అనుబంధం కలిగిన బంగారు బాబు.. కుమారుని నిశ్చితార్థ మహోత్స వానికి చలనచిత్ర ప్రముఖు లందరూ తరలి రావడం విశేషం. ఈ కార్య క్రమానికి ప్రముఖ నిర్మాతలు కె. ఎస్.రామారావు, సి.కళ్యాణ్, శ్యాం ప్రసాద్ రెడ్డి, పోకూరి బాబురావు, సునీల్ నారంగ్, కె.అచ్చిరెడ్డి, జెమినీ కిరణ్, సాహు గార్లపాటి, డాక్టర్ కే. వెంకటేశ్వర రావు, మైత్రి మూవీ మేకర్స్ అధినేతలు రవి, ఎర్నేని నవీన్, డి.వి.వి. దానయ్య, బెల్లంకొండ సురేష్, కె రాధా మోహన్, సితార ఎంటర్టైన్మెంట్స్ వంశీ, యు వి క్రియేషన్స్ విక్కీ, ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ పి.డి. ప్రసాద్, లగడపాటి శ్రీధర్, ఆంధ్రజ్యోతి ఎం.డి.రాధాకృష్ణ, గోపిఆచంట, ప్రముఖనటులు చక్రపాణి, వడ్డే నవీన్, కిరణ్ అబ్బవరం, నవభారత్ బాలాజీ , మాగంటి సుధాకర్, ప్రముఖ దర్శకులు రేలంగి నరసింహారావు, ఎస్వీ కృష్ణారెడ్డి, మెహర్ రమేష్, సంపత్ నంది తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అత్యంతవైభవంగా జరిగిన ఈ వేడుకకు ఇంతమంది సినీ ప్రముఖులు హాజరు కావటం చలనచిత్ర పరిశ్రమలో ఫైనాన్సర్‌గా బంగారు బాబుకు ఉన్న గుర్తింపు, గౌరవాలకు నిదర్శనం అని విచ్చేసిన ప్రముఖులందరూ అభినందించారు.



# 'ఫియర్' సక్సెస్ మీట్

హీరోయిన్ వేదిక లీడ్ రోల్‌లో నటించిన సినిమా ఫియర్. ఈ సినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్‌పై ప్రొడ్యూసర్స్ డా.వంకి పెంచలయ్య, ఏఆర్ అభి నిర్మించారు. సుజాత రెడ్డి కోప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథతో దర్శకురాలు డా.హరిత గోగినేని ఫియర్ మూవీని రూపొందించారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్‌లో కనిపించారు. ఫియర్ సినిమా విడుదలకు ముందే వివిధ అంతర్జాతీయ ప్రతిష్టాత్మక ఫిలిం ఫెస్టివల్స్‌లో 70కి పైగా అవార్డ్స్‌లను గెల్చుకుని కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వచ్చిన ఈ సినిమా రిలీజైన అన్ని సెంటర్స్‌లో సూపర్ హిట్ టాక్‌తో రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో ఫియర్ సినిమా సక్సెస్ మీట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సినిమాటోగ్రాఫర్ ఐ ఆంద్రూ మాట్లాడుతూ, హరిత స్క్రీన్‌ప్లే బేస్డ్‌గా ఫియర్ సినిమాను రూపొందించారు. ఆమె కథ నెరేట్ చేసి డిస్కషన్స్ చేసేప్పుడే ఈ చిత్రానికి అవార్డ్స్ వస్తాయని అంచనా వేశాను. ఫియర్‌లో మంచి స్క్రీన్ ప్లే ఉందని, ఇటీవల తెలుగు సినిమాల్లో ఇలాంటి స్క్రీన్ ప్లేతో సినిమా రాలేదని ప్రశంసలు రివ్యూస్‌లో కూడా వచ్చాయి. సస్పెన్స్ థ్రిల్లర్ కథలో ఓ మెసేజ్ కూడా చెప్పారు హరిత మా మూవీని ఆదరిస్తున్న ప్రేక్షకులకు థ్యాంక్స్ అన్నారు. నటుడు అప్పాజీ అంబరీష్ మాట్లాడుతూ, ఫియర్ సినిమా మంచి సైకలాజికల్ థ్రిల్లర్ అనే పేరొచ్చింది. ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ వస్తోంది. మీడియా మిత్రులు మా సినిమా ప్రమోషన్‌కు బాగా సపోర్ట్ చేశారు. ప్రేక్షకుల దగ్గరకు మా సినిమాను తీసుకెళ్లారు. హరిత, అభి మమ్మల్ని సొంత మనుషుల్లా చూసుకున్నారు. ఈ చిత్రంలో హీరోయిన్ వేదికకు తాత పాత్రలో నటించాను. అన్ని వర్గాల ప్రేక్షకులకు మా ఫియర్ సినిమా నచ్చడం సంతోషంగా ఉంది అన్నారు. నటుడు షానీ మాట్లాడుతూ, ఫియర్ సినిమాలో బూచోడు క్యారెక్టర్ చేశాను. ఆ క్యారెక్టర్‌కు నేను బాగా సెట్ అవుతానని హరిత నన్ను సెలెక్ట్ చేసుకున్నారు. ఈ అవకాశం ఇచ్చిన హరిత, అభికి థ్యాంక్స్ అన్నారు. ప్రొడ్యూసర్ ఏఆర్ అభి మాట్లాడుతూ, ఫియర్ సినిమాను సక్సెస్ చేసిన ఆడియెన్స్‌కు థ్యాంక్స్. 14న కంఫర్ట్‌గా రిలీజ్ చేసేందుకు రెడీ అయ్యాం. అయితే 13వ తేదీన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కి జరిగిన విషయంలో మేము ఆయన అభిమానులుగా, ఇండస్ట్రీకి చెంది న వారుగా చాలా బాధపడ్డాం. ఆయన విషయంలో ఏదైన దురదృష్టకరమైనది జరిగితే సినిమా రిలీజ్ కూడా పోస్ట్ పోన్ చేయాలని అనుకున్నాం. అయితే అదృష్ట వశాత్తూ అల్లు అర్జున్ బెయిల్‌పై బయటకు వచ్చారు. డిస్ట్రిబ్యూటర్స్ ఫోన్ చేసి మంచి ఫీడ్‌బ్యాక్ ఇస్తున్నారు. 150 థియేటర్స్‌లో సినిమాను రిలీజ్ చేశాం. మేము రిలీజ్ చేసిన ప్రతి సెంటర్‌లో సినిమా స్క్రీనింగ్ అవుతోంది. కలెక్షన్స్, ప్రేక్షకుల స్పందన బాగున్నాయి. ముఖ్యంగా మా డైరెక్టర్ హరిత గురించి చెప్పాలి. ఆమె ఈ సినిమాను ఎంతో క్రియేటివ్‌గా తెర కెక్కించిన విధానం చూసి ఆశ్చర్యపోయాను. నా వైఫ్ హరితలో ఇంత ప్రతిభ ఉందా అనిపించింది. డైరెక్టర్‌గా ఆమె నాకు హిట్ సినిమా ఇచ్చినందుకు థ్యాంక్స్ చెబుతున్నా.






### మహిళల తొలి టి20లో.. విండీస్‌పై

# భారత్ గ్రాండ్ విక్టరీ

### 49 పరుగుల తేడాతో శుభారంభం




**ఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరుగుతున్న మహిళల టీ20 సిరీస్‌లో భారత మహిళల జట్టు శుభారంభం చేసింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ముంబయి వేదికగా జరిగిన తొలి టీ20లో టీమ్‌ఇండియా 49 పరుగుల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. భారత్ నిర్దేశించిన 196 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో విండీస్ ఓవర్లన్నీ ఆడి 7వికెట్లు నష్టానికి 146 పరుగుల స్కోర్‌కే పరిమితమైంది. డియాంద్రా డాటిన్ 28 బంతుల్లో 52 పరుగులు,4 ఫోర్లు, 3 సిక్సలతో దూకుడుగా ఆడింది. క్వీనా జోసెఫ్ 33 బంతు ల్లో 49 పరుగులు, 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో కూడా రాణించినా, మిగతా ప్లేయర్ల నుంచి సహకారం లభించలేదు. టీమ్‌ఇండియా బౌలర్లలో టిటాస్ సాధు 3 వికెట్లు, దీప్తి శర్మ 2 వికెట్లు, రాధా యాదవ్ 2 వికెట్లు పడగొట్టారు. సూపర్ హాఫ్ సెంచరీ 73 పరుగులు తో అదరగొట్టిన జెమీమాకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 195 పరుగులు చేసింది. ఓపెనర్ స్మృతి మంధాన 33 బంతుల్లో 54 పరుగులు, 7 ఫోర్లు, 2 సిక్సులతో అర్ధ సెంచరీ చేసి సూపర్ ఫామ్‌ని కొనసాగిస్తూ హాఫ్ సెంచరీ సాధించింది. వన్‌డౌన్ బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ 35 బంతుల్లో73 పరుగులు, 9ఫోర్లు, 2సిక్స్‌లుచేసి అర్ధసెంచరీతో రఫ్ఫాడించింది. ఉమా ఛెత్రి 24, రిచా ఘోష్ 20, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ 13 పరుగులు చేశారు. విండీస్ బౌలర్లలో కరిష్మా 2, డియాంద్రా డాటిన్ ఒక వికెట్ పడగొట్టారు. తాజా విజయంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఇరుజట్ల మధ్య 17న రెండో టీ20 జరగనుంది. ఈ మ్యాచ్‌కు కూడా నవీ ముంబయి డీవై పాటిల్ స్టేడియం వేదిక కానుంది.

## ప్రొ కబడ్డీ లీగ్‌లో.. తమిళ్ తలైవాస్ ప్లే ఆఫ్స్ నుండి ఔట్

### జైపూర్ పింక్ పాంథర్స్ చేతిలో పరాజయం

**ఢిల్లీ:** ప్రొకబడ్డీలీగ్ (పీకేఎల్)-2024 సీజను 11లో తమిళ్ తలైవాస్ జట్టు ప్లే ఆఫ్స్ రేసు నుంచి వైదొలగింది. ఈ సీజన్లో వరుస పరాజయాలతో సతమతమవుతున్న తలైవాస్, పూణేలో జరిగిన మరో మ్యాచ్లో 27-34 పాయింట్ల తేడాతో జైపూర్ పింక్ పాంథర్స్ చేతిలో ఓటమిపాలైంది. తమిళ్ తలైవాస్ తరఫున హిమాన్షు, నితీశ్ కుమార్ చెరో 7 పాయింట్లతో రాణించగా, పింక్ పాంథర్స్ తరఫున అర్జున్ దేశ్వాల్, నీరజ్ నర్వాల్ చెరో 6 పాయింట్లు సాధించారు. ఓవరాల్‌గా ఈ మ్యాచ్‌లో పింక్ పాంథర్స్ 13



రెయిడ్ పాయింట్లు సాధించగా, తలైవాస్ 7 రెయిడ్ పాయింట్లకే పరిమితమై పరాజయాన్ని మూటగట్టుకుంది. తాజా సీజన్లో 19 మ్యాచ్‌లు ఆడిన తలైవాస్ 6 విజయాలు, 12 పరాజయాలు, ఒక టైతో 40 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో తొమ్మిదో స్థానానికి పరిమితమైంది. కాగా ప్రొ కబడ్డీ లీగ్ ముగింపు దశకు చేరుకుంటుండగా, మిగిలిన అన్నీ మ్యాచ్‌ల్లో గెలిచినా తలైవాస్ ప్లే ఆఫ్స్‌కు చేరే అవకాశం లేదు.

ఇక జైపూర్ పింక్ పాంథర్స్ 19 మ్యాచ్‌లు ఆడగా, వాటిలో 10 విజయాలు, 7 పరాజయాలు, 2 టైలతో 59 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టిక ఆరో స్థానంలో కొనసాగుతోంది. కాగా మరో మ్యాచ్‌లో యూపీ యోధాస్ 30-27 పాయింట్ల తేడాతో యూ ముంబాపై విజయం సాధించింది. ఈ సీజన్లో 19 మ్యాచ్‌లు ఆడినయూపీ యోధాస్ 10విజయాలు, 6పరాజయాలు, 3 టైలతో 64 పాయింట్లు ఖాతాలో వేసుకుని పట్టికలో 3వ స్థానానికి ఎగబాకింది.






# కష్టాల్లో టీమిండియా

### చెత్త షాట్లతో వికెట్లు ఔట్.. సత్తా చూపిన ఆస్ట్రేలియా

### తొలి ఇన్నింగ్స్ 445 పరుగులకు ఆలౌట్

**ఢిల్లీ:** బ్రిస్బేన్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో టెస్ట్‌లో టీమిండియా కష్టాల్లో కూరుకుపోయింది. పలు మార్లు వర్షం అంతరాయం కలిగించడంతో మూడో రోజు సోమవారం కేవలం 33 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైంది. ఇందులో మెజార్టీ ఓవర్లు ఆస్ట్రేలియానే ఎదుర్కొంది. టీమిండియా కేవలం 17 ఓవర్లు మాత్రమే ఆడింది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్ స్కోర్ 4 వికెట్లు నష్టానికి 51 పరుగులుగా ఉంది. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ స్కోరుకు టీమిండియా ఇంకా 394 పరుగులు వెనుకపడి ఉంది. రోహిత్ శర్మ (0), కేఎల్ రాహుల్ 33 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. భారత ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ 4 పరుగులు, శుభ్మన్ గిల్ ఒక పరుగు, విరాట్ కోహ్లి 3 పరుగులు, రిషబ్ పంత్ 9 పరుగలుతో పేలవ ప్రదర్శన చేసి దారుణంగా విఫలమయ్యారు. భారత బ్యాటర్లం తా చెత్త షాట్లు ఆడి వికెట్లు పారేసుకున్నారు. స్టార్క్ (2/25), హాజిల్వుడ్ (1/17), కమిన్స్ (1/7) అద్భుతంగా బౌలింగ్ చేశారు. ఇక గబ్బా టెస్టులో భారత్‌తో జరుగుతున్న తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా జట్టు భారీ స్కోర్ చేసింది. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 445 పరుగులకు ఆలౌట్ అయింది. అలెక్స్ కారీ తన హాఫ్ సెంచరీ పూర్తి చేసి పెవిలియన్ చేరాడు. భారత బౌలర్లలో బుమ్రా 6 వికెట్లు, సిరాజ్ 2, ఆకాష్ దీప్, నితీష్ కుమార్ రెడ్డి తలో వికెట్ పడగొట్టారు. అంతకుముందు, ఆస్ట్రేలియా జట్టు నిన్నటి స్కోరు 405/7తో మూడో రోజును మొదలుపెట్టింది. 423 పరుగుల స్కోరు వద్ద మిచెల్ స్టార్క్ రూపంలో జట్టుకు ఎనిమిదో దెబ్బ తగిలింది. స్టార్క్ 30 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్ సాయంతో 18 పరుగులు చేశాడు. అద్భుతమైన బంతితో జస్ప్రీత్ బుమ్రా క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆ తర్వాత నాథన్ లియోన్, అలెక్స్ కారీ మధ్య మరో కీలక భాగస్వామ్యం ఏర్పడింది. ఈ సమయంలో నాథన్ లియాన్ కేవలం రెండు పరుగులు మాత్రమే చేశాడు. అయితే అలెక్స్ కారీ చాలా దూకుడుగా కనిపించాడు. అలెక్స్ కారీ 88 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 70 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అతని బలమైన ఇన్నింగ్స్‌తో ఆస్ట్రేలియా జట్టు 450 పరుగులకు చేరువైంది. శుభ్‌మన్ గిల్‌కి క్యాచ్‌ని అందుకోవడం ద్వారా ఆకాశ్ దీప్ తన తొలి వికెట్‌ను తీసుకున్నాడు. 445 పరుగుల స్కోరు వద్ద నాథన్ లియాన్, అలెక్స్ కారీల వికెట్లు కూలడంతో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ ముగిసింది.

### మహిళల టి20లో.. భారత్ చేతిలో

# పాక్ ఓటమి

### తొమ్మిది వికెట్ల తేడాతో చిత్తు

**ఢిల్లీ:** మహిళల టీ20లో భారత్ చేతిలో పాకిస్థాన్ పరాభం చవిచూసింది. జూనియర్ ఆసియా కప్ అండర్-19 మహిళల టీ20 క్రికెట్ టోర్నమెంట్‌లో భారత్ శుభారంభం చేసింది. గ్రూప్ ఎలో భాగంగా కౌలాలాంపూర్ వేదికగా భారత జట్టు పాకిస్థాన్‌తో తలపడింది. అద్భుత ఆట తీరుతో చిరకాల ప్రత్యర్థిని ఏకంగా తొమ్మిది వికెట్ల తేడాతో చిత్తుగా ఓడించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్థాన్ తొలుత బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 67 పరుగులు చేసింది. కోమల్ ఖాన్ 4 ఫోర్లుతో 24 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలువగా, యువ భారత్ బౌలర్లలో సోనమ్ యాదవ్ తన కోటా 4 ఓవర్లలో 6 పరుగులే ఇచ్చి 4 వికెట్లు పడగొట్టింది. అనంతరం భారత జట్టు 7.5 ఓవర్లలోనే ఒక వికెట్ మాత్రమే కోల్పోయి 68 పరుగులు చేసింది.

తెలంగాణ అమ్మాయి గొంగడిత్రిష ఒక్క పరుగు కూడా చేయకుండా డకౌట్ కాగా, వికెట్ కీపర్ కమలిని మెరుపు ఇన్నింగ్స్‌తో పాక్ బౌలర్లపై విరుచుకుపడింది. 29 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 44 పరుగులు చేసి అజేయంగా నిలిచింది. మరో ఎండ్ నుంచి సనికా చాల్కే 3 ఫోర్లుతో 19 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచి కమిలినికి సహకారం అందించింది. వీరిద్దరు ఆఖరి వరకు అజేయంగా ఉండి జట్టును విజయ తీరాలకు చేర్చారు. కమలిని భారీ షాట్లతో విరుచుకుపడటంతో మరో 73 బంతులు మిగిలుండగానే గెలిచింది. ఇక పాక్‌పై భారత్ ఘన విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన కమలినికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఇక తదుపరి మ్యాచ్‌లో భారత జట్టు ఈ పుల 17న నేపాల్‌తో తలపడనుంది.





# 'ఇవి'ల ఛార్జింగ్‌కు రూ.16వేల కోట్లు: ఫిక్కీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** భారత్ తన ఎలక్ట్రిక్ వాహనాల (ఇవి) ఛార్జింగ్ అవసరాలను తీర్చడానికి ఇప్పుడిప్పుడే సిద్ధమవుతోందని, 2030 నాటికి 30 విద్యుదీకరణ సాధించడానికి రూ.16,000 కోట్ల మూలధన ధ్యేయం అవసరమని సోమవారం తన నివేదికలో అందించింది. అధిక ఇవి డిమాండ్ ఉన్న టాప్ 10 నగరాలకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా కీలకమని ఫిక్కీ గుర్తించింది. ప్రభుత్వ ప్రోత్సాహకాలు కూడా ఇవిల వృద్ధికి తోడ్పడుతున్నాయి. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు మూడు చక్రాల వాహనాలు, బస్సులకు ఆర్థిక ప్రోత్సాహకాలను అందించే పీఎం బిడ్రైవ్ పథకంతో సహా ఇవి వృద్ధిని పెంచడానికి భారత్ అనేక ప్రోత్సాహకాలను ప్రవేశపెట్టింది. భారత్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేయడానికి ప్రజలకు డిస్కౌంట్లు, ఆర్థిక సహాయం వంటి ప్రోత్సాహకాలను అందిస్తుంది. వేమ్ 2 పథకం 202324లో ముగిసిన తర్వాత, పీఎం ఈడ్రైవ్ 202528 వరకు కొనసాగుతుంది. శిక్షణ సామర్థ్యం ఆధారంగా ప్రోత్సాహకాలు లభిస్తాయి. అదనంగా,



ఇవిలు, సంప్రదాయ వాహ నాలకు 28 50తో పోలిస్తే తక్కువ రేటు నుంచి ప్రయోజనం పొందొచ్చు. స్థానిక ఉత్పత్తిని ప్రోత్సహించడానికి, దిగుమతి చేసుకున్న ఇవి భాగాలు, వాహనాలపై ప్రభుత్వం అధిక పన్నులు చెల్లిస్తోంది.

# పసిడి ధరలు మరింత పైపైకి..

**ముంబై, డిసెంబరు 16:** భారతదేశంలో పసిడి ప్రియులు ఎప్పుడెప్పుడు ధరలు తగ్గ తాయా అని ఎదురుచూస్తున్నారు. 2024 లో నవంబర్ వరకు దాదాపు 28శాతం రాబడిని పసిడి పెట్టుబడులు అందించాయి. గడచిన దశాబ్ధకాలంలో ఇదే గోల్డ్ ఇచ్చిన అత్యుత్తమ రాబడిగా వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తన తాజా నివేదికలో వెల్లడించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న రాజకీయ పరిణామాలు, యుద్ధ వాతావరణం, ద్రవ్యోల్బణం వంటి కారకాలు పసిడి ధరలు ఎన్నడూ చూడని శిఖరాల వరకు తీసుకెళ్లాయి. అలాగే 2024 లో అనేక దేశాలకు చెందిన సెంట్రల్ బ్యాంకులు అధిక స్థాయిలో గోల్డ్ కొనుగోళ్లు నిర్వహించటం కూడా రిటైల్ గోల్డ్‌ధరలు పెరగటానికి దారితీసింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న గ్లోబల్ అనిశ్చితులు బంగారంపై ప్రజలు పెట్టుబడి పెట్టేలా ప్రేరేపించాయి. అయితే అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ గెలుపు తర్వాత గోల్డ్ ధరలు అనూహ్యంగా యూటర్న్ తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అందరి చూపు 2025లో బంగారం ధరలు ఎలా ఉండబోతున్నాయనే అంచనాలపై దృష్టి సారించేలా చేస్తున్నాయి. ఈ క్రమంలో రానున్న యేడాదిలో పసిడి ధరలు మోస్తరు వృద్ధిని చూస్తాయని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తన తాజా అంచనాలను ప్రకటించింది. గ్లోబల్ డీజీపీ, ద్రవ్యోల్బణంతో పాటు బాండ్ ఈల్డ్స్ వంటి పరిణామాలు బంగారం ధరలలో స్వల్ప వృద్ధిని సూచిస్తున్నాయని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ పేర్కొంది. గడచిన 45 ఏళ్ల పసిడి, వెండి ధరల చరిత్రను పరిశీలిస్తే.. 2024లో ఈ రెండు లోహాలు అత్యధిక వృద్ధిని సాధించాయి. ఇది పెట్టుబడిదారులకు సానుకూలమైన అంశంగా ఉన్నప్పటికీ, రిటైల్ కొనుగోలుదారులకు పెద్ద షాకింగ్ నిర్ణయంగా చెప్పుకోవచ్చు. 1979లో అత్యంత వేగంగా 133 శాతం వృద్ధి నమోదైంది. ఈ ఏడాది స్టాక్ మార్కెట్లు, బాండ్ ఈల్డ్స్ లేదా ఇతర ఆర్థిక సాధనాల కంటే అత్యుత్తమ రాబడిని అందించింది. ఈ కాలంలో వెండి 36శాతానికి పైగా లాభాన్ని ఇచ్చింది. అమెరికాతో సహా ఇతర పెద్ద కేంద్ర బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గించడం కొనసాగిస్తే, బంగారం వైపు పెట్టుబడిదారుల మొగ్గు మరింత వేగంగా పెరుగుతుందని నిపుణులు భావిస్తున్నారు. ఈ క్రమంలో భారతీయ సెంట్రల్ బ్యాంక్ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా భారీగా బంగారం కొనుగోళ్లను నిర్వహించిన సంగతి తెలిసిందే. గడచిన దశాబ్ధకాలంగా గోల్డ్‌రేట్లు రెండింతలకు పైగా పెరిగాయి.






# పిఎస్బీల లాభం రూ.1.40 లక్షల కోట్లు

**ముంబై, డిసెంబరు 16:** దేశీయ ప్రభుత్వ రంగ బ్యాంకులు (పీఎస్‌బి) 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు అత్యధికంగా రూ. 1.41 లక్షల కోట్ల నికర లాభాలను నమోదు చేశాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో విడుదల చేసింది. సమీక్షి ంచిన ఆర్థిక సంవత్సరంలో బ్యాంకులు స్థూల నిరర్థక ఆస్తులు (జీఎన్పీఏ) నిష్పత్తి గురించి పడిపోయిందని మంత్రిత్వ శాఖ. 2024, సెప్టెంబర్ నాటికి నిరర్థక ఆస్తులు 3.12 శాతం క్షీ ణించాయి. పీఎస్‌బిల పనితీరు అభిప్రాయ పడింది. బ్యాంకులు అందించిన మెరుగైన డివిడెండ్ ద్వారా కేంద్రం అటల్ పెన్షన్ యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజ న వంటి కీలక పథకా లను తీసుకొచ్చింది. వీటి ప్రయోజనాలు సమాజంలోని వెనుకబడిన వర్గాలకు చేరేలాచేశాయి. కారణంగా గడిచిన మూడేళ్లలో రూ.61,964 కోట్ల డివిడెండ్‌ను చెల్లించి, షేర్ హోల్డింగ్ రిటర్‌కు అవ కాశం దోహదపడింది. ప్రాథ మిక కార్యకలాపాల సామర్థ్యం, మెరుగైన ఆస్తుల నాణ్య త, బలమైన మూలధన నిల్వల దారానే బ్యాంకుల లాభాలు పెరిగాయి. ఇది మొత్తం దేశ ఆర్థిక వృద్ధికి మద్దతిస్తుందని, దేశ ఆర్థిక వృద్ధి పెరగడంలో కీలక పాత్ర పోషించిందని మంత్రిత్వ శాఖ

# ధనలక్ష్మీ క్రాప్ సైన్స్ లిస్టింగ్ భేష్

**ముంబై, డిసెంబరు 16:** ధనలక్ష్మీ క్రాప్ సైన్స్ కంపెనీ ఐపీవో ఎస్ఎమ్ఈ కేటగిరీలో లిస్ట్ అయిన స్టాక్ సోమవారం 90 శాతం ప్రీమియం ధర రూ.104.50 వద్ద గ్రాండ్ ఎంట్రీని నమోదు చేసింది. దీంతో కంపెనీ షేర్లు ఎన్ఎస్ఈలో విజయవంతంగా జాబితా అయ్యాయి. తాజా ఐపీవో నుంచి కంపెనీ దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.23.80 కోట్లను విజయవంతంగా సమీకరించింది. ఇందుకోసం 43.28 లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయించింది. కంపెనీ తన ఐపీవోను సాధారణ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం డిసెంబర్ 9 నుంచి డిసెంబర్ 11 వరకు అందుబాటులో ఉంచింది. కంపెనీ ఈ క్రమంలో తన ఐపీవో ప్రైస్ బ్యాండ్ ధరను రూ.5255గా నిర్ణయించింది. ఇదే క్రమంలో లాట్ పరిమాణాన్ని 2,000 షేర్లుగా ప్రకటించటంతో రిటైల్ ఇన్వెస్టర్లు ఐపీవోలో దరఖాస్తు చేయటం కోసం కనీసం రూ.1,10,000 పెట్టుబడిగా పెట్టాల్సి వచ్చింది. కంపెనీ యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.6.37 కోట్లు విజయవంతంగా సమీకరించింది. కమలేష్‌కుమార్ జయంతిలాల్ పటేల్, అల్పేష్‌భాయ్ జయంతిభాయ్ పటేల్, మీట్ కమలేష్‌కుమార్ పటేల్ కంపెనీకి ప్రమోటర్లుగా ఉన్నారు. తాజా ఐపీవోకి ముందు కంపెనీలో వీరికి ఉన్న వాటా 76.70 నుంచి ప్రస్తుతం 56.37 శాతానికి తగ్గింది. ఐపీవో బిడ్డింగ్ సమయంలో కంపెనీ దాదా పు రూ.164.08 కోట్ల విలువైన షేర్ల కోసం ఇన్వెస్టర్ల నుంచి దరఖాస్తులు అందు కుంది. అలాగే 555.83 రెట్లు దరఖాస్తు లను అందుకుంది. ఈ క్రమంలో రిటైల్ ఇన్వెస్టర్ల కేటగిరీ 441.18 రెట్లు, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కేటగిరీ 1241.27 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్స్టిట్యూషనల్ బయ్యర్స్ పోర్షన్ 197.65 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయ బడింది. తాజా ఐపీవో నుంచి సమీకరించిన మెత్తాన్ని కంపెనీ ప్రధానంగా వర్కింగ్ కేపిటల్ అవసరాలకు, ఇష్యూకి అయిన ఖర్చులు, ఇతర సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించాలని నిర్ణయించింది. కంపెనీ వ్యాపారం.. 2005లో స్థాపించబడిన కంపెనీ ప్రధానంగా టెక్నాలజీ ఆధారిత విత్తన తయారీ సంస్థగా కొనసాగుతోంది. వివిధ క్షేత్ర పంటలు, కూరగాయల కోసం విత్తనాల అభివృద్ధి, ఉత్పత్తి, ప్రాసెసింగ్ చేసి విక్రయించటంలో ప్రసిద్ధి చెందింది. కంపెనీ సాంప్రదాయ బ్రీడింగ్ పద్ధతులను బయోటెక్నాలజికల్ టూల్స్‌తో అనుసంధానిస్తుంది.




# క్షీణించిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 16:** దేశీయమార్కెట్లు సోమవారం నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్ల సంకేతాలకు తోడు దేశీయంగా వెలువడుతున్న ద్రవ్యోల్బణంపై దృష్టిసారించిన మదుపర్లు అప్రమత్తత పాటించారు. మరోవైపు, లోహ రంగ షేర్లలో అమ్మకాలు సూచీల ఒత్తిడిలో పడేశాయి. దీంతో ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 380 పాయింట్లకు పైగా కుంగింది. నిఫ్టీ 100 పాయింట్ల నష్టంతో 24,700 మార్క్ దిగువకు పడిపోయింది. క్రితం సెషన్ ముగింపు (82,133)తో ఈ రోజు ఉదయం 82,000 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా అదే ఒరవడి కొనసాగించింది. ఏ దశలోనూ కోలుకోని సూచీ చివరకు 384.55 పాయింట్లు దిగజారి 81.748.57 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ 100.05 పాయింట్లు కుంగి 24,868.25 వద్ద స్థిరపడింది. డాలర్ రూపాయి మారకం విలువ 8 పైసలు క్షీ ణించి 84.88 వద్ద జీవనకాల కనిష్ఠానికి పడిపోయింది. రంగాలవారీగా ఐటీ, లోహ, చమురు, గ్యాస్‌రంగ సూచీలు 0.51.0శాతం మేర కుంగాయి. అటు రియల్టీ సూచి 3శాతం పెరిగింది. నిఫ్టీలో డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, ఇండస్ ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, హెచ్ఎఫ్‌సి లైఫ్ షేర్లు లాభపడగా, టైటాన్ కంపెనీ, టీసీఎస్, హిందాల్కో ఇండస్ట్రీస్, అదానీ పోర్ట్స్, భారత్ పెట్రోలియం షేర్లు నష్టపోయాయి.



# వాణిజ్యం

## క్యూఐపి పెట్టుబడులు రూ.1.21 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** ప్రస్తుత ఏడాది దేశీయ కంపెనీలు క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్స్ (క్యూఐపీ)ద్వారా రికార్డు స్థాయిలో సేకరించారు. ప్రైమ్‌బ్యేస్ ప్రకారం, స్టాక్ మార్కెట్ డేటా అత్యంత సానుకూలంగా ఉండటం, అధిక వాల్యూయేషన్ కారణంగా 2024 సంవత్సరానికి కంపెనీలు రూ.1,21,321 కోట్ల వరకు సమీకరించాయి. గత కేలండర్ సంవత్సరంలో సమీకరించిన రూ.52,350 కోట్లతో ఇది రెండు రెట్లు ఎక్కువ కావడం విశేషం. ఈక్విటీ




మార్కెట్ల పరిస్థితులు స్థిరంగా ర్యాలీ చేస్తే క్యూఐపీ ద్వారా కంపెనీలు మూలధన నిధులను సేకరించేందుకు ఎక్కువ ఆసక్తి చూపిస్తున్న విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ప్రకారం, ఈ సంవత్సరం నవంబర్ వరకు 82 కంపెనీలు క్యూఐపీ ఇష్యూలతో కేపిటల్ మార్కెట్ల నుంచి నిధులు సమీకరించాయి. ఇదే కాలంలో కేవలం 35కంపెనీలు మాత్రమే. 38,20 కోట్లు సమీకరించాయి. క్యూఐపీ ద్వారా నిధుల సేకరణ అనేది మ్యూచువల్ ఫండ్, బీమా వంటి క్వాలిఫైడ్ కంపెనీల నుంచి పెట్టుబడి సేకరణ. ఈ పద్ధతి మార్కెట్ నియంత్రణ సంస్థల నుంచి ఎలాంటి ముందస్తు ఫైలింగ్ సమర్పించకుండా సంస్థాగత పెట్టుబడిదారుల నుంచి తక్కువ సమయంలో నిధుల సమీకరణకు వీలు కల్పిస్తుంది. ఈ యేడాది క్యూఐపీల నుంచి అత్యధికంగా రూ.8,500 కోట్ల నిధుల వరకు సమీకరించిన కంపెనీల్లో వేదాంత గ్రూప్, జొమాటో ఉన్నాయి. వాటి తర్వాత అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ (రూ.8,373 కోట్లు), వరుణ్ బెవరేజెస్ (రూ.7,500 కోట్లు) సమీకరించాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.